502

సంపుటము – VI
నెం. 4

25 ఏప్రిల్, 1995,
మంగళవారము,
(శక సం. 1917
వైశాఖం – 5).

# ఆంధ్రప్రదేశ శాసనసభ కార్యకలాపములు

## అధికార నివేదిక
## విషయ సూచిక

| | | పేజీ నెం. |
|---|---|---|
| 1. | సభా కార్యక్రమము. .. | 451 451 |
| 2. | ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు. .. | 453 |
| 3. | స్వల్పవ్యవధి ప్రశ్న .. | 482 |
| 4. | **ప్రకటన:** | |
| | రూల్సు కమిటీ ఏర్పాటు గురించి. .. | 489 |
| 5. | సభా కార్యక్రమము. .. | 489 |
| 6. | అర్జీల సమర్పణ .. | 506 |
| 7. | **ప్రకటనలు:** | |
| | 1. ఎస్టిమేట్సు కమిటీ ఏర్పాటు గురించి. .. | 508 |
| | 2. పబ్లిక్ అండర్‌టేకింగ్సు కమిటీ ఏర్పాటు గురించి. .. | 509 |

(తరువాయి 3వ కవరులో)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది.

1995

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధానాధికారులు

| | | |
|---|---|---|
| **సభాపతి** | : | శ్రీ యనమల రామకృష్ణుడు |
| **ఉప సభాపతి** | : | శ్రీ మహమ్మద్ ఫరూక్ |
| **అధ్యక్షుల పేర్ల పట్టిక** | : | శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి |
| | | శ్రీ ఎం. రాజయ్య |
| | | శ్రీమతి వై. సీతాదేవి |
| | | శ్రీ జి. అప్పలసూర్యనారాయణ |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | శ్రీ డి. రాజగోపాల్ |
| **ప్రత్యేక కార్యదర్శి** | : | శ్రీ సి. వెంకటేశన్ |
| **కార్యదర్శి** | : | శ్రీ ఎ.వి.జి. కృష్ణమూర్తి |
| **సంయుక్త కార్యదర్శి** | : | శ్రీ ఎ.డి. భాస్కరరెడ్డి |
| **ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ** | : | శ్రీ డి. సుబ్రహ్మణ్యం |
| **ఉప కార్యదర్శులు** | : | శ్రీ ఎన్. స్టైలాస్ |
| | | శ్రీ బి. సుబ్బారావు |
| | | శ్రీ ఎస్.డి. కమలాకర్ |
| **సహాయ కార్యదర్శులు** | : | శ్రీ బి.వి. శర్మ |
| | | శ్రీ ఎం.హెచ్. కేశవరావు |
| | | శ్రీ కె. తుల్జానంద్‌సింగ్ |
| | | శ్రీ అహమ్మద్ అతావుల్లా |
| | | శ్రీమతి టి. అంజనీబాయి |
| | | శ్రీ టి.వి. సత్యనారాయణ |
| | | శ్రీ కె.వి. డేవిడ్ జ్ఞానకన్ |
| | | శ్రీ ఎన్. సువర్బరాజు |
| | | శ్రీ ఖాజా మొయినుద్దీన్ |
| | | శ్రీ ఇ. నరసయ్య |
| | | శ్రీ ఆర్. భాస్కరన్ |
| | | శ్రీ పి. కాశిరాజు |

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

(పదవ శాసనసభ)

[రెండవ సమావేశము (ఇరవై రెండవ రోజు)]

మంగళవారము, ఏప్రిల్ 25, 1995.

(సభ ఉదయం 8.30 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు).

సభా కార్యక్రమము.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి.(ఖైరతాబాద్):- అధ్యక్షా, మేము అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాము. దాని గురించి....

(Interruptions)

Mr. Speaker:- Do not be in a hurry. I will read-out all the Adjournment Motions. I have received three Adjournment Motions. One is given by Sri P. Janardhan Reddy and others regarding the Nomination of Sri Hanumanthu Venkat Rao, SBMV College, Kasibugga, as Member of the Executive Council of Andhra University which has been rejected.

. The second Adjournment Motion given by Sri Asaduddin Owaisi with regard to the Moghalpura Firing Incident Report, in Police Administration Demand, is contrary to the Government's stand and has been rejected.

There is the third Adjournemnt Motion given by Sri P. Janardhan Reddy and Others regarding the attack on Harijans by higher class people in Peddareddi Village in Medak Dist. on 23.4.1995. It has also been rejected. I have also received one 304, which is under consideration.

---

*An asterisk before the name indicates confirmation by the Member.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- హరిజనుల మీద జరిగినది...

Mr. Speaker:- You come in another form.

(Interruptions)

Sri Asaduddin Owaisi:- Sir, what is the Government's stand on my Adjournment Motion? You should give me a chance.

Mr. Speaker:- You can raise the same in the Zero Hour. Please don't interrupt the proceedings. We are left with lot of pending business to be transacted. I have received your notice under 304, which is under consideration.

Sri Asaduddin Owaisi:- Sir, it is a question of brutality. You shold allow discussion on this. It is a very important matter. How can the Government say like this?

Mr. Speaker:- I will hear after Question Hour. Please take your seat.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి(కార్వాన్):- ఆంధ్ర యూనివర్సిటీ మీద మేము అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాము.

Mr. Speaker:- I have received only three Adjournment Motions and I have read-out all of them. I have not received anything from you.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, దయచేసి వినండి. మేము అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాము. మా విషయం తెలపడం లేదు.

Mr. Speaker:- Please do not twist the matter. Had I received it, I would have announced about it.

(Interruptions)

Sri Asaduddin Owaisi:- Sir, you have to read this thing. It says that all the Muslims are miscreants.

(Interruptions)

Mr. Speaker:- I am not allowing anything. I am not allowing anybody, except Minister for Revenue.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– మా ఆవేదనను అర్థం చేసుకోండి. ప్రతి రోజు ఒక ఇష్యూమీద అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇవ్వడం,..ఒక పార్టీ రెండు మూడు అర్జర్న్‌మెంట్ మోషన్ ఇవ్వడం ఏమిటి? మీరు అలోచేయలేదు. ఒక ప్రొసీజర్ అనేది ఉంటే మంచిది.

(అంతరాయం)

అడ్జర్న్‌మెంట్ మోషన్‌కు ఓటింగ్ పెడితే నంబర్ లేదు. ఎందుకు వారు ఇవన్నీ మాట్లాడతారు ఒకవేళ అడ్జర్న్‌మెంట్ మోషన్ పెడితే ఓటింగ్ రైట్ లేదు.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:– క్వశ్చన్ నెం. 173(620) మినిస్టర్ ఫర్ రెవెన్యూ.

**ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు**

173–

*620–సర్వశ్రీ టి. జనార్ధన్ (చెన్నూర్), జి. హనుమంతరావు (మార్పేర్), ఎ. గోవిందనాయక్ (ఖానాపూర్), కె. నాగేశ్వరరావు (కొత్తగూడెం):– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) సింగరేణి కాలరీస్ కంపెనీవారు 200 అడుగుల లోతు నుండి 300 అడుగుల లోతువరకు బొగ్గును త్రవ్వుతున్నందున చుట్టుప్రక్కల గ్రామాలలో భూగర్భజల మట్టం తగ్గిపోతున్న విషయం వాస్తవమేనా;

(ఆ) దీని కారణంగా చుట్టుప్రక్కల గ్రామాలలోని ప్రజలు తీవ్ర మంచినీటి సమస్యను ఎదుర్కొంటున్న విషయం కూడా వాస్తవమేనా?

(ఇ) అయినచో, సింగరేణి కాలరీస్ కంపెనీవారిని వారి స్వంత ఖర్చుతో బాధిత గ్రామాలకు త్రాగునీటిని సరఫరా చేయవలసినదిగా ప్రభుత్వం ఆదేశిస్తుందా?

ముఖ్యమంత్రి తరఫున ఆర్థిక మరియు రెవెన్యూ శాఖామాత్యులు (శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు):– (అ) 200 అడుగుల నుండి 300 అడుగులలోతువరకు బొగ్గు త్రవ్వకాలను జరపడం వల్ల గని చుట్టుప్రక్కల గ్రామాలలో నీటిమట్టం అడుగంటుతున్నదని చెప్పడం వాస్తవంకాదు. ఇందుకు విరుద్ధంగా, భూగర్భగని జలాన్ని నిరంతరం పంపుచేసి, తద్వారా చుట్టుప్రక్కల ప్రాంతాన్ని రీచార్జిచేయడం జరుగుతున్నది. మంచినీరు, వ్యవసాయం మున్నగువంటి కార్యాలకోసం సమీప గ్రామాలు/స్థిర నివాసం ఏర్పరచుకొన్న ప్రాంతాలవారు ఈ నీటినే వినియోగిస్తున్నారు.

(ఆ) గనుల తవ్వకం కార్యకలాపాలు ఏదయినా మంచినీటి సమస్యకు కారణ మవుతాయని చెప్పడం వాస్తవంకాదు. గనుల త్రవ్వకం కార్యకలాపాల క్రిందకు వచ్చే ప్రాంతాలలో చాలమటుకు సింగరేణి ఉద్యోగులు/స్థిరనివాసం ఏర్పరచుకొన్న ప్రాంతాలలోని వారు వుంటున్నారు. గనుల త్రవ్వకం జరుగుతున్న ప్రాంతం చుట్టుప్రక్కల స్థిరనివాసం ఏర్పరచుకొన్న వారి ప్రాంతాలనన్నింటికి ఈ కంపెనీ మంచినీటి సౌకర్యాన్ని కల్పిస్తున్నది. పెక్కు సందర్భాలలో, గనుల త్రవ్వకం కార్యకలాపానికి సమీపంలో వున్న గ్రామాలకు కూడ ఎంపికచేసిన చోట్ల నీటి పంపులను ఏర్పాటు చేయడమయింది.

(ఇ) లేదండీ.

శ్రీ ఎ. గోవిందనాయక్:- అధ్యక్షా, సింగరేణి కాలరీస్ కంపెనీవైపు మేము ఉంటాము. కంపెనీవారు 200 అడుగుల లోతు నుండి 300 అడుగుల లోతు వరకు బొగ్గును త్రవ్వుతున్నందున చుట్టుప్రక్కల గ్రామాలలో బావులద్వారా వ్యవసాయంచేస్తున్న రైతులకు నీటిమట్టం తగ్గిపోయి వారంతా వ్యవసాయాన్ని నష్టపోతున్నారు. అటువంటి రైతులకు ఏమయినా నష్టపరిహారం ఉందా? అదే విధంగా త్రాగునీటికి చాలా ఇబ్బంది అవుతోంది. సెంట్రల్ గవర్నమెంట్‌వారి ఖర్చుతో పెద్ద పెద్ద టాంక్స్ నిర్మించినా లేదా దగ్గరలో ఉన్న గోదావరి నదినుండి పైప్‌లైన్స్ వేసి వాటిద్వారా అయినా నీరు సరఫరా చేస్తారా? ఎందుకంటే నీటి సమస్య చాలా తీవ్రంగా ఉంది. కాబట్టి ఈ సమస్యను తీర్చడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, ఈ సింగరేణి కాలరీస్ మైనింగ్ వల్ల వాటర్ టేబుల్ ఏమీ దిగలేదు. కాలరీస్ ప్రక్కనంతా 50 అడుగుల లోతుకి వాటర్ వస్తుంది. ఈ వాటర్ అంతా పంప్ చేస్తున్నారు. కాబట్టి దానిని డ్రింకింగ్, ఇరిగేషన్ పర్పస్‌కి వినియోగిస్తున్నారు. కిన్నెరసాని ప్రాజెక్ట్ క్రింద రు.52 కోట్లు కొత్తగూడెం పైప్‌లైన్స్ రీప్లేస్ చేయడం కోసం రు. 96.39 లక్షలు. ఆర్.జి.ఎం. ప్రాజెక్ట్ క్రింద రు.5కోట్లు, గోదావరి వాటర్ సప్లయ్ స్కీమ్ క్రింద రు.5 కోట్లు, బెల్లంపల్లి ఏరియా కొత్త స్కీమ్ క్రింద రు. 12 కోట్లు, మొత్తం కలిపి ఇప్పటికి రు. 20 కోట్లు—— ఈ డ్రింకింగ్‌వాటర్ కోసం ఇంకా వేరియస్ ఆన్‌గోయింగ్ స్కీమ్స్ క్రింద ఖర్చుపెట్టడం జరుగుతోంది. ఇవే కాకుండా ఇంతకుముందు సంవత్సరంలో కమ్యూనిటీ టాప్స్, కమ్యూనిటీ వాటర్ టాంక్స్, బోర్‌వెల్స్ చాలావరకు వేయడం జరిగింది. బెల్లంపల్లి ఏరియాలో మేడారం మరియు గాలేటిలో మొత్తం కలిపి 727 కమ్యూనిటీ టాప్స్, 15 కమ్యూనిటీ వాటర్ టాంక్స్, 11 బోర్‌వెల్స్ వేయడం జరిగింది. మందమర్రి ఏరియాలో 954 కమ్యూనిటీ టాప్స్, 25 కమ్యూనిటీ వాటర్ టాంక్స్, 2 బోర్‌వెల్స్ వేయడం జరిగింది. రామకృష్ణాపురంలో 1,067 కమ్యూనిటీ టాప్స్, 118 కమ్యూనిటీ వాటర్ టాంక్స్, 2 బోర్‌వెల్స్ వేయడం జరిగింది. శ్రీరాంపురంలో 89 కమ్యూనిటీ టాప్స్, 34 కమ్యూనిటీ వాటర్ టాంక్స్, 10 బోర్‌వెల్స్ వేయడం జరిగింది. రామగుండంలో 1,100 కమ్యూనిటీ టాప్స్, 62 వాటర్ ట్యాంక్స్ 107 బోర్‌వెల్స్ వేయడం జరిగింది. కొత్తగూడెంలో 2,145 టాప్స్ 3 బోర్‌వెల్స్ వేయడం జరిగింది: ఎల్లందు ఏరియాలో 168 టాప్స్, 9 బోర్‌వెల్స్ వేయడం జరిగింది. మణుగూరులో 122 టాప్స్, 13 బోర్‌వెల్స్ వేయడం జరిగింది. ఆన్‌గోయింగ్ ప్రాజెక్ట్సుకి రు.20 కోట్లు ఖర్చుపెట్టారని తెలియజేస్తున్నాను.

8.40 ఉ. | శ్రీ కోనేరు నాగేశ్వరరావు:- అధ్యక్షా, మంత్రిగారి సమాధానంలో 20 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టడం జరిగింది అన్నారు. అది మంచి నీటికోసం. కానీ ఈ మంచినీటికోసం ఖర్చుపెట్టే 20 కోట్ల రూపాయలు కూడా చుట్టుప్రక్కల నివసించే ప్రజల నీటి సమస్యను తీర్చేందుకుకాదు. సింగరేణి కాలరీస్‌కు చెందిన కార్మికులు వుండే కాలనీలలో మాత్రమే మంచినీటి కొరతను తీర్చడానికి. ఆయా కాలనీలలో మంచినీటిని యిచ్చేందుకు మాత్రమే ఖర్చుపెడుతున్నారు. 200 అడుగులు, 300 అడుగుల లోతు త్రవ్వి బొగ్గు

తీస్తున్నారు. అందువల్ల చుట్టుప్రక్కల గ్రామాలలో నీరు వుండడం లేదు. అక్కడ చిన్న చిన్న కుగ్రామాలు చాలా వున్నాయి. మరి అయా గ్రామాల మంచినీటి కొరతను తీర్చడానికి వారు ఒక్క బోర్‌వెల్‌గానీ, ఒక టాప్‌గానీ యివ్వడంలేదు. మంత్రిగారు ఈ విషయాన్ని గమనించాలి. మావెంట రండి. మేము ఈ విషయంలో జరిగే నిజాలను మీకు చూపిస్తాము. కనుక మీరు సింగరేణి కాలరీస్ వారికి డ్కెరెక్షను ఇవ్వండి. చుట్టుప్రక్కల గ్రామాలవారికి కూడా కనీసం, ఒక బోరింగ్, ఒక టాప్ యివ్వమని. ఆ విధంగా వారికి మంచినీటి వసతిని కల్పించవలసిందిగానూ కోరుతున్నాను. అంతేగాకుండా గోదావరి నుండి మణుగూరుకు మంచినీటిని సరఫరా చేసే పథకం ఒకటి పెట్టారు. అయితే దానివల్ల కూడా చుట్టుప్రక్కల వున్న ప్రజలకు ఎటువంటి నీటివసతి కల్పించబడటంలేదు. కనుక ఈ విషయాలను గమనించి సత్వరం తగు చర్యలను చేపట్టవలసిందిగా మంత్రిగారికి తమద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- ఎక్కడయితే 75 శాతం సింగరేణి కాలరీస్‌కు చెందిన కార్మికులు వున్నారో అక్కడే ఈ వసతిని కల్పించడం జరిగింది. అలాగే నాగేశ్వర రావుగారు చెప్పారు. కొన్నిచోట్ల రోడ్స్ అవీ లేవని, అంతేగాకుండా 5 కోట్ల రూపాయలు రోడ్లకొరకు, కమ్యూనిటీ లెట్రిన్స్‌కు, ప్లానిటేషన్‌కు, స్ట్రీట్‌లైట్స్‌కు, శానిటేసన్స్‌కు ఖర్చు పెడుతున్నారు. అయితే ఒకటి మనం ఆలోచించాలి. ఈ కంపెనీ లాభాలతో వుంటే చుట్టుప్రక్కల గ్రామాలను అభివృద్ధి చేయడానికి వీలుంటుంది. అయితే కంపెనీ లాస్‌లో ఉంది. ఎక్యుమిలేటెడ్‌గా దాని లాస్ యిప్పటికే 397.64 లక్షల రూపాయలు. మరి దీనిని దృష్టిలో పెట్టుకుని ఆ ప్రాంతాలను అభివృద్ధి చేయాల్సి వుంటుంది. దీనిపై మనం వత్తిడి తెచ్చినట్లయితే, అసలే ఇది బి.ఐ.ఎఫ్.ఆర్.లో ఉంది. ఇది కూడా సిక్ అయ్యే ప్రమాదం ఏర్పడుతుంది.

శ్రీ వి. అబ్బయ్య (ఎల్లందు) :- అధ్యక్షా, మంత్రివర్యులు చెప్పారు. ఇల్లెందు ప్రాంతములో ఓ.సి. 1, ఓ.సి. 2 వుంది. ఇప్పుడు హెవీ బ్లాస్ట్ వేయడంవల్ల శాంతిపురం అనే ఊరిలో, కాలనీలో ఇళ్ల గోడలు బీటలు వారడమూ, కూలిపోవడం జరుగు తున్నాయి. మొత్తం కాలనీలో బ్రేక్ అప్ వచ్చింది. ఈ శాంతిపురంలో సబ్‌ఫిట్ అనే మైన్ ఉంది. 1000 అడుగుల లోతున మైన్ ఉండేది. దానిని క్లోజ్ చేసి, ఇప్పుడు 500 అడుగుల లోతులో నడుపుతున్నారు. అక్కడ 150, 200 అడుగుల లోతుకుపోయినా నీరు రావడం లేదు. కార్మికులు 4, 5 రోజులకొకసారి స్నానం చేయవలసి వస్తున్నది. కనుక ఈ రెండు ప్లేసులపైనా దృష్టిని సారించి మంత్రిగారు కంపెనీవారిద్వారా నీటిసౌకర్యం కల్పిస్తే బాగుంటుంది. అందుకోసం తగు చర్యలు తీసుకోవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. ఈ విషయం ఎల్లందు, శాంతిపురం విలేజ్‌కు, తరువాత సబ్‌ఫిట్‌లోని దానికి సంబంధించింది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- అధ్యక్షా, స్పెసిఫిక్‌గా ఏమైనా కేసులు వుంటే మేము తప్పకుండా చర్యలు తీసుకుంటాము. ఈ శాంతిపురం ఎల్లందు గూర్చి వారు చెప్పారు. మాకు డిటేట్స్ యివ్వండి. చర్యలు తీసుకుంటాము.

శ్రీ కె. భిక్షం (బూర్గంపహాడ్) :- అధ్యక్షా, సింగరేణి కాలరీస్‌వారు తమ కార్మికు లందరికీ క్వార్టర్స్ యివ్వలేకపోయారు. అందుచేత చాలామంది కార్మికులు చుట్టుప్రక్కల

గ్రామాలలో నివసిస్తున్నారు. మరి అలాటప్పుడు కనీసం 65 శాతం ఆ ప్రజలు వున్న ప్రాంతంలో అయినా మంచినీటిని యివ్వండి. కంపెనీ లాస్‌లో ఉంది. నిజమే. వెయ్యి, 800, 500 బావులు త్రవ్వుతూ ఉంటే మంచినీటి కొరత తీవ్రంగా ఏర్పడుతోంది. కనుక రాష్ట్రప్రభుత్వం ఈ విషయం గమనించి సత్వరం చర్యలు చేపడతారా లేదాని అడుగుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :– సభ్యులంతా చెప్పినట్లు ఈ ప్రాంతాలలో వున్న వారికి సింగరేణికాలరీస్‌లో లాభాలు వచ్చినట్లయితే తప్పకుండా డ్రింకింగు వాటరే కాదు వ్యవసాయదారులకు కూడా సహాయం చేయడానికి ప్రయత్నం చేస్తాము. ప్రభుత్వం ఆ ఆలోచనలోనే ఉంది. స్పెసిఫిక్‌గా కేసుల గూర్చి మీరు చెపితే మేము తప్పకుండా చర్యలు తీసుకుంటాము.

శ్రీ ఎం. మల్లేష్ (మ్యెదారం) :– మా దగ్గర ఉన్న గోదావరి ఖనిలో 40 వేల మంది కార్మికులు ఉంటారు. ఇక్కడ లోపల బావులు త్రవ్వుతూ వుంటే నీరు కాకుండా బొగ్గుతో కూడిన నీరు వస్తున్నది. చుట్టుప్రక్కల వున్న గ్రామాల రైతులకు అసలు నీరు వుండడం లేదు. ప్రక్కనే గోదావరి ఉంది. అక్కడ 3 లక్షల మంది జనం వున్నారు. మరి గోదావరి నుండి స్పెషల్‌గా, ప్రత్యేకించి గోదావరిఖని ప్రాంత ప్రజలకు విడిగా నీటిని యిప్పించే ప్రయత్నాలు చేయవలసిందిగా తమద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. చుట్టుప్రక్కల ప్రాంతాలవారు నీరు లేక చాలా యిబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం వారి విషయమై తగు శ్రద్ధ వహించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :– ఇంతకుముందే చెప్పాను. ఇప్పటికే ఈ రెండు ప్రాజెక్టులమీద సుమారు 5కోట్ల రుపాయలు, 12 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడం జరుగుతున్నది. సరౌండింగు ప్రాంతాల పరిస్థితులు మీకు కూడా తెలుసు. ఎందుకంటే మీరు కోల్‌మ్యెన్స్‌లో పనిచేశారు. అక్కడి కార్మికులకు పే రివిజను చేయవలసి ఉంది. ఈ కంపెనీ నుంచి లాభాలను సాధించినట్లయితే తప్పకుండా చుట్టుప్రక్కల గ్రామాలను కూడా అభివృద్ధిని సాధించడానికి వీలుంటుంది. మీరు చెప్పిన విషయాలు దృష్టిలో పెట్టుకుని తగు చర్యలను తీసుకుంటాము.

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ(సుజాతానగర్) :– అధ్యక్షా, ఈ త్రవ్వకాలకు సంబంధించి నా నియోజకవర్గంలో హేమచంద్రపురంలో దాదాపు గత 10, 15 సంవత్సరాల నుంచీ మంచినీటి కొరత ఉంది. దీనిని నివారించేందుకు అనేక విజ్ఞప్తులను మేము చేయడం జరిగింది. అయినా ఎటువంటి చర్యలు చేపట్టబడలేదు. కనుక యిప్పటికైనా మంత్రివర్యులు ఈ మంచినీటిని అక్కడి ప్రజలకు యివ్వడంలో సత్వర చర్యలు చేపట్టాలని కోరుతున్నాను. కలెక్టరుగారితో కూడా ఈ విషయం చర్చించాము. మరి తమరే దీనికి తరుణోపాయం కల్పించవలసిందిగా కోరుతున్నాము.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :– రజబలీగారు చెప్పిన విషయాన్ని తప్పకుండా పరిశీలిస్తాము. తగు చర్యలు తీసుకోవడానికి గూర్చి కన్సిడర్ చేస్తాము. అయితే ఇక్కడ ఒక్కటే చిక్కు ఉంది. అదేమిటంటే ఈ పొల్యూషన్ ఏర్పడి నీటికొరత ఏర్పడిన ప్రాంతాల నుండే ప్రజలను ఖాళీ చేయవలసిందిగా ఇదివరలో చెప్పడం జరిగింది. వాళ్ళ ఇళ్లను ఖాళీ

చేసినట్లయితే నీటిని వారందరికీ కల్పించడం సులభం అయ్యేది. మీరు చెప్పిన ఈ విషయాలను పరిశీలించి వెంటనే తగు చర్యలను తీసుకోవడానికి తప్పకుండా ప్రయత్నిస్తాము.

174-

*472-సర్వశ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి (బాల్కొండ), డి. నాగేందర్ (ఆసిఫ్‌నగర్), డి.ఎస్. రెడ్యానాయక్(డోర్నకల్), టి. నాగేశ్వరరావు (సత్తుపల్లి), జి.యస్.యస్. శివాజి (సోంపేట), జి. వీరశివారెడ్డి (కమలాపురం):- ఆరోగ్య, వైద్యశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలోని ఆసుపత్రులను మెరుగుపరచుటక్కై ప్రపంచ బ్యాంకు సహాయాన్ని కోరిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, కోరిన నిధుల పరిమాణమెంత; ఏ ఏ ప్రాంతాలలో ఆ నిధులను వెచ్చించదలచారు; పనులను పూర్తి కావించడానికి నిర్ణయించిన కాల ప్రణాళిక ఏమి?

ఆరోగ్య, వైద్య విద్యాశాఖమంత్రి (శ్రీ ఎ. మాధవరెడ్డి):- (అ) అవునండీ.

(అ)(ఆ) ఆంధ్రప్రదేశ ఆరోగ్యవ్యవస్థ ప్రాజెక్టుకు రూ.433.58 కోట్లకు సమానమైన (133 మిలియనుల అమెరికన్ డాలర్లు) పరపతిని సమకూర్చడానికి ప్రపంచ బ్యాంకు అంగీకరించింది. భౌతికపరమైన ఆగంతుకాలు, ధరల పెరుగుదలలతో కలుపుకుని మొత్తం ప్రాజెక్టు ఖర్చు 1995-2001 కేలండరు సంవత్సరాలకు విస్తరించే విధంగా, దాదాపు 159.0 మిలియను అమెరికన్ డాలర్లు అంటే రూ.518.34 కోట్లుగా ఉండగలదని ఆశించడమయింది. ఈ ప్రాజెక్టులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వాటా 26.0 మిలియను అమెరికన్ డాలర్లకు సమానంగా రూపాయలలో 84.76 కోట్లుగా ఉంటుంది. 21 జిల్లా ఆసుపత్రులు, 49 ఏరియా ఆసుపత్రులు, 80 కమ్యూనిటీ ఆసుపత్రుల సామర్థ్యాన్ని, ప్రవేశ సౌలభ్యాన్ని, సర్వీసులలో సామర్థ్యాన్ని పెంపొందించడానికి నిధులను ఖర్చుచేయడం జరుగుతుంది. ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్తు నియంత్రణ క్రిందవున్న మరికొన్ని ఆసుపత్రులను, ఈ ప్రాజెక్టు యొక్క సమగ్ర పరపతి పరిధిలోపల చేర్చడానికి కూడా ప్రపంచబ్యాంకు అంగీకరించవచ్చు.

8.50 ఉ. శ్రీ డి. నాగేందర్:- అధ్యక్షా, గౌరవమంత్రిగారు సమాధానం చెబుతూ 433.58 కోట్ల రూపాయలు ప్రపంచబ్యాంకుద్వారా తీసుకోవడం జరుగుతుందని చెప్పడం జరిగింది. ఈ యొక్క డబ్బును ప్రభుత్వ ఆసుపత్రులు కట్టడానికి ఉపయోగిస్తారా లేక పోతే మిషనరీ కొనడానికి ఉపయోగిస్తారా? ప్రభుత్వ ఆసుపత్రులకు ఎవరైతే పేద ప్రజలు వస్తారో వాళ్ళ దగ్గర నుంచి డబ్బు వసూలు చేయడానికి ప్రపంచ బ్యాంకుతో మీరు ఏమైనా ఒప్పందం కుదుర్చుకొన్నారా? లేకపోతే ఉచితంగా వారికి ట్రీట్‌మెంటు చేస్తారా? మంత్రిగారు 25-2-95 నాడు పత్రికా ప్రకటన చేశారు. ప్రతి మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దశలవారీగా మొదలు పెడతామని మంత్రిగారు చెప్పారు. ఇప్పటివరకు ఎన్ని ప్రాథమిక ఆసుపత్రులకు ప్రైవేటు బిల్డింగ్సు ఉన్నాయి? దశలవారీగా అన్నారు. ఇది మొదలు పెడితే ఎంతలోపల పూర్తిచేస్తారు? ఆసుపత్రులలో అవకతవకలు జరిగితే మా

దృష్టికి తీసుకురండి అని అన్నారు. ఇప్పటిదాకా సుమారు 10 లెటర్సు వ్రాశాను. ఇంత వరకు ఎలాంటి రిప్లయి రాలేదు. మా నియోజకవర్గంలో నాంపల్లి ప్రభుత్వ ఆసుపత్రి ఉన్నది. నీలాఫర్ ఆసుపత్రి ఉన్నది. అసలు ఎలాంటి సౌకర్యాలు లేవు. మీ దృష్టికి తీసుకొస్తున్నాను. ప్రపంచ బ్యాంకు నుంచి వచ్చినటువంటి డబ్బును యూజ్ చేస్తారా; మిస్‌యూజ్ చేస్తారా?

శ్రీ ఎ. మాధవరెడ్డి:– అధ్యక్షా, 518.22 కోట్ల రూపాయల మొత్తం ఖర్చు చేయవలసి ఉన్నది. అందులో సివిల్ వర్క్సు ఎక్విప్‌మెంటు ఉన్నాయి. సివిల్ వర్క్సు కోసం 230.35 లక్షలు, ఎక్విప్‌మెంటు కోసం 43.13 కోట్లు, ఇంకా చాలా ఉన్నాయి. జీతాలు కాని మిగతా ఎక్స్‌పెండిచర్. ఫర్నిచర్, వెహికల్సు వీటి అన్నిటికి ఖర్చుచేయడం జరుగు తున్నది. అదేవిధంగా వరల్డు బ్యాంక్ ఎయిడ్ తీసుకొన్నప్పుడు పేషెంట్సు దగ్గర డబ్బులు వసూలు చేస్తామని ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడే ఎగ్రిమెంటుకు రావడం జరిగింది. ఎందుకంటే అప్‌గ్రేడ్ చేసి ఇంత ఖర్చు పెట్టినా కూడా మళ్లీ ప్రభుత్వంద్వారా ఖర్చు చేయాలంటే చాలా ఇబ్బందులు ఉన్నాయనే ఉద్దేశ్యంతో యూజర్సు ఛార్జి వసూలు చేయాలని కూడా ఆ రోజు ఒప్పందంలో ఉంది. వాస్తవానికి చాలా మండల కేంద్రాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు లేవు. దానికోసం హడ్కో లోనుకోసం 83 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు ప్రపోజల్సు పంపించాము. సాధ్యమైనంత త్వరలో అది రాబోతుంది. స్కూలు బిల్డింగ్సు, రోడ్సు డెవలప్‌మెంటు యాక్టివిటీస్‌కు జెఆర్‌వై క్రింద డబ్బులు ఇస్తారు. జెఆర్‌వై క్రింద 300 ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనాలు కావాలని కేంద్రప్రభుత్వాన్ని కోరడం జరిగింది. ఇంతవరకు సమాధానం రాలేదు. ఏది ఏమైనప్పటికి కూడా ఎన్నికైన పార్లమెంటు సభ్యులను, రాజ్యసభ సభ్యులను నియోజకవర్గం డెవలప్‌మెంటు ఫండ్సు నుంచి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఒక దానికి ఏడాప్టు చేసుకోవలసిందిగా కోరడం జరిగింది. గౌరవ శాసన సభ్యులను కూడా కోరుతున్నాను. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలేని మీ నియోజకవర్గంలో ఏదో ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లాపరిషత్తు జనరల్ ఫండ్సు నుంచి కాని నియోజకవర్గం డెవలప్‌మెంటు ఫండ్సు నుంచి కాని జెఆర్‌వై ఫండ్సు ఉన్నా అందులో నుంచి కాని మీరు సహకరించినట్లయితే తప్పకుండా 4, 5 సంవత్సరాలలో అన్ని మండల కేంద్రాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనాలు నిర్మించడానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

శ్రీ డి ఎస్.రెడ్యానాయక్.– అధ్యక్షా, మన రాష్ట్రంలో ఉన్నటువంటి వైద్యశాలలు మెరుగుపర్చడానికి రాష్ట్రప్రభుత్వం 1995 నుంచి 2001 వరకు 518 కోట్ల రూపాయలు అప్పుగా తీసుకొచ్చి చర్యలు తీసుకొంటామని అంటున్నారు. జిల్లా ఆసుపత్రులలో, కమ్యూనిటీ ఆసుపత్రులలో వైద్యవిధాన పరిషత్తు ఆసుపత్రులు ఎక్కడెక్కడ తీసుకొన్నారు? 1995–96లో 518 కోట్ల రూపాయలు డబ్బు ఇప్పుడు వస్తున్నదా, ఈ 518 కోట్ల రూపాయలలో 6, 7 సంవత్సరాలలో సంవత్సరానికి ఎంత వస్తుంది? వరల్డు బ్యాంకు ఇచ్చిన తరువాత మీరు పని మొదలు పెడతారా? మీరు పని పూర్తిచేసిన తరువాత రీఎంబర్సు చేసుకొంటారా? తెలంగాణా ప్రాంతంలో ఉన్న వరంగల్ జిల్లాకు చాలా ప్రాముఖ్యత ఉన్నది. ఎంజిఎం ఆసుపత్రి ఉన్నది. వేలాదిమంది రోగులు రోజూ వచ్చి పోతుంటారు. అక్కడ

సర్వైనటువంటి వసతులు లేవు. మందులు లేవు. రోజు ఆసుపత్రిని శుభ్రం చేసేదానికి, ఫినాయిల్ కూడా లేదు. అటువంటి పరిస్థితులలో ఎంజిఎం ఆసుపత్రి ఉన్నది. ఇందులో మీరు ఇన్‌క్లూడ్ చేశారా? లేదా? ఇంజ్యూరు అయితే అక్కడ అడిగేవారు లేరు. ఎవరికి బాధ్యత లేదు. ఆసుపత్రులు మెరుగుపర్చడానికి ఎక్విప్‌మెంటు, ఎక్స్‌రే, ఇవన్నీ టేకప్ చేయడానికి మీరు ఈ ఆసుపత్రిని ఈ ప్రాజెక్టులో ఇన్‌క్లూడ్ చేస్తారా? పి.హెచ్.సి.లలో వసతులు సరిగా లేవు. వీటిని కూడా మెరుగుపరిచే అవసరం ఉంది. పిహెచ్‌సిలు కూడా ఈ స్కీమ్ క్రిందకు తీసుకొస్తారా?

శ్రీ ఎ. మాధవరెడ్డి:– అధ్యక్షా, ఇది నాలుగు ఫేజ్‌లుగా టేకప్ చేయడం జరుగుతున్నది. వరల్డు బ్యాంకు నిధులు రానప్పటికి రాష్ట్రప్రభుత్వం ఖర్చుచేసి తరువాత రీఎంబర్సు చేయడం జరుగుతుంది. వరల్డు బ్యాంకు నుంచి 995లో 13 కోట్ల 4 లక్షల రూపాయలు, 1996లో 30 కోట్ల 32 లక్షలు, 1997లో 51 లక్షలు, 1998లో 69.97 లక్షలు, 1999 లో 69.11 లక్షలు, 2000 సంవత్సరంలో 69.11 లక్షలు, 2001 సంవత్సరంలో 103 కోట్ల 99 లక్షలు, 2002లో 26.73 కోట్ల రూపాయలు ఈ విధంగా ఖర్చుచేయడం జరుగుతుంది. వరంగల్లులో కూడా కొన్ని ఆసుపత్రులు తీసుకోవడం జరిగింది. ఎక్కడైతే బెడ్సు తక్కువగా ఉన్నాయో అక్కడే ఇవి అన్నీ ఇన్‌క్లూడ్ చేయడం జరిగింది. గతంలో 9,651 బెడ్సు ఉంటే ఇప్పుడు 14 వేల బెడ్సుకు పెంచడం జరిగింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఉన్న ఇబ్బందులు, సమస్యలు మీ అందరికి తెలుసు. అందరూ అనుభవం ఉన్నవారు, ఎందుకంటే దాచుకోవలసింది ఏమీ లేదు. ఉన్న పరిస్థితులలో చాలా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో భవనాలు లేవు. ఎక్విప్‌మెంటు లేదు. కొన్ని సమస్యలు ఉన్నాయి. వాటిని సమర్థవంతంగా పనిచేసేదానికి, అప్‌గ్రేడు చేసే ఆలోచన ఉన్నది. ఎంజిఎం ఆసుపత్రి గురించి అడిగారు. ఆల్‌రెడీ సరిపోను బెడ్సు ఉన్నాయి. అందుకని దీనిలో ఇన్‌క్లూడ్ చేయలేదు.

శ్రీ జి శ్యాంసుందర్ శివాజీ:– అధ్యక్షా, 1995 సంవత్సరం క్యాలెండరు ఇయర్ ఇప్పటికే మొదలుపెట్టడం జరిగింది. ఈ ఆర్థిక సంవత్సరంలో ఎంత కేటాయింపు జరిగింది? 1995–96 ఆర్థిక సంవత్సరానికి గాను ఏ ఏ జిల్లాలో ఏ ఏ ఆసుపత్రులు అభివృద్ధి చేయడానికిగాను నిర్ణయం చేయడం జరిగింది?

శ్రీ ఎ. మాధవరెడ్డి:– అధ్యక్షా, రాష్ట్రప్రభుత్వం సుమారు 10.48 కోట్ల రూపాయలు ఖర్చు చేయవలసిన అవసరం ఉంది. ఖర్చు చేసిన తరువాత రీఎంబర్సుమెంటు జరుగుతుంది. ఆసుపత్రులు కావాలంటే లిస్టు సభ్యులకు అందచేస్తాను.

శ్రీ టి. నాగేశ్వరరావు:– అధ్యక్షా, అస్తవ్యస్తంగా ఉన్నటువంటి ఆసుపత్రులకు ఈ 1995 సంవత్సరానికి 30 కోట్ల రూపాయలు ప్రత్యేకంగా కేటాయించడం జరిగిందని చెప్పారు. పనులు మొదలుపెట్టారా? ఏ దశలో మీ శాఖ పయనిస్తూ ఉంది. నిధులు వచ్చే లోపల గౌరవసభ్యులు చెప్పినట్టు ఫినాయిల్‌తో కాకపోయినా కనీసం ఉన్నటువంటి

మనుష్యులతో వేపుర్లతో ఉడ్చించే పద్ధతిని ఈ వైద్య ఆరోగ్య శాఖమంత్రి కల్పిస్తారా? రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి ఆసుపత్రుల పరిస్థితిని ఆయన చెబుతున్నారు. మీ అందరికీ తెలుసు, నాకు తెలుసు అని. దానిని జాగ్రత్త చేయడానికి ప్రత్యేకమైనటువంటి చర్యలు ఈ ప్రభుత్వపరంగా తీసుకోవడం జరుగుతుందా లేదా? కేవలం ప్రపంచ బ్యాంకు నిధులు వస్తేనే తప్ప మనం పూజా కార్యక్రమం మొదలుపెట్టామా అని మంత్రిగారిని అడుగుతూ సెలవు తీసుకొంటున్నాను.

9 00 ఉ. శ్రీ ఎ మాధవరెడ్డి - నేను మొదటే చెప్పాను ఎందుకంటే ఫోర్ ఫేజెస్‌లో టేకప్ చేయడం జరుగుతుంది. అవసరం అయితే ఆ లిస్టు కూడా గౌరవసభ్యులందరికి అందజేయడం జరుగుతుంది. మెయిన్‌టినెన్స్ విషయం వచ్చేటప్పటికి, క్లీన్‌నెస్ విషయం వచ్చేటప్పటికి గౌరవసభ్యులు తుమ్మల నాగేశ్వరరావుగారు అడిగారు ఈ సంవత్సరం పి హెచ్. స ల మెయిన్‌టినెన్స్‌కి మిగతావాటికి పెంచిన సంగతి మీకు తెలుసు పి హెచ్ సి.కి సంవత్సరానికి 30వేల నుంచి రు.5 వేలకు పెంచాము టీచింగ్ హాస్పిటల్స్‌లో రు.6 వేలు ఉంటే ఈ రోజు బెడ్‌కు రు. 10,500 వరకు పెంచాము. అంతేకాకుండా వైద్య విధాన పరిషత్తు వాటిని కూడా రు. 7,500కు పెంచడానికి ఆలోచించడం జరుగుతూ ఉంది. డైట్ విషయంలో రు. 5 నుంచి రు. 10 లకు పెంచాలన్న ఆలోచనతో ఉన్నాము. ఇండియన్ మెడిసన్ డిస్పెన్సరీస్‌లో సంవత్సరానికి కేవలం మూడువేలు ఇస్తున్నాము. అది రు. 10 వేలకు పెంచే ఆలోచనలు ఉన్నాయి రోజురోజుకు పెరుగుతున్న ధరలను దృష్టిలో ఉంచుకొని, మరి ఇవన్నీ కొన్ని సంవత్సరాలుగా పెంచకుండా ఉన్న విషయం దృష్టిలో ఉంచుకొని పెంచాలని, తుమ్మల నాగేశ్వరరావుగారు గౌరవసభ్యులు చెప్పినట్లుగా తప్పకుండా ఇప్పటినుంచి వాటిని మెయిన్‌టియిన్ చేయడములో అయితేనేమి, క్లీన్‌గా చేయడములో అయితేనేమి దానికి ప్రజా ప్రతినిధుల సహకారం, మీ అందరి సహకారం ఉండాలి. మీ సహకారం ఉన్నట్లయితే తప్పకుండా ఈ ప్రభుత్వం వీటిని మెరుగుపరచడానికి కృషి చేస్తుందని ఈ సందర్భముగా తెలియజేస్తున్నాను.

డాక్టర్ ఎస్. వేణుగోపాలాచారి (నిర్మల్):- గతములో కొన్ని కారణాల వల్ల ఈ మంత్రిగారు సెలవిచ్చినట్లుగా ఫస్టు, సెకండ్, థర్డ్, పోర్త్ ఫేజీలు అని కొన్ని హాస్పిటల్స్ చేశారు. ప్రాథమిక దృష్టి లేకుండా, ఉదాహరణకు అదిలాబాదు జిల్లాలోని నిర్మల్, ఉట్నూరు గిరిజన ప్రాంతాలకు సంబంధించినవి. వాటిని నాల్గవ ఫేజ్‌లో ఇన్‌క్లూడ్ చేయడం అంటే అది ముందే బేక్‌వర్డ్ జిల్లా. అటువంటి వాటికి గవర్నమెంటు మొట్టమొదట ఖర్చుపెడితే తరువాత వరల్డ్ బ్యాంకు సహాయముతో రీయింబర్స్ చేసుకొనే పరిస్థితి ప్రభుత్వానికి ఉంది. గిరిజన ప్రాంతాలు, వెనుకబడిన ప్రాంతాం యొక్క ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకోవాలి. పి.హెచ్.సీ.లు న్నాయి కాని డాక్టర్స్ లేరు. ఒకే డాక్టరు ఆరు పి.హెచ్.సి.లకు ఇన్‌ఛార్జిగా ఉన్న పరిస్థితి ఉంది. కనుక అక్కడ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్రియేట్ చేస్తే డాక్టర్స్ వచ్చే అవకాశాలు ఉన్నాయి. మంత్రిగారు ఇది పరిశీలిస్తారా అని మీద్వారా అడుగుతున్నాను.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– ఈ హాస్పిటల్స్‌ను ఐడెంటిఫై చేయడములో – వైద్య, విధాన పరిషత్తు ఆ రోజు తెలుగుదేశం ప్రభుత్వములో మొదలుపెట్టి ఇవన్నీ కూడా అభివృద్ధి చేయాలని ఆలోచన తలపెట్టిన సందర్భంలోనే, 1993లో వరల్డ్ బ్యాంకు టీమ్ అయితేనేమి, మన ప్రభుత్వానికి సంబంధించిన అధికారులు అయితేనేమి పర్యటించి అక్కడ బేక్‌వర్డ్‌నెస్, అదే విధంగా అక్కడ ఉండే జనాభాను దృష్టిలో ఉంచుకొని 150 హాస్పిటల్స్‌ను ఐడెంటిఫై చేయడం జరిగింది. అదే విధంగా వేణుగోపాలాచారిగారు అడిగినట్లుగా నవంబరులోనే అగ్రిమెంట్ అయింది. ఈ రోజు ఎక్కడెక్కడయితే ప్లేసెస్ లేకుండా ఉన్నాయో కొన్ని హాస్పిటల్స్ విషయములో ఈ రోజు ఎస్టిమేట్స్ చేయలేని అలాంటి పరిస్థితిలో సరయిన ప్లేస్ ఉంటే సరయిన అవకాశాలు ఉన్న వాటిని మొదలు ఫస్ట్ ఫేజ్‌లో తీసుకోవాలని ఉంది. ఫస్ట్ సెకండ్ ఫేజ్‌లకు రెండు మూడు నెలల డిఫరెన్స్ ఉంటుంది. అక్కడ ఉన్న దానిని బట్టి ఈ రోజు ఎస్టిమేట్స్ చాలావరకు ప్రిపేర్ అయినాయి. వరల్డ్ బ్యాంకు కూడా అప్రూవల్ ఇవ్వవలసి ఉంది. ఆల్‌రెడీ ప్రిపేర్ అయినాయి కాబట్టి, ఇంక బేక్‌వర్డ్‌నెస్ దృష్టిలో ఉంచుకొని ఆ ప్రాంతాలను దృష్టిలో ఉంచుకొని అవసరం అయితే సెకండ్, థర్డ్ ఫేజ్‌లలో తీసుకు వచ్చి పూర్తిచేయడం జరుగుతుంది. దీనికిగాను వరల్డ్ బ్యాంకువారు ఒప్పుకోవలసిన అవసరం ఉంటుంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నకిరేకల్):– నల్లగొండ జిల్లాలో నకిరేకల్ తాలూకా కేంద్రము అయినప్పటికి ఆ హాస్పిటల్ స్థాయిని పెంచకుండా ఉండడానికి కారణం ఏమిటి? ఆ హాస్పిటల్‌ను అప్‌గ్రేడ్ చేయడానికి ఈ స్కీములో చేరుస్తారా? నల్లగొండ జిల్లా ఆసుపత్రి ఏ స్టేజీలో ఉంది. ఇప్పుడు అధ్వాన్నమైన పరిస్థితి ఉంది. 19 మంది డాక్టర్లకు 7 మంది మాత్రమే ఉన్నారు. 11 మంది డాక్టర్స్ లేరు. తమరితో చెప్పుకున్నాక ఉన్న సూపరింటెండెంటు కూడా పోయాడు. ప్రసవించడానికి వచ్చినటువంటి వారికి కనీస సౌకర్యం లేకుండా పోయింది. ఇది మరీ ఘోరంగా ఉంది. దానిని ఎట్లా సరిచేస్తారో చెప్పమని కోరుతున్నాను. పి.హెచ్.సి.ల కాడికి వచ్చేటప్పటికి ఢిల్లీ ప్రభుత్వానికి జె.ఆర్.వై. క్రింద ఇవ్వమని వ్రాశాము. ఇక్కడ ఎమ్.ఎల్.ఏ.లు, ఎమ్.పి.లు ఏమైనా ఇవ్వండి చేస్తాము అంటే రొట్టె దొరికింది. అద్దుకు తిందాము అన్నట్లుగా ఉంది. అద్దుకు తిందామని చెపుతున్నారు తప్ప మరేం లేదు. మన ప్రభుత్వం ఎన్ని పిహెచ్‌సి కేంద్రాలకు చేస్తారు. మీరు అన్ని మండలాలకు పి.హెచ్.సి.లు విస్తరించారు. అవి ఒక చోట కొట్లో ఉంటే ఒక చోట ఒక రూములో ఉన్నాయి. అక్కడ అసలు ప్రసవించడానికి అవకాశమే లేదు. అసలు ఏ విధమైన సౌకర్యాలు లేకుండా ఉన్నాయి కనుక కనీసం సంవత్సరానికి ఇన్ని అని ఫేజ్‌డ్ మేనర్‌లో ఆ విధంగా నిర్మిస్తారా, ఎట్లా నిర్మిస్తారో దయచేసి చెప్పమని కోరుతున్నాను.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– నేను మొదలే చెప్పాను. జె.ఆర్.వై. ఫండ్స్ కాకుండా హాడ్కో లోన్ నుంచి కూడా సుమారు 83 పి.హెచ్.సి.లకు ఎక్కడయితే స్థలాలు ఉన్నాయో అవన్నీ కూడా ప్రపోజల్స్ పంపించాము. వారి నియోజకవర్గంలోని కేతపల్లి, కట్టంగూడలలో స్థలాలు వారు ఇచ్చారు. అటువంటివి ఇన్‌క్లూడ్ చేయడం జరిగింది. నల్లగొండ హెడ్‌క్వార్టర్స్ హాస్పిటల్స్ విషయములో అన్నారు. ఈ సంవత్సరం టేకప్ చేయబోతున్నాము ఎస్టిమేట్స్ అయిపోయాయి. వరల్డ్ బ్యాంకు అనుమతి పొందిన తరువాత టెండర్స్ పిలవడం జరుగుతుంది. సుమారు రు. 5 కోట్లు ఖర్చు పెట్టి బిల్డింగ్ కట్టించబోతున్నామని ఈ

సందర్భముగా మనవిచేస్తున్నాను. నకెరికల్ హాస్పిటల్ గురించి అడిగారు. వాస్తవానికి రాష్ట్రములో చాలా నియోజకవర్గాలలో పాపులేషన్ బాగా ఉండి కూడా అక్కడ ఒకరిద్దరు డాక్టర్స్‌తో నడుస్తున్నాయి. అందుకని ఈ మధ్యనే మేము ఆఫీసర్స్‌తో చర్చించి నియోజక వర్గాల హెడ్‌క్వార్టర్స్ హాస్పిటల్స్ అప్‌గ్రేడ్ చేయడానికి అయితేనేమి, మండలాలలో ఉండే హాస్పిటల్స్ అంటే వైద్య, విధాన పరిషత్తులో చూపెట్టకుండా మిగిలిన హాస్పిటల్స్ గురించిన వాటిని అయితేనేమి, డివిజన్ హెడ్‌క్వార్టర్స్‌లో హాస్పిటల్స్ అయితేనేమి వాటిమీద ఒక రిపోర్టు, కంప్లీట్‌గా తయారు చేసి ఇవి ఏవయినా హాస్పిటల్స్‌ను అప్‌గ్రేడ్ చేయడానికి ఒక ప్రాజక్టు ద్వారా టేకప్ చేయాలని ఆలోచిస్తున్నాము. నేషనల్ హైవే మీద వారు చెప్పినట్లుగా హైదరాబాదు నుంచి వెడుతుంటే ఏక్సిడెంట్ అయితే సూర్యాపేటలో తప్ప విజయవాడకు వెళ్ళవలసిన పరిస్థితులు ఉన్నాయి. అలాగే బెంగుళూరు, బొంబాయి రోడ్స్ ఈ నేషనల్ హైవేస్ మీద 50 కిలోమీటర్స్‌కి ఒక 30 బెడెడ్ హాస్పిటల్ ఏర్పాటు చెయ్యాలి. ఇవన్నీ డబ్బులతో కూడుకున్నవి, మన ఆర్థిక పరిస్థితి మీ అందరికి తెలుసు. ఉన్న వనరులను ఇంకా పెంచుకొని వరల్డ్ బ్యాంకు సహాయం లేక ఇంకో విధంగానో చేయాలని ప్రభుత్వము ఎప్పటికప్పుడు ఆలోచనలు చేస్తున్నది.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ (పెదకూరపాడు) :- మంత్రిగారు మండల హెడ్‌క్వార్టర్స్‌లో ఉన్నటువంటి పి.హెచ్.సీ.లను 30 బెడెడ్ హాస్పిటల్స్‌గా చేయడానికి ప్రయత్నాలు చేస్తూ ఉన్నారు. ప్రభుత్వం కొన్ని పి.హెచ్.సీ.లను 30 బెడెడ్ హాస్పిటల్స్ క్రింద అప్‌గ్రేడ్ చేస్తూ జి వో ఇచ్చింది. ఎన్నో హాస్పిటల్స్ ఇవ్వడం జరిగింది. నాకు తెలిసినంతవరకు ఆ హాస్పిటల్స్‌కి ఎమౌంట్ కూడా రిలీజ్ చేసింది. అవి కంటిన్యూ చేస్తారా? ఏ ఏ ప్లేసెస్‌లో పి హెచ్ సీ లను 30 బెడెడ్ హాస్పిటల్స్‌గా అప్‌గ్రేడ్ చేయడం జరిగింది? వాటికి ఫండ్స్ రిలీజ్ చేసి ఇటువంటివి కంటిన్యూ చేస్తారా? కంటిన్యూ చేయాలంటే ఏ స్టేజ్‌లో ఉన్నాయి నా కానిస్టిట్యుయన్సీ పెదకూరపాడులో 30 బెడెడ్ హాస్పిటల్ చేయడానికి జి వో లో శాంక్షన్ చేయడం జరిగింది. దాని స్థల సేకరణ కూడా చేయడం జరిగింది. దాని పరిస్థితి ఎంత వరకు వచ్చిందో చెప్పగలుగుతారా?

శ్రీ ఎ. మాధవరెడ్డి:- నేను మొదలే చెప్పాను. ఎమ్ ఎన్.పి. క్రింద 93లో సుమారు 67 హాస్పిటల్స్‌ను అప్‌గ్రేడ్ చేసి 30 బెడెడ్ హాస్పిటల్స్‌గా మార్చడం జరిగింది. కన్నా లక్ష్మీనారాయణగారికి బాధనో, భయమో మేము చేస్తామో, చేయమనో కానీ మేము చెడు పనులు చేయము, మీరు చెడు పనులు చేసిపోయారు. చిన్న చిన్న ఊళ్ళల్లో కూడా..

(ఇంటరప్షన్స్)

అవసరం ఉన్న దగ్గర, అవసరం లేని దగ్గర కూడా 30 బెడెడ్ హాస్పిటల్స్ మంజూరు చేయడం జరిగింది. ఉదాహరణకు చెప్పాలంటే లద్దగిరిలో అక్కడ ఒక డాక్టర్ ఉంటే ఎక్కువ అక్కడ 30 బెడెడ్ హాస్పిటల్ మంజూరు చేశారు. మాజీ ముఖ్యమంత్రిగారి స్వంత ఊరిలో అవసరం ఉన్నా లేకపోయినా మంజూరు చేసినప్పటికీ మేము ఆపలేదు. మీరు మంజూరు చేసినవి, మేము ఆపేవారం కాదు, తప్పకుండా ఇంప్లిమెంట్ చేస్తాము. లద్దగిరి, చిన్న ఊరిలో 30 బెడెడ్ హాస్పిటల్ మంజూరు చేస్తే మేము కట్టిస్తున్నాము, దానిని ఆపలేదు.

శ్రీమతి వై· సీతాదేవి(ముదినేపల్లి):- కొల్లూరు ప్రాంతమైన కైకలూరులో ఎరస్టువైల్ తాలూకా ఆసుపత్రి· ఇందులో దానిని ఇన్క్లూడ్ చేయలేదు· ఎందుకంటే దాదాపు లక్షన్నర జనాభా ఉన్నారు· ఆ హాస్పిటల్ను వరల్డ్బ్యాంకు స్కీముక్రింద ప్రతిపాదించారా లేదా? లక్షన్నర, రెండు లక్షల జనాభాకు ఆ ప్రాంతములో ఒకటే హాస్పిటల్ ఉంది· మంత్రిగారు పరిశీలించి దానిని టేకప్ చేయమని అడుగుతున్నాను·

9·10 ఉ· శ్రీ ఎ· మాధవరెడ్డి:- అధ్యక్షా, మొదలే చెప్పాను· 1993లో వరల్డ్ బ్యాంక్, మన రాష్ట్రానికి సంబంధించిన అధికారులు కూడా పర్యటించి ఐడెంటిఫై చేయడం జరిగింది· ఆల్రెడీ అప్రూవల్ కూడా అయిపోయింది· సిగ్నేచర్ కూడా అయి పోయింది· ప్లాన్స్, ఎస్టిమేట్స్ అన్నీ ప్రిపేర్ అయిపోయాయి· ఇప్పుడు అందులో ఇంక్లూడ్ చేయాలంటే, 150 కోట్లు ఎక్కువ చేయాలంటే డబ్బులుకావాలి· వరల్డ్ బ్యాంక్ పర్మిషన్ కావాలి· కాబట్టి అలాంటి హాస్పిటల్స్ అన్నింటికీ కలిపి సెపరేట్ స్కీము తయారు చేద్దామని సీతాదేవిగారికి చెపుతున్నాను· అప్గ్రేడ్ చేయవలసినవి ఇంకా 300, 400 ఉంటాయి· వాటిని ప్రపంచ బ్యాంకు సహాయంతో గాని, మరోవిధంగా గాని అప్గ్రేడ్ చేయాలని ప్రయత్నం చేస్తాం· కాని ఇందులో మాత్రం ఇంక్లూడ్ చేయడానికి వీలులేదని మనవిచేస్తున్నాను·

Sri Asaduddin Owaisi:- Mr. Speaker Sir, The answer does not tell us in what time the hospitals receive the funds.

Secondly, in the Old City, only two hospitals were identified. I would like to know from the Hon'ble Minister whether some more hospitals will be identified in Old City or not. Lastly, in my constituency, there is a hospital called "Palem" which caters to the needs of not less than 75,000 people. If that hospital is not already included in the scheme, I request the Hon'ble Minister to include that hospital atleast now in the scheme.

శ్రీమతి వై· సీతాదేవి:- నిజాంపట్నం హాస్పిటల్ గురించి చెప్పలేదు·

శ్రీ ఎ· మాధవరెడ్డి:- గౌరవసభ్యులు ఓవైసీగారు అడిగినట్లుగా హైదరాబాదుకు సంబంధించినవి కూడా కొన్ని ఇన్క్లూడ్ చేయడం జరిగింది· కింగ్కోఠి, నాంపల్లి, మలక్పేట, గోల్కొండ, శాలిబండ, బార్కాస్ - ఈ ఆరు హాస్పిటల్స్ను కూడా వైద్య విధాన పరిషత్ క్రింద ఇంక్లూడ్ చేయడం జరిగింది· వాటిని డెవలప్ చేయడం జరుగుతుందని కూడా తెలియజేస్తున్నాను·

175–

*681.–శ్రీ పి. రాములు (అచ్చంపేట):– చిన్నతరహా, మధ్యతరహా నీటిపారుదల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) అచ్చంపేట నియోజకవర్గంలోని అమ్రాబాదు మండలంలో దారవాగు ప్రాజెక్టుపై సర్వే ఏదైనా జరిపినారా;

(ఆ) అయినచో ఎంత విస్తీర్ణం గల భూమికి నీటి పారుదల జరిగే అవకాశమున్నది ప్రాజెక్టు పనుల నిర్వహణ ఎప్పటిలోగా చేపట్టే అవకాశమున్నది?

మధ్యతరహా, చిన్నతరహా సాగునీటి శాఖామంత్రి (డా. ఎం. పెదరత్తయ్య):– (అ) ప్రాథమియ దర్యాప్తు పూర్తిచేయడమయింది. ఈ ప్రాంతం రిజర్వు అటవీ ప్రాంతంలో గుట్టలు, మిట్టలతో కూడి, వన్యప్రాణి అభయారణ్యం "ప్రాజెక్టు టైగర్" మధ్యస్థ భాగంగా ఉన్నందున ఎటువంటి సర్వేలను నిర్వహించలేదు. అందువల్ల, దీనిని విరమించడమయింది.

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ పి. రాములు:– అధ్యక్షా, అమ్రాబాద్ మండలం భారతదేశంలోనే నల్లమల అటవీ ప్రాంతంగా ప్రసిద్ధి చెందిన ప్రాంతం. ఈ మండలం దాదాపు వంద చదరపు మైళ్ల విస్తీర్ణం కలిగి 50 గ్రామాలు కలిగి, 50 వేల జనాభా కలిగివుంటే అందులో దాదాపు 90 శాతం హరిజనులు, గిరిజనులే ఉన్నారు. వారికి శాశ్వతమైన నీటి పథకాలు గాని, జీవనాధారం గానీ లేదు. అక్కడి ప్రజలు దారిద్ర్యరేఖకు దిగువన జీవిస్తున్నారు. వారికి ప్రభుత్వం ఎన్ని సౌకర్యాలు కల్పించినా తాత్కాలికంగానే ఉంటున్నాయి తప్ప ప్రయోజనం లేకుండా ఉంది. దారవాగు ప్రాజెక్టు అనేది అక్కడి ప్రజల చిరకాల వాంఛ. అక్కడ ఈ ప్రాజెక్టును నిర్మిస్తే దాదాపు 15,000 ఎకరాలకు నీటిపారుదల సౌకర్యం కలిగి శాశ్వతంగా ప్రజలకు జీవనోపాధి ఏర్పడుతుంది. అయితే అక్కడ ఉన్న వన్యమృగాల ప్రాజెక్ట్ ఉందని మంత్రిగారు తెలియజేశారు. ఎక్కడ వన్య మృగాలు గ్రామాలలోకి వెళ్లి పశువులను, మనుషులనూ చంపడం జరిగింది. అక్కడ ప్రాజెక్టు నిర్మిస్తే దాదాపు 15వేల ఎకరాలకు నీటి పారుదల సౌకర్యం కలిగి ప్రజానీకానికి శాశ్వత జీవనోపాధి కలుగుతుంది కాబట్టి ఆ ప్రాజెక్టును నిర్మించాలని కోరుతున్నాను. అక్కడ మరో సమస్య కూడా ఉంది, అదేమిటంటే అది నక్సలైట్ ప్రాంతం. వారు ఈ ప్రాజెక్టు కోసం ఎన్నోసార్లు ప్రకటనలు చేయడం జరిగింది. అందువల్ల అధికారులు ప్రాజెక్టు నిర్మించే విషయంలో ప్రభుత్వానికి తగు సలహాలు ఇవ్వాలని, మంత్రిగారు కూడా ఈ విషయంలో తగు నిర్ణయం తీసుకోవాలని మీద్వారా కోరుతున్నాను.

డా. ఎం. పెదరత్తయ్య:– అధ్యక్షా, అక్కడ టైగర్ ప్రాజెక్టు ఉంది కాబట్టి ప్రాజెక్టు నిర్మాణానికి పర్మిషన్ దొరకదు. ఇక అక్కడ జరిపిన ప్రిలిమినరీ సర్వేలో తేలింది ఏమిటంటే 900 ఎకరాలకు మాత్రమే 175 మిలియన్ క్యూబిక్ ఫీట్ వాటర్ ఎవైలబుల్‌గా ఉంటుంది. ఆ ప్రాంతంలో ఆయకట్టు కూడా లేదు. ఏమైనా అది వన్యమృగ ప్రాంతం

కాబట్టి ఎట్టి పరిస్థితులలో పర్మిషన్ రాదు కాబట్టి ఈ ప్రతిపాదనను డ్రాప్ చేసుకొన్నాం.

శ్రీ పి. నాగేశ్వరరావు (ఖమ్మం):– సర్, గుట్టలు, మిట్టలూ ఉన్న ప్రాంతంలో నివసిస్తున్న ఎస్.సి., ఎస్.టి.లకు నీటి వనరులు కల్పించాలంటే అనివార్యంగా రిజర్వ్ ఫారెస్టునుంచి కొంత మినహాయింపు పొందాలి. అందుకు ఒకే ఒక ఆల్టర్నేటివ్ ఏమిటంటే అభయారణ్యంలోని కొంత భూమి తీసుకొంటే దానికి బదులుగా వేరేచోట సోషల్ ఫారెస్టరీని పెంచడానికి ప్రభుత్వం విల్లింగ్‌నెస్ ఇస్తే ప్రాజెక్టు నిర్మాణానికి అనుమతి ఇచ్చే అవకాశం ఉంది. ఎస్.ఎల్.బి.సి. కి కూడా కొన్ని ప్రాబ్లమ్స్ ఉన్నాయి. అప్పరాల్ అది గిరిజనులు వుండే ప్రాంతం కాబట్టి అక్కడ ప్రాజెక్టు నిర్మాణానికి సర్వే చేయించండి.

డా. ఎం. పెదరత్తయ్య:– పరిశీలిస్తాము అధ్యక్షా.

176–

*216.–సర్వశ్రీ వంకా సత్యనారాయణ (పెనుగొండ), జి.ఎస్.ఎస్. శివాజీ, ఎస్.వి. చిన అప్పలనాయుడు (బొబ్బిలి), బి. వెంకటేశ్వరరావు (మధిర), ఎన్. రాఘవ రెడ్డి, సిహెచ్. రాజిరెడ్డి (జనగామ), ఎన్. రామమోహనరావు (మంగళగిరి), జె. వెంకయ్య (అల్లూరు), శ్రీమతి పి. భారతి (సత్తెనపల్లి):– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) వంశధార ప్రాజెక్టు రెండవదశకు సంబంధించి ఒరిస్సా రాష్ట్ర ప్రభుత్వంతో మన రాష్ట్రప్రభుత్వం ఒప్పందానికి వచ్చిందా;

(ఆ) సదరు ప్రాజెక్టు రెండవదశను ఎప్పుడు చేపడతారు. సదరు ప్రాజెక్టు అంచనా వ్యయం ఎంత;

(ఇ) ఈ ప్రాజెక్టు క్రింద శ్రీకాకుళం జిల్లాలో ఎంత విస్తీర్ణం గల భూమికి నీటి పారుదల జరిగే అవకాశమున్నది?

ముఖ్యమంత్రి తరఫున మధ్యతరహా, చిన్నతరహా నీటిపారుదల శాఖామంత్రి (డా. ఎం. పెదరత్తయ్య):– (అ) అవునండీ. ఉభయ రాష్ట్రాల ముఖ్యమంత్రులు 31–12–94 తేదీన ఒక ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు. పర్యవసానంగా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నేరెడి బ్యారేజి నిర్మాణపు పనులను చేపట్టేందుకు ఒరిస్సా ప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకరించింది. అయితే ఇది జలాల పంపకానికి, ముంపుకు గురయ్యే ఒరిస్సా భూభాగానికి సంబంధించిన కొన్ని షరతులకు లోబడి ఉంటుంది.

(ఆ) కేంద్ర జలసంఘం నుండి ఆమోదం అందిన తక్షణమే వంశధార ప్రాజెక్టు, 2వ దశకు సంబంధించిన పనులను చేపట్టడమవుతుంది. 1994–95 ఎస్.ఎస్.ఆర్. ననుసరించి వంశధార ప్రాజెక్టు 2వ దశ పనుల అంచనా వ్యయం సుమారు రూ. 710.14కోట్లు.

(ఇ) వంశధార ప్రాజెక్టు రెండవదశ క్రింద సుమారు 43,114 హెక్టార్లు అంటే 1,07,280 ఎకరాల విస్తీర్ణం సాగు క్రింద వస్తుంది.

శ్రీ వంకా సత్యనారాయణ:– అధ్యక్షా, ఒరిస్సా ప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకరించింది· అయితే, ఇది జలాల పంపకానికి, ముంపుకు గురయ్యే ఒరిస్సా భూభాగానికి సంబంధించిన కొన్ని షరతులకు లోబడి ఉంటుంది అని సమాధానమిచ్చారు· ఆ షరతులేమిటో వివరిస్తారా? ఇక కేంద్ర జలసంఘం నుండి ఆమోదం అందిన తక్షణమే వంశధార ప్రాజెక్టు 2వ దశకు సంబంధించిన పనులను చేపట్టడమవుతుంది అని కూడా సమాధానంలో పేర్కొన్నారు· కేంద్ర జల సంఘంనుండి ఆమోదం రాకపోవడానికి కారణం ఏమిటి? వారు ఏమైనా క్వెరీ వేశారా? దానికి మనం సమాధానం వ్రాశామా? మన అలసత్వంవల్ల ఆలస్యమవుతోందా? వారి సందేహాలకు సకాలంలో సమాధానాలు పంపించకపోవడంవల్ల ఆలస్యమైందా అనేది సెలవిస్తారా?

డా· ఎం· పెదరత్తయ్య:– అధ్యక్షా, షరతులేమిటంటే అక్కడ అందుబాటులో వున్న వాటర్‌లో 50, 50 పర్సెంట్ షేర్ చేసుకోవడం ఒకటి· ఇక మరో విషయం ఏమిటంటే ఆ రాష్ట్ర భూభాగంలో 106 ఎకరాలు ముంపుకు గురి అవుతోంది· బేక్ వాటర్ ఫ్లో మూడు కిలోమీటర్లకు మించకుండా ఉండాలన్నది మరో విషయం· ఇక మన ఇంజనీర్–ఇన్–చీఫ్, ఒరిస్సా ప్రభుత్వ ఇంజనీర్–ఇన్–చీఫ్ కలిసి ఒక కమిటీగా ఏర్పాటై డిజైన్స్ మొదలైనవి పూర్తిచేశాక కూడా సంవత్సరానికి ఒకసారి వారి పరిధిలో సూపర్‌విజన్ చేయాలన్న షరతు కూడా ఉంది· ఈ విధమైన షరతులతో కూడుకొని ఉంది· ఇక ఒరిస్సా రాష్ట్రంనుంచి వచ్చిన అబ్జక్షన్స్‌వల్ల సెంట్రల్ వాటర్ కమిషన్ క్లియరెన్స్ ఇవ్వలేదు· అందువల్ల ఒరిస్సా రాష్ట్రంతో ఎగ్రిమెంట్ కంప్లీట్ అయితే సెంట్రల్ వాటర్ కమిషన్ అనుమతిస్తుంది·

డా· జి· శ్యాంసుందర్ శివాజీ:– అధ్యక్షా, నేను శాసనసభకు మూడుసార్లు ఎన్నిక కావడం జరిగింది· ప్రతి శాసనసభలోనూ ఈ ప్రశ్న వస్తూనే ఉంది· కాని దీనికి సంబంధించిన పనులు ముందుకు వెళ్లడం లేదు· మన ముఖ్యమంత్రిగారు ఒరిస్సా ముఖ్యమంత్రిగారితో ఈ విషయమై చర్చలు జరిపారంటే శ్రీకాకుళం ప్రజలకు కాస్త ఆశాజనకంగా కనిపించింది· అయితే ప్రస్తుత సమాధానాన్ని బట్టి చూస్తే ఇంకా తాత్సారం జరుగుతుందేమోనన్న భయం కలుగుతోంది· ఇప్పుడు మంత్రిగారు ఏవైతే షరతుల గురించి వివరించారో ఆ షరతులకు సంబంధించి గతంలో ఒరిస్సా ప్రభుత్వంతో ఒక ఒప్పందానికి రావడం జరిగిందా లేక ఇంకా మంతనాలు పెండింగులో ఉన్నాయా?

9·20 ఉ· అదే విధంగా ఈ కేంద్ర జల వనరులకు సంబంధించి అనుమతి ఇంకా రావాలి అంటున్నారు· అసలు కేంద్ర జల వనరుల అనుమతి గురించి మన ప్రభుత్వం ఎప్పుడో వంశధార స్టేజ్–2 గురించి సిఫార్సు చేయడం జరిగింది· అయితే జాప్యానికి గల కారణాలు ఏమిటి? కనీసం ఈ సమీపంలో ఈ పరిధిలో అయినా సరే పనులు మొదలు పెట్టడం జరుగుతుందా, లేదా? స్పష్టంగా తెలియజేయాలని కోరుతున్నాను·

డా· ఎం· పెదరత్తయ్య:– సెంట్రల్ వాటర్ కమీషన్ దగ్గర పెండింగు ఉన్న అంశం లేదు· ఇందాక చెప్పిన షరతులతోబాటు ఒరిస్సా రాష్ట్రంతో సెన్సిటివిటీ స్టడీస్ అది కూడా ఒరిస్సా ప్రభుత్వం సెంట్రల్ వాటర్ కమీషన్ చేత చేయించవలసిన అవసరం ఉంది· అగ్రిమెంటు అయ్యే రోజుకు 3 నెలల లోపల అది పూర్తిచేసి ఇస్తామని చెప్పడం తరువాత చీఫ్ సెక్రటరీతో ఒక కమిటీ మన రాష్ట్రానికి రావాలని చెప్పి 28·2·95 అనుకుంటూ డేట్

కూడా ఫిక్స్ చేశారు. ప్రధానమంత్రిగారి స్టేట్ విజిట్ ఉన్నందువల్ల రాకపోవడం తరువాత ఆ సెక్రటరీ రిటైర్ కావడం 25.3.95న మన అధికారులు ఢిల్లీలో చర్చించి వీలయినంత త్వరలో డేట్ యివ్వమని చెప్పడం జరిగింది. వారు ఆ డేటు పంపించవలసిన అవసరం ఉంది.

శ్రీ టి. వెంకటేశ్వరరావు.– శ్రీకాకుళం జిల్లా పూర్తిగా వెనుకబడిన జిల్లా. ట్రైబల్ పీపుల్ ఉన్న జిల్లా. ఈ వంశధార ప్రాజెక్టు రెండవదశ విషయంలో గత 10 సంవత్సరాల నుంచీ శాసనసభలో చర్చ జరుగుతోంది. అసలు వంశధారకు కేంద్రప్రభుత్వం మరొకసారి జలవనరుల సంఘం అనుమతి ఇవ్వకపోవడం, మరొకసారి ఒరిస్సా ప్రభుత్వం అడ్డం పడిందనీ చెప్పారు. ఎన్.టి. రామారావుగారు ముఖ్యమంత్రి అయిన వెంటనే ఒక ఒప్పందానికి వచ్చినట్లు చెప్పారు. అందరూ సంతోషించారు. నెరడి బ్యారేజ్ చేపట్టేందుకు ఒరిస్సా ప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకరించిందని మీరు ఇచ్చిన సమాధానంలో ఉంది. ఆ రకంగా నిర్మాణ పనులు చేపట్టకపోతే ఎప్పుడు చేపడతారు? షరతులు వివరించలేదు. కేంద్ర జలవనరుల సంఘం ఆమోదం అందిన తక్షణమే అంటున్నారు. వాళ్ళు అడిగిన వివరాలు మనం వదిలిపెట్టామా? తక్షణమే మనం ఆమోదం పొందడానికి తీసుకున్న చర్యలు ఏమిటి? ఇప్పటికి తడిసి ముప్పందం అయింది. ఇది వరుసగా వాయిదా పడుతూ రావడంద్వారా రు.710.14 కోట్లు అవసరం అయింది. రెండు రెట్లు ఖర్చు పెరిగింది. వెనుకబడిన జిల్లాలకు ఎంతో కీలకమైన ప్రాజెక్టు విషయంలో లక్షా 7 వేల 280 ఎకరాలు సాగుకు రావలసిన దశ. ఎంతో కీలకమైనది. కేంద్రంతో, జలవనరుల సంఘంతో రాయబారాలు సాగించి పర్మిషన్ తీసుకుంటారా? దానికోసం మనం ఏమయినా లోపంచేశామా? నెరడి బ్యారేజ్ నిర్మాణం విషయంలో పని ప్రారంభం చేశారా?

డా. ఎం. పెదరత్తయ్య:– కేంద్రప్రభుత్వం ఏదయినా అడగడం మనం చేయక పోవడం లేదు. వారు ఫైనల్గా ఒక మాట చెప్పారు. ఒరిస్సా రాష్ట్రం కూడా కంకరెన్సు ఇస్యూ వాళ్ళ దగ్గర కూడా క్లియర్గా ఉంది. షరతులు ఏమిటో నేను ఇందాకనే చెప్పాను. ఎవైలబిలిటీ వాటర్ ఫిఫ్టీ ఫిఫ్టీ షేర్ చేసుకోవడం, ఒరిస్సా స్టేట్కు సంబంధించిన ల్యాండ్ 106 ఎకరాలు మించకుండా ఇవ్వడం, బ్యాక్ ఫ్లో వాటర్ 3 కి.మీ. కంటే ఎఫెక్టు లేకుండా డిజైన్ ఏర్పాటు చేసుకోవడం. సెన్సిటివిటీ స్టడీస్ వారే చేసి ఇవ్వాలి. మూడు నెలల లోపు ఇస్తామని చెప్పి దానికోసం డేట్స్ ఇచ్చి పోస్ట్పోన్ చేయడం జరిగింది.

శ్రీ టి. వెంకటేశ్వరరావు:– ఒరిస్సా ప్రభుత్వంతో ఒడంబడిక కుదిరిన తరువాత వాళ్ళ ఆటంకం ఏమిటి? ఇది అర్థం కావాలి. ఒకవైపు ఒడంబడిక కుదిరింది అంటున్నాము. కేంద్రప్రభుత్వంతో జల విద్యుత్తుతో సంప్రదింపులు జరపడానికి ఒరిస్సాలో కుదిరిన తరువాత వాళ్ళ ఆటంకం ఏమిటో మాకు అర్థం కావడం లేదు. వాళ్ళ ఆటంకం ఏమిటి?

డా. ఎం. పెదరత్తయ్య:– 106 ఎకరాలు వాళ్ళు ఒప్పుకోవాలి. తరువాత ప్రాజెక్టు గురించి సెన్సిటివిటీ స్టడీస్ వాళ్ళే స్టడీచేసి శాటిస్ఫై అయిన తరువాత ఫైనల్ చేయడం జరుగుతుంది. వర్క్స్ మొదలు పెట్టడానికి ఈ సంవత్సరం రు. 25 కోట్లు పెట్టారు. ప్రాజెక్టు నెరడి బ్యారేజ్ తప్ప మిగతా పనులు మన రాష్ట్రంలో చేసుకోవచ్చు. ఫ్లడ్ ఫ్లో కెనాల్, రైట్ మెయిన్ కెనాల్, హై లెవల్ కెనాల్ ఈ మొత్తం కూడా మన స్టేట్లో చేసుకునే దానికి ఉంది. మొదలు పెట్టి చేసుకోవచ్చు.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి:- మంత్రిగారు చెప్పిన దానికే నేను అడుగుతున్నాను. ప్రధానంగా ఏమిటి అంటే కేంద్ర జలసంఘం నుంచి ఆమోదం పొందిన వెంటనే మొదలు పెడతామన్నారు. ఒప్పందం కుదిరింది. రు. 25 కోట్లు కేటాయించాము. తెలుగుగంగకు ఆమోదం పొందకుండా నడుపుతున్నాము. దీనికి ఎందుకు ఆటంకం రావాలి? సూత్ర ప్రాయంగా ప్రభుత్వం అంగీకరించిన తరువాత కేంద్ర ప్రభుత్వం అవసరం ఉందా అన్నది ప్రశ్న. మీరు పని సాగించడానికి ఆటంకం లేదు. కనుక పని ప్రారంభిస్తారా?

డా. ఎం. పెదరత్తయ్య:- ఫైనల్‌గా సెంట్రల్ వాటర్ కమీషన్‌నుంచి క్లియరెన్సు కంప్లీట్‌గా రావలసి ఉంది. మన స్టేట్‌లో పనులు మొదలు పెట్టడానికి ఈ సంవత్సరం రు. 25 కోట్లు కేటాయించడం జరిగింది.

శ్రీ గద్దె బాబూరావు(చీపురుపల్లి):- అధ్యక్షా, 1995వ సంవత్సరం కానుకగా మా నాయకులు ఎన్.టి. రామారావుగారు ఒరిస్సా ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి సూత్ర ప్రాయంగా అంగీకారం తీసుకోవడం జరిగింది. ఈ సంవత్సరం బడ్జెటులో ఎంత కేటాయించారు? కేటాయింపు అయిన తరువాత ఏర్పాట్లు ప్రారంభించారా? సుమారు లక్షా రెండు వేల ఎకరాల ఆయకట్ అంటున్నారు. అదికాక ఎక్సెస్ వాటర్ ఉంటుందని ఒక అంచనా అంటున్నారు. దీనివల్ల విజయనగరం జిల్లాలో ఏ ప్రాంతానికయినా నీరు ఇచ్చే అవకాశం ఉందా? మన ప్రాంతంలో ఎన్ని ఎకరాలు ముంపుకు గురయ్యే అవకాశం ఉంది? ఎన్ని ఎకరాలు?

డా. ఎం. పెదరత్తయ్య:- ఈ సంవత్సరం రు. 25 కోట్లు కేటాయించడం జరిగింది. లక్షా 7 వేల ఎకరాలు సాగు అవుతుంది. రిజర్వాయరులో ఎవైలబిలిటీ వాటర్ 94 టి.ఎం.సి.లు మనకు 50 పర్సెంటు షేర్ ప్రకారంగా 47 టి.ఎం.సి.లు వస్తుంది. ఫ్లడ్ ఫ్లో కెనాల్ క్రింద 20 వేలు. రైట్ బ్యాంక్ కెనాల్ క్రింద 82,280 ఎకరాలు హై లెవెల్ కెనాల్ క్రింద 5 వేల ఎకరాలు వీటి అన్నిటికీ పోను ఇంకా 5 టి.ఎం.సి.లు మిగులు ఉంటుంది. అప్పుడు పరిస్థితులను బట్టి దానిని ఏమి చేయాలన్న ఆలోచన చేస్తాము.

శ్రీ కె. ఎర్రన్నాయుడు (హరిశ్చంద్రాపురం):- వంశధార రెండవ దశ అన్నది చిరకాలంగా ఉన్న సమస్య. కొత్తగా ప్రభుత్వం వచ్చిన తరువాత రాష్ట్ర ముఖ్యమంత్రిగా చొరవ తీసుకుని సూత్రప్రాయమైన అంగీకారం సాధించి ఈ ఆర్థిక సంవత్సరంలో రు.25 కోట్లు బడెజటులో ఇచ్చినందుకు హృదయపూర్వకంగా జిల్లా ప్రజల తరఫున అభినందనలు తెలియజేస్తున్నాను. ఈ రోజు లెఫ్ట్ మెయిన్ కెనాల్‌కు రు. 13 కోట్లు బడ్జెటు ఇచ్చారు. దీనికి రు. 25 కోట్లు ఇచ్చారు. అంటే మొత్తం రు. 38 కోట్లు బడెజటు. ఇప్పుడున్న స్టాఫ్‌తో రు. 38కోట్ల పనులు చేయడం సాధ్యం కాదు. కాబట్టి మీరు ఇచ్చిన బడ్జెటు ఖర్చు కావాలంటే అదనంగా డివిజన్స్ పెట్టి చేయవలసిన అవసరం ఉంది. డబ్బు ఇచ్చిన తరువాత డివిజన్స్ పెట్టకుండా ఈ డబ్బుఖర్చు కాదు. కాబట్టి మీరు ఇచ్చిన బడ్జెటు ఖర్చు కావాలంటే అదనంగా డివిజన్స్ పెట్టి చేయవలసిన అవసరం ఉంది. డబ్బు ఇచ్చిన తరువాత డివిజన్స్ పెట్టకుండా ఆ డబ్బు ఖర్చు కాదు. కాబట్టి మన రాష్ట్ర బౌండరీలో పనులు చేసుకోవడానికి అవకాశం ఉందని తమరు చెప్పారు కాబట్టి డబ్బులు ఖర్చు కావడానికి ప్రభుత్వం ఏమి ఆలోచిస్తున్నది?

డా. ఎం. పెదరత్తయ్య:– సిబ్బంది సరిపోకపోతే తగిన చర్యలు తీసుకుని తగిన సిబ్బందిని తీసుకోవడానికి ఏర్పాటు చేయడం జరుగుతుంది.

9.30 ఉ. శ్రీ పి. నాగేశ్వరరావు:– ఇందాక శివాజీగారు మూడుసార్లు నుంచి వస్తోంది అన్నారు. వంకా సత్యనారాయణగారు 1962 నుంచి వేస్తున్నారు ప్రశ్న వంశధార స్టేజ్–2 గురించి. ఇప్పటికి 33 సంవత్సరాలయింది. వంశధార స్టేజ్–2 ఎంతకాలం నుంచి పెండింగులో ఉంది? ఒరిజినల్‌గా అప్పుడే సెటిల్ చేసుకుంటే ఎంతో డబ్బు సేవ్ అయ్యేది. ఇల్లుఅలకగానే పండుగకాదు. It is only a principle. On principle we have agreed Sir. చంద్రబాబునాయుడుగారు వేరే పనిమీద ఉన్నారు. ఇప్పుడు రు.25 కోట్లు ఖర్చు పెట్టాలని బడ్జెటులో కేటాయించారు. కనుక ఇప్పుడు ఎర్రన్నాయుడుగారు అడిగిన ప్రశ్న అడగాలి. ఈ రు. 25 కోట్లు ఖర్చు పెడతామా? చాలాసార్లు సరెండర్ చేస్తున్నారు. ఫైనాన్షియల్ డిసిప్లిన్ లేకుండా ఇయర్ మార్క్ చేసిన ఎమౌంటు అంతా ఏమీ ఖర్చు పెట్టని సందర్భాలు అనేకం చూస్తున్నాము. ఇది రిపిటిషన్ కాకుండా వంశధార స్టేజ్–2 మీద ఈ రు.25 కోట్లు ఖర్చు పెట్టడానికి నిర్దిష్టంగా ఏ చర్యలు చేపడుతున్నారు?

డా. ఎం. పెదరత్తయ్య:– నిర్దిష్టంగా అంటే రు. 25 కోట్లకు సరిపోను వర్క్స్ ఉన్నాయి. స్టాఫ్ తక్కువ ఉంది అన్నారు. సరిపోయే స్టాఫ్‌ను వెంటనే డైవర్ట్ చేసి చేస్తాము.

మిస్టర్ స్పీకర్:– రు. 25కోట్లతో స్టేట్‌లో చేపట్టవలసిన వర్క్స్ ఇమీడియట్‌గా చేపడతారు. ఇన్‌క్లూడింగ్ స్టాఫ్.

శ్రీ వంకా సత్యనారాయణ:– రు. 25 కోట్లు ఖర్చు పెట్టడానికి డివిజన్స్ ఏర్పాటు చేయాలి. డివిజన్స్ ఏర్పాటు చేయడానికి ఇంతవరకూ ఏ చర్యా తీసుకోలేదు. అదే సందర్భంగా కెనాల్ ఎలైన్‌మెంట్ సర్వే చేయడం జరుగుతోంది. ప్రాజెక్ట్ పూర్తి అయ్యేలోగా కెనాల్ త్రవ్వడం పూర్తి చేస్తే వాటర్ ఇమీడియట్‌గా అందుతుంది. అందుకని కెనాల్స్ త్రవ్వడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందా? లేదా? చేయకపోతే ఇప్పటికయినా ప్రయత్నం చేస్తారా?

డా. ఎం. పెదరత్తయ్య:– ఇప్పుడు రెండు డివిజన్స్ అటు డైవర్ట్ చేయడం కూడా జరుగుతోంది. కెనాల్స్ అన్నారు. అవన్నీ సర్వే చేసి హైలెవెల్ కెనాల్, ఫ్లడ్ ఫ్లో కెనాల్ ఈ రిజర్వాయర్ వర్క్స్ అన్నీ కూడా టేకప్ చేయడం జరుగుతుంది.

శ్రీ జక్కా వెంకయ్య:– నా పేరు ఉంది నాకు అవకాశం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్:– ఏమిటి చెప్పండి..You belong to Nellore district. This pertains to Srikakulam District. Let us save time. There are other matters to be taken up.

శ్రీ జక్కా వెంకయ్య:- నాకు అవకాశం ఇవ్వండి. రెండవ దశ ప్రారంభించవోయే ముందు మొదటి దశ అంతా పూర్తిచేశారా? ఇంతవరకూ ఎన్ని ఎకరాలు సాగులోనికి తెచ్చారు? ఫీల్డ్ ఛానల్స్ పూర్తి చేశారా? రెండవ దశకు సంపూర్ణమైన సర్వే జరిపారా? ఆ వివరాలు సభ ముందు పెడతారా? మొదటి దశ పూర్తయి ఎన్నిఎకరాలు సాగులోకి వచ్చింది?

డా. ఎం. పెదరత్తయ్య:- డిస్ట్రిబ్యూటరీస్ వర్క్స్ జరుగుతోంది. దాదాపు ఇయర్ ఎండింగుకు అయిపోతుంది. ఫస్ట్ స్టేజ్ అంతా కూడా.

Mr. Speaker:- Question No. 177(500) is postponed at the request of the Minister. Question No. 178 (718) is also postponed at the request of the Minister. Question No. 686. Minister for Civil Supplies.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి.- కార్మిక శాఖామంత్రి గారికి సంబంధించిన ప్రశ్నలు ఎప్పుడూ పోస్ట్‌పోన్ చేస్తే ఎలా?

మిస్టర్ స్పీకర్.- హి రిక్వెస్టెడ్. ఇంతకు ముందు కొన్ని ప్రశ్నలకు వారు సమాధానం చెప్పారు.

179—

*686—సర్వశ్రీ ఎన్. రఘురామ్ (జగ్గయ్యపేట), పి. నాగేశ్వరరావు, సిహెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల), కె. సుబ్బరాజు(విజయవాడ వెస్ట్), సిహెచ్. విఠల్‌రెడ్డి (నర్సాపూర్), కె. రామకృష్ణ (అనంతపూర్), ఎస్. వెంకటేశ్వరరావు (ఎల్లవరం), పి. సింగన్నదొర (పోలవరం), కె. విశ్వనాథం(టంగుటూరు), జి. రామమోహన్ (గన్నవరం) పౌరసరఫరాల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలో అర్హతకలిగిన కుటుంబాలకు క్రొత్త రేషన్ కార్డులను జారీ చేయుటకు ఏదేని ప్రతిపాదన కలదా;

(ఆ) అయినచో, అవలంభించుచున్న పద్ధతి ఏమి; ఎప్పటిలోగా క్రొత్త కార్డులను జారీ చేస్తారు?

పౌరసరఫరాల శాఖమంత్రి (శ్రీ జి. బుచ్చయ్య చౌదరి):- (అ) అవునండి.

(ఆ) అర్హులైన కుటుంబాలవారికి క్రొత్తగా కుటుంబ సరఫరా కార్డులను జారీ చేసే నిమిత్తం, కార్డులు లేనటువంటి కుటుంబాల వారి జాబితాను తయారు చేయడానికి కార్యచరణ ప్రణాళికను రూపొందించడమవుతున్నది. ఈ సర్వే పూర్తయిన మీదట, క్రొత్తగా తెల్లకార్డులను జారీచేయడం కోసం ఆదాయ పరిమితులను పెంచడానికి నిర్ణయాన్ని కూడ తీసుకోవడమవుతుంది.

శ్రీ ఎన్. రఘురామ్:- అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెబుతూ కార్డులను జారీచేయడానికి జాబితా తయారు చేయబడుతున్నదన్నారు. ఈ కార్డులు జారీచేయడానికి అర్హతని ఏవిధంగా నిర్ణయిస్తారు. అలాగే రేషన్‌కార్డులద్వారా సప్లయ్‌చేసే బియ్యం రెండు రూపాయలకు కిలో అన్నది రేటు ఆ విధంగానే కొనసాగిస్తారా? దీనిని ఏమయినా పెంచడం కాని తగ్గించడం కాని చేస్తారా? రేషన్ కార్డుద్వారా ఉచిత వైద్య సౌకర్యాలను పొందు తున్నారు. అర్హత కలిగిన వాళ్ళు బియ్యం కార్డు ఏదయితే ఉన్నదో ఇది కాకుండా ఉచిత వైద్య సౌకర్యం కోసం వేరే కార్డును ఇచ్చే ఏర్పాటు ఉన్నదా?

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి:- గతంలో నిర్ణయించిన ప్రకారం రు. 6 వేల ఆదాయ పరిమితి పెంచాలన్న ఆలోచన ఉన్నది. అందువల్ల సర్వే పూర్తి అయిన తరువాత ఆదాయ వివరాలు సేకరించిన తరువాత ఏ స్థాయిలో పెంచాలన్న నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. అందరితో సంప్రదించిన మీదట నిర్ణయం తీసుకుంటాము. కిలో రెండు రూపాయల బియ్యం రేటును ఎట్టి పరిస్థితిలో పెంచేది లేదు. ఈ ప్రభుత్వం ఉద్దేశ్యం అది కాదని, గౌరవసభ్యులకు తమరిద్వారా మనవిచేస్తున్నాను. అదే విధంగా కార్డులకు సంబంధించి కూడా మొన్న నా శాఖకు సంబంధించిన పద్దుల చర్చలో వివరంగా చెప్పాను. అన్ని పార్టీల సభ్యులతో కూడుకున్న కమిటీలు వేసిన తరువాత నిర్ణయిస్తాము. కార్డుల మీద వత్తిడి ఉన్నది. పాస్‌పోర్టు కావాలన్నా, హాస్పిటల్స్‌కు కాని రేషన్ కార్డును ప్రామాణికంగా తీసుకోవడం వల్ల అవసరం ఉన్నా లేకపోయినా ఈ కార్డులు కోరడంవల్ల వత్తిడి ఉంది. రాబోయే రోజులలో సోషల్ సెక్యూరిటీ మల్టీ పర్పస్ ఐడెంటిటీ కార్డు ఇవ్వాలని దానికోసం మేము కార్యక్రమం తీసుకుంటున్నాము. అప్పుడు రేషన్ కార్డుకి దానికి సంబంధం లేకుండా సోషల్ సెక్యూరిటీ మల్టీ పర్పస్ ఐడెంటిటీ కార్డు ఉండేలా చేయడం జరుగుతుంది. అప్పుడు రేషన్ కార్డుమీద వత్తిడి తగ్గుతుంది.

9.40 ఉ. | శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, ఒక సబ్‌మిషన్. తమరు ప్రతిదానికి డిమాండ్స్‌మీద డిస్కషన్ అంటున్నారు. అలాంటప్పుడు క్వశ్చన్ అవర్ ఎందుకు? క్వశ్చన్ అవర్ వున్నప్పుడు డిఫరెంట్ పార్టీలు అందులో ఇన్వాల్వ్ అయి క్వశ్చన్ వేశారు. మరి సింగిల్ సప్లిమెంటరీ అంటున్నారు.

Mr. Speaker:- In that case, I have to permit all Members whoever rise. If you feel it so important, you can discuss at the time of Demands.

శ్రీ పి. నాగేశ్వరరావు:- స్పెషల్ పర్మిషన్ అడిగాము.

Mr. Speaker:- I have given you permission. We have enough discussion on this matter. Let us not waste the time of the House.

శ్రీ పి. నాగేశ్వరరావు:- ఇచ్చారు సర్. పర్‌పస్ సర్వ్ కావాలి కాబట్టి ఇప్పుడు వాయిదా వేయండి.

Mr. Speaker:- How many times you discuss on the same issue? Let us confine to the rules and procedure and the decision of the B.A.C.

శ్రీ ఇ. ప్రతాపరెడ్డి(ఆత్మకూరు).- చిన్న సబ్‌మిషన్ సర్.

Mr. Speaker:- I am not allowing anyone to discuss further on the issue.

శ్రీ టి వెంకటేశ్వరరావు.- వాయిదా వేయండి

శ్రీ పి నాగేశ్వరరావు - ఒప్పుకోమనండి

(అంతరాయం)

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి.- అధ్యక్షా, మొన్న డిమాండ్ మీద వివరంగా చెప్పడం జరిగింది. సీటీకి సంబంధించినంతవరకు గౌరవనీయులైన అన్ని పార్టీల శాసనసభ్యులతో, సి.ఆర్.ఒ. కమీషనర్‌గారి సమక్షంలో రెండు, మూడు రోజులలో సమావేశం ఏర్పాటు చేస్తున్నాము. కార్మికులకు సంబంధించి వివరణ యివ్వడం జరిగింది. అన్ని పార్టీలతో సంప్రదించిన తరువాతనే కార్యక్రమాలు తీసుకుంటామని చెప్పడం జరిగింది.

(అంతరాయం)

శ్రీ పి. నాగేశ్వరరావు:- కార్మికులు కాదండి. కార్మిక యాక్షన్ ప్లాన్ గురించి చెప్పండి.

మిస్టర్ స్పీకర్:- పోస్ట్‌పోన్ చేస్తున్నాను.

180—

*82.—సర్వశ్రీ డి ఎస్ రెడ్యానాయక్, వంకా సత్యనారాయణ(గద్వేల్), జి. విజయ రామారావు, ఎం.ఎ. గఫూర్ (కర్నూలు), కె. ఎర్రన్నాయుడు, ఎన్. నరసింహారెడ్డి (నల్గొండ), ఎస్. వెంకటవీరయ్య, జె. రంగారెడ్డి (మిర్యాలగూడ), సిహెచ్. రాజారెడ్డి, జె. వెంకయ్య, కోనేరు నాగేశ్వరరావు, శ్రీమతి పి. భారతి (సత్తెనపల్లి).- చిన్నతరహా పరిశ్రమల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) చిన్నతరహా పరిశ్రమల రంగంలోని ఖాయిలా పరిశ్రమల విభాగాలన్నింటిని పునరుద్ధరించుటకు ప్రభుత్వం యోచిస్తున్నదా;

(ఆ) అయినచో, ఖాయిలా పడిన విభాగాల సంఖ్య యెంత;

(ఇ) 1992-93, 1993-94, 1994-95 సంవత్సరాలలో ఈ రంగాలలో పెట్టిన పెట్టుబడి ఎంత?

చిన్నతరహా పరిశ్రమల శాఖమంత్రి (శ్రీ పి. బ్రహ్మయ్య).- (అ) ఖాయిలాపడ్డ యూనిట్ల అన్నింటిలోనుంచి, సంభావ్య స్వయంభరశక్తి గలవిగా కనుగొన్న యూనిట్లను పునరుద్ధరించాలని ప్రభుత్వం ప్రతిపాదిస్తున్నది.

(అ) 1992–93, 1993–94 సంవత్సరాలలో నిర్వహించిన జిల్లావారి సర్వేలో 7872 యూనిట్లను ఖాయిలాపడ్డ యూనిట్లుగా కనుగొనడమయింది·

(ఇ) గడిచిన మూడు సంవత్సరాలలోని పెట్టుబడుల వివరాలు ఈ విధంగా ఉన్నాయి:

(రూ· లక్షలలో)

| | | |
|---|---|---|
| 1992–93 | .. | 19,765·42 |
| 1993–94 | .. | 19,123·80 |
| 1994–95 (అంటే 1994 డిసెంబరు వరకు) | .. | 10,590·00 |

శ్రీ డి·ఎస్· రెడ్యానాయక్:– అధ్యక్షా, ఖాయిలా పడ్డ యూనిట్లు 7,872 అని మంత్రిగారు చెప్పారు· అందులో వయబుల్ ఎన్ని అని కనుగొన్నారు? వాటిని పూర్తి చేయడానికి నిర్దిష్టమైన సమయం ఏర్పాటు చేశారా? దీనికి ఎక్స్‌పర్ట్ కమిటీని కాన్స్టిట్యూట్ చేశారా? చేస్తే దాని రికమండేషన్స్ ఏమిటి? జిల్లాలవారీగా వయబుల్ యూనిట్స్ ఎన్ని? ఖాయిలా పడ్డ యూనిట్స్‌ను పున: ప్రారంభించడానికి ఈ సంవత్సరం ఎంత డబ్బు కేటాయించారు?

శ్రీ పి· బ్రహ్మయ్య:– అధ్యక్షా, ఖాయిలా పడ్డ యూనిట్లలో వయబిలిటీ వున్న యూనిట్లు మాత్రం 972· ఈ 972 యూనిట్లలో దాదాపు 401యూనిట్లను తిరిగి పునరుద్ధరించడం జరిగింది· మిగిలిన యూనిట్లను ఈ సంవత్సరంలో పునరుద్ధరించడానికి డిఫరెంట్ స్టేజెస్‌లో ప్రాసెస్ జరుగుతూ ఉన్నది· జిల్లాలవారీగా శ్రీకాకుళం జిల్లాలో మొత్తం ఖాయిలా పడ్డ పరిశ్రమలు 306· పునరుద్ధరణకు యోగ్యమైనవి 22· పునరుద్ధరణకు యోగ్యము కానివి 284· పునరుద్ధరించబడిన ఖాయిలా పరిశ్రమలు ఇప్పటి వరకు 18· అలాగే విజయనగరంలో ఏమీ లేవు· విశాఖపట్టణంలో 15 యూనిట్లు ఖాయిలా పడ్డాయి· పునరుద్ధరణకు యోగ్యం అయినవి 17 యూనిట్లు· దానిలో ఆల్‌రడీ ప్రభుత్వం పునరుద్ధరించినవి 7 యూనిట్లు· తూర్పుగోదావరి జిల్లాలో 930 యూనిట్లు మొత్తం ఖాయిలా పడ్డవి· అందులో యోగ్యం అయినవి 90· యోగ్యం కానివి 840· పునరుద్ధరించిన పరిశ్రమలు 75· పశ్చిమ గోదావరి జిల్లాలో ఖాయిలా పడ్డ యూనిట్లు 588· పునరుద్ధరణకు యోగ్యం అయినవిగా గుర్తించబడినవి 57· పునరుద్ధరణకు యోగ్యం కానివి 531· పునరుద్ధరణకు చేపట్టినవి ఇప్పటివరకు 17· కృష్ణాజిల్లాలో 717 యూనిట్లు ఖాయిలా పడ్డవి· అందులో 57 యూనిట్లు పునరుద్ధరణకు యోగ్యం కానివి· అలాగే 531 పునరుద్ధరణకు యోగ్యం కానివిగాను, 57 పునరుద్ధరణకు యోగ్యం అయినటువంటివిగాను గుర్తించడం జరిగింది·

మిస్టర్ స్పీకర్:– ఆ టేబుల్ పెద్దదిగా అయితే హౌసులో టేబుల్ మీద పెట్టండి·

శ్రీ పి· బ్రహ్మయ్య:– టేబుల్ మీద పెడతాను·

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:- ఎక్స్‌పర్ట్ కమిటీని వేసారా?

శ్రీ పి. బ్రహ్మయ్య:- అధ్యక్షా, ప్రభుత్వం ముందుగానే ఈ ఖాయిలా పడ్డ లఘు పరిశ్రమల పునరుద్ధరణ కోసం ఎక్స్‌పర్ట్ కమిటీ అని జిల్లా స్థాయిలో రాష్ట్ర స్థాయిలో కూడా ఏర్పాటుచేయడం జరిగింది. జిల్లా స్థాయిలో ఖాయిలా పడ్డ పరిశ్రమలు ఏవయినా వుంటే జిల్లా పరిశ్రమల కేంద్రంలో జిల్లాస్థాయి కమిటీలో జిల్లా కలెక్టర్‌గారు, అదే విధంగా డిస్ట్రిక్ట్ లీడ్‌బ్యాంక్ మేనేజర్‌గారు, డిస్ట్రిక్ట్ ఇండస్ట్రీస్ జనరల్ మేనేజర్‌గారు అందరు కలిసి ఈ కమిటీలో వుంటారు. వాళ్ళు వయబిలిటీ అని పునరుద్ధరణకు అవకాశం ఉంటే జిల్లాస్థాయిలో దానిని పరిష్కారం చేసి ఫర్‌దర్‌గా దానికి కావలసిన వర్కింగ్ క్యాపిటల్ అయితే ఏమి ఫైనాన్స్ అయితే ఏమి ఏర్పాటుచేయడం జరుగుతుంది. జిల్లా స్థాయిలో పరిష్కారం కాని పరిశ్రమలు వుంటే రాష్ట్రస్థాయి కమిటీకి వస్తాయి. రాష్ట్ర స్థాయి కమిటీలో రాష్ట్ర పరిశ్రమల కమీషనర్, రిజర్వ్‌బ్యాంక్ నుంచి వచ్చిన ప్రత్యేక ఆఫీసర్, కమర్షియల్ ట్యాక్స్ కమీషనర్‌తో, అదే విధంగా కేంద్ర స్మాల్‌స్కేల్ ఇండస్ట్రీ సర్వీస్ సెంటర్ నుంచి వచ్చిన అధికారితో కలసి కమిటీ వుంటుంది. దానికి అన్నిటికీ ఛైర్మన్‌గా రాష్ట్ర చిన్న తరహా పరిశ్రమల ప్రధాన కార్యదర్శి వుంటారు. ఈ కమిటీ అలాంటి ఖాయిలా పడ్డ పరిశ్రమల వయబిలిటీ గుర్తించి వాటికి ఫర్‌దర్ ఫైనాన్స్ ఏర్పాటు చేసి వాటిని తిరిగి పునరుద్ధరించడానికి ప్రతిపాదనలు కూడా చేసి, వాటిని ప్రారంభించడానికి ప్రయత్నం చేసారని తెలియజేస్తున్నాను.

**181-**

***616-Q.-Sarvasri Asaduddin owaisi, M.A. Gafoor and Mohd. Rajab Ali:- Will the Minister for Wakf be pleased to state:**

**(a) whether there is any proposal to give 10 acres of land belonging to Darga Hazrath Mir Mahmood at Kishan bagh to Hyderabad leprosy Control and Health Society by the Andhra Pradesh State Wakf Board;**

**(b) whether the said land is given on open auction procedure; and**

**(c) if not, the reasons therefor?**

**Minister for Minorities an Wakf (Sri Basheeruddin Babu Khan):- (a) No Sir, Howeverthe Hyderabad Leprosy Control & Health Soceity applied to the Wakf Board for lease of 5 acres of land for establishing a Leprosy Hospital-cum-Rehabilitation Centre. The Wakf Board turn down the request.**

(b) No such proposal is under consideration by the Wakf Board.

(c) Does not arise.

Sri Asaduddin Owaisi:- Mr. Speaker Sir, this is the fifth question of mine coming after 9.30 A.M. What I want the Minister to answer is...how many acres of land is under Darga Mir Mohd. Saheb at Attapur Village and how many acres of land have been encroached by the land-grabbers? What steps the Government is taking? Next, whether the Government has any plans to sell or give it on lease? I want the Minister's answer on these.

Sri Basheeruddin Babukhan:- Mr. Speaker Sir, the land under Darga Mir Mohd. Saheb at Attapur Village in Rajendranaar Mandal is 488 acres and 12 guntas and is divided into many survey numbers.62 acres of this land have been acquired by the Government for extension of zoo park in 1982. The Government has not yet paid compensation to the Wakf Board as the land is still in dispute with certain parties. The balance of 421 acres and one gunta is mostly encroached upon by various persons. A part of this land is also occupied by the former MLA, Mr. Virasat Rasool Khan and it is about 10-15 acres.

Sri Mohd Amanullah Khan:- شری محمد امان اللہ خان :- وہ کونسے ایم ایل اے ہیں انکا نام بولیئے.

Sri Basheeruddin Babukhan:- The land occupied by him is about 10 to 15 acres. He has approached the Government and the Wakf Board on 19th March, 1994 to alienate the land to him at nominal price and also to various other occupants who are mostly weaker sections as is claimed by him including SCs/STs and minorities.

Sri Asaduddin Owaisi:- He has named MLA belonging to our party. Let me.....

Mr. Speaker:- I cannot allow any further supplementary. You take whatever action required.

Sri Asaduddin Owaisi:- Mr. Speaker Sir, one submission.

Mr. Speaker:- I cannot permit...The Government would take all necessary action to take over the land.

**ఉస్మానియా, తదితర ఆసుపత్రులలో నిరుపయోగంగా పడి ఉన్న పరికరాలు**

182-

*189- డా. జి. విజయరామారావు (గజ్వేల్):- ఆరోగ్య, వైద్య శాఖమంత్రి దయ చేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) మరమ్మత్తులు చేయవలసి ఉన్న కారణంగా మరియు నైపుణ్యంగల సిబ్బంది లేని కారణంగా, గాంధీ, ఉస్మానియా, సరోజినిదేవి ఆసుపత్రులలో భారీ పరికరాలు, యంత్రాలు నిరుపయోగంగా పడి ఉన్నవను విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, ఖాయిలా పడిన యంత్రాల వివరములేవి;

(ఇ) ఈ విషయంలో తీసికొన తలపెట్టిన చర్యలేవి?

ఆరోగ్య, వైద్య, విద్యాశాఖ మంత్రి (శ్రీ ఎ. మాధవరెడ్డి):- అధ్యక్షా, (అ) మరమ్మత్తులు లేకపోవడంవల్ల కొన్ని పరికరాలు నిరుపయోగంగా ఉన్నాయి.

(ఆ) I. గాంధీ ఆసుపత్రిలో.-

1. రేడియాలజి విభాగంలోని అల్ట్రాస్టౌండ్ స్కానర్ ఆర్.టి. - 300.

2. ఎక్స్-రే మిషన్లు.

II. ఉస్మానియా జనరలు ఆసుపత్రి:

రేడియాలజి విభాగంలో .-

1. అల్ట్రాస్టౌండ్ స్కానర్.

2. 70 ఎం.ఎం. ఒడెల్క

3. రెండు సంచార ఎక్స్రే యూనిట్లు

4. 800 ఎం.ఎ. ఎక్స్రే యూనిట్లు

5. 100 ఎం.ఎ ఒడెల్క మిషను

6. 500 ఎం.ఎ. ఎక్స్రే మిషను.

సెఫ్రాలజీ విభాగంలో:

1 హెమొడయాలిసిస్ మిషను

2. నీటిశుద్ధి విధానం ప్లాంటు.

3. నాలుగు ఎయిర్ కండిషనర్లు.

సి.టి. సర్జరీ విభాగంలో.

1. వెంటిలేటరు.

2. ఫోర్ ఛానెల్ మానిటర్.

<u>పెథాలజీ విభాగంలో:</u>
క్రియోస్టేట్

111. <u>సరోజినీ దేవి కంటి ఆసుపత్రిలో</u> :-

1. లేజర్ ఎక్విప్‌మెంట్.
2. అల్ట్రా సౌండ్ స్కానర్.

(ఇ) పనిచేయని యంత్రాలను మరమ్మత్తు చేయించడానికి చర్య తీసుకోవడము తున్నది. పరికరాల నిర్వహణ, మరమ్మత్తుల విషయంగా శ్రద్ధ తీసుకోవడానికి, రాష్ట్రం లోని ప్రతి ప్రధాన ఆసుపత్రిలోనూ ఒక బయో-మెడికల్ ఇంజనీరింగ్ యూనిట్లను ప్రారంభించే విషయం కూడ ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది.

9.50 ఉ. Dr. G. Vijaya Rama Rao:- Mr. Speaker Sir, these are all very important equipment and the doctors, without these equipment, cannot work. They cannot go on for any surgery or treatment sir. The information furnished here, is incomplete. In Gandhi Hospital itself, there are Ventilators which are not being attended to, for several years altogether. Similarly there is Echo Machine in Gandhi Hospital, costing Rs. 1 crore. It was bought last year and it was kept idle. Just for want of one A/C., it was not used and most of the patients were referred for investigation outside. Sir, it is stated in the answer that similarly, in Osmania General Hospital, there is only one ventilator which is kept "Idle". But, it is a fact that in Osmania General Hospital, there are 14 Ventilators. They are not working for the last two years. Sir, it is a very important issue. The officials, while procuring machinery, show more interest but when the machinery is lying idle, and when it is sick, they are not showing any sort of interest for repairing the machinery. So, I want the Hon'ble Minister to assure that the entire machinery, now in question and several other machinery which is idle in various hospitals of our State will be inspected and got repaired immediately.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అధ్యక్షా, డాక్టర్ విజయరామారావుగారు ఆ కాలేజీలో స్టూడెంటు. వాస్తవానికి వున్న ఇబ్బందులను ఆయన చెప్పడం జరిగింది. ఇకో మెషీన్ ఎ.సి. లేకపోవడంవల్ల ఇంతవరకు నడవడం లేదన్నారు. 14 వెంటిలేటర్స్ ఉన్నాయి. అందులో నాలుగు మాత్రమే రిపేర్‌లో ఉన్నాయి. ఉస్మానియా హాస్పిటల్‌లో 800 ఎం.ఎ.

ఎక్స్‌రేయూనిటు పనిచేస్తున్నది. ఒక అల్ట్రా సౌండ్ మెషీన్ కూడా పని చేస్తున్నది. వారు, స్టూడెంటుగా అక్కడ ఉన్నారు. 500 ఎం.ఎ. ఎక్స్‌రే యూనిట్ కూడా పనిచేస్తున్నది. సాధ్యమైనంతవరకు ఎప్పటికప్పుడు రిపేర్‌చేయడం జరుగుతున్నది. గత మూడు నాలుగు సంవత్సరాల క్రితం కొన్నటువంటివి వున్నాయి. వాటివర్త్ రు.10 లక్షలు అయితే వాటి రిపేర్‌కు కూడా 10 లక్షలు అవుతుంది. అన్నిటిని కూడా ఆలోచించి, వాటి ప్లేస్‌లో రీప్లేస్ చేసి చేయాలనే ఆలోచనతో ఉన్నాం. అదేవిధంగా బయో మెడికల్ ఇంజనీరింగు ప్రవేశపెట్టాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది. రిపేర్‌లో వున్నంత మాత్రాన ఎక్కడ కూడా పని ఆగడం లేదు. ఒకటి రిపేర్‌లో ఉన్నా ఇంకొకటి పనిచేయడం జరుగుతుంది. సాధ్యమైనంత త్వరలో రిపేర్‌చేయడానికి తప్పకుండా చర్యలు తీసుకుంటామని తెలియచేస్తున్నాను.

**SALE OF ANJUMANE-ISLAMIA LANDS**

93-

*303.-Q.-Sri Asaduddin Owaisi (Charminar):- Will the Minister for Minorities and Wakf be pleased to state:

(a) whether it is a fact that vast open land worth of Rs.2 crores belonging to Anjumane Islamia, Kurnool situated at Bahlul Khan Guda, Sanjeevareddy Nagar, Hyderabad and open land under S.No. 557/A and 553/A of Kadiri Town in Anantapur District were proposed to sell on a nominal value; and

(b) if so, the steps taken by the Wakf Board to safeguard the said wakf property?

Minister for Minorities Welfare & Wakf (Sri Basheeruddin Babukhan):- (a) (i) There is a proposal for sale of land belonging to Anjuman-e-Islamia, Kurnool situated at Bahlul Khanguda, Hyderabad.

(ii) There is no such case pertaining to open land under Sy.No. 557/A and 553/A of Kadiri Town of Anantapur District for its sale.

(b) Does not arise.

Sri Asaduddin Owaisi:- Mr. Speaker Sir, the Hon'ble Minister should know that he should not name somebody who cannot answer in the House directly. It is unparliamentary practice, Sir.

(Interruptions)

Sri Mohd. Amanullah Khan (Chandrayanagutta):- Mr. Speaker Sir, there is record. Please see the application of the M.L.A.

Mr. Speaker:- I am taking up the postponed question. Mr. Amanullah Khan, please take your seat.

Sri Asaduddin Owaisi:- Sir, at that time, he was the leader of the party. There is collective responsibility in parliamentary practice.

Mr. Speaker:- Please come to the postponed question.

Sri Mohd. Amanullah Khan:- Mr. Speaker Sir, you please read that letter. I am telling the open fact, Sir.

Sri Asaduddin Owaisi:- Mr. Speaker Sir, regarding this land, Anjuman-e-Islamia of Kurnool, I would like to know from the Hon'ble Minister for Minorities as to whether there is any revenue Gazette. Secondly Sir, the previous Government has blatantly abused rule-12(2) of the Wakf Board Act. Sir, under that act, befoe any property can be sold, it has to be published in the Gazette and it has to be printed. I wanted to know Sir, whether those formalities were observed or not.

Sri Basheeruddin Babukhan:- Mr. Speaker Sir, this property at Bahlul Khan Guda is registered Wakf. It has been Gazetted and printed in 1989. The Hon'ble Member wants to know whether under Section 12-(2) of the Wakf Board Act, the property is announced for sale. So far, the Government has not decided to give permission to the party to sell the land. The matter is under negotiation between the Wakf Board and the purchaser; there are so many tenants and the unauthorised tenants have also gone to Courts. And in two Courts, the tenants have won the cases. The Appeal is there before the Division Bench of the High Court. So, while these matters are pending, the party has come before the Wakf Board and offered to purchase this land, along with all the encroachers and all the tenants who are in occupation for several years. The Wakf Board had recommended to the Government to sell the land and the offe-

given was about Rs. 35 lakhs. The Wakf Board has asked the Government to approve this in view of the fact that the tenants having won the case, only 40% of the land is free from occupation.

So, the Government is still considering as to whether to give permission to the party who has offered, because he has also offered to take care of the tenants and to remove the un-authorised tenants at his own cost. So, in respect of the 40% of the land which is free from tenants, the Government has obtained information regarding the rate from the Inspector-General, Stamps and Registration. It would be about Rs.600/- per Sq.yard. So, the purchaser and the Anjuman-e-Islamia, are still negotiating about the price. The agreement has been signed between the purchaser and the Anjuman-e-Islamia on 31.12.1992; wherein the purchaser has paid an amount of Rs.5.00 lakhs to the Anjuman and the balance of Rs.30.00 lakhs has been agreed to be paid after the encroachment has been removed.

So, this matter rests there and the purchaser has also agreed to pay 12% interest on ths balance of amount of Rs.30.00 lakhs that is still due to the Anjuman-e-Islamia. So, Sir, as it stands, the matter is still pending consideration of the Government and no final decision has been taken.

10.00 ఉ. శ్రీ ఎం. ఎ. గఫూర్:- అధ్యక్షా, మంత్రిగారు చెప్పినటువంటి సమాధానంలో బహాదుర్‌ఖాన్ గూడాలో ఉన్న భూమిని అమ్మే ప్రతిపాదన ఉందని అన్నారు. అంజుమన్-ఎ-ఇస్లామియా మరియు కొనుగోలు చేసే వ్యక్తులు, వీరిద్దరి మధ్య సంబంధమా లేక ప్రభుత్వానికి, వక్ఫ్ బోర్డుకు ఇందులో పాత్ర ఉందా? కోట్ల రూపాయల విలువగల భూమిని రు. 30 లక్షల ప్రతిపాదనతో కొనుగోలు చేయడానికి వారు ప్రతిపాదిస్తూ వుంటే ప్రభుత్వం ఎందుకు చర్య తీసుకోవడం లేదు? ఆ యొక్క కొనుగోలును ప్రభుత్వం ఎందుకు రద్దుచేయడం లేదు? అంజుమన్-ఎ-ఇస్లామియా సంస్థకు రాష్ట్రం లోని ఏయే జిల్లాలలో ఎంత విలువగల ఆస్తులు ఉన్నాయి? ఆ వివరాలు తెలియజేస్తారా? అందులో ఎంత విలువగల ఆస్తులు వక్ఫ్ బోర్డు క్రింద నమోదయి ఉన్నాయి? వక్ఫ్ బోర్డు క్రింద కాకుండా యితరత్రా ఎన్ని ఆస్తులు నమోదై ఉన్నాయి? కదిరి పట్టణంలోని సర్వే నం. 557/ఎ, 553/ఎ క్రింద ఉన్న భూమి వక్ఫ్‌బోర్డుకు చెందిన భూమిగా రెవిన్యూ రికార్డులో ఉంది. ఆ విధంగా ఉన్న మొత్తం భూమి ఎందుకు దురాక్రమణకు గురి

అయింది? అంజుమన్-ఎ-ఇస్లామియాకు చెందిన భూముల వ్యవహారంలో సీనియర్ ఐఎఎస్ ఆఫీసర్‌తో ఎంక్వయిరీ చేయిస్తారా? మొత్తం కోట్ల విలువగల భూమిని కొల్లగొడుతున్నారు. మైనారిటీలకు అన్యాయం జరుగుతోంది. ఈ ఆస్తుల కొనుగోలు వ్యవహారంలో సీనియర్ ఐ.ఎ.ఎస్. అధికారితో విచారణ జరిపించవలసిందిగా మరొకసారి కోరుతున్నాను.

Sri Basheeruddin Babu Khan:- Sir, the Anjuman-e-Islamia has come to the Government through the Wakf Board with respect to only this land at Sanjeeva Reddy Nagar, Hyderabad. A per the claims that the Anjuman also has land at Kadiri Town, that particular land is not registered with the Wakf Board and I do not have record for that. The Hon'ble Member has also asked as to whether in respect of the land and other property owned by the Anjuman-e-Islamia, there are any records.

As far as I know, the Government does not have that record right now and I would get the record from the Anjuman as to what is the property they own and how they are utilising it, because Anjuman is an independent organisation and it has nothing to do with the Wakf Board. It has educational institutions. They are running hostels.

As I have already said it is not registered with the Wakf Boad either with regard to the land at Kadiri or at any other place. If the Member can seek, I would find out from the Anjuman, as to what properties they are holding and how they are utilising.

Mr. Speaker:- What about the enquiry?

Sri Basheeruddin Babu Khan:- Sir the Government could find out as to what properties they are holding because it is an independent organisation. As far as the Wakf Board is concerned, we will certainly see, what land they are holding and how they are utilising. As far as the other items are concerned it is for the Government to decide what action be taken if they are misutilising their own properties.

గౌరవనీయులైన రెవిన్యూ ఆర్థికశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(ఎ) ప్రజల జీవితాలను నాశనం చేస్తున్న సింగిలు డిజిటు లాటరీలను నిషేధించాలని ప్రభుత్వం ప్రతిపాదిస్తున్నదా;

(బి) అయితే వాటిని అరికట్టేందుకు తీసుకున్న చర్యలు ఏమిటి?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు.- (అ) అవునండీ.

(ఆ) రాష్ట్రంలో ప్రయివేటు లాటరీలను నిషేధించుటకు ఉద్దేశించిన బిల్లు పరిశీలనలో ఉంది. త్వరలోనే దానిని శాసనసభలో ప్రవేశ పెట్టడమవుతుంది.

శ్రీ కె. సుబ్బరాజు:- అధ్యక్షా, లాటరీలకు సంబంధించి గౌరవనీయులైన మంత్రి వర్యులు చట్టం చేస్తామన్నందుకు చాలా సంతోషం. అధ్యక్షా 'లూటీ' అనే పేరు తమకు తెలిసే ఉంటుంది. లూటీకి మరోపేరు లాటరీ అని మనవిచేస్తున్నాను. సంక్షేమం అనే పేరుతో లాటరీలను మన రాష్ట్రంలో ప్రవేశపెట్టారు. లాటరీల పేరుతో మోసానికి గురి అయిన ప్రజానీకం ఆత్మహత్యలకు, ఆకలిచావులకు గురి అయిన పరిస్థితి మన రాష్ట్రంలో ఉంది. లాటరీలు అనేక రకాలుగా వుంటున్నాయి. లాటరీ పేరుతో అనేకరకాల దోపిడీ జరుగుతోంది. గతంలో బ్రాకెట్ ఆటకు ఏ రకంగా ఓపెనింగ్, క్లోజింగ్ వుండేదో, అదే రకంగా సింగిల్ నంబర్ లాటరీలకు కూడా వుంటోంది ఈ యొక్క ప్రమాదరకమైన విషయం గురించి గతంలో వున్న ప్రభుత్వం ముందు అనేకసార్లు పెట్టడమేకాకుండా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేసినా గత ప్రభుత్వం పట్టించుకోలేదు. అంతేకాకుండా ఆ ప్రభుత్వం దిగిపోయేముందు మన రాష్ట్రంలో అదనంగా తొమ్మిది లాటరీలకు పర్మిషన్ కూడా యివ్వడం జరిగింది ఇది చాలా దురదృష్టకరమైన విషయం. లాటరీలను నిషేధించడం కోసం ఈ శాసనసభా సమావేశాలు ముగిసేలోపలే ఒక సమగ్ర చట్టం తీసుకురావలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పింది వాస్తవం. దీనివల్ల రాష్ట్రంలోని చాలామంది పేదలు బాధపడుతున్నారు. కొంతమంది మోసపోగా, కొంతమంది ఆత్మహత్యలుకూడా చేసుకుంటున్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే రెండు రూపాయలకు కిలోబియ్యం పథకం సంపూర్ణ మద్యపాన నిషేధం ప్రవేశ పెట్టడం జరిగింది. పేదల సంక్షేమం కోసం ఈ విధంగా ప్రవేశపెట్టడం జరిగింది. పేదల సంక్షేమం కొరకు, ఈనాడు రాష్ట్రంలో లాటరీలు ఏవయితే వున్నాయో, వాటన్నింటినీ టోటల్‌గా బ్యాన్ చేయడంకోసం రేపు శాసనసభలో బిల్లును ప్రవేశపెడుతున్నామని తెలియ జేస్తున్నాను.

(అధికార పార్టీ సభ్యులనుంచి హర్షధ్వానాలు)

శ్రీ కె. సుబ్బరాజు:- అధ్యక్షా, మరో ముఖ్య విషయం..

(ఇంటరప్షన్స్)

Mr. Speaker:- What more do you what? The Bill is being introduced tomorrow and in detail you can discuss thereon. You can also make amendments after seeing the Bill.

శ్రీ వంకా సత్యనారాయణ:- అధ్యక్షా, బిల్లును ప్రవేశపెట్టవచ్చు. కానీ....

Mr. Speaker:- Tomorrow, the Bill is being introduced. Please, now, let us save the time.

Vanka Satyanarayanagaru, anyhow, tomorrow the Bill would be coming and I will allow for discussion on the Bill. Now please put the question only.

శ్రీ వంకా సత్యనారాయణ:- అధ్యక్షా, హైకోర్టుకు పోతే కొట్టివేయకుండా లీగల్ ప్రొటెక్షన్ తీసుకుంటారా, లేదా? ఇటువంటి బిల్సును ఇతర రాష్ట్రాలలో ప్రవేశపెట్టినప్పుడు హైకోర్టు, సుప్రీంకోర్టు కొట్టివేసిన సందర్భాలు కూడా వున్నాయి. లీగల్ ప్రొటెక్షన్ తీసుకొని, లీగల్‌గా ఎటువంటి అభ్యంతరాలు వుండకుండా చూసుకొని, పకడ్బందీగా ఈ బిల్లును ప్రవేశపెడతారా?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, ఇవన్నీ ఎగ్జామిన్ చేస్తున్నాము. ఢిల్లీ గవర్నమెంట్ కూడా ఒక బిల్లు ప్రవేశపెట్టింది. హైకోర్టు ఒకసారి కొట్టివేసి అప్‌హెల్డ్ చేసింది. వీటన్నింటినీ ఎగ్జామిన్ చేసి పెడుతున్నాము.

శ్రీ డి. నాగేందర్:- అధ్యక్షా, బిల్లు వస్తుంది. వారు కోర్టుకు వెళ్లి స్టే తీసుకు వస్తారు. అలా కాకుండా...

మిస్టర్ స్పీకర్:- రేపు బిల్లు వచ్చిన సందర్భంగా మాట్లాడవచ్చు. Now, let us save time, please.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా,

శ్రీ డి. నాగేందర్:- అధ్యక్షా, గౌరవమంత్రిగారు రేపే బిల్లును ప్రవేశపెడతామని చెప్పడం జరిగింది. అధ్యక్షా, ఈ యొక్క సింగిల్ డిజిట్ లాటరీలతోబాటుగా వీడియో గేమ్స్ ఆడించే సెంటర్స్ హైదరాబాదులోనే కాకుండా నిజామాబాద్ మొదలైన చోట్ల కూడా వున్నాయి. సింగిల్ సెంటర్ లాటరీ నడిపే పద్ధతిలోనే వీడియో ద్వారా కూడా గేమ్స్ నడుపుతూ డబ్బు కలెక్టు చేస్తున్నారు. సింగిల్ డిజిట్ లాటరీలకు వీటికి తేడా ఏమీ వుండడం లేదు. ఆ విషయం మంత్రిగారి దృష్టికి వచ్చిందా? మేము మొన్న ఈ మధ్య పెద్ద ప్రొసెషన్ కూడా ఈ విషయంలో చేయడం జరిగింది. పదివేల మంది సోదరీమణులు కూడా ఈ ప్రొసెషన్‌లో పార్టిసిపేట్ చేశారు. వీటికి వారంతా వ్యతిరేకంగా ఉన్నారు. నా నియోజక వర్గంలో సుమారు 5 మంది వీటిమూలంగా ఆత్మహత్యలకు గురి అయినారు. ఆ విషయం ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం జరిగింది. ముఖ్యమంత్రిగారికి లేఖ కూడా వ్రాశాము. వారికి ఎక్స్‌గ్రేషియా లేదా నష్టపరిహారం యివ్వవలసిందిగా తమద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

(బెల్)

అధ్యక్షా, తమరు అవకాశం యివ్వాలి.

మిస్టర్ స్పీకర్:- బిల్లు వస్తుంది. అప్పుడు మాట్లాడండి.

శ్రీ డి. నాగేందర్:- అధ్యక్షా, ఈ విషయంలో పోలీసు కమీషనర్‌గారితో మాట్లాడాను. వారు చిత్తశుద్ధితో వున్నట్లుగానే కనబడుతోంది. కానీ కొందరు పోలీసు అధికారులు ఈ లాటరీ యజమానులకు ఏజెంట్లుగా పని చేస్తున్నారు. లాటరీలు నడిపేవారి వద్ద ప్రభుత్వం బిల్లు ప్రవేశపెట్టకముందే దానికి సంబంధించిన అన్ని డిటెయిల్స్ వున్నాయని మనవిచేస్తున్నాను. వారు ముందే కోర్టుకు వెళ్లి స్టే తీసుకువచ్చి వీటిని నడిపే ప్రమాదం ఉంది. మద్యపాన నిషేధం అమలుజరిపే పద్ధతిలోనే యిది కూడా చేస్తారనేది నా భయం?

Mr. Speaker:- Tomorrow the Bill is being introduced. I will allow you for discussion.

Sri D. Nagender:- Sir, let me complete it please.

మిస్టర్ స్పీకర్:- బిల్లు ప్రవేశపెట్టినప్పుడు డిటెయిల్డుగా మాట్లాడవచ్చు.

శ్రీ డి. నాగేందర్:- అధ్యక్షా, బిల్లు వచ్చేముందే చెబుతున్నాను. ఈ బిల్లు ప్రవేశపెట్టకముందే లాటరీలు నడిపే వారిదగ్గర యిందుకు సంబంధించిన డిటెయిల్స్ వున్నాయి. వారు కోర్టుకు వెళ్లి స్టే తీసుకురావడానికి సిద్ధంగా ఉన్నారు. మద్యపానం కంటే ఈ వ్యసనం ప్రమాదకరమైనదనే విషయం తమ దృష్టికి తీసుకువస్తున్నాను. మద్యపాన నిషేధ బిల్లును ప్రవేశపెట్టే సందర్భంగా కోర్టులో స్టే రాకుండా ఏ విధంగా చేశామో అదే విధంగా దీన్ని కూడా కట్టుదిట్టంగా చేస్తేనే ఈ లాటరీలను బ్యాన్ చేయగలుగుతాము. సింగిల్ డిజిట్ లాటరీలపద్ధతిలోనే వీడియోలను కూడా నడుపుతున్నారు. శాసనం ద్వారా వీటిని కూడా అరికడతారా? వీడియో పార్లర్ల మీద అప్పుడప్పుడు పోలీసులు రెయిడ్స్ చేయడం కూడా జరుగుతోంది. ఈ విషయం మంత్రిగారి దృష్టికి వచ్చిందా? నా దగ్గర పేర్లు వున్నాయి. లిస్టు చదువుతాను సర్.

మిస్టర్ స్పీకర్:- నాట్ నెససరీ.

10·10 ఉ. శ్రీ డి. నాగేందర్:- అధ్యక్షా, పూర్తి చేయనీయండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- నాగేందర్‌గారు చాలా ఆవేదనతో వున్నారు. జనార్ధన్‌రెడ్డిగారు కూడా చాలా ఆవేదనతో వున్నారు. సంతోషం. గతంలో చూసినట్లయితే యివన్నీ ఎప్పుడు పెట్టారో, ఎప్పుడు పర్మిషన్ యిచ్చారో ఒకసారి చూసినట్లయితే, తిరిగి వారికి క్వశ్చన్ అడిగే అవకాశమే వుండదని తమద్వారా తెలియజేస్తున్నాను.

(అధికార పార్టీ సభ్యులనుండి హర్షధ్వానాలు)

(కాంగ్రెస్ పార్టీ సభ్యులనుండి అంతరాయం)

నాగేందర్‌గారూ, జనార్ధన్‌రెడ్డిగారూ, కాస్త ఓపిక పట్టండి. అన్నీ చెబుతాను. తొందర పడతారు ఎందుకు? అన్నీ చెబుతాను. గవర్నమెంట్ క్లియర్‌గా మొదటిరోజే డెసిషన్ తీసుకొని

ప్రొహిబిషన్ కానివ్వండి, రెండురూపాయలకే కిలో బియ్యం కానివ్వండి, టోటల్‌గా లాటరీలను బ్యాన్ చేయాలని కానివ్వండి డెసిషన్ తీసుకోవడం జరిగింది. గతం ఒకసారి గుర్తు చేసుకోవలసిందిగా వారిని కోరుతున్నాను. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ వెల్‌ఫేర్ వారికి 30.6.94 నాడు లాటరీలు నడపడానికి పర్మిషన్ యివ్వడం జరిగింది. అర్బన్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆఫ్ ఇండియా వారికి 29.6.94వ తేదీనాడు పర్మిషన్ యిచ్చారు. లయన్స్‌క్లబ్ యింటర్‌నేషనల్ వారికి 30.6.94 తేదీనాడు పర్మిషన్ యిచ్చారు. మెడిసటీ వారికి 22.7.94వ తేదీనాడు పర్మిషన్ యిచ్చారు. శ్రీ శంకర్ హెల్త్ సెంటర్ వారికి 3.6.94వ తేదీనాడు అనుమతి యిచ్చారు. శ్రీ ఆపద్బంధువు, వీరికి 3.6.94 తేదీనాడు అనుమతి లభించింది. విశాఖపట్నం డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన వారికి 17.11.94 తేదీ పర్మిషన్ యిచ్చారు. దీన్ని బాపిరాజుగారు నోట్ చేసుకోవాలి. నామినేషన్స్ వేసిన తరువాత, ఎలక్షన్స్ జరుగుతూ వుంటే ఏదో కొంపలు మునిగినట్లుగా మీరు నడపడానికి పర్మిషన్ యిచ్చారు. అదిలాబాదు క్రికెట్ అసోసియేషన్ వారికి 17.11.94 తేదీనాడు పర్మిషన్ యిచ్చారు. మహావీర్ హాస్పిటల్‌కు 7.11.94 తేదీనాడు యిచ్చారు సర్. మహిళా దక్షత సమితివారికి 21.11.94 తేదీనాడు, ఆంధ్రమహిళా సభకు 15.11.94 తేదీనాడు పర్మిషన్ యిచ్చారు. సుమారు ఐదు లాటరీలకు ఎన్నికల తేదీ ప్రకటించిన తరువాత పర్మిషన్ యిచ్చారు. మేము లాటరీలను బ్యాన్ చేస్తామని చెబుతూ వుంటే, ఒనార్బు్రెడ్డిగారు, ఈ గవర్నమెంట్ ఎప్పుడు చేస్తుంది, వెనక్కు వెడుతున్నారు అని మాట్లాడుతున్నారు. నేను ఒక విషయం స్పష్టం చేస్తున్నాను ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది. వారికి అనుమానం అవసరం లేదు. ఒక హామీ ఇస్తున్నాను. వారు చెప్పవలసిన అవసరం లేదు. చెప్పకముందే అమలుచేయడం కోసం నిర్ణయం తీసుకున్నాము. వారు చెప్పిన తరువాత నిర్ణయం తీసుకోలేదు. ఆ విషయం గుర్తుపెట్టుకోమనండి. నేను కోరేది ఒకటే, దయతో సహకరించండి. రేపే బిల్లు ప్రవేశపెడుతున్నాము. దాన్ని పటిష్టవంతంగా అమలుచేయడం కోసం సీరియస్ కండిషన్స్ పెడుతున్నాము. యిల్లీగల్‌గా లాటరీలను పెడితే 10వేల రూపాయలు ఫైన్ వేయడమే కాకుండా 3 సంవత్సరాలు జైలు శిక్ష కూడా విధిస్తున్నాము. స్ట్రింజెంట్ రూల్స్ పెడుతున్నాము. లీగల్‌గా కూడా ఎగ్జామిన్ చేస్తున్నాము. ఈ రాష్ట్రంలో లాటరీలు కాని, దీని పేరుతో మట్కా కానీ, సింగిల్ డిజిట్ లాటరీలు కానీ, ఎలాంటి జూదం జరగకుండా వుండడంకోసం ఈ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని తమద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. రేపే బిల్లువస్తుంది. డిస్కస్ చేయండి. దాన్ని పటిష్టంగా అమలుచేయడం కోసం ఎటువంటి చర్యలు తీసుకోవాలో అన్ని చర్యలు తీసుకుంటామని తమద్వారా హౌస్‌కు హామీ యిస్తున్నాను.

(అధికార పార్టీ సభ్యులనుండి హర్షధ్వానాలు)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, చంద్రబాబునాయుడుగారు రెండు రూపాయలకు కిలో బియ్యం పథకం తెచ్చామని, సంపూర్ణ మద్యనిషేధం చేశామని చెబుతున్నారు. పేదల మీద టాక్సులు వేయము అని చెప్పి టాక్సులు వేశారు. ఆ పథకాన్ని నీరు కార్చారు. ప్రజలకు తెలుస్తూ వున్నాయి. సంపూర్ణ మద్యపాన నిషేధం విషయంలో ఆ పార్టీ ఎం.ఎల్.ఏ.లే (టిడిపి) తాగుతున్నారు. తాగడమే కాకుండా స్మగ్లింగ్ కూడా

చేస్తున్నట్లుగా తెలుస్తోంది. సంపూర్ణ మద్యపాన నిషేధం విషయంలో మన ఎం.ఎల్.ఏ.లు, మంత్రులు ఏ విధంగా స్మగ్లింగ్ చేస్తున్నారో తెలుస్తూ ఉంది.

(శ్రీ మసాల ఈరన్న నుండి అంతరాయం)

నీ మట్కా సంగతి తెలుసుగాని కూర్చో (శ్రీ మసాల ఈరన్నను ఉద్దేశించి). నేను మనవి చేసేది ఏమంటే లాటరీలకు మా హయాంలో పర్మిషన్ యిచ్చిన విషయం వాస్తవం మేము కాదనడం లేదు. ఏవయితే వాలంటరీ ఆర్గనైజేషన్స్ వున్నాయో, మహావీర్ హాస్పిటల్, క్రికెట్ అసోసియేషన్, మెడిసిటీ మొదలైనవి ఏవయితే ఉన్నాయో, అటువంటి వాలంటరీ ఆర్గనైజేషన్స్‌కు సంక్షేమ కార్యక్రమాల కొరకు అనుమతి యివ్వడం జరిగింది. వారి పేరుతో వేరే వారు బోగస్ లాటరీలను నడుపుతున్నారు. దానివల్ల ప్రజలకు అన్యాయం జరుగుతోంది. ప్రజలు మోసపోయి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. మేము అధికారంలో వుంటే శిక్షించేవారము. వారు అధికారంలో వున్నారు కాబట్టి లాటరీలను నిషేధించవలసిందిగా కోరుతున్నాము.

(అంతరాయం)

ప్రజాస్వామ్యంలో అధికారంలో వున్న వారికి చెప్పడం మా బాధ్యత. రెండు రూపాయలకు కిలో బియ్యం పథకం, సంపూర్ణ మద్యనిషేధం అమలు ఏ విధంగా ఉన్నాయో, దీనికి కూడ అదే గతి పట్టే అవకాశం ఉంది. మన రాష్ట్రం నుండి వచ్చే లాటరీలను నిషేధిస్తాము. బయట రాష్ట్రాలనుండి వచ్చే లాటరీల విషయంలో 30 శాతం సేల్స్‌టాక్స్ వేస్తామని అంటున్నారు. బయట రాష్ట్రాలనుండి వచ్చే లాటరీలను కూడా సంపూర్ణంగా నిషేధించినప్పుడే పూర్తిగా అమలు అయినట్లుగా ఉంటుంది. లాటరీలను నిషేధించే ప్రయత్నంలో మేము కూడా మద్దతు యిస్తాము. మేము కాదనడం లేదు. మేము సపోర్టు చేస్తాము.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– అధ్యక్షా, తమద్వారా జనార్ధన్‌రెడ్డిగారికి తెలియ జేస్తున్నాను. మేము అనుకున్న ప్రకారం బిల్లు తీసుకువస్తున్నాము. ఇదే శాసనసభలో మేము ప్రతిపక్షంలో వున్నప్పుడు సింగిల్ నంబర్ లాటరీల విషయంలో ఎన్నో సందర్భాలలో చర్చించాము. మేము లాటరీలను అపోజ్ చేశాము. అధికారంలో వున్నవారిని బ్యాన్ చేయ వలసిందిగా కోరాము. అధ్యక్షా, తమరు కూడా అపోజిషన్‌లో వున్నారు. సింగిల్ నంబర్ లాటరీల వల్ల, మట్కా జూదం వల్ల ప్రజలు మోసపోతున్నారు. జూదం హెచ్చుగా జరుగు తోంది. పేదవారికి అన్యాయం జరుగుతోంది. అందువల్ల వాటన్నింటినీ బ్యాన్ చేయండి అని వారిని కోరితే వారు పెడచెవిన పెట్టారు. ఏ మాత్రం పట్టించుకోలేదని తెలియజేస్తున్నాను. పట్టించుకోకుండా పోవడమేకాకుండా దిగిపోయేముందు 5, 6 సంస్థలకు లాటరీలు నడప డానికి పర్మిషన్ యిచ్చిపోయారనే విషయం తెలియజేస్తున్నాను. ఏది ఏమి అయినప్పటికీ...

మిస్టర్ స్పీకర్:– కం టు ది పాయింట్.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– వీటన్నింటినీ ఎగ్జామిన్ చేసి లాటరీలను బ్యాన్ చేయాలని అనుకున్నాము. వేరే రాష్ట్రాలనుండి వచ్చే లాటరీలను కూడా బ్యాన్ చేయాలని వారు ఏదయితే చెప్పారో, ఆ విషయం దృఢ సంకల్పంతో వున్నాము. మాకు ఆ విషయంలో పవర్స్ లేవు. కేంద్రప్రభుత్వం చేయవలసి వుంటుంది.

(అంతరాయం)

వారు ఏమాత్రం అనుమానపడవలసిన అవసరం లేదు. వాటిని కూడా బ్యాన్ చేస్తూ ఈ అసెంబ్లీలో బిల్ పెడతాము. వారు (కాంగ్రెస్‌వారు) ఢిల్లీకి పోయి క్లియర్ చేసుకువస్తే మేము సంతోషిస్తామని తెలియజేస్తున్నాను.

(అధికార పార్టీ సభ్యులనుండి హర్షధ్వానాలు)

మేము సిన్సియర్‌గా వున్నాము. అందరం కలిసి పకడ్బందీగా యాక్ట్ చేద్దాము. ఈ రాష్ట్రంలో లాటరీలు ఎక్కడ కూడా నడపబడకుండా చూడాలనే దృఢ సంకల్పంతో వున్నాము అని తెలియజేస్తున్నాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, . .

(ఇంటరప్షన్స్)

నేను మనవిచేసేది ఏమంటే, వారు చెప్పినట్లు మేము ఏవయితే వాలంటరీ ఆర్గనైజేషన్స్‌కు పర్మిషన్ యిచ్చామో వారు చిత్తశుద్ధితోనే నడిపించడం జరిగింది. వేరే వారు దాన్ని తప్పుడు నడిపిస్తున్నారనే ఉద్దేశంతో మేము వాలంటరీ ఆర్గనైజేషన్స్ వారి లైసెన్సు కూడా క్యాన్సిల్ చేయవలసిందిగా చెబుతున్నాము.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- జనార్ధన్‌రెడ్డిగారికి వాస్తవాలు తెలుసుకోకుండా చెప్పడం అలవాటు. ఏవయితే వాలంటరీ ఆర్గనైజేషన్స్ వున్నాయో, ఆ ఆర్గనైజేషన్స్ వారు రోజుకు రు. 13,500 తీసుకొని కాంట్రాక్టుకు యిచ్చిన విషయం వాస్తవం. వాస్తవాలు తెలుసుకోకుండా మాట్లాడితే ఎలా? ఇవన్నీ వాస్తవాలు వున్నాయి. అందుకే బ్యాన్ పెడుతున్నాము. తప్పకుండా యాక్షన్ తీసుకుంటాము. వాలంటరీ ఆర్గనైజేషన్స్ వేరే విధంగా ఫండ్స్ మొబిలైజ్ చేయాలే తప్ప జూదంలో మాత్రం కాదని మనవిచేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- కోదండరెడ్డిగారూ, మాట్లాడండి.

శ్రీ ఎం. కోదండరెడ్డి (ముషీరాబాదు):- తమద్వారా గౌరవ మంత్రిగారికి ఒక సూచన చేస్తున్నాను. కాంగ్రెసు ప్రభుత్వం అధికారంలో వున్నప్పుడు మేము కూడా 304 నిబంధన క్రింద లాటరీ వ్యవస్థను గురించి ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం జరిగింది. అనేక ఇతర సందర్భాలలో కూడా ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చాము. అప్పుడు ఏమన్నారంటే, కేంద్ర చట్టం వుంది కాబట్టి రాష్ట్రప్రభుత్వం చట్టం చేయడంలో యిబ్బంది వున్నదని చెప్పారు. అందువల్ల ఈ ప్రభుత్వాన్ని జాగ్రత్తపడవలసిందిగా కోరుతున్నాను. రేపు కేంద్రం అనుమతి లేకుండా చట్టాలు తీసుకువచ్చామనో, ఇందులో లొసుగులు ఉన్నాయనో అభ్యంతరాలు రావచ్చు. అందువల్ల మంత్రిగారికి మనవిచేసేది ఏమంటే ఇందులో కేంద్ర ప్రమేయం, హోం డిపార్ట్‌మెంట్ ప్రమేయం ఎంత ఉందనేది గమనించవలసిందిగా కోరుతున్నాను.

10.20 (అంతరాయం)
ఉ.

(శ్రీ పి. చంద్రశేఖర్‌గారు లేచి మాట్లాడసాగారు.)

శ్రీ ఎం. కోదండరెడ్డి:– సూచన చేసినా ఇష్టం లేదా? చంద్రశేఖర్‌గారు మంత్రిగా ఉండి ఇలా చేస్తే ఎలా? ఇది మంచి పద్ధతి కాదు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు 304 నిబంధన క్రింద తీసుకొని రావడం జరిగింది. రికార్డ్స్ చూడమనండి. తమద్వారా కోరేదేమంటే చాలా సందర్భాలలో సుప్రీంకోర్ట్‌కి వెళ్లి స్టే తెచ్చుకున్నారు. కేంద్ర చట్టం కేంద్రమే మార్పు తీసుకురావాలి. హోం డిపార్ట్‌మెంట్ దీనిలో చొరవ తీసుకోవాలనేది ఉంది. కాబట్టి దీనిని దయచేసి పరిశీలించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు (మెట్‌పల్లి):– మన రాష్ట్రంలో కొన్ని స్వచ్ఛంద సంస్థలకు ఇచ్చిన పర్మిషన్ మిస్‌యూజ్ కాబడిందని ఢిల్లీలో కనుక్కోబడింది. కొన్ని లక్షల రూపాయలు దుర్వినియోగం అయ్యింది కాబట్టి దానిని బ్యాన్ చేయడం జరిగింది. ఆ సంస్థలకు కోదండరెడ్డిగారు అన్నట్లు వాటికి రాష్ట్రంవారు పర్మిషన్ రద్దు చేయాలన్నారు. ఇతర రాష్ట్రాలకు సంబంధించి మన రాష్ట్రంలో అమ్ముకుంటున్నారు. దానికి వారు సుప్రీంకోర్టులో రిట్‌పిటిషన్ చేశారు. కాబట్టి వాటిని నియంత్రించే పరిస్థితి మన రాష్ట్రానికి లేదని అప్పటి ప్రభుత్వం జవాబు ఇచ్చింది. కానీ ఇతర రాష్ట్రాలది విడిచిపెట్టండి. మన రాష్ట్రంలో ఒక సంస్థకు ఇచ్చినవారు దుర్వినియోగం చేశారు. కొన్ని లక్షల కుంభకోణం జరిగింది. ఒకవైపు ప్రభుత్వం స్పష్టంగా చెబుతూనే చివరగా కొన్ని పర్మిషన్స్ ఇవ్వడం దారుణం. ఏదయినా ఇందాక చాలా స్పష్టంగా చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయినప్పటికీ మంచి సలహా చెబుతూ ఉంటే దానికి స్వాగతం చెప్పాలి. ధన్యవాదాలు తెలపాలి కాని మళ్లీ అదే విధంగా చెప్పడం బాబుగారికి మంచిది కాదు. వారు చెప్పడంవల్ల వీరు (తెలుగుదేశం) అన్నీ చెప్పగలిగారు. కాబట్టి వారికి ధన్యవాదాలు చెప్పాలి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– విద్యాసాగరరావుగారు చెప్పినట్లు వారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. కోదండరెడ్డిగారు ఒకటి అడిగారు. ఆ రోజు వీరి మంత్రులు చెప్పినవి వాస్తవం కాదు. స్టేట్ లాటరీస్ మనమే బ్యాన్ చేసుకునే అవకాశం ఉంది. విద్యాసాగరరావుగారు చెప్పినట్లు ఇంటర్‌స్టేట్ లాటరీస్ ఇక్కడ అమ్ముకోవాలంటే సెంట్రల్ పర్మిషన్ కావాలి. దానికి వారు కోర్ట్‌కి వెళ్లారు. అప్పీల్స్ చేశారు. అంతా చెబుతాను. ఆ రోజు ఆలోచించవలసినది – నేను 304 రెయిజ్ చేశానో లేదో నాకు జ్ఞాపకం లేదు. నేను రెయిజ్ చేసిన తరువాత ఐదు, పది లాటరీస్‌కి పర్మిషన్ ఇచ్చారు. అది మాత్రం చాలా అన్యాయం.

(అంతరాయం)

శ్రీ ఎం. కోదండరెడ్డి:– స్పీకర్ సార్...

మిస్టర్ స్పీకర్:– రేపు పూర్తిగా డిస్కస్ చేయవచ్చు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– నేను గౌరవసభ్యులందరికి విజ్ఞప్తి చేస్తున్నాను. అవసరమయితే ఒకటి రెండు రోజులు టైమ్ తీసుకోమనండి, రేపు ప్రవేశపెడతాము. దాని గురించి స్టడీ చేయమనండి. సూచనలన్నీ తీసుకొని పకడ్బందీగా ఈ బిల్లును ప్రవేశ పెడతామని తమద్వారా తెలియజేస్తున్నాను.

(Sri M. Kodanda Reddy rose to speak)

Mr. Speaker:- Tomorrow you can discuss. You will have detailed discussion on the Bill and you can move amendments also if you want. Now question hour is over.

## ప్రకటన

## రూల్సు కమిటీ ఏర్పాటు గురించి.

Mr. Speaker:- I am to announce to the House that I have nominated the following Members to be on he Committee on Rules:

1. Sri N.T. Rama Rao, Chief Minister
2. Sri N. Chandrababu Naidu, Minister for Finance and Revenue.
3. Sri P. Ashoka Gajapathi Raju, Minister for Commercial Taxes and Legislative Affairs.
4. Sri P. Indra Reddy, Minister for Home.
5. Sri K. Yerram Naidu:- Govt. Chief Whip
6. Sri N. Yethiraja Rao
7. Sri G. Vijaya Rama Rao
8. Smt. Y. Sita Devi
9. Sri P. Janardhan Reddy
10. Sri P. Nageshwar Rao
11. Sri B. Venkateshwar Rao
12. Sri Ch. Vidyasagar Rao
13. Sri Mohd. Amanullah Khan
14. Sri Asaduddin Owaiai

I am also to announce to the House that the Speaker will be Chairman of the Committee.

## సభా కార్యక్రమము

Sri Asaduddin Owaiai:- Sir, this Report has called muslims miscreants. You have promised to give me an opportunity You cannot go back on your promise.

Mr. Speaker:- During Zero Hour you can raise the issue.

Sri Asaduddin Owaisi:- I have the papers with me.

Mr. Speaker:- Tomorrow Home Department Demands are coming. You can speak about it tomorrow.

Sri Asaduddin Owaisi:- Yesterday you have allowed four hours. Why not this minorities issue?

Mr. Speaker:- Please take your seat.

Sri Asaduddin Owaisi:- It has to be discussed. This Report will influence the Commission of Enquiry.

Mr. Speaker:- Please hear me. Tomorrow Demands are coming.

Sri Asaduddin Owaisi:- How can Muslims be called miscreants? How can the Government write like this?

Mr. Speaker:- I am requesting you to take your seat.

Sri Asaduddin Owaisi:- You have to allow me.

Mr. Speaker:- I am not going to allow you. Your Adjournment Motion has been disallowed. You should know the Rules. You can raise it during Zero Hour.

Sri Asaduddin Owaisi:- It is a special mention Sir.

(Sri Mohd. Amanullah Khan also rose)

Mr. Speaker:- I am requesting you to take your seats. I don't allow at this juncture. I have already started Zero Hour. You can raise in Zero Hour.

Sri Mohd. Amanullah Khan:- What is this report, Sir?

Sri Asaduddin Owaisi:- What is the point in appointing a judicial inquiry and suspending the officials?

Sri Mohd. Amanullah Khan:- You have to allow.

Sri Asaduddin Owaisi:- Sir, the Hon'ble Chief Minister has stated in this House that his head hangs in shame. This report is contrary to that.

Mr. Speaker:- I am reading your point. Please resume your seat.

Sri Asaduddin Owaisi:- Even before the enquiry, how can the Government say? I request you to read it out so that the whole House will know.

Mr. Speaker:- What is your point?

Sri Asaduddin Owaisi:- Sir, on 27th March, the Hon.Chief Minister has stated in this House and it is also reported in the press that his head hangs in shame and a minor incident

cannot result in death. The Government said that the police did not act in self-defence. If they did so, why was there are appointment of judicial enquiry and the suspension of people? What is this hypocricy? The report says that the trouble started in the examination hall. The Principal, Mr. Swaroop Sampath categorically stated that no incident happened in the school.

10.30 ఉ. Sri Asaduddin Owaisi:- Sir, how can you generalise the community? How can you call Muslim miscreants? Who raised here? How can you generalise the community? There is good and bad in every community.

Mr. Speaker:- You cannot demand all these things. I heard your opinion.

Sri Asaduddin Owaisi:- I am telling you, Sir. This will influence the enquiry.

Mr. Speaker:- The Minister will reply now.

Sri Asaduddin Owaisi:- The Home Minister has denied this. This is conspiracy against the minorities. I request the Government to take back the statement.

Mr. Speaker:- The Home Minister will reply. Without hearing how can you say all these things? I will ask the Minister to clarify.

Sri Asaduddin Owaisi:- This is contrary to the report.

Mr. Speaker:- He will say everything. Please take your seat.

Sri Mohd. Amanullah Khan:- Mr. Speaker, Sir, Please hear me. మార్చి 27న ఈ హౌస్‌లో ముఖ్యమంత్రిగారు తల ఎత్తుకోలేకపోయారు. పోలీసు కాల్పుల గురించి యిక్కడ చర్చ జరిగింది. జుడీషియల్ ఎంక్వయిరీ వేయమని వాంన్నారు. దాని తరువాత ఆ విషయం మీద ఏమీ చెప్పలేదు. ముందు ఏమీ జరగలేదన్నాడు. తరువాత ప్రభుత్వం ఒప్పుకుంది. స్కూల్ ప్రిన్సిపాల్ కూడా చెప్పారు. ఇప్పటివరకూ ఆ పిల్లలు హాస్పటల్‌లోనే ఉన్నారు. పోలీసులు...

(అంతరాయం)

నిజామ్స్ హాస్పటల్‌లో వాళ్ళు యింకా వున్నారు. వారికి యింకా డిస్చార్జ్ చేయలేదు. ఆ విషయం గూర్చి మీరు కొంచెం శ్రద్ధ తీసుకోవాలి. Otherwise, we will not allow this demand to be put up before this House.

Mr. Speaker:- You cannot discuss. You have raised the issue. The Minister for Home will clarify.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:- ముస్తఫా అనే పిల్లవాడిని బంధించారు. అతను ఏమీ చేయలేదు. ఫైరింగ్‌లో అతనికి సంబంధం లేదు. యింకా కొందరు హాస్పటల్‌లోనే ఉన్నారు.

Mr. Speaker:- Minister for home. Let the Minister say.

Sri Asaduddin Owaisi:- The Home Minister has said that the cases against those boys will not be taken back. What is this, Sir?

Mr. Speaker:- Please hear what he says. Without hearing why do you make a noise?

శ్రీ పి. ఇంద్రారెడ్డి:- అధ్యక్షా, మొగల్‌పురా సంఘటనపై ముఖ్యమంత్రిగారు మెజిస్ట్రీరియల్ ఎంక్వయిరీకి ఆదేశించారు. విచారణ జరిపిన తరువాత సంబంధితులపై అభ్యంతరకరమైన పదాలు, వ్యాఖ్యలు చేయడం జరిగిందని గౌరవసభ్యులు ఆవేదన చెందుతున్నారు. వారి ఆవేదనను పూర్తిగా పరిగణనలోకి తీసుకున్నాము. వారిపట్ల పొరపాటు జరిగిందని. ఈ ఎంక్వయిరీ తరువాత ఈ పదజాలం వాడడం అభ్యంతరమని వాటిని తీసి వేయాలని భావించాము. వాటిని తీసి వేస్తున్నాము.

Sri Asaduddin Owaisi:- Sir, he is not referring to the question. Those cases have to be taken out. How can you generalise the community? This statement should be corrected.

శ్రీ పి. ఇంద్రారెడ్డి:- ఒవైసీగారన్నట్లుగా ముస్లింలను మీద క్రియంట్స్ చేశామని అంటున్నారు. అలా ఏమీచేయడం లేదు. దుండగులన్న పదం వాడవచ్చుగానీ, ముస్లిం దుండగులని అనడం తప్పు. కనుక వాటిని తప్పకుండా తొలగించడం జరుగుతుంది. మేము కూడా ముస్లిం దుండగులనే మాటకు అభ్యంతరం తెలియజేస్తున్నాము. మీరు అభ్యంతరం తెలిపారు. నేను కూడా దానిని హర్షించడం లేదు.

(అంతరాయం)

అమానుల్లాఖాన్‌గారూ, నేను చెప్పేది వినండి. నేను చెప్పేది విన్న తరువాత మాట్లాడండి. నా మాటలను ఎందుకు వినరు? ముందు నన్ను చెప్పనివ్వండి.

(అంతరాయం)

పేజీ 11లో వున్న లాస్ట్‌పేరాను పూర్తిగా తొలగించడం జరుగుతుంది. మీరు ఆవేదన చెంద వలసిన అవసరం లేదు.

Sri Asaduddin Owaisi:- He has not answered. You have to give me mike.

**Mr. Speaker:-** You cannot demand. You cannot stall the House. That Paragraph is deleted. Take your seat.

Sri Asaduddin Owaisi:- Deleting the paragraph will not serve the purpose. The Commissioner of Police said that those cases will not be taken out.

Mr. Speaker:- You discuss when the Home Demand comes up for discussion.

Sri Asaduddin Owaisi:- No, Sir. I want the Home Minister to answer.

Mr. Speaker:- You cannot dictate to the House. Please take your seat. You cannot dictate. Please take your seat.

Sri Asaduddin Owaisi:- I am not dictating to the House.

Mr. Speaker:- Please take your seat.

Sri Asaduddin Owaisi:- No, Sir.

Mr. Speaker:- Please take your seat. Otherwise, I have to name you. Please take your seat. The home Minister has stated.

Sri Asaduddin Owaisi:- No, Sir. You have to tell him.

Mr Speaker:- I do not say to any Minister to answer. Please take your seat.

Sri Asaduddin Owaisi:- No, Sir.

Mr. Speaker:- What you are talking? I am not allowing. Please take your seat. You cannot dictate to the House. Janardhana Reddy, please Mr. Owaisi, this is not good. Please take your seat. That paragraph is deleted. If you want to say anything you discuss tomorrow when the Home Demand comes up.

Sri Asaduddin Owaisi:- No, Sir.

Mr Speaker:- That matter is deleted. I am requesting you to take your seat. You can discuss tomorrow when the demand comes up. Now, I cannot allow you further.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, నేను మనవిచేసేది ఏమంటే, ఈ విషయంలో ముస్లిం దుండగులు అని వుంది. దానిమీద వారు డిస్కషన్ చేస్తున్నారు. అలాంటప్పుడు ఏదో ఆవేశంలో అంటారు. అలాంటప్పుడు మీరు xxx అనడం మంచి పద్ధతి కాదు. దయ చేసి ఆ మాటలను విత్‌డ్రా చేసుకోండి.

Mr. Speaker:- That is deleted.

Sri Asaduddin Owaisi:- Sir.

Mr. Speaker:- That paragraph is deletled. Government has said. Government has expressed execuse. Please hear me first. I have allowed you. Please hear me. Whether you hear me or not? Whether you obey the Chair or not? Whether you want to hear the Chair or not?

Sri Asaduddin Owaisi:- I hear you.

Mr. Speaker:- Please take your seat. Hear me. I have dis-allowed both the adjournment motions. But, I allowed both of you to express your opinion. The Government has come forward to delete the paragraph. Government has expressed execuse. If you want to discuss further you come up in another form. You must have patience.

Sri Asaduddin Owaisi:- We are having patience for the last forty years.

Mr. Speaker:- The Government has come forward and categorically said that the paragraph is deleted. Further, the Government said that it is a mistake on their part and that would be rectified. The Minister expressed execuse. If you want to discuss further you can discuss when the Home Demand comes up tomorrow. I am requesting both of you. I have given priority to you.

Sri Asaduddin Owaisi:- Those remarks will have to be expunged.

(Interruptions)

Mr. Speaker:- That word xxx will not go on record. Sorry. Please take your seats. The Government has expressed

*** Expunged as ordered by the Chair.

has execute. I am requesting you to co-operate with the Chair. I have given permission to both the Members. Still they are talking.

(అంతరాయం)

10.40 ఉ. శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, ఇష్యూలో కొద్ది ముస్లింలు ఉండగా అందరికీ వచ్చింది. దాని విషయంలో ప్రభుత్వం కొద్దిగా చూసుకోవాలి ఇటు ఎంటిప రాకుండా. మీరు డైరక్షన్ ఇవ్వండి. ఇటువంటివి రాకుండా చూడాలి.

Mr. Speaker:- Government has expressed execuse. I am requesting you to co-operate with the Chair.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, మీకు మాపైన కోపం వస్తే ఎట్లా?

Mr. Speaker:- I have given permission to both the Members. Still, they are talking.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, నిన్న హరిజనులపైన సాంఘిక బహిష్కరణ గురించి మాట్లాడడం జరిగింది. మీరు ఒక కమిటీ వేసి మీరు వారిని పంపడం జరుగుతున్నది. ఫ్లోరు లీడర్సు ఉన్నారు కొద్దిమంది. ఇది చర్చ జరిగిన తరువాత మరల ఆదివారం మెదక్ జిల్లా పుల్కలం మండలంలోని పెదరెడ్డిపేట గ్రామంలో మళ్ళీ దళితులపైన దాడి జరిగింది. ఏడుగురు దళితులు సంగారెడ్డి ఆసుపత్రిలో అడ్మిట్ అయి ఉన్నారు. ఇపుడు కమిటీని అక్కడకు కూడా వెళ్ళి చూసి రమ్మని చెప్పండి. మేము చెబితే ఎవరూ పట్టించుకోవడం లేదు. మేము పోయి చూసి వస్తే దానిమీద యాక్షన్ తీసుకోవడం లేదు. కలెక్టరుగారు చెప్పినా యాక్షన్ తీసుకోవడం లేదు. ఇప్పుడు ఫ్లోరు లీడర్సు వెళుతున్నారు. కనుక అక్కడ జరిగిన సంఘటన కూడ చూసి రమ్మని చెప్పండి. రోజు రోజుకు ఈ ప్రభుత్వంలో ఎందుకు దళితులపైన అత్యాచారాలు జరుగుతున్నాయి? పేపర్లలో ఈ అత్యాచారాల గురించి రోజూ వస్తున్నాయి.

(అంతరాయం)

ఆ, ఈ కాదు ముందు పేపర్లు చూడండి. చదవండి.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, I am happy that my friend, Janardhana Reddy, has realised the importance of the Committee, though late. We have no objection to request the Committee to acceed to his request.

Mr. Speaker:- We will direct the Committee to accept Members from this side also.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, ఏది అయితే కమిటీకి స్పీకరుగారు సజెషను చేశారో దానిమీద కాంగ్రెసువారికి నమ్మకం లేకుండా వాకిఅవుట్ చేశారు మళ్ళీ ఈ రోజు ఆ గ్రామం వెళ్ళే కమిటీతోపాటు మీరు, కాంగ్రెస్‌వారిని కూడా పోయి రమ్మన్నారు. చాలా సంతోషం. వారిని కూడా తప్పకుండా ఆ కమిటీ వెంట పోయి రావాలనే మేము కోరు కుంటున్నాము.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, మీమీద నమ్మకం లేదని మేము ఎప్పుడూ చెప్పలేదు. జరిగిన సంఘటనప్పై మేము చూసి వచ్చాము. తరువాత అక్కడ జరిగిన విషయం గురించి కలెక్టరుగారి రిపోర్ట్సులో క్లియర్‌గా ఉంది. వారిని సాంఘిక బహిష్కరణ చేశారు. అందులో ప్రైమా ఫేజీ కేసు ఉంది. మీరు చర్య తీసుకొంటారా? లేదా? ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు, ఈ హరిజనులప్పైన జరిగిన అత్యాచారానికి సంబంధించి ఏ చర్యలు లేవు. మేము రామని చెప్పాము. ఈ రోజు జరిగిన సంఘటన గురించి మళ్ళీ చెప్పినా కూడా పట్టించుకోనటువంటి పరిస్థితి ఉంది. అక్కడికి ఇప్పుడు వెళ్ళేవారైనా చూసి రమ్మనమని మీకు జ్ఞాపకం చేస్తున్నాను.

Sri P. Ashoka Gajapathi Raju:- Once again thinking for your suggestion, I would like to say you are welcome to request the Speaker to put your Member on the Committee.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, ఆయన *** మాట్లాడారు. చర్య తీసుకోమంటే సమాధానం లేదు.

శ్రీ ఆర్. రవీంద్రనాథ్(తెనాలి):- అధ్యక్షా, ఇప్పుడు ప్రస్తావించబోయే విషయం ఒక శాసన సభ్యుడిగా కొంచెము బాధాకరమైనప్పటికీ మీతో మనవి చేస్తున్నాను. గతంలో శాసనసభ్యుడుగా ఉండి ప్రజల చేత...

Sri P. Ashok Gajapthi Raju:- There is some word used, which is not parliamentary. Kindly examine the records. అధ్యక్షా, *** ఏదో అన్నారు. అది చూసి ఎక్స్‌పంజ్ చేయండి.

Mr. Speaker:- I will examine whether it is parliamentary or not.

శ్రీ ఆర్. రవీంద్రనాథ్:- అధ్యక్షా, ఒక శాసన సభ్యుడిగా మరి ఈ విధంగా సభలో ప్రస్తావించడం కొంచెము బాధాకరమైనా తప్పనిసరి పరిస్థితులలో మనవి చేయవలసి వస్తున్నది. గతంలో శాసన సభ్యులుగా ఉండి గత ఎన్నికల్లో ప్రజలచేత తిరస్కరించబడిన వారు ఉన్నారు. ఇవాళ ఎన్నికైనన సభ్యులకు ఈ సభ కొన్ని హక్కులను ఇచ్చింది. అలాగే

*** Expunged as ordered by the chair.

వాళ్ళకు కొన్ని బాధ్యతలు కూడా ఉన్నాయి. ఇక్కడ ఉన్న శాసనసభ్యులలో చాలా మందికి క్వార్టర్సు ఎలాట్‌మెంట్ జరిగింది. ప్రజలచేత తిరస్కరించబడిన శాసనసభ్యులు స్వచ్ఛందంగా క్వార్టర్స్ ఖాళీ చేయవలసిన బాధ్యత ఉన్నప్పటికి మీ మంచితనం వల్ల ఈ సభలో ఉన్న సభ్యుల ఓర్పుతో 4 మాసాలు ఓర్చుకున్నాము. ఓర్పుకు కూడా హద్దులు ఉంటాయి. ఈ సమావేశాలు సుమారు 50 రోజులపాటు జరుగుతున్నాయి. సభ్యులు ఎవరి పంచలోనో ఎందుకు పడి ఉండాలి? హోటల్స్‌లో పెద్ద పెద్ద మొత్తాలు బిల్లులు చెల్లించాలి. చాలామంది ఎన్నికైన సభ్యుల పేర్లతో బినామీ పేర్లతో ఓడిపోయిన శాసనసభ్యులు క్వార్టర్సులో ఉండడం జరుగుతా ఉంది. ఈ విషయంలో మీరు వ్యక్తిగతంగా శ్రద్ధతీసుకోవలసిందిగా కోరుతున్నాను. వీటిలో క్వార్టర్స్‌ను తిరిగి అద్దెకు ఇచ్చిన సంఘటనలు కూడా ఉన్నాయి. పుకార్లు అయితే ఒక మాజీ ముఖ్యమంత్రిగారు తన క్వార్టర్స్‌ను వేరేవారికి అద్దెకు ఇచ్చినట్లు బయట చెప్పుకొంటున్నారు.

(Interruptions)

Mr. Speaker:- Please take your seats. This is about quarters. You want to say about allotment of quarters. Hear me. I have appointed a Committee headed by the Minister for Legislative Affairs to look into the issue.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, to my mind it appears that it is an unfortunate thing that has come up before this House. We are at it. It is the responsibility of the Government to provide every legislator with quarters. We are at it and we will do it. No doubt, there are problems that have comeup. we have made a note of the problems. We are looking intothem. We will do it.

(Interruptions)

Mr. Speaker- Committee is there.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, సభ్యుడు చెప్పినట్లుగా దీనికి కమిటీ ఉంది. మీరు చూస్తున్నప్పటికి శాసనసభలో చర్చకు రావడం దురదృష్టకరం. ప్రాధాన్యత బట్టి సభ్యుడు సభ దృష్టికి తీసుకురావడం మంచిదే. మంత్రిగారు సమాధానం చెబుతూ ఎకామడేట్ చేస్తున్నాము అంటున్నారు. ఒకసారి ఎలక్టు అయిన తరువాత ఇది ప్రభుత్వం యొక్క బాధ్యత వాళ్ళకు ఎకామడేషన్ ఇవ్వడం అనేది. ఎవరు ఇల్లీగల్‌గా ఆక్యుపై చేస్తున్నారనేది మీ దృష్టికి వస్తే మీరు చర్య తీసుకొంటారు. కాని తక్షణం ఎవరికి అయితే శాసనసభ్యులకు ఇళ్లు లేవో వారికి ఇళ్లు ప్రొవైడ్ చేయవలసిన విద్యుక్త ధర్మం మీది కాబట్టి క్వార్టర్సు లేకపోతే ఏది అయినా హోటలు తీసుకోండి. ఇవాళ అందరికి ఎకామడేషన్ ప్రొవైడ్‌చేయండి. మీ దగ్గర అయినా చెప్పుకోడానికి అవకాశం ఇవ్వండి. మేము ఒకవేళ సభ్యునికి ఇల్లు లేకపోతే మేము కూడా కోఆపరేట్ చేయడానికి సిద్ధంగా ఉన్నాము. ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ సభ్యులకు మీరు ప్రొవైడ చేయలేకపోతే మేము ఉంచుకోడానికి సిద్ధంగా ఉన్నాము. ఏ విధంగా మా వాళ్ళను బజారులో ఉంచడం మంచి పద్ధతి కాదు అని ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, I would like to say that it is the responsibility of the Government to provide quarters. It is not that we do not have quarters. We have quarters. But, quarters of choice is becomming a problem. We are at it. We will solve this problem. Of course, here, I request all Members to co-operate with us to solve this problem.

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:- అధ్యక్షా, ఎ·పి· గెస్టుహౌసులో ఎకామడేషన్ లేకపోతే వాళ్ళ హోటల్స్‌లో ఇస్తున్నారు·

Mr. Speaker:- The A.P. Guest House is not concerned with the issue on hand. You discuss about it in my chambers. Sufficient accommodation is there. According to the Minister there is the problem of choice of quarters. It will be settled. This is a subject to be discussed in my chambers.

శ్రీ టి· వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, తమరు కమిటీలో అమెనిటీస్ నిర్ణయం తీసుకొని కొందరికి ఇళ్ళ ఎలాట్ చేశారు· కాని మాకు ఎలాట్ చేసిన క్వార్టర్సును బలవంతంగా తాళం పగలగొట్టి వేరేవారు చేరినారు· నేను మీ దృష్టికి తెస్తున్నాను· మంత్రిగారి దృష్టికి కూడా తీసుకొచ్చాను· ఏమి అన్యాయం అండి ఇది· ఆ రకంగా తలుపులు బద్దలు కొట్టి చేస్తే నేనే చేయలేకపోయానా ఆ పని? మాకు ఎలాట్ చేసినటువంటి ఇల్లు ఉంది· ఈ విషయం సెక్రటరీగారికి కూడా చెప్పాను· ఏ రకమైనటువంటి న్యాయం అండీ ఇది? ఇపుడు ఆ సభ్యుడిని ఎక్కడ పెట్టాలి మేము? మేము ఒకసారి తాళాలు పగల కొడదామని అందులో చేరదామని మీ దృష్టికి తీసుకొచ్చాను· తాళాలు పగల కొట్టేవారి పైన యాక్షన్ తీసుకోవాలి· మాకు ఎలాట్ చేసిన క్వార్టర్సు మాకు ఇవ్వాలి·

Sri P. Ashok Gajapathi Raju:- Those who have been allotted quarters can occupy them. In my life i never thought that it would go to such an extent. Some of the Legislators hae more than one quarters. This is the case irrespective of any party. I do not want to talk about political parties. Some Legislators have taken quarters which are not meant for legislators. I do not want to mention their names here. There have been a lot of things which are unexpected. The former legislaltors who do not have self-respect are still occupying the quarters. Let us not go into that issue. It dose not take us anywhere. We are going to take firm action. Ofcourse, it is my job to do.

10.50 ఉ. | శ్రీ ఎం. కోదండరెడ్డి:- ఎవరైతే ఎన్నుకోబడ్డారో ఆ శాసనసభ్యులందరికి క్వార్టర్స్ ఇవ్వాలనేది మీకు తెలియనిది కాదు.

(ఇంటరప్షన్స్)

మీరు మాజీ ముఖ్యమంత్రులు అంటే ఎట్లాగ, మీరు అనేటటువంటివి అంటారు. ఆరోపణ చేస్తారు. మేము చెప్పుకోవద్దా?

(Interruptions)

Mr. Speaker:- Please co-operate with the Chair. Let us to Zero hour.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- అందరికి ఇవ్వాలని మీరు ప్రయత్నం చేస్తున్నారు. అశోకగజపతిరాజుగారు కూడా ప్రయత్నం చేస్తున్నారు. ఇక్కడ మాజీ ముఖ్యమంత్రులు అనేది కాదు. కాంగ్రెస్‌పార్టీకి 26 మంది ఉంటే 26 క్వార్టర్స్ ఇవ్వమనండి. ఒక్క క్వార్టర్ కూడా మాకు ఎక్కువ వద్దు. ఈ రకంగా వీటిని రాజకీయాలు చేసుకోవాలంటే, నేను ముఖ్యమంత్రిగారికి వ్రాశాను నా క్వార్టర్స్ గురించి. నేను చెప్పగలుసుకోలేదు ఇక్కడ. నేను అనదలుచుకొంటే - అశోక గజపతిరాజుగారికి తెలియనిది కాదు. అందువల్ల దయచేసి ....

Mr. Speaker:- It will be settled very soon.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- మీరు అందరిని ఎకామడేట్ చేయడానికి మా పార్టీ పక్షాన పూర్తిగా సహకరిస్తాము.

Mr. Speaker:- I will be settled very soon.

(ఇంటరప్షన్స్)

Sri R. Ravindranath:- I will prove it.

Mr. Speaker:- I am not allowing. It is not a subject for deabte. If you want to say anything please come to my chamber and say. Yadagiri Reddy Garu..

శ్రీ జి. యాదగిరిరెడ్డి (రామన్నపేట):- అధ్యక్షా, నల్లగొండ జిల్లా అమ్మనబోలు గ్రామ సమీపములో మూసినది పైన ఒక బ్రిడ్జి 1980లో శాంక్షన్ అయింది. 1985లో దాని ఫైలు క్లోజ్ చేశారు. ఆ బ్రిడ్జికట్టడం వల్ల ఉత్తర దక్షిణ తెలంగాణా జిల్లాలకే కాకుండా ఈనాడు నల్లగొండ జిల్లాలో కృష్ణానదిపై నిర్మించిన అలియా బ్రిడ్జి ఏదయితే ఉందో దానికి లింకు కలిపే బ్రిడ్జి ఉంది. దాని మూలంగా ఉత్తర, దక్షిణ తెలంగాణా జిల్లాలయిన ఆదిలాబాదు, కరీంనగర్, వరంగల్లు, మెదక్, నిజామాబాదు జిల్లాల నుంచి విజయవాడ, గుంటూరులకు వయా నల్లగొండ జిల్లాలోని అలియా బ్రిడ్జి మీదుగా వెళ్ళే వారికి 70, 80 కిలోమీటర్లు దగ్గరవుతుంది. జిల్లాలో అభివృద్ధి జరుగుతుంది

ఆర్.టి.సి.కి లాభం అవుతుంది. ప్రయాణాకులకు ఛార్జి మిగులుతుంది. టైమ్ సేవ్ అవుతుంది. ఆ బ్రిడ్జిని కట్టాలని గత శాసనసభలో ప్రశ్నద్వారా మేము అడిగాము. నల్లగొండ జిల్లా పరిషత్తు పంచాయతీ రాజ్ వారు చేయలేరని తీర్మానము అయింది. ఇది ఆర్.అండ్.బి. వారికి ట్రాన్స్‌ఫర్ చేయడం జరిగింది. ఆ ఫైలు ఆర్ అండ్ బి సెక్రటరీ నుంచి పంచాయతీరాజ్ సెక్రటరీకి, పంచాయతీ రాజ్ సెక్రటరీ నుంచి ఆర్ అండ్ బి సెక్రటరీకి ఈ విధంగా తిప్పుతూ ఉన్నారు. దానిమీద రిమార్క్స్ వ్రాస్తున్నారు తప్ప దాని నిర్మాణం మాత్రం చేపట్టడం లేదు. ఇప్పుడు ఎస్టిమేట్ రు. 2.50 కోట్లు పునర్ ఎస్టిమేట్ అయింది. దానిని కనుక చేపట్టినట్లయితే తెలంగాణా జిల్లాలకే కాకుండా గుంటూరు, విజయవాడ ప్రాంతాలకు దగ్గర మార్గం ఏర్పడుతుంది. ఆర్.అండ్.బి. మినిస్టర్‌గారు ఆ ఫైల్‌చూసి ఏక్షన్ తీసుకోవాలని తమరిద్వారా కోరుతున్నాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఇది హోం మినిస్టర్‌గారికి సంబంధించినది. 20-4-1995 నాటి రాత్రి 7-30 గంటలకు ఎమ్.ఎల్.ఏ.కె.ఆర్. సురేష్‌రెడ్డి తండ్రిగారయిన గోవింద రెడ్డిగారు బాల్కొండలో భోజనము చేసి ఇంటి అరుగుపైన కూర్చొని ఉండగా ముగ్గురు యువకులు మోటారు సైకిళ్లపైన వచ్చి ఆయనతో మంచిగా మాట్లాడి మీ కొడుకు ఉన్నాడా, లేడా మాకు ట్రాన్స్‌ఫార్మర్స్ కావాలని అడిగి, ఆయన లేరని చెప్పగా వెంటనే రివాల్వర్ తీసి ఆయనను కాల్చి చంపడం జరిగింది. నేను మనవిచేసేది ఏమిటంటే ఇక్కడ ఒక్క నిజామాబాదు జిల్లాలో జరిగిన సంఘటనే కాదు. చాలా సంఘటనలు ఈ విధంగా తీవ్రవాదులు కాల్చి చంపడం జరుగుతూ ఉంది. మొన్ననే వరంగల్లులో జిల్లాపరిషత్తు మాజీ ఛైర్మన్‌ను కాల్చి చంపడం, గోరంట్లలో రవీంద్రరెడ్డిగారి ఇంటిని పేల్చివేయడం జరిగింది. ప్రభుత్వం ఏమి పోలసీ ఎడాప్ట్ చేస్తోందో తెలియడం లేదు. దీనిపైన స్పందన లేదు. ముఖ్యమంత్రిగారి నుంచి లేదు, హోమ్ మినిస్టరుగారినుంచి లేదు. వారు సురేష్ రెడ్డిగారి కోసం వచ్చి ఆయన గురించి అడిగి ఆయన లేకపోతే వారి తండ్రిగారిని కాల్చారు. సురేష్‌రెడ్డిగారు ఉండి ఉంటే ఆయనను హత్యచేసి ఉండేవారు. మళ్లీ ఎమ్.ఎల్.ఏ.లు వారి వారి నియోజకవర్గాలకు పోయేటందుకు ఇబ్బందికరంగా ఉంది. ప్రభుత్వంవారు ఒక్కొక్కసారి ఒక్కో విధానం అమలుపరుస్తాము అంటున్నారు. ఏమిటి మీ విధానం, ఏ విధంగా రక్షణ కల్పిస్తారు. మీరు ఇంటర్‌ఫియర్ అవడంవల్ల ఎమ్.ఎల్.ఏ.లకు గన్‌మెన్‌లను ఇవ్వడం జరిగింది. లేకపోతే గన్‌మెన్‌లను కూడా ముఖ్యమంత్రిగారు విత్‌డ్రా చేయడం జరిగింది. ఈ పద్ధతిన ఉన్నట్లయితే కాంగ్రెస్ ఎమ్.ఎల్.ఏ.లు కాని, బి.జె.పి ఎమ్.ఎల్.ఏ.లుకాని, తెలుగుదేశం ఎమ్.ఎల్.ఏ.లుకాని, సి.పి.ఐ. సి.పి.ఎమ్. ఎమ్.ఎల్.ఏ.లుకాని, ఇండిపెండెంటు ఎమ్.ఎల్.ఏ.లు కాని ఏ ఎమ్.ఎల్.ఏ.కి అయినా రక్షణ ఉండదు. సురేష్‌రెడ్డిగారు ఆరోజు ఉండి ఉంటే ఆయనను కాల్చి వేసి ఉందురు. వారు సురేష్‌రెడ్డిగారు కావాలని వచ్చి ఆయన లేకపోతే వారి తండ్రిని హత్య చేసి పోయారు. అదే విధంగా పేపర్ చూస్తే ప్రతిరోజు తీవ్రవాదులు కాల్చి చంపుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ప్రభుత్వం దీనిపైన ఏమైనా చర్య తీసుకుంటుందా, ముఖ్యమంత్రిగారు లేరు. ప్రభుత్వ పాలసీ ఏమిటో తెలియజేయాలని మీద్వారా హోమ్ మినిస్టర్‌గారిని కోరు తున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- దీనికి మళ్ళీ నేను జీరో అవర్‌లో తీసుకొని చెప్పే బదులు జనార్ధన్‌రెడ్డిగారు చెప్పినట్లుగా సురేష్‌రెడ్డిగారి [illegible] స్వగ్రామ నియోజకవర్గములో ఉంది. దానితోపాటు వరంగల్లులో [illegible] మాణిక్యం [illegible] నాయకుడిని జనశక్తి వారు చంపడం జరిగింది. ఇదే విధంగా నక్సలైట్స్ [illegible] అవుతున్నాయి. మండల అధ్యక్షులను, ఎమ్.పి.టి.సి. [illegible] నారు. కాబట్టి ఒక పోలసీ స్టేట్‌మెంట్ మంత్రిగారు [illegible]

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్ – హోం మినిస్టర్ [illegible]

శ్రీ పి. ఇంద్రారెడ్డి.- [illegible] రెడ్డిగారు తెలియజేసినట్లు [illegible] గౌరవనీయ సభ్యులు సురేష్‌రెడ్డిగారి తండ్రియైనా గోవిందరెడ్డిగారి [illegible] సంబంధించిన తీవ్రవాదులు రివాల్వర్‌తో [illegible] చేసిన విషయము [illegible] తెల్లవారు ఝామున వారు ఆసుపత్రిలో మరణించడం జరిగింది. [illegible] ధించినటువంటి స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్‌ [illegible] జరిగింది. గాలింపు చర్యలు తీసుకోవడం జరుగుతుంది [illegible] విషయంలో అనేక సంవత్సరాల నుంచి [illegible] రెడ్డిగారు తెలియజేసింది కాదు. [illegible] స్పష్టంగా ఏ విధంగా దానిని పరిగణించడం [illegible] దానిమీద [illegible] చేయడం జరిగింది. ఇది [illegible] సమస్య క్రింద [illegible] సమస్య క్రింద కూడా గతములో మేము చెప్పినటువంటి [illegible] దీని పట్ల చట్టపరిధిలో ఉన్నంతవరకు [illegible] వారిని గౌరవించడం [illegible] చట్ట పరిధి దాటితే [illegible] ప్రకారంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని [illegible] ఖచ్చితముగా ప్రభుత్వ విధానం ప్రకటించడం జరిగింది. మరి వారు [illegible] అరికట్టాలనే దానిమీద ప్రభుత్వం కూడా [illegible] నిర్ణయం తీసుకోవడానికి అనువైనటువంటి ప్రయాణం సాగిస్తుందని ఈ సందర్భముగా మనవిచేసుకుంటున్నాను. ఎమ్.ఎల్.ఏ.ల విషయములో జనార్ధన్‌రెడ్డిగారికి ఒక మాట చెప్పాలి. గతములో గౌరవ ముఖ్యమంత్రులు, కాంగ్రెస హయాములో ఉన్నటువంటి ముఖ్యమంత్రులు నిర్దిష్టమైనటువంటి గైడ్‌లైన్స్ శాసనసభ్యులకు సంబంధించిన గైడ్‌లైన్స్ ఇవ్వడం జరిగింది. ఆ గైడ్‌లైన్స్ పరిధిలోనే అందరి శాసనసభ్యులకు తీవ్రవాద ప్రాంతములో ఉన్నటువంటి గౌరవ శాసన సభ్యులకు రక్షణ కల్పించాలని ఒక విధాన నిర్ణయం ప్రకటించడం జరిగింది. దానిని గౌరవించి ఈ ప్రభుత్వం కూడా గౌరవ శాసనసభ్యులకు ప్రొటెక్షన్ ఇవ్వడం జరిగిందని ఈ సందర్భముగా మనవిచేసుకుంటున్నాను. ఒక మాట చెప్పాలి. ముఖ్యమంత్రిగారు శాసనసభ్యులకు, ఇతరులకు రక్షణ ఇవ్వడంలేదని జనార్ధన్‌రెడ్డిగారు చెప్పింది ఏమాత్రం వాస్తవంగా లేదు. ఈ రోజు నాన్ ఎమ్.ఎల్.ఏ.లకు కూడా – బిజెపి ఫ్లోర్ లీడర్‌గారికి తెలుసు – బిజెపి నాయకులకు, ఎమ్‌సిపిఐ నాయకులకు కూడా అదేవిధంగా కాంగ్రెస్ ఎమ్.ఎల్.ఏ.లు కాని వారికి కూడా రక్షన కల్పించాలన్న ఘనత ఈ ప్రభుత్వానికి, ఇక్కడ రామారావుగారికి దక్కిందని ఈ సందర్భముగా మనవిచేస్తున్నాను. మీరు అనవసరంగా నిందలు వేయడం

జరిగింది. Non M.L.As. belonging to Congress B.J.P. and other parties are provided extension of gunmen security అని ఈ సందర్భముగా మనవిచేసుకుంటున్నాను. వరంగల్లు జిల్లాలో జనశక్తికి సంబంధించిన విషయములో, ఈ మధ్యనే నల్లగొండ జిల్లాలో జరిగితే నేను స్వయముగా జనశక్తి ప్రజా పంథావారు ఈ మధ్య కాల్పులకు గురిచేస్తున్నారని అక్కడ ఉన్నటువంటి స్పెషల్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో వారిని పంపించడం జరిగింది.

11.00 ఉ. సుమారుగా 89 మందిని అరెస్టు చేయడం జరిగింది. వారు చట్ట పరిధిలో ఉన్నంతవరకూ చట్టం గౌరవిస్తుంది, చట్ట పరిధి దాటితే మాత్రం ఉక్కు పాదాలతో అణచివేసి శాంతిభద్రతలను పరిరక్షించడం జరుగుతుందని ఈ సందర్భముగా మనవిచేస్తున్నాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– సర్, ఒక్క నిమిషం....

మిస్టర్ స్పీకర్:– రేపు హోం డిమాండ్స్ వచ్చినప్పుడు మాట్లాడండి. ఛైర్‌తో కోఆపరేట్ చేయండి...

శ్రీ పి. నాగేశ్వరరావు:– కోఆపరేట్ చేయమంటే అసలు మా గౌరవాన్ని మంట గలుపుతుంటే మీరు రక్షించవద్దా?

**Mr. Speaker:– This is Zero Hour. You Co-operae.. Tomorrow Home Demands are coming..You can discuss in detail.**

శ్రీ పి. నాగేశ్వరరావు:– అధ్యక్షా, రేపు డిస్కస్ చేద్దాము కానీ ఇప్పుడు ఇది అర్జంట్ మేటర్. పోలీస్ కమీషనర్‌గారు ఎం.ఎల్.ఏ.లు., ఎం.పి.లు, ఐ.ఏ.ఎస్., ఐ.పి.ఎస్. ఆఫీసర్స్ ప్రాస్టిట్యూట్ హౌసెస్‌లో దొరుకుతున్నారు. జూబ్లీ హిల్స్‌లో హౌస్‌లో గెస్టు హౌస్ నడుపుతుంటే అందులో డైరీలు దొరికాయన్నారు. Who are they ? Sweeping remarks against all of us have been made...We don't understand.. ఏమైనా ఉంటే అఫీషియల్‌గా వివరాలు పెట్టమనండి తప్ప ఈ రకంగా స్వీపింగ్ రిమార్క్స్ చేయడం మంచిది కాదు. మంత్రులకు కలక్టివ్ రెస్పాన్సిబిలిటీ ఉంటుంది. కాబట్టి ఈ విషయంలో వారు రియాక్టు కావాలి. లెజిస్లేచర్ మినిస్టర్‌గారు కూడా రియాక్టు కావాలి. ఇది రాంగ్ సిగ్నల్స్‌కు దారితీస్తుంది, దయచేసి మమ్ముల్ని ప్రొటెక్టు చేయమని కోరుతున్నాను. మా గౌరవాన్ని కాపాడాలి...

శ్రీ పి. ఇంద్రారెడ్డి:– అధ్యక్షా, అసభ్య చర్యలకు పాల్పడిన వారిపట్ల చట్ట పరిధిలో చర్య తీసుకొంటున్నారు. హైదరాబాదు నగరంలో రెయిడ్స్ చేస్తున్న విషయం వాస్తవమే. వార్తలు వ్రాసే హక్కు పత్రికలకు ఉంది, వారి హక్కును మేము ప్రశ్నించడం లేదు. మాకు పత్రికా రంగంపట్ల అపారమైన గౌరవం ఉంది. అయితే ఈ సందర్భంగా నేను మనవిచేసేది ఏమిటంటే పోలీసు రెయిడ్స్‌లో దొరికిన డైరీలలో ప్రజా ప్రతినిధుల పేర్లు గాని, ఐ.ఏ.ఎస్., ఐ.పి.ఎస్. అధికారులు పేర్లుగాని లేవని నేను తీవ్రంగా ఖండిస్తు న్నాను. మనందరం ప్రజా ప్రతినిధులం, మనలో పార్టీపరమైన, సిద్ధాంతపరమైన విభేధాలు ఉండవచ్చు. కాని మన గౌరవాన్ని మనం కాపాడుకొనవలసిన అవసరం ఉంది.

డ్యైరీలో ప్రజాప్రతినిధుల పేర్లు లేవని మనవిచేస్తున్నాను· అదేవిధంగా ఐ·ఏ·ఎస్·, ఐ·పి·ఎస్· అధికారులు పరిపాలనా రంగంలో ముఖ్యమైన వ్యవస్థకు చెందినవారు· వారి పేర్లు కూడా లేవని మనవిచేస్తున్నాను· ఈ సందర్భంగా కొన్ని వార్తాపత్రికలలో వచ్చిన వార్తలను కూడా ఖండిస్తున్నాను· వార్తలు వ్రాసే హక్కు వారికి ఉంది· కాని ఖండించే హక్కు కూడా ప్రభుత్వానికి ఉందని మనవిచేస్తున్నాను·

Sri Gade Venkata Reddy:- That has appeared in the press.

శ్రీ సిహెచ్· విద్యాసాగర్‌రావు:- అధ్యక్షా, నేను ఆ న్యూస్ చదివాను· ఆ న్యూస్‌లో కమిషనర్ అప్పారావుగారు చెప్పినట్లుగా ఏమీలేదు· ఈ విధంగా తెలుస్తోందని ఆ న్యూస్ పేపరు వారే వ్రాయించడం జరిగింది కాబట్టి దానిగురించి మనం ఆందోళన చెందవలసిన అవసరం లేదు· నాకు ఆందోళన అనిపించడం లేదు, అది కేవలం పత్రికవారు వ్రాసింది···

శ్రీ పి· నాగేశ్వరరావు:- మాకు ఆందోళన కలిగింది అధ్యక్షా···

శ్రీ సిహెచ్· విద్యాసాగర్‌రావు:- ఇంద్రారెడ్డిగారు చెప్పిన తరువాత అంటున్నాను· నాగేశ్వరరావుగారు చెప్పింది ఖచ్చితంగా ఆందోళన కలిగించే పరిస్థితి కాని ఇంద్రారెడ్డిగారు స్పష్టంగా చెప్పారు కాబట్టి ఆందోళన కలిగించే పరిస్థితే కాని ఇంద్రారెడ్డిగారు స్పష్టంగా చెప్పారు కాబట్టి ఆందోళన అవసరం లేదు· పోలీస్ కమిషన్‌గారు ఆ న్యూస్ ఇచ్చినట్లు లేదు· ఆ పత్రికా విలేఖరే సమాచారాన్ని సేకరించి వ్రాసినట్లుగా ఉంది···

Sri Gade Venkata Reddy (Purchur):- Commissioner of Police has stated very clearly.

Mr. Speaker:- Please.. He has clarified. Minister for Legislative Affairs.

Sri P. Ashik Gajapathi Raju:- Speaker Sir, it is nobody's intention to hurt anyone. More so, all we can do is to request the responsible people including the press to be more responsible in their repors. Freedom of the Press is also necessary. That we all agree. As far as the Government is concerned we are going to be very, very transparent on all these matters. This is what I can inform the House through you, Sir.

శ్రీమతి పి· భారతి:- అధ్యక్షా, తమద్వారా హోం మినిస్టరుగారి దృష్టికి తేదలచుకొన్నది ఏమిటంటే ఏప్రిల్ 2వ తేదీన ఎస్·సి· హాస్టల్‌లోవుండి చదువుతున్న 13 సంవత్సరాల మైనర్ బాలికను రేప్ చేసి హత్య చేయడం జరిగింది· ఈ పాప పేరు దొరెప్రి వరలక్ష్మి, ప్రత్తిపాడులో ఈ సంఘటన జరిగింది· ఇక సంగం జాగర్లమూడిలోని ఎస్·సి· హాస్టల్‌లో ఉండి చదువుతున్న మరో మైనర్ బాలికను కూడా రేప్ చేసి హత్యచేయడం జరిగింది· ఆమె పేరు జ్యోతుల పద్మజ ఆమె ఇండర్మీడియెట్ చదువుతోంది· ఒక హత్య 2వ తేదీన జరిగితే

మరో హత్య ఏప్రిల్ 10వ తేదీన జరిగింది. అంటే వారం రోజుల వ్యవధిలోనే ఇద్దరు మైనర్ బాలికలను రేప్‌చేసి హత్య చేయడం జరిగింది. ఈ రెండు కేసుల్లోనూ ఇప్పటివరకూ దోషులను అరెస్టు చేయలేదు. అక్కడ పోలీసు మొత్తం నిర్వీర్యంగా ఉంది. జిల్లాలోని ఉన్నతాధికారులు చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. వారి వెనకాల ఏ రాజకీయ వత్తిడులు ఉన్నాయో, ఏ పెద్ద మనుషుల వత్తిడులు ఉన్నాయో మాకైతే తెలియదు కాని రోజూ అక్కడ ఆందోళన చేస్తున్నారు. రాస్తా రోకోలు, ధర్నాలు జరుగుతున్నాయి. అన్ని పత్రికలూ ఘోషిస్తున్నాయి. పత్రికా వార్తల కటింగ్స్ కూడా తీసుకువచ్చి తమకు నిన్ననే ఇచ్చాను. ఆందోళనకారులు బాధితుల తరఫున కోరుతున్నది ఏమిటంటే దీనిపై సి.బి.సి.ఐ.డి. చేత విచారణ జరిపించి రేపులు, హత్యల వెనుక వున్న దోషులను అరెస్టు చేసి వెంటనే వారిపై తగిన చర్య తీసుకోవాలి. కాబట్టి ఈ విషయంలో వెంటనే చర్య తీసుకోవలసిందిగా హోం మినిస్టరుగారిని అడుగుతున్నాను.

శ్రీ పి. ఇంద్రారెడ్డి:- ఇది మైనర్ బాలికలపై అత్యాచారానికి సంబంధించిన అంశం కాబట్టి వారు అడిగినట్లుగా దీనిపై సి.బి.సి.ఐ.డి. చేత సమగ్రంగా విచారణ జరిపిస్తామని మనవిచేస్తున్నాను.

శ్రీమతి పి. భారతి:- గుంటూరు జిల్లానుంచి ఈ విషయంలో పది మంది ఇక్కడకి వచ్చి ఉన్నారు...

శ్రీ పి. ఇంద్రారెడ్డి:- ఈరోజే ఎడిషనల్ డైరెక్టర్ జనరల్, సి.బి.సి.ఐ.డి., వారికి నేను లెటర్ వ్రాస్తాను. ఈ కేసు టేకప్ చేయమని చెపుతాను.

శ్రీ పి. రామస్వామి(మహారాజ్‌గంజ్):- ఏప్రిల్ 2వ తేదీన, ఏప్రిల్ 10వ తేదీన ఇంత తీవ్రమైన సంఘటనలు జరిగితే ఇప్పటివరకూ మంత్రిగారు ఏమి చేస్తున్నట్టు. దోషుల్ని వెంటనే ఎందుకు అరెస్టు చేయలేదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు:- అధ్యక్షా,...

మిస్టర్ స్పీకర్:- విద్యాసాగర్‌రావుగారూ, వారు జీరో అవర్‌లో రెయిజ్ చేశారు. మంత్రిగారికి విషయం తెలియజేశారు కాబట్టి ఆయన చర్య తీసుకుంటారు. I have called Sri Vidyasagar Rao.. Please take your seat.. This is Zero Hour.

(ఇంటరప్షన్స్)

11.10 ఉ. శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, ఇంటిగ్రేటెడ్ ట్రైబల్ డెవలప్‌మెంట్ అథారిటీ, పశ్చిమగోదావరి జిల్లాలో ఏలూరులో 1987-88లో కొందరు గిరిజన విద్యార్థులను అన్‌ట్రెయిన్డ్ టీచర్స్‌ను ట్రయినింగ్ కోసం ఏలూరులో గల స్కూలుకి పంపారు. 1987-88లో ఈ టీచర్స్ సెలెక్షన్ అయి ట్రెయినింగ్‌కు పంపితే, పరీక్షలు వ్రాసినా 1988 నుంచీ ఇప్పటివరకూ వాటి ఫలితాలు రాలేదు. 1989లో రాజకీయ నాయకుల ఫలితాలు వచ్చాయి. కాంగ్రెస్‌పార్టీ అధికారానికి వచ్చింది. 1994లో మళ్లీ ఎన్నికల ఫలితాలు వచ్చాయి. తెలుగుదేశం ప్రభుత్వం అధికారానికి వచ్చింది. వారు ప్రభుత్వాన్ని నడుపుతున్నారు. కానీ గిరిజనులకు సంబంధించి వారు వ్రాసిన పరీక్ష

ఫలితాలు ఇంతవరకూ రాలేదు. ఇంతకాలం అయింది. రెండు ప్రభుత్వాలు మారినీ ఫలితాలు రాలేదు. ఇప్పుడయినా ప్రకటిస్తారా మళ్లీ ప్రభుత్వం మారేంతవరకూ ప్రకటించకుండానే ఉంటారా?

శ్రీ చిక్కాల రామచంద్రరావు:- ట్రయిబల్ వెల్ఫేర్ శాఖ మంత్రిగారి తరఫున చెబుతున్నాను. ఎస్.టి. విద్యార్థుల పరీక్షాఫలితాలు రెండు ప్రభుత్వాలు మారినా రాలేదన్నారు. తప్పకుండా ఈ విషయాన్ని పరిశీలిస్తాము.

شری ممتاز احمد خان:- جناب اسپیکر صاحب مکہ مسجد آندھرا پردیش میں سب سے بڑی مسجد ہے۔ اس کے باوجود وہاں پر کام کرنے والے ملازمین کو تنخواہیں برابر نہیں مل رہی ہیں۔ وہاں کے انتظامات ٹھیک نہیں ہیں۔ مکہ مسجد کے اسٹاف میں اضافہ کیا جائے۔ انڈومنٹ ملازمین کے اسکیل کی طرح مکہ مسجد اور باغ عامہ مسجد کے ملازمین کو بھی وہ اسکیل دیئے جائیں۔ میں وزیر انڈومنٹ سے درخواست کرتا ہوں کہ وہ آندھرا پردیش کے سارے مسلم ایم ایل ایز کی ایک میٹنگ بلائیں تاکہ مکہ مسجد اور باغ عامہ مسجد کے ملازمین اور وہاں کے انتظامات کے تعلق سے اس میٹنگ میں بات کر سکیں اور کچھ مفید مشورہ دے سکیں۔

Sri Asaduddin Owaisi:- Sir, nearly one million people from Andhra Pradesh State are residing in Gulf, for the purpose of employment and they are sending back to their country a valuable foreign exchange worth Rs.3,000 crores. Sir, all these people are facing lot of hardships due to non-availability of Migration Clearance Office in Andhra Pradesh I request the present Government and also the Members of the Congress Party to influence the Union Government to open a Migration Office at Hyderabad. Sir, nearly, 5,000 people every day, in order to get the clearance certificate are either going to Delhi or Bombay, which is a costly affair. Sir, in Madras a Migration Office is there to serve the needs of Tamilnadu People, and Karnataka State has also got an office at Bangalore. Migration Offices were situated in Cochin and Trivendram cities, in order to serve the purposes of Kerala State. Even though the Andhra Pradesh State is contributing a lot in earning foreign exchange, it has not left with any migration office. I, therefore, request the present Government and also the Members of the Congress Party to influence the Union Government on this issue.

Sri Basheeruddin Babu Khan:- Sir, as Chairman of the Haj Committee, I have already written to the Government of India on this. The matter was also represented to the Ministry of Foreign Affairs. We will do everything possible, and hopefully, there is every opportunity that Migration Clearance Office may be opened at Hyderabad before the commencement of next Haj Season.

## అర్జీల సమర్పణ

శ్రీ ఇ. దయాకరరావు (వర్ధన్నపేట):- అధ్యక్షా, వర్ధన్నపేట, ముండ్రాయి విలేజ్‌లో దేవాలయం పురాతనమైనది. దానికి నిధులు మంజూరు చేశారు. పని పూర్తి కాలేదు. అదనంగా రు. 5 లక్షలు గ్రామస్థులు పెట్టారు. అదనంగా పెట్టింది ప్రభుత్వం నుంచి మంజూరు చెయ్యాలి.

(పిటిషన్‌ను గౌ. సభాపతికి పంపడం జరిగింది).

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, ఇది అంధుల సమస్య. సోషల్ వెల్‌ఫేర్ డిపార్ట్‌మెంట్ డిమాండ్‌లో చెప్పాము. జి.వో. 145 ప్రకారం 3 శాతం వీరికి రిజర్వేషన్ ఉంది. 31 మార్చి వరకే అది ఉంది. స్పెషల్ డ్రైవ్ రిక్రూట్‌మెంట్ క్రింద వీరికి అవకాశం ఇవ్వాలి. ఏజ్ బార్ అవుతున్నారు. గత ప్రభుత్వం,ఈ ప్రభుత్వం కూడా శ్రద్ధ తీసుకోవడం లేదు. ఈ జి.వో. ను పొడిగించాలి.

(పిటిషన్‌ను గౌ. సభాపతికి పంపడం జరిగింది).

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:- ఇది హయ్యర్ ఎడ్యుకేషన్‌కి సంబంధించినది. బాచులర్ ఆఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఎగ్జామినేషన్స్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో 20.4.95 నుంచీ జరుగుతున్నాయి. మాల్‌ప్రాక్టీస్ చేస్తున్నారు. ఎందుకు చేస్తున్నారంటే మొగల్‌పురాలో ఫైరింగ్ ఆయినట్లు అవుతుందని అన్నారు. దీనిపైన వెంటనే యాక్షన్ తీసుకోవాలి.

(పిటిషన్‌ను గౌ. సభాపతికి పంపడం జరిగింది.)

శ్రీ గద్దె రామమోహన్(గన్నవరం):- నా నియోజకవర్గంలో వేములపల్లి శ్రీనివాస్ సెరికల్చర్ డిపార్ట్‌మెంట్‌లో వాచ్‌మెన్‌గా పనిచేస్తున్నారు. అగ్నిప్రమాదం జరిగిన సంఘటనలో అతడిని సస్పెండ్ చేశారు. ఉన్నతాధికారులు అతని తప్పు లేదని నిర్ధారించారు. కానీ ఇంత వరకూ అతనిని ఉద్యోగంలోకి తీసుకోలేదు. చర్య తీసుకోవాలి.

(పిటిషన్‌ను గౌ. సభాపతికి పంపడం జరిగింది).

శ్రీ ఎ.జె.వి.బి. మహేశ్వరరావు(అల్లవరం):- అధ్యక్షా, అల్లవరం నియోజకవర్గంలో గోపవరం గ్రామంలో ఇళ్ల స్థలాలను హరిజనులకు ఇచ్చేదానికి 1981లో గెజిట్ నోటిఫికేషన్ చేశారు. ఇతవరకూ స్థలాలు కేటాయించలేదు. సాంఘిక సంక్షేమ శాఖవారు ఈ విషయంలో వెంటనే తగిన చర్యలు తీసుకొని ఇళ్ల స్థలాలు ఇవ్వాలి.

(పిటిషన్‌ను గౌ. సభాపతికి పంపడం జరిగింది).

శ్రీ ఎన్. గోపాలరావు (కొత్తూరు):- శ్రీకాకుళం జిల్లాలో కొత్తూరు నియోజక వర్గంలో, పాలకొండ మండలంలో, వాటిపాగు గ్రామంలో ల్యాండ్ సీలింగ్ క్రింద గల మిగులు భూములు ఎల్.సి.సి.నెం. 806, 807, 808లలో 1993లో ఎస్సైనింగ్ కమిటీ మీటింగ్ ద్వారా పంపిణీచేసి, లబ్ధిదారులకు ఎంపిక చేసి పట్టాలిచ్చారు. సుమారు

130 మంది ఎస్.సి., ఎస్.టి. లబ్ధిదారులలో 30, 40 మందికే భూములను స్వాధీనం చేశారు. మిగతా వారికి కూడా ఇవ్వాలి.

(పిటీషన్‌ను గౌ. సభాపతికి పంపడం జరిగింది).

శ్రీ ఎన్. వెంకటయ్య(కొడంగల్):– అధ్యక్షా, డౌరీ డెత్ విషయం. మహబూబ్‌నగర్ జిల్లా, దౌలతాబాద్ మండలం, గుండేపల్లి గ్రామంలో వెంకటరెడ్డి అనే ఆయన సిస్టర్ యశోదమ్మకు వివాహం చేశారు. ఆమెను చంపివేశారు. పోలీసులు ఇంతవరకూ చర్య తీసుకోలేదు. చర్య తీసుకోవాలి.

(పిటీషన్‌ను గౌ. సభాపతికి పంపడం జరిగింది.)

శ్రీ ఎన్. నరసింహారెడ్డి:– అధ్యక్షా, నల్గొండ జిల్లాకు సంబంధించినది. వొకేషనల్‌లో బి.ఇడి. సెంటర్ ఇక్కడ 4 సంవత్సరాలుగా ఉంది ఈ సంవత్సరం 160 మంది జిల్లాకు సంబంధించిన వారు దరఖాస్తులు పెట్టుకున్నారు.

11.20 ఉ. ఈ సంవత్సరం ఇక్కడి సెంటర్‌ను ఎత్తేయాలని చూస్తున్నారు. దీనివల్ల నల్గొండ జిల్లా వారికి ఇబ్బంది కలుగుతుంది. యథావిధిగా ఉంచాలని మనవి.

(పిటీషన్‌ను గౌ. సభాపతికి పంపడం జరిగింది).

శ్రీ కె. రామకృష్ణ:– అధ్యక్షా, అనంతపురం గవర్నమెంట్ జూనియర్ కాలేజీ ఫర్ గర్ల్సలో ఉర్దూలో ఎన్నో సంవత్సరాలుగా పోస్టులు, ఉర్దూ లెక్చరర్స్ లేక ఇబ్బందిగా ఉంది.

మిస్టర్ స్పీకర్:– పిటీషన్ పంపండి.

(పిటీషన్‌ను గౌ. సభాపతికి పంపడం జరిగింది.)

శ్రీ డి. చినమల్లయ్య(ఇందుర్తి):– అధ్యక్షా పాంస్నాబాదులో టి.టి.సి. శిక్షణ పొందిన విద్యార్థులకు స్పెషల్ ఎంట్రెన్స్‌పరీక్షను డైరెక్టుగా ప్రభుత్వమే నిర్వహించాలి...

(పిటీషన్‌ను గౌ. సభాపతికి పంపడం జరిగింది.)

శ్రీ వంకా సత్యనారాయణ:– అధ్యక్షా లజ్జబండ తీర ప్రాంతం. ఎ.పి. ఆగ్రో బోర్డు వారు పొల్యూటెడ్ వాటర్‌ను లజ్జబండ కాలువకు వదులుతున్నారు. 12 గ్రామాలలో మొత్తం 22 కోట్ల రూపాయల...

మిస్టర్ స్పీకర్:– ప్లీజ్ పాస్ ఆన్ ది పిటీషన్.

(పిటీషన్‌ను గౌ. సభాపతికి పంపడం జరిగింది.)

శ్రీ ఎం. అంజనేయులు (పెందుర్తి):– అధ్యక్షా, తెలంగాణా పంచాయతీరాజ్ 4వ తరగతి ఎంప్లాయీస్ పార్ట్‌టైం పంచాయతీరాజ్ ఎంప్లాయీస్ సర్వీసులను రెగ్యులరైజ్ చెయ్యాలి.

(పిటీషన్‌ను గౌ. సభాపతికి పంపడం జరిగింది.)

గౌ. సభ్యుడు:- గతంలో స్పీకర్‌గారు రూలింగ్ ఇచ్చినా శాసనసభ్యుడికి తెలుపకుండా అధికారిక పర్యటనలు చెయ్యరాదని ఆదేశాలున్నాయి. అయినా ఈ నెల 20వ తేదీన 'డోగ్రా' పధకానికి నా నియోజకవర్గంలో ఏర్పాటు చేశారు. తగిన చర్యలు తీసుకోవాలి.

(పిటీషన్‌ను గౌ. సభాపతికి పంపడం జరిగింది )

శ్రీ ఎస్. రామమోహన్‌రావు- ఇంజనీరింగ్ కాలేజీలో భూపతిరెడ్డి అనే ప్లంబర్ ఉద్యోగం తీసేశారు. కోర్టుకి వెళ్ళాడు. డైరెక్షన్ ఇచ్చినా, తీసుకోలేదు.

(పిటీషన్‌ను గౌ. సభాపతికి పంపారు.)

## ప్రకటనలు

### 1.ఎస్టిమేట్సు కమిటీ ఏర్పాటు గురించి.

Mr. Speaker:- I am to announce to the House that the following Members are declared to have been duly elected as Members of the Committee on Estimates, for the year 1995-96.

1. Sri Reddy Satyanarayana
2. Sri M. Ranga Rao
3. Sri Chappidi Vengaiah
4. Sri G.S.S. Sivaji
5. Sri N. Anjaneyulu
6. Sri C. Mutyam Reddy
7. Sri Y. Yella Reddy
8. Sri B. Rajamallu
9. Sri N. Ramakrishna Reddy
10. Sri M. Kodanda Reddy
11. Sri K.R. Suresh Reddy
12. Sri Ch. Vittal Reddy
13. Sri K. Subba Raju
14. Sri N. Raghava Reddy
15. Sri D. Rajagopal

Under Rule 178(1) of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, I hereby nominate SRI REDDI SATYANARAYANA to be Chairman of the above Committee.

2· పబ్లిక్ అండర్‌టేకింగ్స్ కమిటీ ఏర్పాటు గురించి·

Mr. Speaker:- I 'am to annonce to the House that the following Members are declared to have been duly elected as Members of the Committee on Public Undertakings, for the yea. 1995-96.

1. Sri K. Chandrasekhar Rao
2. Sri S.V. Chinna Appala Naidu
3. Sri Venna Nageswara Rao
4. Sri Mukku Kasi Reddy
5. Sri N. Raji Reddy
6. Sri N. Venkataiah
7. Dr. S. Venugopala Chari
8. Dr. P. Subbaiah
9. Sri P. Kesav
10. Sri K. Bapi Raju
11. Sri M. Shashidhar Reddy
12. Sri Vanka Satyanarayana
13. Sri M. Anjaneyulu
14. Sri M.A. Gafoor
15. Sri Ch. Vidyasagar Rao

Under Rule 178 (1) of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, I hereby nominate Sri K. CHANDRASEKHAR RAO to be Chairman of the above Committee.

Mr. Speaker:- Now, the House is adjourned for Tea Break for 15 minutes.

(The House then adjourned at 11.25 a.m. for Tea Break for 15 minutes).

11·40 ఉ·

(టీ· విరామం అనంతరం సభ తిరిగి ఉదయం 11·43 నిముషములకు ప్రారంభమైనది·)

(గౌ· ఉప సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)·

సభా కార్యక్రమము

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇప్పుడు 304 తీసుకుందాము·

శ్రీ పి· నాగేశ్వరరావు:- అధ్యక్షా, నిన్న 13 గంటలు పనిచేశాము· ఈనాడు అయినా త్వరగా వదిలిపెట్టే మార్గం చూడండి·

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, త్వరగా ముగించండి. రెండు గంటలకైనా ముగించండి.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, ఈ రోజయినా త్వరగా ముగించండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- బోడేపూడి వెంకటేశ్వరరావుగారికి, పువ్వాడ నాగేశ్వరరావుగారికి, జనార్ధన్‌రెడ్డిగారికి ఒక విజ్ఞప్తి సర్, మీరు సబ్జెక్ట్‌వైజ్‌గా రేషనలైజ్ చేసుకుంటే సంతోషం. మేము కూడా ప్రిపేర్డ్‌గా వున్నాము. వారు ఎక్కువగా మాట్లాడుతున్నారు. తప్పు మాది కాదు. అన్ని సబ్జెక్టులను డిస్కస్ చేద్దామని మేము అంటున్నాము. డిమాండ్స్‌కు కొంత టైమ్ కేటాయించుకొని ఆ ప్రకారంగా పోదాము.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, అసెంబ్లీ ఎక్స్‌టెండ్ చేయండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- మేము అపోజిషన్‌లో ఉండగా అసెంబ్లీ పెట్టమని కోరుతే వారు పెట్టలేదు. అప్పుడే వారు మర్చిపోతే ఎలా? వారు అడిగితే, అందరూ ఒప్పుకున్న తరువాత మే 5 వరకు కాలపరిమితి పెంచాము. మేము అక్కడ (ప్రతిపక్షంలో) ఉన్నప్పుడు ఒక్క రోజు పెంచమని కోరినా, పెంచకుండా మధ్యలోనే ఎడ్జర్న్ చేసుకొని పోయారు. అది కూడా మర్చిపోతున్నారు.

శ్రీ కె. బాపిరాజు (అత్తిలి):- అధ్యక్షా, మంత్రిగారిని తమద్వారా వున్న క్లారిఫికేషన్ అడుగుతున్నాను. మంత్రిగారూ, క్లారిఫికేషన్ యిస్తేయివ్వండి. లేకపోతే లేదు. శాసనసభలో ప్రతిపక్షాల వారు కూడా సహకరిస్తేనే యింత డిస్కషన్ జరుగుతుందా, లేదా మీ శక్తితోటే యిదంతా జరుగుతోందా అనేది క్లారిఫై చేయవలసిందిగా కోరుతున్నాను.

(లెజిస్లేటివ్ ఎఫయిర్స్ మినిస్టర్ శ్రీ పి. అశోకగజపతిరాజుగారు లేచి నిలబడ్డారు.)

శ్రీ కె. బాపిరాజు:- మీరు కాదు మంత్రిగారూ, మీకు దండం పెడతాను. నేను చంద్రబాబునాయుడుగారిని అడిగాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- బాపిరాజుగారికి డౌట్ వచ్చింది. వారందరి సహకారంతో అధ్యక్షుల వారి అనుమతితో అందరి సహకారంతో సభ నడుపుతున్నాము ఒక్క బాపిరాజుగారి మీసాల శక్తితో మాత్రం కాదు.

(నవ్వులు)

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, చంద్రబాబునాయుడుగారు యిక్కడ (ప్రతిపక్షంలో) ఉన్నప్పుడు మాకు శక్తి యిచ్చారు. ఎక్కువ గంటలు మాట్లాడడం నేర్పారు. ఇప్పుడు తక్కువ గంటలు మాట్లాడి తప్పుకుందామని అంటున్నారు. శాసనసభను ఎక్కువ రోజులు కాల్‌ఫర్ చేయడమే కాకుండా, ఎక్కువ పనిని కూడా చేయిస్తున్నారు. పొద్దున నుండి రాత్రిదాకా కంటిన్యుయస్‌గా కూర్చుంటే మరునాడు తయారై రావడం కష్టం అవుతోంది. ఈ రోజయినా ఒకటిన్నర గంటలకు సెలవు యివ్వండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- డిమాండ్స్ విషయంలో మూడు రోజులు బ్యాక్‌లాగ్‌లో వున్నాము. ఎప్పుడూ తక్కువ మాట్లాడమని నేను చెప్పలేదు. రేషనలైజ్ చేసుకోండని చెబుతున్నాను.

## రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తేసుకురాబడిన విషయము: ఎ.పి.ఎస్.ఇ.బి. విద్యుచ్ఛక్తి యూనిట్లలో పనిచేస్తున్న 7000 మంది కాంట్రాక్టు కార్మికుల సమ్మెను గూర్చి.

శ్రీ జక్కా వెంకయ్య (అలూరు):- అధ్యక్షా, తమద్వారా నేను గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారికి తెలియజేసేది ఏమంటే, 3,500 మంది కార్మికులు థర్మల్ స్టేషన్స్‌కు చెందినవారు అయితేనేమి, హైడల్ స్టేషన్స్‌కు చెందినవారు అయితేనేమి, గ్యాస్ స్టేషన్స్‌కు చెందినవారు అయితేనేమి సమ్మె చేస్తున్నారు. వీరు పర్మనెంట్ కార్మికులు కాదు. వీరు బదిలీ కార్మికులు. వారు పది సంవత్సరాలుగా పని చేస్తున్నారు. వీరు అనేక రూపాల్లో యాజిటేషన్ చేశారు. విజ్ఞప్తులు చేశారు. ప్రభుత్వానికి తెలియజేశారు. కానీ వారి సమస్యను ప్రభుత్వం యింతవరకు పరిష్కరించలేదు. గత సంవత్సరం ఇదే రోజుల్లో సమ్మె జరిగినప్పుడు విద్యుత్ బోర్డువారు, ప్రభుత్వం, కార్మికులు వీరంతా సమావేశమైనప్పుడు, కార్మికల యొక్క కోరికలను ఉదారంగా పరిష్కరించి పర్మనెంట్ చేస్తామని గత సంవత్సరం ప్రభుత్వం హామీ ఇచ్చింది. కానీ గత సంవత్సరం ఆ సమస్య పరిష్కరించబడలేదు. ఈ సంవత్సరం కూడా పర్మనెంట్ చేయండి అనే ఒకే ఒక కోరికతో ఈనాడు 3,500 మంది కార్మికులు సమ్మె చేస్తున్న విషయం తమద్వారా ప్రభుత్వ దృష్టికి తేసుకువస్తున్నాను. ఈనాడు ప్రభుత్వమే ఒక చట్టం చేసింది. కంటిన్యుయస్‌గా 180 రోజులు పనిచేసిన వారికి, లేదా సెలవులతో కలుపుకొని 240రోజులు పనిచేసిన వారికి పర్మనెంట్ ఉద్యోగాలు యివ్వాలని ప్రభుత్వమే ఒక చట్టం చేసింది. ప్రభుత్వమే దాన్ని ఉల్లంఘించి వారు పది సంవత్సరాలుగా పనిచేస్తూ ఉన్నా పర్మనెంట్ చేయకపోవడంలో ఉద్దేశం ఏమిటని, ఈ ప్రభుత్వ ఉద్దేశాన్ని మేము ప్రశ్నిస్తున్నాము. చట్టంచేసి, సెత్యందారులచేత అమలు జరిపించే ప్రభుత్వం, దీన్ని వర్తింపజేయదా? చట్టాన్ని అమలుపరచడంలో ప్రభుత్వానికి నైతిక బాధ్యత లేదా అనే విషయం తమద్వారా ప్రశ్నిస్తున్నాను. మరో విషయం ఏమంటే హైకోర్టు తీర్పుప్రకారం శాశ్వత స్వభావంగల పనులలో దీర్ఘకాలికంగా పనిచేసే కార్మికులను పర్మనెంట్ చేయవలసి వుంటుంది. హైకోర్టు సుప్రీంకోర్టు కూడా ఈ విధంగా తీర్పు యిచ్చిన విషయం ప్రభుత్వానికి తెలుసు. 12 సంవత్సరాల క్రితం శాసన సభలో ఇదే విధమైన చర్చ వచ్చినప్పుడు 'వాసుదేవన్ కమిటీ'ని నియమించారు. వారు కూడా శాశ్వత స్వభావంగల పనులలో పనిచేసే కార్మికులను పర్మనెంట్ చేయవలసిందిగా తెలిపారు. శాశ్వత స్వభావంగల పనులలో దీర్ఘకాలికంగా పనిచేస్తున్న రోజువారీ కార్మికులకు పర్మనెంట్ చేయకుండా రోజువారీ కార్మికులుగానే వుంచడం ఎంతవరకు న్యాయం అని ప్రశ్నిస్తున్నాను. అధ్యక్షా, యిప్పటికి సమ్మె ప్రారంభమై ఆరు రోజులయింది. విద్యుత్తుకు ఎలాంటి కొరత లేదని ప్రభుత్వం చెబుతోంది. అది వాస్తవం కాదు.కొత్తగూడెంలో వున్నటువంటి 1100-1200 మెగావాట్ల స్థితిస్థాపక శక్తిలో ఈనాడు కేవలం 340మెగావాట్లు మాత్రమే ఉత్పత్తి జరుగుతోంది. అంతే కాకుండా సింగరేణి కాంగరేస్‌లో సమ్మె జరుగుతున్న కారణంగా నేషనల్ థర్మల్ పవర్ స్టేషన్ వారి ఉత్పత్తి వెయ్యి మెగావాట్లకు పడిపోయి వారు మనకు సరఫరా చేసే దానిలో 350 మెగావాట్లు తగ్గించారు. అదే విధంగా నైవేలీలో ఉత్పత్తి పడిపోయి వారు 156 మెగావాట్లు తగ్గించారు. ఈస్వరన్ సెక్టర్ నుండి 90 మెగావాట్లు రోజుకు సప్లయ్ అవుతూ ఉండగా అది మూడురోజులుగా ఎరాటిక్‌గా వస్తోంది.

వెస్టరన్ సెక్టర్ నుండి సరఫరా అవుతున్న 150మెగావాట్ల విద్యుత్తు కూడా సరిగా రావడం లేదు. ఈనాడు ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ కొరత కారణంగా వ్యవసాయదారులకు విద్యుత్తు అందడం లేదు. పవర్ కట్ విధించిన తరువాత ఈనాడు డిమాండ్ రోజుకు 85 మిలియన్ యూనిట్స్‌కాగా కేవలం 77 మిలియన్ యూనిట్స్ మాత్రమే అందుతోంది.

11.50 ఉ. అది యింకా దిగజారే ప్రమాదం ఉంది. రెండు, మూడు రోజుల్లో ఈ సమ్మె పరిష్కారం చేయకపోతే, విజయవాడ థర్మల్ పవర్‌స్టేషన్ మూతపడే ప్రమాదం ఉంది. అదే విధంగా కొత్తగూడెంలో ఉత్పత్తి 340 మెగావాట్లకు పడిపోయింది కాబట్టి, 800 మెగావాట్ల ఉత్పత్తి స్థంభించిపోయింది కాబట్టి మిగతా ఉత్పత్తి కూడా స్థంభించి మూతపడే ప్రమాదం ఉందని నేను తమద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. అధ్యక్షా, ఒక్క విషయం గమనించవలసిందిగా కోరుతున్నాను. కార్మికుల పట్ల ప్రభుత్వ వైఖరి ఏమిటి? 240 రోజులు సెలవులతో సహా పూర్తి అయిన తరువాత శాశ్వత స్వభావంగల పని చేస్తున్న కార్మికులను పర్మనెంట్ చేయవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. ఈ బాధ్యతను ప్రభుత్వం ఎందుకు నిర్వర్తించడం లేదని తమద్వారా ప్రశ్నిస్తున్నాను. ప్రభుత్వం కార్మికులతో చర్చించి పరిష్కరించవలసింది పోయి, పోలీసు వ్యానులలో బయటి కార్మికులను తెచ్చి, విజయవాడ పట్టణంలో 144 సెక్షన్ విధించి, బయటి కార్మికులచేత పనులు చేయించుకుంటున్నారు. సమ్మెచేస్తున్న కార్మికులను బెదిరించి, దౌర్జన్యం చేస్తున్నారు. ఈనాడు 3,500 మంది కార్మికులకు రు. 30 చొప్పున చట్టప్రకారం యివ్వవలసిందిగా డైరెక్షన్ చేయడం జరిగింది. కానీ మధ్యలో కాంట్రాక్టర్లను పెట్టారు. కాంట్రాక్టర్లు కార్మికులకు రు. 25 మాత్రమే యిచ్చి పని చేయించుకుంటున్నారు. ప్రభుత్వానికి, కార్మికులకు మధ్య కాంట్రాక్టర్లను పెట్టి ఈ విధంగా దోపిడీ చేయించడం జరుగుతోంది. వీటన్నింటినీ ఆపాలని అన్ని యూనియన్స్ కలిపి జాయింట్ యాక్షన్ కమిటీగా ఏర్పడినాయి. దీన్ని సానుభూతితో పరిశీలించవలసిన అవసరం వున్నదని మేము చెబుతున్నాము. సానుభూతి అనేది అసలు చూపడమేలేదు. ఒకవైపు పర్మనెంట్ చేయకపోగా, మరొకవైపు కాంట్రాక్టర్ల దోపిడీ కొనసాగుతోంది. ఈనాడు వారి న్యాయమైన కోర్కెలకు అన్ని రాజకీయ పక్షాలకు వెనుక వుండేటటువంటి రాష్ట్ర ట్రేడ్ యూనియన్స్ కలిసి సమ్మె కొనసాగించడం జరుగుతోంది. వారిని సంప్రదించకుండా ప్రభుత్వం ఈనాడు పోలీసులను పెట్టి, దౌర్జన్యంగా పోటీ కార్మికులను తెచ్చి పనిచేయించుకుంటూ, కార్మికుల అణచివేత విధానానికి పాల్పడుతోంది. కార్మిక వ్యతిరేక విధానాన్ని విరమించుకోవాలని తమద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. మరో విషయం ఏమంటే, సింగరేణి కాలరీస్‌లో సమ్మె జరుగుతున్న సందర్భంగా ఇదే ఆగస్టు హౌస్ చేసిన సూచనల ప్రకారం గౌరవ ముఖ్యమంత్రిగారు ఒక తీర్మానం ప్రతిపాదించడం జరిగింది. ఆ తీర్మానం మేరకు మొత్తం శాసనసభ అంతా ఏకగ్రీవంగా ఆ తీర్మానం ఆమోదించిన విషయం తమకు తెలుసు. దాని సారాంశం ఏమిటి? తక్షణమే సింగరేణి కాలరీస్ కార్మికులతో కేంద్రప్రభుత్వం చర్చించి వారి సమస్యలను పరిష్కారం చేయాలనేది సారాంశం. ఆ రకంగా మనం సలహా చెప్పాము. కానీ రాష్ట్ర విద్యుత్ బోర్డు కార్మికులు సమ్మె చేస్తూవుంటే రాష్ట్రప్రభుత్వం ఏ వైఖరి అవలంబిస్తోంది

అనేది నేను ప్రశ్నిస్తున్నాను. ప్రభుత్వం మాకు యిచ్చిన నోట్‌లో సమ్మె విరమించుకుంటేనే వారితో మాట్లాడతాము అని చెప్పడం జరిగింది. కేంద్ర ప్రభుత్వానికి ఏకగ్రీవంగా తీర్మానాన్ని పంపించి, సమ్మెదారులతో చర్చించండి అని చెప్పిన వైఖరి, ఇక్కడ ఈ రాష్ట్రంలో విద్యుత్ బోర్డు క్రింద పనిచేసే కార్మికులు సమ్మె చేస్తూ ఉంటే, అదే దయార్ద్ర వైఖరి అవలంబించకుండా, ద్వంద్వ వైఖరి ఈ ప్రభుత్వం ఎందుకు అవలంభిస్తూ ఉందో మాకు అర్థం కావడం లేదు. వెంటనే జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులను పిలిపించి ప్రభుత్వం సంప్రదించాలని కోరుతున్నాను. సంప్రదించి వారి కోర్కెలను పరిశీలించి, గత సంవత్సరం చర్చల సందర్భంగా పర్మనెంట్ చేస్తామని యిచ్చిన హామీని ప్రభుత్వం అమలు చేయడానికి పూనుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను. నోట్‌లోమరొక అంశం కూడా చెప్పారు. ఇప్పుడు సమ్మె చేస్తున్న కార్మికులు ఎవరూ ప్రభుత్వ కార్మికులు కాదు అని చెప్పడం జరిగింది. వారుకాంట్రాక్టర్ల క్రింద పనిచేస్తున్నట్లుగా చెప్పారు. గత పది సంవత్సరాలుగా పనిచేస్తూ ఉన్న కార్మికులకు బోర్డుకు మధ్య కాంట్రాక్టర్లను పెట్టి కార్మికులను దోపిడీ చేయడానికి అనుమతించడమే కాకుండా, మా కార్మికులు కాదు అని చెప్పడం చాలా దారుణ మైన విషయం. చాలా అన్యాయమైన విషయం. ఈ 3,500 మంది కార్మికులు ఎవరు? విజయవాడ థర్మల్ పవర్‌స్టేషన్ నిర్మాణంలో పనిచేసిన వారే వీరంతా. ఆనాటి నుండి కూడా వారిని పర్మనెంట్ చేయవలసిందిగా ఆందోళన చేస్తూ వున్నారు. వారిని పర్మనెంట్ చేయకుండా రోజువారీ కార్మికులగానే ట్రీట్‌చేస్తూ వచ్చారు. మధ్య కాంట్రాక్టర్లను పెట్టారు. ప్రభుత్వం టెక్నికల్‌గా తమ కార్మికులు కాదు అని వేధించడం జరుగుతోంది. ఈ విధంగా 3,500 మది కార్మికుల కడుపుకొట్టడం అన్యాయం. ప్రభుత్వానికి ఏమాత్రం దయార్ద్రవైఖరి లేదని మనవిచేస్తున్నాను.

(బెల్)

మధ్యలో ఉన్న కాంట్రాక్టర్లను తొలగించాలి. వారిని పర్మనెంట్ చేయాలి. జాయింట్ ఏక్షన్ కమిటీతో చర్చలు జరిపి సమ్మె పరిష్కారం చేయాలి. రెండు, మూడు రోజుల్లో ప్రభుత్వం ఆ రకంగా చర్యలు తీసుకోవాలని తమద్వారా విజ్ఞప్తి చేస్తూ, ప్రభుత్వం తదనుగుణంగా స్పందించాలని కోరుతూ, విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. సుబ్బరాజు (విజయవాడ-వెస్టు):- అధ్యక్షా, రాష్ట్రంలో వున్నటువంటి థర్మల్ పవర్‌స్టేషన్స్, విజయవాడ, కొత్తగూడెం, నెల్లూరు, రామగుండం, సీలేరు, నాగార్జునసాగర్, పోచంపాడు, విజ్జేశ్వరం తదితర థర్మల పవర్‌స్టేషన్స్‌లో పనిచేస్తున్న సుమారు 3,500 మంది కాంట్రాక్టు కార్మికులు గత ఎనిమిది రోజులుగా నిరవధిక సమ్మె జరుపుతున్నారు. ప్రధానంగా 'ఐక్య పోరాట వేదిక'. పేరుతో 17 సంస్థల వారు 22.3.95 తేదీనాడు ఈ ప్రభుత్వానికి, ఈ విషయంలో సరియగు నిర్ణయం తీసుకోకపోతే పోరాటానికి దిగవలసిన అవసరం వుంటుందని నోటీసు యిచ్చివున్నారు. అట్లాగే గత్యంతరం లేని పరిస్థితుల్లో వారు సమ్మెకు ఉపక్రమించారు. గౌరవనీయులైన మంత్రివర్యులు యిచ్చిన నోట్‌లో సమ్మెను విరమించిన తరువాతనే వారి స్థితిగతులను పరిశీలించడానికి

వేలు వుంటుందని పేర్కొనడం అనేది చాలా విచారకరమైన విషయం.ఎందుకంటే వీరియొక్క సర్వీసులను రెగ్యులరైజ్ చేసే విషయంలో గత సంవత్సరం ఏప్రిల్ మాసంలో – రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మె జరిగిన సందర్భంలో – కార్మికుల రిప్రజెంటేటివ్స్ యిక్కడకు వచ్చినప్పుడు, కార్మిక శాఖ మంత్రిగారు శాసనసభలో కూడా చాలా స్పష్టంగా వారి స్థితి గతులను గమనించి రెగ్యులరైజ్ చేయడానికి కావలసిన చర్యలు తీసుకుంటామని చెప్పడం జరిగింది. గతంలో1987వ సంవత్సరంలో 'వాసుదేవన్' నాయకత్వంలో ఒక కమిటీని ప్రభుత్వం వేయడం, ఆ కమిటీ 1989లో వారి నివేదికను ప్రభుత్వానికి అందజేయడం జరిగింది. అక్కడ ఉన్న కాంట్రాక్టు కార్మికులను రెగ్యులరైజ్ చేయవలసిన అవసరం ఉందని వారు స్పష్టం చేసిన సంగతి ఈ సందర్భంగా తమద్వారా మనవిచేస్తున్నాను. సమ్మె మూలంగా ఏ రకమైన ఇబ్బంది కలుగలేదనే విషయం ప్రభుత్వం సభ దృష్టికి తీసుకు రావడం జరిగింది. ఇది సత్యదూరమైన విషయం. కొత్తగూడెంలో ఈ సమ్మె కారణంగా ఇప్పటికే ఆరవ యూనిట్‌లో పని ఆగిపోయింది. విజయవాడ నగరంలో కూడా నిన్నం డిస్టర్బ్ అయింది. రెండు, మూడురోజుల్లో పరిస్థితి ఎంత ఆందోళనకరంగా ఉంటుందోననే ఆందోళన కలుగుతోంది. ఇంతకుముందు రోజుకు మూడు, నాలుగు గంటలు వుండే విద్యుత్ కోత యింకా ఎక్కువయ్యే పరిస్థితి కనబడుతోంది. గ్రామీణ ప్రాంతాలలో, పట్టణ ప్రాంతాలలో కూడా కోత పెరిగే పరిస్థితి ఉంది.

12.00 మ. అందువల్ల ఇవాళ హైదరాబాదులాంటి ప్రాంతంలోని పరిశ్రమలుకనీసం రోజులో. రెండు, మూడు గంటలు కూడా నడవడం లేదు. జనరేటర్స్ వుంటే తప్ప పరిశ్రమలను నడుపుకునే పరిస్థితి లేదు. వీటిని దృష్టిలో పెట్టుకుని గతంలో కార్మికులకు వారు ఏదైతే తెలియజేశారో, ఆ రకంగా ఇవాళ ఈ కాంట్రాక్టు లేబర్స్‌ను రెగ్యులరైజ్ చేయవలసిన అవసరం ఉంది. సాంకేతిక పరిజ్ఞానం కలిగినవారు ఉన్నారు. దాదాపు 1977 నుంచి – 18 సంవత్సరాల నుంచి యీ సంస్థలో పనిచేస్తున్నారు. పరిశ్రమ అభివృద్ధికి తోడ్పడ్డవారు ఉన్నారు. విజయవాడ థర్మల్ పవర్ స్టేషన్‌కు పదిసార్లు జాతీయ అవార్డులు వచ్చాయంటే వారి భాగస్వామ్యం వున్నదని మనవిచేస్తున్నాను. ఇటువంటి సాంకేతిక పరిజ్ఞానం కలిగిన కాంట్రాక్టు కార్మికులు యీ రకంగా వుంటే, ఎలాంటి పరిజ్ఞానం లేనటువంటి కాంట్రాక్టర్లు దోపిడీ చేయించుకునే పరిస్థితి ఉన్నది. అటువంటి దానిని నివారించాలి. కాంట్రాక్టు కార్మికులను రెగ్యులరైజ్ చేయడానికి చర్యలు తీసుకోవాలి. రాష్ట్రవ్యాప్తంగా చేస్తున్న ఆందోళనను విరమింపచేయడానికి చర్యలు తీసుకోవాలి. ఖచ్చితంగా తీవ్రమైన పరిస్థితి ఉన్నది. రెండు, మూడు రోజులుగా జరుగుతోంది. వారిని పిలిపించి సామరస్యంగా సంప్రదించి యీ ఉద్యమాన్ని విరమింపచేయండి? సమ్మెను పరిష్కరించడానికి ప్రభుత్వంవారు చర్య తీసుకోవాలని డిమాండు చేస్తున్నాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, రాష్ట్ర ఎలక్ట్రిసిటీ బోర్డులో సుమారు 3,500 మంది కార్మికులు థర్మల్ పవర్ స్టేషన్‌లోగాని, హైడల్ పవర్ స్టేషన్స్‌లోగాని గ్యాస్ ప్లాంట్లలో గాని పనిచేస్తున్నారు. ముఖ్యంగా, విజయవాడ, కొత్తగూడెం, రామగుండం,

ముద్దనూరు పవర్ స్టేషన్స్ ఉన్నాయి. విజయవాడ థర్మల్ పవర్ స్టేషన్స్‌లో అది స . . . నప్పటినుంచి అక్కడ పనిచేస్తున్నారు. అదేవిధంగా హైడల్‌లో సీలేరు, నాగార్జునసా . పోచంపాడు, శ్రీశైలం ప్రాజక్టులలో పనిచేస్తున్నారు. గ్యాస్ బేస్డ్ ప్లాంట్ . . విజ్జేశ్వరంలో పనిచేస్తున్నారు. 3,500 కార్మికులు సుమారు 10-15 సంవత్సరాల నుం పనిచేస్తున్నారు. ఎలక్ట్రిసిటీ బోర్డు చాలా పెద్ద సంస్థ. లక్ష కార్మికుల దాకా . ఎలక్ట్రిసిటీ బోర్డులో పనిచేస్తున్నారు. వారు సమ్మెలో ఉన్నారు. మొన్ననే సింగ . కాలరీస్ కార్మికులు సమ్మె చేస్తున్నారనే ఉద్దేశ్యంతో ఇక్కడ హౌసులో యూనానిమస్‌గా రిజల్యూషన్ పాసుచేసి ఆ సమ్మెను కేంద్రప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని చెప్పడం జరిగింది. కాని, యిప్పుడు రాష్ట్రంలో ఉన్న కార్మికులు సమ్మె చేస్తుంటే - మీరు మొద . సమ్మె విరమించండి. సంప్రదింపులు చేస్తామని చెపుతున్నారు. ఇది ప్రభుత్వం యొక్క డ్యూయల్ పాలసీగా ఉంది. ఇది బాగా లేదని మనవిచేస్తున్నాను. సెంట్రల్ గవర్నమెంటు . సంబంధించింది అయితే ఒక పద్ధతి. రాష్ట్రప్రభుత్వం అయితే ఇంకో పద్ధతి అంటే ఎంతవరకు న్యాయమో మీరు ఆలోచించాలి. కాంట్రాక్టు లేబరు వేరు. వేద . గా పనిచేసే కార్మికులు, సంవత్సరాలనుంచి కష్టపడి పనిచేస్తున్నారు. వారికి ఏజ్ బార్ అవుతున్నది. ఏజ్ అయిన తరువాత వేరే స్థలంలో వారికి ప్రభుత్వ ఉద్యోగాలు దొరకవు. ఇక్కడేమంటే పర్మనెంటు చేస్తారనే ఉద్దేశ్యంతో పనిచేస్తూ ఎన్నో ఇబ్బందులకు గురి అవుతున్నారు. 3500 మంది కార్మికులే కాకుండా ఇంకా 5 వేల మంది కార్మికులు అదనంగా ఎలక్ట్రిసిటీ బోర్డులోఉన్నారు. ఆ కార్మికులు ఇంకా సమ్మెకు పోలేదు. నేను మనవిచేసేది ఏమిటంటే, వారిని, వీరిని అందరిని కూడా పర్మనెంటు చేయండి. సమ్మెకు పోవడంవల్ల 144 సెక్షన్ పెట్టి, లాఠీ ఛార్జి చేసి, అరెస్టు చేసి, హెరాస్‌మెంటు చేయడం మంచిది కాదు. ఇలాంటి కార్మిక వ్యతిరేక విధానం మంచిది కాదు. కార్మికులు వారి హక్కు కొరకు పోరాటం చేస్తుంటే, పోలీసుల సహాయంతో వేరే కార్మికులతో పని చేయిస్తున్నారు. పనితనం తెలియనివారితో పనిచేయిస్తున్నారు. ఒకరి స్థానంలో ఒకరిని పెట్టి పనిచేస్తే - మొదలే యిది పవర్ ప్రాజెక్టు-ఏమైన పొరపాటున పనిపోతే బాధ్యులు ఎవరు? ప్రభుత్వమే యీ విధంగా పోలీసు సహాయంతో వేరే వారితో పనిచేస్తుంటే, ప్రైవేటు యాజమాన్యంలో ఇంకా, దీనికన్నా అధ్వాన్నంగా చేస్తారు. కార్మికులకు ఏమీ హక్కులుండవు. ప్రైవేటువారు కార్మికులకు ఎలాంటి హక్కులు యివ్వకుండా బయటకు వెళ్ళగొట్టే పరిస్థితి ఉంది. ఇలా అయితే మీరు కార్మికులకు ఏమి న్యాయం చేస్తారు. ప్రభుత్వం యీ విధంగా పాలసీని ఎడాప్టు చేస్తున్నది. మేము ఎందుకు చేయకూడదు అని ప్రైవేటు యాజమాన్యం ఆలోచిస్తుంది. వారి హక్కులను కాలరాచే పరిస్థితి ఏర్పడిందని మీతో మనవిచేస్తున్నాను. మంత్రిగారితో మనవిచేసేది ఏమిటంటే, దీంట్లో ప్రెస్టేజ్ ఇస్యూకు పోకుండా పరిష్కారంచేయాలి సింగరేణి విషయంలో మీరు యునానిమస్‌గా రిజల్యూషన్ పాస్ చేశారు. ఇప్పటికి సింగరేణి కార్మికుల సమస్య పరిష్కారం కాలేదు. 200 రూపాయలు ఎక్స్‌గ్రేషియా యివ్వండి? కలకత్తాలో చర్చలు జరుపుతున్నది. ముఖ్యమంత్రిగాని, చంద్రబాబునాయుడుగాని అధికారులుగాని సింగరేణి కార్మికుల సమస్యనే పట్టించుకోకుండా వున్న సంగతి తెలుసు.

ఈ రోజు పవర్ స్టేషన్స్‌లో పనిచేసే కాంట్రాక్టు లేబరుకు గాని, సింగరేణి కార్మికులకు గాని వారికి నష్టమే కాకుండా ఇతరులకు కూడా నష్టం కలుగుతుంది. ఫర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు సంబంధించిన ఫ్యాక్టరీ గోదావరి ఖనిలో ఉన్నది; ఆ ఫ్యాక్టరీ మూతపడింది. నాలుగు వేలమంది పనిచేస్తున్నారు. పవర్ ఎఫెక్టు వల్ల మూతపడింది. వీరు సమ్మె చేయడంవల్ల ఇండస్ట్రీస్‌మీద, అన్నిటిమీద ఎఫెక్టు పడుతుంది. ఇప్పటికే పవర్ కోత వల్ల ప్రజలుఎంతో ఇబ్బంది పడుతున్నారు. కాంట్రాక్టు లేబర్‌ను 3500 మందిని మీరు యీ విధంగా పట్టించుకోకుండా వుంటే, మిగతా వారుకూడా ఆందోళన చేస్తే రాష్ట్రం అంతటా కూడా చిమ్మని చీకటి ఏర్పడుతుందని మీ దృష్టికి తెస్తున్నాను. ఇది చాలా డెలికేట్ అయిన విషయము. ఎక్కడ ఏ పార్టు తీసేస్తే పూర్తిగా రాష్ట్రం అంతటా కరెంట్ ఆఫ్ అవుతుందో ఎలక్ట్రిసిటీ బోర్డులో పనిచేసే కాంట్రాక్టు లేబరుకు బాగా తెలుసు. కాని, ఏదో పోలీసువారి దౌర్జన్యంతో, మీ దౌర్జన్యంతో కాంట్రాక్టు లేబర్‌ను కొట్టించినా, అరెస్టు చేసినా, వేరే వారితో పని చేయించినా, వారు సహనంతో వున్నారు. వారి సహనాన్ని పరీక్షించకండి? వారిని యిబ్బంది పెట్టకుండా వెంటనే 3500 మంది కార్మికులను రెగ్యులరైజ్ చేయండి. కాంట్రాక్టు అబాలిషన్ కమిటీ ఛైర్మన్‌గారు శ్రీ వాసుదేవరావుగారు యిచ్చిన రిపోర్టు ఉంది. కాబట్టి, వారిని పర్మనెంటు చేయాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. సమ్మె చేస్తున్నవారిని, జాయింట్‌యాక్షన్ కమిటీ వారిని పిలిపించి చర్చించండి. ఒకేసారి చేయకపోయినా కనీసం ఫేజ్డ్ మానర్‌లో చేయండి. చర్చలు జరిపించండి. కాంట్రాక్టు లేబర్‌కు రోజుకు 30రూపాయలు ఇవ్వాలని, సెమిస్కిల్డ్‌వారికి రు. 40 యివ్వాలని, స్కిల్డ్‌వారికి రు. 50 యివ్వాలని ఒక మెమో మా గవర్నమెంటులో యివ్వడం జరిగింది. వారికి రు. 30 సరిపోదు. ఎలక్ట్రిసిటీ బోర్డు ఛైర్మన్‌గారు వున్నారు. వారితో మాట్లాడండి. కాంట్రాక్టు లేబర్‌ను, ఇంకా 5 వేల మందిని ఫేజ్డ్ మానర్‌లో పర్మనెంట్ చేయండి. వారికి వేజెస్ కూడా ఇంక్రీజ్ చేయండి. ఏ విధంగా చేస్తారో గాని, వారిని చర్చలకు పిలవండి.

12.10 మ. మొండివైఖరికి వెళ్లకండి. ప్రైవేటు యాజమాన్యాలు చేసిన విధంగా చేయకండి. హెరాస్‌మెంట్, లాఠీఛార్జి చేయకండి. 144 సెక్షన్ పెట్టవద్దు. ఇప్పుడు ప్రైవేటైజేషన్ చేస్తున్నారు అన్న దాని గురించే ప్రైవేటు యాజమాన్యాలు ప్రస్తుతం కార్మికులను ఖాతరు చేయకుండా, వారి హక్కులను కాలరాస్తున్నారు. అది జరగకుండా ఉండాలంటే, మన ప్రభుత్వం నడిపించే సంస్థలు ఒక ఉదాహరణగా ఉండాలని మనవి చేస్తున్నాను. ఆ కార్మికులను పర్మనెంట్ చేయాలని కోరుకుంటూ, నాకు ఈ అవకాశం యిచ్చినందుకు, ధన్యవాదాలు తెలుపుతూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, ఈనాడు 3500 మంది కార్మికులు సమ్మెకు దిగితే ఉత్పత్తి తగ్గిందనే విషయాన్ని పెద్దలు కూడా చెప్పడం జరిగింది. ప్రభుత్వం ఈ విషయంలో ఎందుకు స్పందించడం లేదో అర్థం కావడం లేదు. విజయవాడ థర్మల్ పవర్ స్టేషన్ ఒక్కటే కాకుండా కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్లో కూడా రోజు రోజుకూ

ఉత్పత్తి తగ్గుతోందని మనకు తెలుసు. దీనికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటంటే, వారు సమ్మె చేస్తున్నప్పటికీ, ఆల్టర్నేటివ్‌గా మేము అక్కడ పని చేయిస్తున్నాము అని సమర్థించుకుంటున్నారు. ఇది మంచి పద్ధతి కాదు. ఎందుకంటే కొత్తగూడెంలో 1200 ఎం.వి. ఉత్పత్తి కావలసి ఉండగా, ప్రస్తుతం కేవలం 884 ఎం.వి ఉత్పత్తి అవుతోంది. రామగుండంలో 2100 ఎం.వి. ఉత్పత్తి కావలసి ఉండగా 1200 ఎం.వి. మాత్రమే ఉత్పత్తి అవుతోంది. నైవేలీలో 1400 ఎం.వి. ఉత్పత్తి కావలసి ఉండగా కేవలం 1000 ఎం.వి. ఉత్పత్తి మాత్రమే జరుగుతోంది. ఈ విధంగా ఉత్పత్తి తగ్గుతున్నా, ప్రభుత్వం సమర్థించుకొని మాట్లాడడం ఎంతవరకు సబబు? మొదటికే మోక్షం లేదు. పూర్తిస్థాయిలో ఉత్పత్తి అయితేనే చాలడం లేదు. ఇప్పుడు పరిస్థితి ఏమిటి? రైతులకు 18 గంటలు ఇవ్వాల్సిన పరిస్థితి ఉంటే 13 గంటలు ఇవ్వాలని అనుకుంటున్నాము. పట్టణాలలో 5, 6 గంటలు పవర్ కట్ చేస్తున్నాము. పారిశ్రామికంగా చూస్తే అన్ని పరిశ్రమలు వారానికి ఒక్కరోజు ఖచ్చితంగా సెలవు ఇవ్వాలని ఆదేశించడం జరిగింది. ఈ రకంగా పరిశ్రమలు కూడా దెబ్బతింటున్నాయి. రైతాంగం నొప్పులు కొట్టడం జరుగుతోంది. ఇంతకుముందు మాట్లాడిన సభ్యులు చెప్పారు. 1970 కాంట్రాక్టు కార్మికుల క్రమబద్ధీకరణ చట్టం, పదవ విభాగంలో దీనిని చేర్చడం జరిగింది. దీనికి ఒక సలహా కమిటీని ఏర్పాటుచేసింది. 1970లో కమిటీ నియమిస్తే, 1989లో ఆ నివేదికను సమర్పించడం జరిగింది. సుమారు 20, 30 సంవత్సరాలు పర్మినెంట్ నేచర్ ఆఫ్ వర్క్ ప్రకారం 240 రోజులు పనిచేసిన కార్మికులను పర్మనెంట్ చేయవలసివుండగా వారు 1970 నుండి చేస్తున్నారని ఒకవైపు ఒప్పుకుంటూనే విద్యుత్ సంస్థ క్రింద దాదాపు 20 సంవత్సరాలుగా పనిచేసిన వాళ్ళను, కాంట్రాక్ట్ బేసిస్‌పైన పనిచేస్తున్నారు అని చెప్పడం ఎంతవరకు సమంజసం, కార్మికులను బాండెడ్ లేబర్‌గా చూచే పరిస్థితి ఇది. వెట్టిచాకిరీ వ్యతిరేకంగా మన ప్రభుత్వం పనిచేస్తున్నది. మళ్ళీ ఈ వెట్టిచాకిరీకి ప్రోత్సాహం చేసే ద్వంద విధానం ఏమిటని అడుగుతున్నాను. కార్మికులు అనేవారు కనీసం 5, 10 సంవత్సరాలు పనిచేసిన తరువాత తప్పకుండా రెగ్యులరైజ్ చేస్తారు అనే ఆశతో పనిచేస్తారు. ఎవరికయినా ఆశ ఉంటుంది. ఇన్ని సంవత్సరాలు పనిచేసినా కూడా పర్మనెంట్ చేయకుండా, ఉద్యోగాలు ఇవ్వకుండా, వారు మా కార్మికులు కారు. కాంట్రాక్ట్ లేబర్ అవడం వాళ్ళ బాధ్యత నుండి తప్పించుకోవాలని చేసే ప్రయత్నం అని తెలియజేస్తున్నాను. దీని గురించి ఎందుకు పన్నాగం పన్నుతున్నారంటే, తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత ఎలక్ట్రిసిటీ బోర్డు ప్రైవేటైజేషన్‌కు తీసుకువెళ్ళాలనే ఆలోచన ఉంది కాబట్టి ఈ కాంట్రాక్ట్ లేబర్ అంటే వదులుకోడానికి ఆస్కారం ఉంటుందనే ఉద్దేశ్యంతో మాత్రమే ఈ విధంగా చేయడం జరుగుతోంది. లేకపోతే దాదాపు 20 సంవత్సరాలప్పిన పనిచేసిన తరువాత వారిని పర్మనెంట్ చేయకపోతే వారు పోరాటం చేయడం తప్పా? వాళ్ళు న్యాయమయిన కోర్కెలు కోరుతున్నారు. హైకోర్టు ఉత్తర్వులను పాటించాల్సిన అవసరం ఉంది. హైకోర్టు తీర్పు పాటించవద్దని చెప్పే ధైర్యం సలహా సంఘానికి ఎక్కడనుండి వచ్చింది? ఈ సలహా సంఘం గానీ, ఎలక్ట్రిసిటీ బోర్డు ఛైర్మన్‌గానీ, సభ్యులుగానీ ఎవరు నిర్ణయించినా, నేను ప్రభుత్వానికి ఒక సలహా ఇవ్వదలచుకున్నాను. ఇంతమందికి అన్యాయం చేసి వీరిని

బజారున పడేయవలసిన అవసరం లేదు. లక్షలాది మంది ఎలక్ట్రిసిటీ బోర్డులో పని చేస్తున్నారు. ఎంతోమంది టెంపరరీగా ఉన్నారు. వాళ్లను రెగ్యులరైజ్ చేయాల్సిన బాధ్యత మీకుంది. మీరు దానిని విస్మరించి ఏమాత్రం పట్టింపు లేకుండా కూర్చోవడం మంచిది కాదని మనవిచేస్తున్నాను. కార్మిక సంఘాలు తమ హక్కుల గురించి పోరాటం చేయడం వారి కర్తవ్యం, బాధ్యతగా గుర్తిస్తారు. వీరు పోరాటం చేస్తున్నప్పుడు ఇవి రికగ్నయిజ్ అయినవా లేదా అనే ఆలోచన మీకు రావలసిన అవసరం ఉన్నప్పటికీ, రికగ్నయిజ్ అయితే ఎగ్రిమెంట్ విషయంలో బాధ్యత ఉంటుంది. రికగ్నయిజ్ కాని కార్మిక సంఘాలయినా, కార్మికుల గురించి పోరాటం చేయడం అనేది వారి కర్తవ్యం. అది వారి ఫండమెంటల్ రైట్ అనే విషయం విస్మరించి తప్పించుకోవాలని చూస్తున్నారు.

మొన్న బొగ్గు కార్మికుల సమ్మె జరిగినప్పుడు మనం ఒక తీర్మానం చేశాము. కేంద్రమంత్రి వచ్చి అక్కడవున్న ఛోటా మోటా కార్మికులు చేస్తున్న ఉద్యమం దీనిని లెక్కలోకి తీసుకోమని చెబుతుంటే వారి పంథాలో మనం నడవడం ఎంతవరకు సమంజసం? మొన్న బొగ్గు కార్మికుల విషయంలో సమర్థించాము. ఈ రోజు ఎలక్ట్రిసిటీ బోర్డు విషయంలో సమర్థించకపోవడం చాలా విచారకరమయిన విషయం. మీద్వారా నేను మనవి చేసేది ఏమిటంటే, కార్మికుల న్యాయమయిన డిమాండ్లను స్వీకరించాలి. హైకోర్టు ఇచ్చిన తీర్పును పాటించాలి. లేబర్ యాక్టు ప్రకారం 240రోజులు పనిచేస్తే తప్పకుండా పర్మనెంట్ చేయాల్సిన బాధ్యత ఉంది. ఈ పద్ధతిలో వాళ్లకు న్యాయం చేయాలి. సమ్మె ఇన్ని రోజుల నుండి జరుగుతున్నా ఇంతవరకు ప్రభుత్వం మేలుకోకపోవడం చాలా విచారకరం. ఉత్పత్తి కూడా తగ్గిందనే ఒప్పుకోవాలి. చాలా తగ్గింది. ఇంకా అనర్థాలు జరిగే పరిస్థితి ఉంది. అంధకారం వచ్చే పరిస్థితి ఉంది. చీకటి కమ్మితే వెలుతురు చూడాలంటే చాలా కష్టం. కార్మికుల సమ్మె విరమింపజేయడానికి ప్రభుత్వం ముందుకువచ్చి వారి వేజెస్పైన ఒక నిర్ణయం తీసుకోవాలని కోరుతూ, మీరు ఇచ్చిన సమయానికి ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఇ. పెద్దిరెడ్డి (హుజూరాబాద్) :– అధ్యక్షా, విజయవాడ థర్మల్ స్టేషన్లోని కాంట్రాక్ట్ కార్మికులు ఎన్నడయినా పర్మనెంట్ కాకపోతామా అని ఆశాజీవులుగా ఎన్నో దశాబ్దాల నుండి పనిచేస్తున్నవారు ఈరోజు ఆందోళనకు దిగడం జరిగింది. గత ప్రభుత్వంలో కూడా అనేక పర్యాయాలు ఐక్య కార్యాచరణ కమిటీలు ద్వారా తమ డిమాండ్లు ప్రభుత్వ దృష్టికి తేవడం జరిగింది. ఇప్పటికి కూడా సరైన న్యాయం జరగలేదు. వారు చేస్తున్న ఆందోళన న్యాయసమ్మతమైనదేనని, వారు అడిగే డిమాండ్లు ఆలోచించతగినవే అని నేను అభిప్రాయపడుతున్నాను. కేంద్రప్రభుత్వం నుండి రూపొందించబడిన లోపభూయిష్టమైన చట్టాలలోని లొసుగుల వలన రాష్ట్రంలో ప్రభుత్వ సంస్థలుగానే, కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలయిన ఎన్.టి.పి.సి., ఎఫ్.సి.ఐ., బి.హెచ్.ఇ.ఎల్., హెచ్.ఏ.ఎల్., రైల్వేస్, షిప్‌యార్డ్, బి.హెచ్.పి.వి. స్టీల్‌ప్లాంట్ వంటి అనేక సంస్థలలో వేలాది సంఖ్యలో కాంట్రాక్ట్ కార్మికులు, డైలీవేజెస్ కార్మికులు పనిచేయడం జరుగుతోంది. వాళ్లను రెగ్యులరైజ్

చేయాలని గతంలో జాయింట్ యాక్షన్ కమిటీ, జాతీయ కార్మిక సంఘాలు అనేక పోరాటాలు చేసిన సందర్భాలు వున్నాయి. వారు కూడా ఇంతవరకు ఎలాంటిచర్య తీసుకోలేదు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో వున్న ఎ.పి.డి.డి.సి., ఎ.పి.ఎస్.ఆర్.టి.సి., ఎ.పి.ఎస్.ఇ.బి. సింగరేణి కాలరీస్ వంటి సంస్థలలో అనేకమంది కాంట్రాక్టు కార్మికులు డ్వైలీవేజెస్ మీద పనిచేయడం జరుగుతోంది. సుమారు రెండు లక్షల పైన డ్వైలీవేజ్ కార్మికులు, కాంట్రాక్టు కార్మికులు మన రాష్ట్రంలో ఉన్నారు.

12.20 మ. 1985-86లో ఇప్పటి ముఖ్యమంత్రి ఎన్.టి. రామారావుగారు అప్పుడు ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడు ఈ కాంట్రాక్టు లేబర్ కాంప్రహెన్సివ్ బిల్లుని తీసుకు వచ్చారు. ఈ కాంట్రాక్టు లేబర్ అందరిని వారి ప్రతిపాదననుబట్టి వారి పని విధానాన్ని బట్టి రెగ్యులర్నైజ్ చేయాలనే ఆలోచనతో ఆ బిల్లును కేంద్రానికి పంపడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం ఆమోదించలేదు. అలాంటి పరిస్థితి ఉన్న ఈ టెక్స్టు బుక్ ప్రెస్‌లో డ్వైలీవేజెస్ కార్మికులు గత 10 సంవత్సరాలుగా పనిచేస్తున్నవారు ఆందోళన చేస్తున్నారు. జనరల్ సెక్రటరీ పాండు అనే అతను ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. ఇక్కడ సభలోని గౌరవ సభ్యులు ఆనాడు కార్మిక శాఖామంత్రిగా ఉన్నారు. వారి దృష్టికి ఈ సమస్యను తీసుకు వెళ్లడం జరిగింది. లేబర్ కమీషనర్, ప్రభుత్వం అందరూ ఒప్పుకున్నప్పటికీ ఆచరణలోకి రాక వీరు ఇంతవరకూ రెగ్యులర్నైజ్ కాలేదు. ఇలాంటి సమస్యలు రాష్ట్రం మొత్తంగా ఉన్నాయి. రెండు లక్షల మంది కార్మికులు ఈ పరిస్థితిలో ఉన్నారు. దీనిని సూక్ష్మమయిన విషయంగా భావించాలి. ఇప్పుడు ఆందోళనగా ఉన్న ఈ కార్మికుల విషయాన్ని సానుకూలంగా పరిశీలించి న్యాయం చేయాలి. మానవతా దృక్పథంతో వారి డిమాండ్స్ అర్థం చేసుకొని వారిని మన్నించవలసిందిగానూ, అదే విధంగా సింగరేణి కాలరీస్ విషయంలోనూ చేస్తే బాగుంటుంది. బొగ్గు, కరెంటు చాలా ముఖ్యమయిన ఇంధనాలు. ఆ రెండూ లేనప్పుడు రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి అంధకారంలోకి వెళ్లే ప్రమాదం ఉంది. కాబట్టి ఈ విషయాన్ని ప్రభుత్వం సూక్ష్మంగా ఆలోచించాలని తమద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎం. ఆంజనేయులు:- తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఈ సమస్యను తీసుకునే పద్ధతి, భవిష్యత్తులో కార్మికవర్గంపట్ల వీరి వైఖరి తెలుస్తోందని అనుకుంటున్నాను. పరిస్థితులకు విరుద్ధమయిన అంశాలు ఈ స్టేట్‌మెంట్‌లో ఉన్నాయి. ముందుగా ప్రభుత్వం నిర్దిష్టంగా చెప్పవలసినదేమంటే, కాంట్రాక్టు లేబర్ రెగ్యులేషన్ అండ్ అబాలిషన్ యాక్టుని గౌరవించి దాని ప్రకారం అమలు పరుస్తారా లేదా అనేది కావాలి. దీనిలో రెండు మూడు స్టేట్‌మెంట్స్ ఉన్నాయి. "It is always the practice and also essential and economical to get certain types of work done on contract basis." అని స్టేట్‌మెంట్ చేశారు. నాకు గుర్తు ఉన్నంతవరకూ 1970లో కాంట్రాక్టు లేబర్ రెగ్యులేషన్ అండ్ అబాలిషన్ యాక్టు చర్చకు వచ్చినప్పుడు ఈ విషయాన్ని చర్చించారు. పూర్తిగా కాంట్రాక్టు సిస్టంను రద్దు చేయాలని యాక్టు చెప్పడం లేదు. కొన్ని సందర్భాలలో ఈ లేబర్ సిస్టం ఉండవచ్చు అని. కొన్ని సందర్భాలలో ఉండకూడదని

 రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకురాబడిన విషయము: ఎ.పి.ఎస్.ఇ.బి. విద్యుచ్ఛక్తి యూనిట్లలో పనిచేస్తున్న 7000 మంది కాంట్రాక్టు కార్మికుల సమ్మెను గూర్చి.

ఎక్కడయితే పెరేనియల్ నేచర్ ఆఫ్ వర్క్ ఉందో, ఎక్కడయితే పర్మనెంట్ నేచర్ ఆఫ్ వర్క్ ఉంటుందో అక్కడ తీసుకోకూడదని, ఎక్కడయితే కాంట్రాక్టర్ల్స్ద్వారా కార్మికులు దోపిడీ చేయబడుతున్నారో అక్కడ కొన్ని సర్వీస్ కండిషన్స్ రెగ్యులరైజ్ చేయాలనే లక్ష్యంతో అప్పుడు ఆ చట్టం చేయబడింది. కాంట్రాక్ట్ లేబర్ని రెగ్యులరైజ్ చేయడం చేయకపోవడం అనేది రెండు విధాలుగా చెప్పారు. ఇక్కడ ఆ చట్టం ప్రకారంగా వచ్చిన అధికారుల ద్వారా అడ్వయిజరీ బోర్డ్ వచ్చింది. ప్రభుత్వం కూడా 33 క్యాటగిరీస్ రద్దు చేయాలని చెప్పింది. ఆ క్యాటగిరీలలో కాంట్రాక్ట్ లేబర్ని ఎంగేజ్ చేయడం, లేకపోతే కాంట్రాక్టర్స్ ద్వారా నియమించడం అనేది చట్టానికి వ్యతిరేకం. ఈనాడు కూడా 33 క్యాటగిరీస్లో అబాలిష్ చేయాలని చెప్పిన తరువాత ప్రభుత్వం నిర్ణయించింది. బహుశా చెప్పింది కాంగ్రెస్ ప్రభుత్వం కావచ్చు. అది గెజిట్ నోటిఫికేషన్ కాలేదు. ఏ.పి.ఎస్.ఇ.బి.వారు దానిని క్వశ్చన్ చేస్తున్నారు. మేము వారిని అబ్జార్బ్ చేయవలసిన అవసరం లేదు. అబాలిష్ చేయమన్నారు కాబట్టి వారిని తీసుకోవలసిన అవసరం లేదు, కాబట్టి కొత్తవారిని తీసుకువచ్చి ఆ పనులలో పెడతామనే సాధారణంగా ప్రైవేట్ యజమానులు బెదిరించే మాట లీగల్ బౌండ్ కావాలని చెబుతున్నారు. ఆ పనులలో నియమించబడుతున్నారు. మరల ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ద్వారా పిలిపించి వారిని అబాలిష్ చేయమన్నారు తప్ప వారినే తీసుకోవాలనేది ఎక్కడా లేదు. ఎవరయితే 10, 20 సంవత్సరాలనుండి పని చేస్తున్నారో వారిని తీసుకోవలసిన అవసరం లేదు. నిజమే ఆ చట్టాల్లో లోపం ఉంది. అబ్జార్బ్ చేయాలనే మాట అబాలిష్ చేయమన్నారు. 10, 20 సంవత్సరాలపాటు పని చేసిన వారిని తొలగించి కొత్తవారిని తీసుకువచ్చి అవకాశం కల్పించాలనే మాట చెప్పారు. ఇలా ప్రైవేట్వారు చెప్ప వచ్చు. ఎ.పి.ఎస్.ఇ.బి. చెప్పడంకాదు. కాంట్రాక్టర్స్ యజమానులు కాబట్టి వారికి వీరికి మధ్య జరిగే వివాదంలో ఏమయినా పరస్పరం మెరుగుపడాలంటే వీరు సమ్మెను విరమించుకోవాలని చెప్పడం కాంట్రాక్టర్స్ ప్రతినిధిగా బెదిరించినట్లు ఉంటుంది. As a principle applied, the APSEB and the Government have got the responsibility to settle the matter and if not, all the contract labour may go against the Government అని తమద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కె. నాగేశ్వరరావు:- అధ్యక్షా, రాష్ట్రంలో సుమారుగా 3,500 మంది కాంట్రాక్టు కార్మికులు విద్యుత్ బోర్డులో ఏడెనిమిది రోజుల నుండి సమ్మె చేస్తున్నారు. ఈ విషయంలో ఇంతకుముందు గౌరవ శాసనసభ్యులు మాట్లాడుతూ సింగరేణి కాలరీస్ విషయమై శాసనసభ తీర్మానంపై ఆమోదం తెలిపి దానిని కేంద్రప్రభుత్వానికి పంపడం జరిగింది. అదే విధంగా దీనికి ఎందుకు చేయడం లేదని కొందరు శాసనసభ్యులు చెప్పడం జరిగింది. సింగరేణి కాలరీస్లో వర్కర్స్ అందరూ పర్మనెంట్వారు. వీరిని పర్మనెంట్ చేయవద్దని చెప్పడం లేదు. వీరిని పర్మనెంట్ చేయవలసిన అవసరం ఉంది. కొత్తగూడెం థర్మల్ పవర్స్టేషన్లో 1200 మంది కాంట్రాక్ట్ కార్మికులు పని చేస్తున్నారు. 17 సంవత్సరాల

నుండి చేస్తున్నవారు ఉన్నారు. వారిలో కొంతమందిని అయినా ఈ రోజు ఉద్యోగాల్లో తీసుకునే పరిస్థితి లేదు. 1987లో వాసుదేవన్ కమిటీ ఏర్పాటుచేయడం ఆ కమిటీ సిఫారసు చేయడం జరిగింది. 1989లో సిఫారసులు ఇచ్చారు. ఆ కమిటీ అంతా క్షుణ్ణంగా పరిశీలన చేసి మొత్తం ఈ కాంట్రాక్ట్ కార్మికులందరిని పర్మనెంట్ చేయాలని చెప్పడం జరిగింది. విద్యుత్ బోర్డ్ కాంట్రాక్ట్ కార్మికుల గురించి ఎంత పేమెంట్ ఇస్తుందో తెలుసు. కాంట్రాక్టర్స్ ఈ కార్మికులకు ఎంత వేతనం చెల్లిస్తారో తెలుసు. ఈనాడు లెక్కలు చూసినట్లయితే విద్యుత్ బోర్డ్‌కి పెద్ద నష్టం లేదు. కాంట్రాక్టర్స్‌కి పేమెంట్ ఎంత చేస్తున్నారో దానిని ఈ కార్మికులను పర్మనెంట్ చేసి వారికిచ్చినట్లయితే కొద్ది తేడా ఉంటుంది. పెద్ద తేడా కనబడదు. కాంట్రాక్ట్ లేబర్స్ లేకుండా ఈ పనులు చేయడం కష్టం. ఇంతకుముందు చాలామంది పెద్దలు మాట్లాడడం జరిగింది. కొత్తగూడెం గురించి చెబుతూ దాదాపు 1000, 1200 మెగావాట్స్ అని చెప్పారు. కానీ అసలు దీని ఉత్పత్తి 650 మెగావాట్స్. మొన్నటివరకూ 500 కెపాసిటీ ఉన్న యూనిట్‌ద్వారా రెండు రోజులనుండి పని ప్రారంభించడం జరిగింది. ఏది ఏమయినా కొత్తగూడెం కాంట్రాక్ట్ లేబర్ కోర్టుకి వెళ్లారు. డైరెక్షన్ ఇవ్వడం జరిగింది. కోర్టు డైరెక్షన్‌ని వెంటనే ఇంప్లిమెంట్ చేసి కొత్తగూడెం థర్మల్ పవర్‌స్టేషన్‌లోని కాంట్రాక్ట్ లేబర్‌ని పర్మనెంట్ చేయాలని తమద్వారా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

12.30 మ. శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– అధ్యక్షా, నేను ప్రభుత్వాన్ని కోరేది ఏమంటే ప్రభుత్వం ఒక చట్టం చేసింది. ఆ చట్టంలో రెగ్యులర్ నేచర్ వున్న పనులకు ఈ విధంగా కంట్రాక్ట్ లేబర్‌ను పెట్టకూడదు. మరి ప్రభుత్వం చట్టం పెట్టి ఈ విధంగా తానే చేస్తే ఎలాగ? ఇది ఎలా ఉంది అంటే, తల్లే విషం పెడితే యిక పిల్లల గతేంగాను అన్నట్లు ఉంది. ఇక ఆ పిల్లలను రక్షించేవారు ఎవరు? అసలు సామాన్య కార్మికుని పట్ల ప్రభుత్వం ఏక పక్షంగా వ్యవహరించకూడదు. ప్రయివేటు యాజమాన్యం యిలాంటి పనులు చేస్తే, ఎవరూ చెప్పుకోరు. కానీ ప్రభుత్వం యిలా చేయడం అన్నది మంచి పద్ధతి కాదు. అందులోనూ 15, 20 సంవత్సరాల నుంచీ 20, 30 సంవత్సరాలనుంచీ యివే పనులు చేసే వారున్నారు. వారిని కేవలం కంట్రాక్ట్ లేబర్ అనే పేరుతో జీతాన్ని సగానికంటే సగం తగ్గించి యిస్తున్నారు. వారికి సెలవులు లేవు. ఒక హక్కు లేదు. వారిని ఈ ప్రభుత్వం మనుషులుగా ట్రీట్ చేయడం లేదు. ఈ విధానం అందరినీ విపరీతంగా బాధిస్తున్నది. ప్రభుత్వరంగ పరిశ్రమలే ఈ విధంగా చేస్తే యిక వాళ్లను రక్షించేవారెవ్వరు? కనుక యిటువంటి రెగ్యులర్ నేచర్ పనులకు కంట్రాక్ట్ లేబర్‌ను పెట్టుకోకూడదు. లేదా రెగ్యులర్‌గా వుండి యిటువంటి పనులలో పనిచేసే లేబర్‌ను పర్మనెంట్ చేయండి. వారి సమస్యలను పరిష్కరించి తగు చర్యలు తీసుకోవలసిందిగా మీద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

ముఖ్యమంత్రి తరఫున ఆర్థిక మరియు రెవిన్యూశాఖా మంత్రి (శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు):– రాష్ట్రంలోని వివిధ విద్యుత్ ఉత్పాదన స్టేషన్లలో నిర్దుష్టమైన పనులను నిర్వర్తించేందుకు కాంట్రాక్టు కార్మికులను నియమించడం జరిగింది. 1970, కాంట్రాక్టు

రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకురాబడిన విషయము: ఎ.పి.ఎస్.ఇ.బి. విద్యుచ్ఛక్తి యూనిట్లలో పనిచేస్తున్న 7000 మంది కాంట్రాక్టు కార్మికుల సమ్మెను గూర్చి.

కార్మికుల (క్రమబద్ధీకరణ రద్దు) చట్టంలోని 10వ విభాగం క్రింద ఒక సలహా సంఘాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సంఘం నివేదికను 1989లో కార్మిక, ఉపాధి కల్పనాశాఖ కార్యదర్శికి సమర్పించింది. కాంట్రాక్టు విధానం రద్దు పరచాలని తమ సలహా ప్రభుత్వానికి తెలియజేసినారు.

కొన్ని పనులను కాంట్రాక్టుపైన ఇవ్వడం సమంజసం మరియు పొదుపు అయినది కూడా. అయితే హైకోర్టు 9.9.1993 తేదీన ఇచ్చిన ఉత్తర్వులను అనుసరించి విద్యుత్ సంస్థ అధికారులు కాంట్రాక్టు కార్మికుల ప్రతినిధుల మధ్య సమావేశాలు జరిగాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్‌సంస్థలో 33 వర్గాలకు చెందిన ఉద్యోగాలను ఒకేసారి రద్దు పరచాలని ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకొంది.

కాంట్రాక్టు విధానాన్నిరద్దు పరచడం అన్నదేకాకుండా రెగ్యులర్ ప్రాతిపదికపై కాంట్రాక్టు కార్మికులను విద్యుత్‌సంస్థ సర్వీసులోనికి విలీనం చేసుకోవాలన్నదే అసలైన సమస్య,అదే వారి డిమాండ్ కూడాను.

ఆయా కాంట్రాక్టర్ల ద్వారా నియమించబడిన కాంట్రాక్టు కార్మికులను విద్యుత్ సంస్థ సర్వీసులలోనికి విలీనం చేసుకోవడానికి తాము న్యాయరీత్యా కట్టుబడి ఉండనక్కర లేదని విద్యుత్ సంస్థకు సలహా ఇవ్వడం జరిగింది.

వివిధ విద్యుత్ ఉత్పాదన స్టేషన్లలోని కాంట్రాక్టు కార్మికులందరు కలిసి "ఐక్య పోరాట వేదిక"గా రూపొంది, సమ్మె నోటీసును ఇచ్చారు. కార్మికశాఖ జాయింట్ కమీషనర్ జరిపిన రాజీ చర్చలు విఫలమయినట్లుగా ప్రకటించడమయింది. వారు, విజయవాడ థర్మల్ విద్యుత్ కేంద్రం వద్ద 18.4.1995 నుండి, కొత్తగూడెం థర్మల్ విద్యుత్ కేంద్రం వద్ద 19.4.1995 నుండి సమ్మెను ప్రారంభించారు.

కాంట్రాక్టు కార్మికుల సమ్మె ఫలితంగా కొత్తగూడెం థర్మల్ విద్యుత్ కేంద్రం, విజయవాడ థర్మల్ విద్యుత్ కేంద్రం, రామగుండం థర్మల్ కేంద్రం, నెల్లూరు థర్మల్ కేంద్రంల వద్ద విద్యుత్ ఉత్పత్తిపై ఎటువంటి ప్రభావం కలుగలేదు. వారు ఇదివరకు చేస్తున్న పనులను ప్రత్యామ్నాయ ఏర్పాట్లద్వారా నిర్వహించడం జరుగుతున్నది.

విద్యుత్ సంస్థ ఈ పరిస్థితిని నిరంతరంగా పర్యవేక్షిస్తున్నది. విద్యుత్ కేంద్రాలన్నిటిలోను గరిష్ఠతమంగా విద్యుత్ ఉత్పాదన అయ్యేలా చూడడానికి సకల చర్యలను తీసుకోవడం జరుగుతుంది.

వారు సమ్మెను విరమించిన తరువాత మాత్రమే పని స్థితిగతులలో ఏదైనా తదుపరి మెరుగుదలను పరిశీలించడానికి వీలవుతుంది. వారు విద్యుత్ సంస్థ ఉద్యోగులు కానందున, వారి స్థితిగతులను మెరుగుపరచవలసిందిగా వారి యజమానులైన కాంట్రాక్టర్లకు నచ్చ చెప్పడం జరుగుతుంది.

అధ్యక్షా, చాలామంది గౌరవసభ్యులు ఈ విషయంలో చెప్పడం జరిగింది. అయితే దానిలో ఈ తెలుగుదేశం ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకం అని అంటున్నారు. అలాంటిదేం లేదు. మేము కార్మికులకు వ్యతిరేకులం కామని స్పష్టం చేస్తున్నాను. అయితే వాస్తవాలను దృష్టిలో పెట్టుకుని ఒక విధానాన్ని చేయవలసి ఉంటుంది. మన ఆర్థిక, వాస్తవ పరిస్థితులను దృష్టిలో పెట్టుకునే విధానాన్ని అమలు చేయవలసి వుంటుంది. ఆల్విన్ కంపెనీ విషయంలో కూడా ఆ రోజు కొంతమంది-వారిపేర్లను నేను చెప్పను. వారు తమ యిష్టం వచ్చినట్లుగా రిక్రూట్ చేసుకున్నారు. అక్కడ అవసరం వున్నా లేకపోయినా ఆ పద్ధతులను అవలంభించారు. అందువల్ల నేడు మొత్తం కార్మికులకు ఉద్యోగాలు పోయే పరిస్థితి ఏర్పడింది. అంతేగాక....

(అంతరాయం)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– ఆ విషయం 304లో డిస్కషన్ చేద్దాము. అందుకు మేము సిద్ధంగా ఉన్నాము.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– ఈ ఆల్విన్ కంపెనీ గూర్చి తప్పక డిస్కషన్‌కు ఎలవ్ చేద్దాము. అది కూడా డిమాండ్స్‌లో వుంది. దానిని ఈ సభ దృష్టికి తెద్దాము. అవసరం అయితే 304 కాదు, షార్ట్ డిస్కషన్ చేద్దాము.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– సార్ ఈ విషయంలో నోటీసు యిచ్చి కూడా నెల రోజులు అయింది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– ఈ రోజు వాస్తవ పరిస్థితులను చూసిన తరువాత నేను ఒక్కొక్కరినే అడిగి, వారికి సమాధానాలు యివ్వడం జరుగుతుంది. ఈ సింగరేణి కాలరీలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వమునకు ఈ హౌస్‌లో తీర్మానం చేసి పంపడం జరిగింది. ఈ విషయంలో మేము ద్వంద్వ వైఖరిని అవలంభిస్తున్నామని బాల్‌రెడ్డిగారూ, జనార్ధన్‌రెడ్డి, యింకా కొంతమంది మాట్లాడుతున్నారు. అది వాస్తవం కాదు. వాస్తవానికి ఈ కాంట్రాక్టు లేబర్ పర్మనెంట్ ఎంప్లాయీస్ కాదు. వాళ్లకు ఆ వర్క్ చేయమని అలాట్ చేస్తూ కాంట్రాక్టు లేబర్‌కు యివ్వడం జరిగింది. ఎవరెవరికి ఏ ఏ విధమైన పనులు యివ్వాలన్నది చట్టప్రకారం అమలులోకి వస్తుంది. ఈ విషయం మేము తప్పించుకోవడానికి చెబుతున్నది కాదు. వాళ్లు ఈనాటి వరకూ కూడా మనకు సంబంధించిన ఎంప్లాయీస్ మాత్రం కాదు. కొంతమంది మాట్లాడుతూ జనరేషన్ ఆఫ్ పవర్ పడిపోయిందంటున్నారు. మూడు రోజుల నుంచీ జక్కా వెంకయ్యగారు ఈ కార్మికుల సమ్మె కారణంగా పరిస్థితులు మరీ అధ్వాన్నంగా తయారయ్యాయన్నారు. ఆ మాట వాస్తవం కాదు. వాస్తవ పరిస్థితులను మీకు చెప్తాము. మీ సలహాలను తప్పకుండా తీసుకుంటాము. వారు 18వ తేదీ నుంచీ సమ్మె చేస్తున్నారు. 18వ తారీఖున వి.టి.పి.యస్‌లో సుమారు వున్న ఉత్పత్తి కెపాసిటీ 29 మిలియన్ యూనిట్స్. అలాగే కె.టి.పి.యస్‌లో 11 మిలియన్ యూనిట్స్ వుంటుంది. అదే విధంగా 18.4.1995న

28.47 వి.టి.పి.యస్.లో 10.30 కె.టి.పి.యస్.లో వుంటుంది. 19.4.1995న 29.46 వి.టి.పి.యస్.లో 9.02 కె.టి.పి.యస్.లో వుంటుంది. అలాగే 20.4.1995న 29.69 వి.టి.పి.యస్.లో, 11.23 కె.టి.పి.యస్‌లో 21.4.1995న 29.72 వి.టి.పి.యస్.లో 1.30 కె.టి.పి.యస్.లో 22.4.1995న 29.44 వి.టి.పి.యస్.లో 9.34 కె.టి.పి.యస్.లో 23.4.1995న 29.29 వి.టి.పి.యస్.లో 8.89 కె.టి.పి.యస్.లో 24.4.1995న 29.60 వి.టి.పి.యస్‌లో 8.20 కె.టి.పి.యస్.లో ఉత్పత్తి ఉంది. ఈ కె.టి.పి.యస్.లో ఈ మూడు రోజుల్లోనే కాస్త పడిపోవడానికి కారణం 6వ యూనిట్ బ్రేక్ డౌన్ అవడం. అందువల్ల యిలా జరిగింది తప్ప సమ్మెవల్ల ఏర్పడిన విఘాతము కాదు. వాస్తవ పరిస్థితులను మీ దృష్టికి తెస్తున్నాను. అలాగే ఈ రోజు ఎ.పి.యస్.ఇ.బి. పరిస్థితులను అర్థం చేసుకోవాలి అప్పుడే మనం నిజాలను తెలుసుకోగలుగుతాం. ఈ ఎ.పి.ఎస్.ఇ.బి. వాస్తవానికి వ్యవసాయానికి సుమారు 1085 కోట్ల రూపాయల రాయితీలనిస్తున్నది. ఆర్.ఇ.సి. సొసైటీలకు, దానికి 68 కోట్ల రూపాయలు రాయితీ ఉంది. మొత్తంమీద ఈ రోజు మనం సంవత్సరానికి 871 కోట్ల రూపాయల నష్టం ఇక్కడ పొందుతున్నాం. పోయిన సంవత్సరం 8 కోట్ల రూపాయలు నష్టం వచ్చింది. 8 కోట్ల రూపాయలు నష్టం పొందాము. అంతేగాకుండా ఈ రోజు మనం స్టేట్ గవర్నమెంట్‌ను ఇన్‌స్టిట్యూషన్స్‌ను తీసుకుంటే సుమారు 5978 కోట్ల రూపాయలు అవసరం. ఈ రోజు ఈ ఎ.పి.యస్.ఇ.బి.కి గవర్నమెంటు యిచ్చిన ఈక్విటీ పర్పెక్చ్యువల్ లోన్స్ రీ పేయబుల్ లోన్స్, ఇనిస్టిట్యూషన్స్ లోన్స్ చాలా వున్నాయి. వాటన్నిటికీ వడ్డీగా 697 కోట్ల రూపాయలు చెల్లించవలసి వస్తోంది. ఈ వడ్డీ రేట్లు చూస్తే, మనం పోర్టు ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి 16.75 శాతం వడ్డీకి తెస్తున్నాము. అలాగే ఒ.డి. నుంచి గానీ, బ్యాంకుల నుంచిగానీ 15 శాతం హెచ్.డి.ఎఫ్.సి. నుంచి 16.5 శాతం, నాన్ ప్లాన్ నుంచి 17 శాతం వడ్డీ పడుతోంది. ఈ విధంగా మనం పే చేయడం జరుగుతోంది. మీరు చెప్పిన ప్రకారం యిక్కడ పని చేస్తున్న వాళ్లు సుమారు 3,900 మంది కాంట్రాక్ట్ లేబర్ క్రిందే వున్నారు. వాళ్ళు కాకుండా వేరిని కుదిర్చే ఏజెంట్స్ గ్రామాలలో వుండే వారు అంతా సుమారుగా 8, 72 వేల మంది వున్నారు.

12.40 మ. వాళ్లే కాకుండా వాలంటరీ ఆర్గనైజేషన్సు కొంతమంది సర్వీసెస్ బిల్సుమెన్‌గాను మీటర్సు రీడర్సుగాను కాంట్రాక్టు హెల్పర్సు మాదిరిగాను ఉన్నారు. జాబ్ బ్రైవిస్సుగా నోర్బరులో పనిచేసే వాళ్ళుగాను ఇంకా ఈ విధంగా 10వేల మంది ఉన్నారు. ఈ రోజు రాష్ట్రంలో టోటల్‌గా 20 వేల మంది ఇన్‌డైరెక్టుగాను, డైరెక్టుగాను, పార్టుటైముగాను లేకపోతే కాంట్రాక్టరు ద్వారాగానీ పనిచేసే వారు ఉన్నారు. ఈ రోజు మీరు ఈ విషయం ఆలోచించవలసిన అవసరం ఉంది. కాంట్రాక్టు లేబరు గురించి మీరు మాట్లాడినప్పుడు ప్రభుత్వానికి పట్టింపులు లేవు. పిలవమంటే. చర్చలకు రేపే పిలుద్దాము, మనం మాట్లాడదాం. మీరు ఆలోచించవలసింది ఏమిటంటే 2 సంవత్సరాల నుంచి ఎ.పి.ఎస్.ఇ.బి.లో రిక్రూట్‌మెంట్ చేయలేదు. అక్కడ స్టాఫ్ సర్‌ప్లస్ అయినారు. ఈ

రోజు కరెంటు బిల్సు అన్నీ కంప్యూటరైజ్ చేస్తే ఇంకా స్టాఫ్ మిగిలే అవకాశం ఉంది ఎస్టాబ్లిష్మెంట్ మీద 16 శాతం ఖర్చు పెడుతున్నాము. 16 శాతం అంటే 3 వేలు, 4 వేల కోట్లు చాలా ఎక్కువ అవుతుంది. మామూలు అయితే 7 శాతం, 8 శాతం ఉంటుంది. అదే విధంగా కొంతమంది మాట్లాడుతూ "ఎంప్లాయీస్ను తీసుకోమని" ఎక్కడా చెప్పలేదు. హైకోర్టు డెసిషన్ ఒకటే చేయలేదని చెప్పారు. కాంట్రాక్టు లేబర్ను కొన్ని కొన్ని పోస్టులలో ఉపయోగించడానికి లేదని అవి ఎబాలిష్ చేయండి అని చెప్పడం జరిగింది. ఈ రోజు మనము రిక్రూట్ చేసుకోవాలనుకుంటే, క్వాలిఫైడు వారుంటే ప్రిఫరెన్సు ఇచ్చే దానికి అవకాశం ఉంది. వీళ్లను తీసుకొంటే ఎ.పి.ఎస్.ఇ.బి.కి ఇంకా భారం అవుతుంది. వాసుదేవన్ కమిటీ జనవరి 1989లో రిపోర్టు ఇవ్వడం జరిగింది. దానిపైన కొంతమంది హైకోర్టుకు వెళ్లి 9.9.93న రిట్పిటిషన్ ఫైలుచేయడం జరిగింది. దానిపైన జడ్జిమెంటు 2.2.1994న వచ్చింది. అందులో మూడు నెలల్లో కంప్లీటు చేయమని చెప్పడం జరిగింది. దానిపై కంటెంప్టు ఆఫ్ ది కోర్టుమీద 27.1.1995న కోర్టు వేశారు. అది కూడా ఆరు వారాల్లో డిస్పోజ్ చేయమని చెప్పడం జరిగింది. 99 కేటగిరీలలో కాంట్రాక్టు లేబరును ఉపయోగించుకోవద్దు అని చెప్పి కాంట్రాక్టు లేబరు అడ్వయిజరీ కమిటీవారు చెప్పడం జరిగింది. ఈ రోజు అంతా రీఆర్గనైజ్ చేయడం జరిగింది. అందువల్ల మనకు ఎలాటి అనుమానం వుండవలసిన అవసరం లేదని చెప్పి మీకు తెలియజేసుకొంటున్నాను. అదే విధంగా జక్కా వెంకయ్యగారు పవర్ జనరేషన్ గురించి మాట్లాడినారు. దానికి దీనికి సంబంధం లేదని మీకు తెలియజేస్తున్నాను. అదే కాకుండా మేము ఏదో కార్మికుల వ్యతిరేకులమని మాట్లాడడం నాకు ఆశ్చర్యం కలుగుతా ఉంది. మిత్రపక్షాలు కూడా ఉన్నాయి.

(అంతరాయం)

బాపిరాజుగారు ఆనందపడుతున్నారు. బాల్రెడ్డిగారు కనస్ట్రక్టివ్ సూచనలు ఇచ్చినా తీసుకొంటాము. జనార్ధన్రెడ్డిగారు ఇచ్చినా తీసుకొంటాము.

శ్రీ కె. బాపిరాజు:- భజన చేసే వారుండరేమో.

శ్రీ వి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, మా రోలు గురించి అనుమానాలు వస్తున్నాయి. మేము చాలా స్పష్టంగా చెప్పాము. ప్రజా సమస్యలపై స్పందిస్తామని, మిత్రపక్షమైనా/ శత్రుపక్షం అయినా ప్రజా సమస్యలపై స్పందిస్తున్నాము. బాపిరాజుగారికి బాధ కలగ వలసిన అవసరం లేదు. చంద్రబాబునాయుడుగారికి సలహా ఇవ్వవలసిన అవసరం లేదు

శ్రీ కె. బాపిరాజు:- అధ్యక్షా, భజన చేసేవారు వుండడు పాపం అని అన్నాను తప్ప ఇంకా ఏమీ అనలేదు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- బాపిరాజుగారు కాని విద్యాసాగరరావుగారు కాని ఎవరైనా చివరకు మా పార్టీ వాళ్ళు ఇచ్చిన సలహాలు మేము తీసుకొంటాము. జనార్ధన్ రెడ్డిగారు మాట్లాడుతూ సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ విషయం చెప్పారు. వాళ్ళు కాంట్రాక్ట్ ఇచ్చేవారి దగ్గర పనిచేస్తున్నారని తెలుపుకుంటున్నాను. మేము వారిని హెరాస్ చేస్తున్నామని అన్నారు. అది వాస్తవం కాదని చెప్పి మీతో తెలియచేసుకొంటున్నాను. వారు మాట్లాడినప్పుడు కొంతమంది కాంట్రాక్టర్లు సరిగా కాంట్రాక్టు లేబరుకు పే చేయరని అంటున్నారు. మీ దగ్గర ఎవిడెన్సు ఉంటే మీరు పాస్ ఆన్ చేయండి, తప్పకుండా వారిపైన యాక్షన్ తీసుకొంటాము. బాల్‌రెడ్డిగారు మాట్లాడుతూ "మీరు ప్రైవేటైజేషన్ చేయ బోతున్నారు కాబట్టి ఇవాళ రిక్రూట్". చేయలేదని మాట్లాడారు. దానికి దీనికి సంబంధం లేదు. మీ ప్రభుత్వాలు మహారాష్ట్ర, గుజరాత్, ఢిల్లీలలో ఏమి చేస్తున్నారు అనేది అందరికి తెలిసిన విషయమే, ప్రైవేటైజేషన్ గురించి నిర్దిష్టంగా చెప్పాము. ఉండే ఎగ్జిస్టింగు చూసినట్లయితే ఎక్కడ చేయలేదు. అదే మాదిరిగా దీనికి ఎలోకేషన్ పెట్టాము. అంతే కాకుండా పేరలల్‌గా రెండూ డెవలప్ చేయాలని మా ఉద్దేశం. మనకు 25 వేల మెగావాట్ల పవర్ కావాలి. 5 వేలు, 6 వేల మెగావాట్లు ఉత్పత్తి చేస్తున్నాము. గ్యాప్ ఫిలప్ చేయాలంటే ఎ.పి.ఎస్.ఇ.బి. కృషిచేయాలి. ప్రయివేటైజేషన్ చేస్తే తప్ప రాష్ట్రం బాగు పడదు. జనరేషన్, డిస్ట్రిబ్యూషన్ అవి అన్నీ కూడా వాళ్ళపైన పెట్టి యుటిలిటీ కమిటీ పెట్టి అల్టిమేటుగా ప్రయిస్ మేము డిసైడ్ చేయబోతున్నాము.

Sri P. Nageshwara Rao:- Policy can be discussed at a later stage. We are very much particular about this.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అంజనేయులుగారు మాట్లాడుతూ ఇవాళ అందరు ఉండగా బయటవాళ్ళను ఎంప్లాయిమెంటుద్వారా రిక్రూట్ చేస్తున్నారని చెప్పడం జరిగింది. రెండు సంవత్సరాలనుంచి ఎలాంటి కేటగిరి వాళ్ళను కూడా రిక్రూట్ చేయలేదు. తెలుగుదేశం ప్రభుత్వం కార్మిక వ్యతిరేకం కాదు. కార్మికుల సహకారాన్ని కోరుకుంటున్నాము. ఎక్కడెక్కడ సమస్యల పరిష్కారం చేస్తున్నాము. అంతేకాకుండా మనకు ఉండే ఆర్థిక ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని అందరం కలసి కృషిచేద్దాము. ఈ రాష్ట్రాన్ని ఇంకా ముందుకు తీసుకు పోవడానికి అందరం కలసి కృషిచేద్దాము. మాకు పట్టింపులు లేవు, అవసరం అయితే సంబంధించినవారిని పిలిపించి మాట్లాడుదాము. ఈ సమస్య ఏ విధంగా పరిష్కారం చేయాలనే భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని మనం డెసిషన్ తీసుకొందామని మీకు తెలియచేస్తున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, ఆర్థిక మంత్రిగారి వాక్‌చాతుర్యంలో కొన్ని ప్రత్యేకతలు ఉన్నాయి. దానిని దృష్టిలో పెట్టుకొని తీవ్రతను ప్రక్కకు తప్పించి వాస్తవాల పేరుతో దీనిని ప్రక్కదారి పట్టించడానికి ప్రయత్నంచేశారు అని చెప్పడానికి నేను బాధపడు తున్నాను. మా మిత్రులు నాగేశ్వరరావుగారు చెప్పారు. నిర్మాణాత్మకమైన పనులలో తమను

బలపరుస్తామని, మీరు ప్రక్కకు తప్పుకొంటే గోతిలో పడతారని చెప్పడం కూడా మా బాధ్యత. ఏ పరిస్థితులలోను మేము తప్పుకోము. ప్రైవేటు యాజమాన్యంతో కార్మికుల హక్కులను ముడిపెట్టుటకు చూస్తున్నారని మా భయాందోళనను వ్యక్తం చేసినట్లుగానే దానికనుగుణంగా ప్రభుత్వం తరఫునుంచి సమాధానం వచ్చింది. కార్మికులు కాని రైతులు కాని వారి సంక్షేమాన్ని చూచే బాధ్యత ప్రభుత్వం వహించాలనిగాని ప్రైవేటు యజమాని బాధ్యత వహించడానికి వీలులేదు. కమీషన్ వేశామన్నారు. కాంట్రాక్టు లేబర్ రెగ్యులేషన్ ఎబాలిషన్ యాక్టుని 1970లో ఇస్యూచేశారు. 10 సంవత్సరాల నుంచి వి.టి.పి.ఎస్.లో పని చేస్తున్న కార్మికులున్నారు. వి.టి.పి.ఎస్.లో నిపుణులైనటువంటి ఉద్యోగులపర్యవేక్షణలో వాళ్ళు వరుసగా 10 సంవత్సరాలు పనిచేసి ఎక్స్‌పీరియన్స్ సంపాదించి నేషనల్ అవార్డులు అందిస్తున్న మాట వాస్తవంకాదా అని నేను అడుగుతున్నాను. ఇటువంటి అనుభవం ఉన్న వీళ్ళ బాగోగులకై కార్మికులకు సంబంధించినంతవరకు నియమించబడిన కమిటీ ఏ రకమైన పరిష్కారం కనుగొనడానికి ప్రయత్నం చేసిందని నేను అడుగుతున్నాను. కార్మికుడు న్యాయమైన హక్కుకోరితే ఏ రకంగా సమాధానం చెప్పాలో ఆ రకంగా చెప్పకుండా అధికారులు ఇచ్చిన లెక్కలు తీసుకొని చెప్పారు.

12.50 మ. | సోమవారం నాటి సంగతి చెపుతున్నాను. కె.టి.పి.ఎస్.లో ఏడు యూనిట్స్ ద్వారా 600 మెగావాట్లు ఉత్పత్తి అయ్యేది. 385 మెగావాట్లకు పడిపోయిన మాట నిజం కాదా? శనివారం నాడు మూతపడిన ఆరవ యూనిట్ ఇంతవరకు పనిచేస్తోందా అని నేను అడుగుతున్నాను. ఆలోచించండి. అదేవిధంగా 240 మెగావాట్లు సామర్థ్యంతో పనిచేస్తున్న 'ఎ' స్టేషన్ యూనిట్ కేవలం 120 నుంచి 180 మెగావాట్లు మాత్రమే ఉత్పత్తి చేస్తున్న మాట నిజమా, కాదా అని నేను అడుగుతున్నాను. ఇట్లా అనేక విషయాలు కన్‌వేయర్ బెల్టు దగ్గర నుంచి కోల్ సప్లయి. ఇలా అనేక ఉదాహరణలు చెప్ప గలుగుతాను. మీరు నిన్న ఉదయం ఒక నోట్ ఇచ్చారు. దానిని విత్‌డ్రా చేసుకొని రెండవ నోట్ ఇచ్చారు. మొదటి దానిలో వాస్తవాలు ఒకమేరకైనా ఉన్నాయని ఒప్పుకోవడంలో తప్పులేదు. తరువాత ఇచ్చిన నోట్ ఇంకో రకంగా ఉన్న దానిని తప్పు దోవ పట్టించడానికి చెప్పారు. అందుకని నేను మీద్వారా ఆర్థికశాఖ మంత్రిగారిని కోరుతున్నాను. వీరు 3500 మంది శాశ్వత స్వభావమైన పనిచేస్తున్నారు. గత ప్రభుత్వం, ఏ ప్రభుత్వమైన ఒక పని చేస్తే ఆ చేసినది ఓన్ చేసుకోవాలి. తప్పులు సరిదిద్దుకోవచ్చు. అది వేరే విషయం. ఆ ప్రభుత్వం కార్మికులతో సంప్రదింపులు జరిపి ఒడంబడికకు వచ్చారు. ఐదు సంవత్సరాలు నిండిన వారు ఉన్నట్లయితే వారిని పర్మనెంట్ చేస్తామనే ఒడంబడికకు వచ్చారు. దానిని గౌరవించవలసిన బాధ్యత మీమీద ఉందని మనవిచేస్తున్నాను. అందుకని ఆ రకమైన లెక్కలతో చెప్పకుండా ఆ లెక్కలకు పోకుండా ఈవేళ కాంట్రాక్టు లేబర్, 10 సంవత్సరాల నుంచి చూస్తున్నాము అంటే దానిలో అదనపు భారం ఏమిటి? వారికి ఇవ్వవలసిన అవసరం ఉందా, లేదా? నేను వేరే దానికి పోవడం లేదు. అందుకని దయచేసి ఆర్థికశాఖ మంత్రిగారు సరయిన పద్ధతిలో స్పందించాలి. 3500 కార్మికులు ఇప్పటికి లేక అనుభవం లేని పరిస్థితిలో యంత్రాలకు నష్టం జరుగుతూ ఉంది. నిపుణుల ఆధ్వర్యములో పని చేస్తున్నటువంటి కార్మికులను మీరు నియమించిన బోర్డు ఒక తీర్మానం చేసి ఇన్ని

సంవత్సరాలు నుంచి ఉన్నవారిని పర్మనెంట్ చేయాలని చెప్పిన నిర్ణయం వాస్తవం. అది సత్యం. అదే విధంగా సమావేశములు, సంప్రదింపులు జరిగాయి. ఈ రకంగా మీరు చేసి ఇప్పటికే మన రాష్ట్రములో విద్యుత్ సంక్షోభములో ఉంది. అందుకని దయచేసి కార్మికులను, కార్మిక నాయకులను పిలవండి. వారితో కూర్చోండి. దయచేసి సంప్రదింపులు జరపండి. న్యాయంగా పరిష్కారం చేయండని మీద్వారా మనవిచేస్తున్నాను. మంత్రిగారు పాజిటివ్‌గా స్పందించాలి. పదే పదే అడుగుతున్నాము. పాజిటివ్‌గా స్పందించి న్యాయం కార్మికులకు చేయాలని చెప్పి నేను తమద్వారా కోరుతున్నాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, చంద్రబాబునాయుడుగారు చాలా విషయాలు చెపుతూ ఈ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక ప్రభుత్వం కాదనే దానిమీద నొక్కి మరీ మరీ చెప్పారు. దానిని ప్రూవ్ చేసుకోడానికి ప్రయత్నం చేస్తే నేను చాలా సంతోషిస్తాను. ఈ 304కి వారు ఇచ్చిన స్టేట్‌మెంట్ ఉంది. వారు ఇచ్చి అవసరం వచ్చినప్పుడు వెనక్కి తీసుకున్నట్లుగా ఇది కూడా వెనక్కి తీసుకుంటే నేను సంతోషపడతాను. సమాధానం చూడండి. It is always the practice and also essential and economical to get certain types of work done on contract basis. మీ ఫిలాసఫీ అది. You are accepting the philosophy. It is always the practice and it is always essential. You have also gone on record. అంటే కార్మికవర్గం యొక్క, వారియొక్క శ్రమను దోచుకుంటే లాభాలు వస్తాయి. ప్రైవేటువారు బాగా దోచుకుంటారు. దానిని మీరు సపోర్టు చేస్తామనే అభిప్రాయం కేరీఆన్ అవుతోంది. బయటకు రాంగ్ సిగ్నల్స్ విల్ గో. మీరు అంటున్నారు కార్మికులకు అనుకూలంగా ఉండాలని. అనుకూలమని ఇక్కడి నుంచి దెబ్బలాడారు. అక్కడికి పోయిన తరువాత మారిపోతే కొద్దిగ కష్టం అవుతుంది. No doubt, you have got certain responsibilities. But, even in the given situation how to solve this? ఏదో అబ్‌సార్బ్ చేయమని ఉంది. అబ్‌సార్బ్ చేయమని హైకోర్టు ఆర్డర్స్ ఉన్నాయి. హైకోర్టు ఆర్డర్స్‌ని ఇంప్లిమెంట్ చేయడానికి ప్రయత్నం చేస్తారా, సమ్మెలోకి పోతే వర్క్ ఏమి సఫర్ కాలేదా? 1000 మెగావాట్లు ప్రొడ్యూస్ అయింది అనుకోండి. Are you going to get satisfied when the strike is going on? ఎఫెక్ట్ అయిందా లేదా అనేది కాదు. మీరు ఏమి ఆన్సర్ ఇస్తారు? Further improvement in working conditions can be considered only after they call off their strike. అంటే కాలాఫ్ చేయకపోతే మాట్లాడరా? Do not you want to discuss with the workers ఇది కార్మికవర్గ వ్యతిరేకం కాదా? మీరు ఇక్కడ ఉన్నప్పుడు అది మాట్లాడారా? ఇంకోటి చూడండి. And their employers will be persuaded to improve the conditions అంటే కాళ్ళు పట్టుకుంటారా? బ్రతిమలాడుతామా మనము. గవర్నమెంటుకి మీరు పరిపాలన చేయ డానికి వచ్చారు. You can make to persuade them. You can direct them.

ఏదో మీ ఆలోచనా విధానంలోనే, మీరు ఏదయితే చెపుతున్నారో మేము కార్మిక వర్గానికి అనుకూలమని – నాకు చాలా సంతోషం, మీరు అట్లా ఉండాలి. మీరు అట్లా లేరు మీ స్టేట్‌మెంట్ ద్వారా, ప్రిన్సిపల్ ఆఫ్ నేచురల్ జస్టిస్‌లో వర్క్ చేస్తే ఆ వర్క్‌కి తగినటువంటి ప్రతిఫలం ఇవ్వాలి. ఆ కార్మికులను, ఆ వర్కర్స్‌ని అబ్‌సార్బ్ చేయడానికి అవకాశాలు ఉన్న చోట అబ్‌సార్బ్ చేయకుండా లో పెయిడ్ వర్కర్స్‌ని ఇబ్బందులు పెట్టిన తరువాత వారు ఏదో స్ట్రయిక్‌కి వెళ్ళారు. కడుపు మండిన వాడికి కాస్త ఏదో పరిష్కారం చేద్దామనే వైపు ప్రయాణం చేయండి. You again call them. త్రైపాక్షిక చర్చలు పెట్టండి. How to implement the orders of the High Court? ఏ.పి.ఎస్.ఇ.బి.అనేది మీకు ఒకటి ఉంది. అది ఏదో రెడ్ సిగ్నల్‌లోకి పోవడానికి మీకు ఇష్టం లేదు. Fortunately A.P.S.E.B. దేశములో ఉన్న వాటిలో మనది ఏదో కాస్త బాగా నడుస్తోందన్న తృప్తితో ఉన్నాము. ఇంకా మరింత బాగా నడవాలనే ఆలోచనతో ఉన్నాము. కాని ఎ.పి.ఎస్.ఇ.బి.లో అంత బాగా జరుగుతోంది అనుకోకండి. పాల్వంచలో రు. 40 లక్షలు అన్‌ఎకౌంటెడ్‌గా పోయింది. There is also a question. You have to answer it. అందుకని పోయేది వెనకనుంచి ఏనుగు కన్నాల నుంచి పోయేది పోతోంది అది కనిపించడం లేదు. ఎదురు నుంచి దోమల పోయే కన్నాల నుంచి పోయే దానిని ఎట్లా చూడ్చాలి అని ఆలోచిస్తున్నారు. ఈ కార్మిక వర్గం గురించి ఆలోచన, 20 వేల మంది, 10వేల మంది అని కాదు. ఇప్పుడు స్ట్రయిక్ చేసేటువంటి 3300 మంది గురించి ఆలోచించండి. What best can we do about it? Through you, I am appealing to Sri Chandrababu Naidu garu. మీరు కార్మిక వర్గానికి అను కూలంగా ఉండాలని మా కోర్కె. ఫిలాసఫీ గురించి ప్రైవేటైజేషన్ గురించి మాట్లాడాలంటే చాలా విషయాలు ఉన్నాయి. ఎందుకంటే మీరు జనరేషన్ గురించి చేయండి. మన డిస్ట్రిబ్యూషన్ ఉపయోగించి మన ట్రాన్స్‌మిషన్ లైన్స్ ఉపయోగించి ప్రైవేటు వారికి మీరు ధారాదత్తం చేయడానికి అంగీకరించము మేము చర్చ వచ్చినప్పుడు మాట్లాడదాము. What best can we do about it? To what extent? In what capacity? ఇప్పుడు ఆ సమస్య లేదు కాబట్టి కార్మికుల సమస్య పరిష్కారం చేయడం కోసం ఎ.పి.ఎస్.ఇ.బి. వారి క్రింద పనిచేసే వారికి ఆబ్లిగేషన్ ఉంది. It is a moral obligation. Definitely, they will accept to implement the working conditions of the workers. అందుకని కార్మికులకు అనుకూలమని చెప్పిన మాటనుబట్టి ఇంతసేపు చెప్పవలసి వచ్చింది. మేము మిత్రపక్షముగా ఉన్నాము. మిత్రపక్షముగా సలహా ఇస్తాము. కార్మికవర్గ పక్షం వహించి ఈ సమస్యను పరిష్కారం చేయండి. ప్రొడక్షన్ లాస్ జరగలేదు అంటూ లా అండ్ ఆర్డర్ ప్రాబ్లమ్ క్రియేట్ అయితేనే ఆలోచిస్తాము అంటారా మీరు. రేపు ప్రొడక్షన్ అంతా పడిపోయాక ఆలోచిస్తారా? I do not like the tenor of the statement. The philosophy behind this is very dangerous. I hope my friend, Chandrababu Naidu will understand the problem and try to solve it. తరువాత మా ఏక్షన్ చెపుతాము.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- చంద్రబాబునాయుడుగారు అక్కడికి వెళ్ళి మంత్రి అయినప్పటి నుంచి అన్ని సమస్యలు మమ్మల్నే అడుగుతున్నారు. మీరు సలహా ఇవ్వండి. మీరు చెప్పినట్లు చేస్తామని అంటున్నారు. కాంట్రాక్టు లేబర్‌ని పెర్మనెంట్ చేయమని అంటున్నాము. మీరు ఎందుకు చేయడం లేదు. కార్మికులకు వ్యతిరేకం కాదని అంటున్నారు. మరి కార్మికులకు ఏమి చేస్తున్నారు. ఎలక్ట్రిసిటీ బోర్డువల్ల ఎనిమిది తొమ్మిది వేల కోట్లు నష్టం వస్తోందంటున్నారు. ఎలక్ట్రిసిటీ బోర్డు కాని, ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. కాని ఈ సంస్థలపైన ప్రభుత్వం సోషల్ ఆబ్లిగేషన్ పెట్టింది. మా ప్రభుత్వం ఉన్నా, మీ ప్రభుత్వం ఉన్నా వారిపైన పెట్టడం జరిగింది.

1.00 మ. అధ్యక్షా, ఒక హెచ్.పి. మోటార్ వున్న రైతులకు కన్సెషన్ ఇచ్చి 50 రూపాయలు ఛార్జి చేస్తామన్నారు. అలాంటప్పుడు ఆ నష్టాన్నంతా ఎవరు భరిస్తారు? ఎలక్ట్రిసిటీ బోర్డుకు వెయ్యి కోట్లు నష్టమైతే ప్రభుత్వం ఏమైనా సబ్సిడీ ఇస్తుందా తెలియజేయండి. అక్కడ పనిచేసే కార్మికులను కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని మనవిచేస్తున్నాను. వారిని పర్మనెంట్ చేయడానికి వారి నేచర్ ఆఫ్ వర్క్ పర్మనెంటా కాదా అనేది మీరు ఆలోచించాలి. ఎందుకంటే ఒకరోజు పని ఉంది, ఒకరోజు లేకపోతే అది వేరే విషయం కాని అలాకాకుండా రెగ్యులర్‌గా పని వున్నప్పుడు, పర్మనెంట్ నేచర్ ఆఫ్ వర్క్ ఉన్నప్పుడు వారిని పర్మనెంట్ చేయవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. మేము కార్మికులకు వ్యతిరేకం కాము అని మీరు అంటారు. సమ్మెను విత్‌డ్రా చేయించేందుకు కార్మికులతో చర్చలు జరుపుతామంటారు. కాని మరోవైపు వారిపై పోలీసులతో లాఠీ ఛార్జి చేయిస్తున్నారు. అరెస్టులు చేయిస్తున్నారు. మీ అధికారులు ఇచ్చిన జవాబు మాత్రం చదివి వినిపిస్తే ఎట్లా చెప్పండి? సమస్యను ప్రక్కకు పెట్టి, ఏదో సమాధానం చదివి మేము కార్మికులకు వ్యతిరేకం కాదు అని మాటలు చెప్పినంత మాత్రాన వారంతా సంతోషపడతారని మీరు అనుకొంటున్నారేమో కాని అట్లా జరగలేదని మనవిచేస్తున్నాను. 3,500 మంది కాంట్రాక్టు లేబర్స్ అక్కడ పని చేస్తున్నారని మీరు చెపుతున్నారు. అలాగే హైదరాబాదులోను, రాష్ట్రంలో వేరువేరు ప్రాంతాలలో మరో 8770 మంది కార్మికులు పని చేస్తున్నారని చెపుతున్నారు. అందువల్ల ఎంతమంది కాంట్రాక్టు లేబర్స్‌ను పర్మనెంట్ చేస్తారో మీరు చెప్పండి. లేకపోతే మీరు కార్మికుల వ్యతిరేక విధానాన్ని అవలంభిస్తున్నవారు అవుతారని మనవిచేస్తున్నాను. మీరేదో తియ్యని మాటలు మాట్లాడడం, మిమ్మల్ని మిత్రపక్షాలవారు ప్రశ్నిస్తే వారిని భయపెట్టే విధంగా మాట్లాడడం మంచిది కాదు. వారు ఆ విధంగా అడగడంలో తప్పులేదు.

శ్రీ పి. నాగేశ్వరరావు:- సర్, మేము ఎవరికీ భయపడడం లేదు. గతంలో భయపడలేదు. ఇప్పుడూ భయపడడం లేదు. భవిష్యత్తులో కూడా భయపడబోము...

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి.-అధ్యక్షా, వారి వారి అండర్‌స్టాండింగ్. నేను ఏమీ చెప్పలేను..

శ్రీ పి. నాగేశ్వరరావు:- మీతో అండర్‌స్టాండింగ్ కూడా కొంతకాలం అనుభవించాం. లెట్ మి గో ఆన్ రికార్డ్... వేరి గురించి కూడా మాకు తెలుసు. మాకు వేరితో కూడా

అనుభవం ఉంది. ఇందిరాగాంధీగారి హయాములో 1969 నుంచి 1971 వరకు ప్రివీ పర్సులు రద్దు చేసినా, బ్యాంకులను నేషనలైజ్ చేసినా ఆ సమయంతో వారితో వుండా బాధలు అనుభవించాం. మేము శంకర్‌దయాళ్ శర్మగారిని కూడా బలపరిచాం, అందులో, రహస్యం ఏమీ లేదండి.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- అధ్యక్షా, నేను తమకు గుర్తుచేస్తున్నాను. ఇప్పటికే మాకు కమ్యూనిస్టు పార్టీ అంతే. అపారమైన అనుభవం ఉంది. కమ్యూనిస్టు పార్టీలు, కాంగ్రెస్ పార్టీ కలిసి పనిచేసిన రోజులలో దేశంలో విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయి. బ్యాంకుల జాతీయకరణే కాదు. భూముల పంపిణీనే కాదు. రాజ భరణాల రద్దే కాదు. ఇలా ఎన్నో మార్పులు తెచ్చాం. ఆ రోజుల్ని మళ్లీ చూడాలని మేము కోరుతున్నాం. దయచేసి ఆ రోజులు రావడానికి మీరు ప్రయత్నం చేయండి. మాతో సహకరించండి.

శ్రీ పి. నాగేశ్వరరావు:- కోదండరెడ్డిగారూ, మీ కార్మిక సఫలీకృతం కావాలంటే చాలా మార్పులు రావాలి. ఐ.ఎం.ఎఫ్.కు వరల్డ్ బ్యాంక్‌కు లొంగిపోయి న్యూ ఎకనమిక్ పాలసీస్ అని వారూ మునిగిపోయి, అందరినీ ముంచి, దేశాన్ని ముంచే పరిస్థితి కాకుండా ఉంటే దేశ పరిస్థితుల దృష్ట్యా, దేశం అవసరాల దృష్ట్యా, దేశ ఐక్యత దృష్ట్యా అవసరమైన సందర్భాలలో సహకరిస్తాం, ఎందుకంటే We are patriots and we are discharging our duties. అది కాస్త ఆలోచన చేయమని చెపుతున్నాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, చైనా, రష్యా వంటి దేశాల్లో కూడా మార్పు వచ్చింది. నాగేశ్వరరావుగారు ఇట్లా మాట్లాడితే ఎట్లా? ఇక నేను మనవిచేసేది ఏమిటంటే కాంట్రాక్ట్ లేబర్ సమస్య తీవ్రమైన సమస్యగా ఉంది. 3,500 మందే కాక మరో 8770 మంది ఉన్నారు. అంటే మొత్తం సుమారు 13 వేల మంది కాంట్రాక్ట్ లేబర్స్ ఎలక్ట్రిసిటీ బోర్డులో పనిచేస్తున్నారు. వారంతా ఈ రోజు సమ్మె చేస్తుంటే సమ్మె ఎఫెక్ట్ ఏమీలేదని అనుకోకండి. వారు తలచుకొంటే రాష్ట్రాన్ని ఒక్క రోజులో చీకటి చేయగలుగుతారని మనవి చేస్తున్నాను. రాష్ట్రాన్ని ఏ విధంగా వెలుగుతో నింపాలో, చీకటి చేయాలో కార్మికులకు బాగా తెలుసునని మనవిచేస్తున్నాను. అందువల్ల నేను సూటిగా అడుగుతున్నాను. మీరు ఎంత మంది కాంట్రాక్ట్ లేబర్స్‌ను ఈ రోజు పర్మనెంటు చేస్తారో చెప్పండి. అందరినీ ఒకేసారి పర్మనెంట్ చేయమనడం లేదు. ఫేజ్‌డ్ మేనర్‌లో ఎట్లా చేస్తారో చెప్పండి. హైకోర్టు జడ్జిమెంట్ ఉంది. సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ఉంది. అది వేరే సంగతి. కాని మీరు కార్మికులకు వ్యతిరేకం కామని చెపుతున్నారు కనక వారిని పర్మనెంట్ చేయండి. వారు కాంట్రాక్టర్ల దగ్గర పనిచేస్తున్నా ఎలక్ట్రిసిటీ బోర్డు యాజమాన్యం క్రిందే పని చేస్తున్నారు. మధ్యలో కాంట్రాక్టర్లు వున్నా వారు కమిషన్ ఏజెంట్లే, కార్మికులంతా ఎలక్ట్రిసిటీ బోర్డు కాంపౌండ్‌లో పనిచేస్తున్నారు. వారికి ఏమైనా ఇబ్బంది కలిగితే యాజమాన్యందే బాధ్యత తప్ప చట్టప్రకారం కాంట్రాక్టర్లు బాధ్యులు కారు. కాబట్టి ఈ కార్మికులను పర్మనెంట్ చేస్తామని ఇమీడియట్‌గా మీరు ఎనౌన్స్ చేయండి. ఎంతమంది కార్మికులను మీరు పర్మనెంట్ చేస్తారో చెపితే మీరు కార్మికులకు సంక్షేమం చేస్తున్నట్లు

అవుతుంది తప్ప వారిని పర్మనెంట్ చేయకపోతే మీరు కార్మికులకు వ్యతిరేకమన్నది రుజువు అవుతుంది. వారిని పర్మనెంట్ చేయకుండా వారి హక్కుల్ని కాలరాయాలన్న ఉద్దేశంతో వారి సర్వీస్‌ను బ్రేక్‌చేయడం మంచి పద్ధతి కాదని కూడా తెలియజేస్తున్నాను.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:- అధ్యక్షా, ఈ సమస్య చాలా జటిలమైందన్న విషయాన్ని ఉభయ పక్షాలం, మొత్తం సభ అంతా అంగీకరించక తప్పదు. ఇది ఈ రోజే అమాంతంగా సృష్టించబడిన సమస్య కాదు. యాజమాన్యం తన బాధ్యతను నిర్వహించక పోవడంవల్ల ఈ కార్మికుల సంఖ్య వందల నుంచి వేలకు పెరిగిపోయింది. విద్యుచ్ఛక్తి రంగంలో కాంట్రాక్టు కార్మికులు మూడున్నర వేల నుంచి నాలుగు వేల వరకు అయ్యారంటే దానికి అనేక పరిణామాలు కారణమయ్యాయని మన చర్చల ద్వారా స్పష్టంగా కనపడుతోంది. అందువల్ల ఎవరు కార్మికులకు వ్యతిరేకులు, ఎవరు అనుకూలురు అన్న చర్చల్లోకి పోకుండా నా వినయపూర్వకమైన మనవి ఏమిటంటే విద్యుచ్ఛక్తి బోర్డు తరఫున మాట్లాడడం లేక మరొక సిద్ధాంతం కొరకు మాట్లాడడం అన్నది కానే కాదు. ఈనాడు మూడున్నర వేల మంది కార్మికులు కాంట్రాక్టు కార్మికులుగా పిలువబడుతూ విధి నిర్వహణలో మాత్రం నిరంతరం ఉద్యోగుల మాదిరిగానే పనిచేయడం జరుగుతోంది. కాంట్రాక్టు లేబర్‌గా పిలువబడుతున్నా వారు ఉద్యోగుల స్థాయిలో పనిచేస్తూ రోజుకు 30 రూపాయలు నికృష్ట వేతనంతో బ్రతకవలసిన స్థితికి దిగజార్చబడ్డారన్న విషయాన్ని మీరు అంగీకరించాలి.

1.10 మ. మేము అంగీకరిస్తున్నాము. మన సిద్ధాంతంకాదు. కానీ ఈ రోజు వారిని ఉద్ధరించే మార్గం ఏమిటి? పర్మనెంట్ చెయ్యడం, వారి జీవితాలు సరిగ్గా ఉంచడం, అదే పనికి, అదే కాలానికి ఇతర కార్మికులు వేతనాలకు, వీరి వేతనాలకు తేడా లేకుండా చూసే బాధ్యత ప్రభుత్వానిది. ప్రభుత్వ నైతిక బాధ్యత. ప్రభుత్వ రాజకీయ బాధ్యత. దీని మీద కేటాయించాలి. అంతే కానీ డబ్బులు లేవు, నిబంధనలు ఉన్నాయి, ఇబ్బందులున్నాయి, మనం తీసుకున్నది కాదు అని కాదు. అధికారంలో ఉన్నప్పుడు విద్యుక్త ధర్మం. కార్మికులను పర్మనెంట్ ఎంతమందిని చెయ్యాలి. ఎంతమందిని అబ్జార్బ్ చెయ్యాలి? ఎంతమందిని రెగ్యులేట్ చెయ్యాలి? ఇరవై రూపాయలా, వంద రూపాయలా ఎట్లా రెగ్యులర్ చెయ్యాలి? అనే దానికి చట్టాలున్నాయి. కోర్టు నిర్ణయాలున్నాయి. కార్మిక విధానాలున్నాయి. అవసరాలున్నాయి. ఇక్కడికిక్కడే సమాధానం ద్వారా తేల్చి పారేయరాదు. గౌరవ సమర్థవంతమైన మంత్రిగారు తేల్చివేయరాదు. తప్పకుండా సమ్మె చేస్తున్న వారిని పిలిచి సభ తరఫున అప్పీల్ చేసి, 'మీ సమస్యను సాకల్యంగా పరిశీలించ డానికి సిద్ధంగా ఉన్నాము, చట్టాలున్నాయి. ఉపసంహరించుకోండి" అని చెప్పి వారి నాయకులను పిలిచి, ట్రైపార్టీ చర్చలు జరిపి, ఏ భాగాన్ని ఎట్లా పరిష్కారం చెయ్యాలో చూసి పరిష్కరించండి. ఒక విషయం చెప్పాలి. మంత్రిగారు, గౌరవ ప్రతిపక్ష నాయకులు కూడా రాజకీయాల క్రింద కొంత ధోరణిలో చెప్పడం జరిగింది. తెలుగుదేశం పార్టీకి కమ్యూనిస్ట్‌లము కనీసం మా పార్టీ మిత్రపక్షంగా ఉండి ఎన్నికలలో ఎవరి పలుకుబడి వారు ఉపయోగించి ఈ దేశం యొక్క, రాష్ట్రం యొక్క సంక్షేమ కార్యక్రమాలను అమలు

జరిపి, ప్రజాస్వామ్యాన్ని కాపాడే దృష్టితోనే ఐక్యం అయినాముకానీ కార్మిక విధానాలు, రైతుల విధానాలు, భూసంస్కరణలు, తదితర సంక్షేమ కార్యక్రమాల క్రింద విధానపరంగా ఐక్యతకు రాలేము. ఆ ఐక్యతకు రావాలి. ఆ రకంగా ఐక్యత పొందుతాము అని కోరుతున్నాను. రాజకీయ మిత్రపక్షంగానే కానీ సిద్ధాంతపరమైన ప్రాతిపదిక మీద ఐక్యత అని నేను మాత్రం భావించడం లేదు. ఇది వాస్తవం కూడా. అట్లా అనుకుంటే పొరపాటు చేసిన వారం అవుతాము. కార్యక్రమ ప్రాతిపదిక మీద ఐక్యం కావాలి. అది ఈ సమస్యతోనే ప్రారంభం అయింది. స్పందించండి. న్యాయంగా పరిష్కారం చెయ్యండి. కార్మికుల మనసులు దోచుకుని, వారి సమస్యలు పరిష్కరించినట్లయితే మీకూ, మాకూ దూరం తగ్గి స్నేహం పెరుగుతుంది. వాస్తవ స్నేహం పెరగాలని కోరుతూ మరొకసారి ఈ సమస్యను సానుకూలంగా పరిష్కారం చెయ్యాలని కోరుతున్నాను.

శ్రీ కె. బాపిరాజు:- అధ్యక్షా, ఒక క్లారిఫికేషన్ అడగనివ్వండి. తరువాత మంత్రిగారిని చెప్పనివ్వండి. ఈ సమ్మె విషయంలో వాళ్ళు విత్‌డ్రా చేసుకునే దాకా మాట్లాడకపోవడం చాలా బాధాకరం. Always a dialogue will make you closer. ఒకసారి దయచేసి వాళ్ళతో మాట్లాడేందుకు ముందుకు రావాలి. ఇమ్మీడియెట్‌గా రిక్రూట్ చెయ్యాలంటే ఏ ప్రభుత్వానికైనా కష్టమే. అంచలంచెలుగా చేస్తే బాగుంటుంది. ఏజ్ బార్ అవుతున్నారు. ఏజ్ ఎగ్జెంప్షన్ ప్రొవైడ్ చేసి వీలయినంత వరకూ కొత్తవారిని కాకుండా అందులో ఉన్నవారినే అబ్జార్బ్ చేసుకునే సిస్టమ్ పెడితే బాగుంటుంది. మంత్రిగారి రియాక్షన్ ఎట్లా ఉంటుందో?

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, ఏ ప్రభుత్వం వచ్చినప్పటికీ కూడా ప్రజాసేవే తమ కర్తవ్యంగా భావించాలి. నష్టాలతో, లాభాలతో సంబంధం పెట్టుకోకుండా మానవతా దృక్పథంతో ఆలోచించడం చాలా సమంజసం. ముఖ్యంగా ఈ కార్మికులు కోరేది రెండు. హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది. అవసరం అయినప్పుడు పెట్టుకోవాలని మనకీ, లేబర్‌కీ కూడా తెలుసు. 20, 30 సంవత్సరాల నుంచీ సంస్థలో పని చేస్తున్నారు. కార్మికులు ముందు ఆశపడతారు. రు. 10 కి కూలీకి వచ్చి, రు. 1000 జీతం దొరికితే ఉద్యోగం కావాలని ఆశపడడం తప్పా? లేబర్ యాక్టు ప్రకారం 240 రోజులు చేస్తే పర్మనెంట్ చెయ్యాలని ఉంది. మనం పెట్టిన చట్టాలను మనమే ఎంత వరకూ గౌరవిస్తున్నాము? కమిటీ వేశారు. కమిటీ నివేదికలో చెప్పింది. కాంట్రాక్టు లేబర్ పద్ధతి రద్దు చెయ్యాలని డిమాండ్ చేస్తున్నాము. రద్దు చేసుకున్నామా, లేదా? రెండోది. ఎవరయితే 20, 30 సంవత్సరాల నుంచీ పనిచేస్తున్నారో వారిని రెగ్యులరైజ్ చెయ్యాలని డిమాండ్ చేస్తున్నారు. వారి డిమాండ్‌ను ఒప్పుకోవడం హైకోర్టు తీర్పుకి వ్యతిరేకంగా పోయినట్లు ఎందుకవుతుంది? ఆర్థిక శాఖామంత్రిగారన్నారు. ఈ సంస్థలోనే 3,500 మంది ఉన్నారనీ, రాష్ట్రం మొత్తంమీదా 25 వేల మంది ఈ విధంగా ఉన్నారని ఒప్పుకున్నారు. కానీ ఈ రోజున మన

రాజ్యాంగం ప్రకారం మన రాష్ట్రంలోనే వెట్టిచాకిరీని వ్యతిరేకించాము. చట్టంలేదని చట్టం తెచ్చాము. ఈ సామాన్య పేద కార్మికులను బలిపశువుల మాదిరిగా వెట్టిచాకిరీకి ఉపయోగించుకునే విధానం ఏమిటి? దీనిని ఎందుకు అర్థం చెయ్యరాదు? వెట్టిచాకిరీని రద్దు చెయ్యాలి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, చాలామంది మళ్లీ క్లారిఫికేషన్ రూపంలో తిరిగి మాట్లాడారు. చాలా విషయాలు చెప్పారు. బి. వెంకటేశ్వరరావుగారు మాట్లాడుతూ ప్రయివేట్ మేనేజిమెంట్‌లాగా వ్యవహరిస్తున్నామన్నారు. ఇది వాస్తవం కాదు. నేను వాస్తవాలు చెప్పాను. గవర్నమెంటులో ఉండి,ఎంత ఆదాయం వస్తుంది, దేనికెంత ఖర్చు చేస్తున్నాము అనే వాస్తవ పరిస్థితులను చెప్పాను. ప్రజల డబ్బుకి ట్రస్టీలుగా ఉన్నాం. మాగ్జిమం యుటిలైజేషన్ ఎట్లా చేస్తాము, ఏ విధంగా ఆలోచిస్తామనేది చెబుతూ, ఎ.పి.ఎస్.ఇ.బి. లాభనష్టాలను మీ ముందు పెట్టాను. ఎ.పి.ఎస్.ఇ.బి.ని బాగు చేస్తే మాకు క్రెడిట్ రాదు. నష్టపెడితే అందరూ నష్టపోతారు. కన్స్యూమర్ ఎంప్లాయీస్, బోర్డులను దృష్టిలో పెట్టుకుని ఫైనల్ డెసిషన్ తీసుకుంటే బాగుంటుందని ఫిగర్స్ ఇచ్చాము. కాంట్రాక్టు లేబర్‌ని తీసుకోరాదని కోర్టు చెప్పిందని అన్నారు. కొన్ని పెరినియల్ పోస్టులలో కాంట్రాక్ట్ లేబర్‌ని ఉపయోగించరాదని అన్నారు. 99 కేటగిరీస్ ఇవి ఉన్నాయి. వాటిలో ఉపయోగించరాదన్నారు. ఎ.పి.ఎస్.ఇ.బి. ఒకరిని కూడా ఈ పోస్టులలో రిక్రూట్ చెయ్యలేరు. ఇంతకుముందు నా వద్ద గల ఫిగర్స్ బి. వెంకటేశ్వరరావుగారికి చెప్పాను. కానే కాదన్నారు. 6వ యూనిట్ బ్రేక్‌డవున్ అయింది. మూడు రోజుల నుంచి ప్రొడక్షన్ లేదు. వాస్తవ పరిస్థితులు వారివద్ద ఉంటే చెప్పమనండి. కరెక్టు చేసుకుంటాను నాగేశ్వరరావుగారన్నారు. ఎకానమీగా రన్ చేస్తున్నారన్నారు. ఏ వ్యవస్థ అయినా బాగు పడాలంటే ఎకనామికల్‌గా రన్ చెయ్యాలని చెప్పాను. అట్లా రన్ చేస్తేనే తప్ప కన్స్యూమర్‌కి బెనిఫిట్ ఉండదు. ఆ యాంగిల్‌లో చెప్పాను. అట్లా చెయ్యకపోతే లేబర్‌కి కూడా లాభం ఉండదు. ఆ ఉద్దేశంతో చెప్పాను. జనరేషన్ విషయంలో హేపీగా ఉన్నారా, స్ట్రయిక్ చెయ్యడం సంతోషమా అన్నారు. నేను ఎప్పుడూ అట్లా చెప్పలేదు. స్ట్రయిక్ చెయ్యకుండా అందరూ హేపీగా ఉండాలని కోరుకునే వాడిలో నేను మొదటివాడిని. ఆ విధంగా అందరూ ఉండాలి. పాల్వంచ విషయం నాగేశ్వరరావుగారు చెబుతూ రు. 40 లక్షలు మిస్ ఎప్రాప్రియేషన్ జరిగిందన్నారు. అటువంటివి స్ట్రీంలైన్ చెయ్యాలి. ఆ ఆదాయం సేవ్ చేసి, జెన్యుయిన్ కోరికలు తీర్చాలన్నారు. దానికి మేము ముందు ఉంటాము. సజెషన్స్ ఇవ్వండి. తప్పకుండా యాక్షన్ తీసుకుంటాము. జనార్ధన్‌రెడ్డిగారు చెప్పారు. ఎ.పి.ఎస్.ఇ.బి., ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. సర్వీస్ ఆర్గనైజేషన్స్ అన్నారు. ఆ మాట కరెక్టే. మనకు ఉండేది రు.3159 కోట్లు ప్లాన్‌లో డబ్బు ఉంటుంది. రు. 6,500 కోట్లు నాన్‌ప్లాన్‌లో పెట్టేది. ఇవన్నీ దృష్టిలో పెట్టుకోవాలి. సర్వీస్ ఆర్గనైజేషన్ పర్పస్ బాగు చేసి, ప్రజలకు సేవ్ చేసే పరిస్థితులుండాలి. వాటిని సిక్ చేసి ప్రభుత్వ డబ్బు దుర్వినియోగం చెయ్యరాదు.

రు. 3159 కోట్లు వివిధ పద్ధతులలో ఖర్చు చేశాం తప్ప మిస్‌యూజ్ కాలేదు. రు.1200 కోట్లు ఇరిగేషన్‌కి పెట్టాము. ఎ.పి.ఎస్.ఇ.బి లోకానీ,ఎ.పి.ఎస్.ఆర్.టి.సి.లో కానీ లాస్ వస్తే దేని నుంచో డైవర్ట్ చెయ్యాలి తప్ప మార్గం లేదు. లేదా టాక్స్‌లు వేసి డబ్బు తెచ్చి ఖర్చుచెయ్యాలి. ప్రతిపక్ష సభ్యులు చెప్పారు. కాంట్రాక్ట్ లేబర్ గురించి చెప్పారు. నేషనల్ గవర్నమెంట్‌గా కాంగ్రెస్ పార్టీ ఉంది. వారేం చేస్తున్నారో మనం ఆలోచించాలి. మేము వ్యతిరేకం కాదు. వాస్తవ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని చేస్తాము. రాజేశ్వరరావుగారు చెప్పారు. గవర్నమెంట్ బాధ్యత అన్నారు. ఒప్పుకుంటాను. ఏ మాత్రం షిర్క్ చేయడం లేదు. మావేకాదు, అందరి బాధ్యతా కూడా, ఏ విధంగా దీనిని కరెక్ట్ చెయ్యాలి. ఎట్లా యుటిలైజ్ చెయ్యాలనేదానికి సజెషన్స్ ఇవ్వండి. ఆలోచిస్తాము. అన్ని పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని సజెషన్స్ ఇవ్వాలి. బాల్‌రెడ్డిగారు అన్నారు.

(ఇంటరప్షన్స్)

1.20 మ. నన్ను సమాధానం చెప్పనివ్వండి.

శ్రీ పి. నాగేశ్వరరావు:- సమ్మె పరిష్కారం ఎట్లా చేస్తారు?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- బాల్‌రెడ్డిగారు ఒక మాట అన్నారు. 240 రోజులు చేస్తే చట్ట ప్రకారం పర్మనెంట్ చెయ్యాలన్నారు. ఈ ఎంప్లాయిమెంట్ అంతా కూడా ఎ.పి.ఎస్.ఇ.బి. రిక్రూట్ చెయ్యలేదు. వర్క్ ఒకరికి ఎలాట్ చేశారు. వారు లేబర్ కాంట్రాక్ట్ క్రింద పెట్టుకున్నారు. అట్లా అని వారిమీద సానుభూతి లేదని కాదు. వాస్తవం ఇది. బాపిరాజుగారు మాట్లాడుతూ వాళ్లతో డిస్కస్ చేస్తారా లేదా అన్నారు. పట్టింపు లేదు. తప్పకుండా డిస్కస్ చేద్దాము. మాట్లాడుతాము. స్ట్రయిక్ విత్‌డ్రా చేసుకోకపోతే మాట్లాడరా అన్నారు. ఆ పట్టింపు కూడా లేదు. వారిని పిలిచి ఈ సమస్య ఎట్లా పరిష్కరం చెయ్యాలో ఆలోచిస్తాము. మీరంతా కోఆపరేట్ చెయ్యాలని అంటున్నాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:- ఎప్పుడు పిలుస్తారు?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- రేపే పిలుద్దాము. మాకు అభ్యంతరం లేదు. కాకపోతే సి.ఎం.గారు లేరు. కనుక ఎల్లుండి పిలుద్దాము.

శ్రీ టి. వెంకటేశ్వరరావు:- సమస్య తీవ్రంగా ఉంది.

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. బాపిరాజు:- ఏజ్ ఎగ్జంప్షన్ గురించి చెప్పలేదు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఏజ్ ఎగ్జెంప్షన్ గురించి ఇక్కడ చెప్పలేను ఇప్పుడే. అన్ని విషయాలూ మాట్లాడుదాము.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- [illegible] ...గ్మెంట్ చెయ్యబోతున్నారా, లేదా?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- [illegible]డాము.

Mr. Deputy Speaker:- Second 304 is postponed at the request of the Ministr.

All papers are deemed to have been laid on the Table of the House.

## సభా సమక్షములో ఉంచిన పత్రములు

**Andhra Pradesh Ordinance No.19/94, dt. 29.12.1994.**

A copy of the Andhra Pradesh Liquor (Issue of Permit and Licences) Rules, 1995 issued in G.O.Ms.No. 15, Rev.(Ex.II) Dept., dt. 12.1.1995, as required under provision 20(2) of the A.P. Ordinance No. 19/94, dated 29th December, 1995.

**Andhra Pradsh Ordinance No. 19/94, dt. 29.12.1994**

A copy of G.O.Ms.No. 16, Rev. (Ex. II) Dept., dated 12th January, 1995 regarding surrender of quantities of Liquor held by the individuals as on the date of commencement of the Ordinance, as required under proviso 20(2) of Andhra Pradesh Ordinance No. 19/94, dated 29th December, 1994.

## ప్రకటన :

## పబ్లిక్ అకౌంట్సు కమిటీ ఏర్పాటు గురించి.

Mr. Deputy Speaker:- I am to announce to the House that the following Members have been duly elected as Members of the Committee on Public Accounts for the year 1995-96:

1. Dr. D.L. Ravindra Reddy
2. Sri N. Raghuram
3. Sri B. Satyanarayana Murthy
4. Sri A.J.V.B.Maheswara Rao
5. Sri G. Appala Surayanarayana
6. Sri P. Kanaka Sundara Rao
7. Sri Koneru Nageswara Rao

8. Sri Mandava Venkateswara Rao
9. Sri Bode Janardhan
10. Sri B. Gopalakrishna Reddy
11. Sri Jonna Suryanarayana
12. Sri Kanna Lakshminarayana
13. Sri P. Nageswara Rao
14. Sri B. Venkateswara Rao
15. Sri Mohd. Amanullah Khan

Under rule 178(1) of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, I hereby nominate Sri Kanna Lakshminarayana to be the Chairman of the above Committee.

## ANNOUNCEMENT

Ref: Arrangement of Lunch for Hon'ble Members.

Mr. Deputy Speaker:- I am to announce to the House that Lunch has been arranged for the Hon'ble Members at 1.30 P.M. today beside Committee Hall. Hon'ble Members are requested to participate in the Lunch.

Press also is invited to the Lunch.

## ప్రభుత్వ బిల్లు

## 1995, ఆంధ్రప్రదేశ్ (వ్యవసాయోత్పత్తి మరియు జీవధన) మార్కెట్ల (సవరణ) బిల్లు:

Sri P. Ashok Gajapathi Raju (Minister for Commercial Taxes and Legislative Affairs):- Sir, with your permission and on behalf of Sri K. Srihari, Minister for Marketing and Warehousing, I beg to move:

"That the Andhra Pradesh (Agricultural Produce and Live-stock) Markets (Amendment) Bill, 1995 be taken into consideration."

Mr. Deputy Speaker:- Motion moved. Now discussion.

Sri Jakka Venkaiah:- sir, this can be taken up aftr lunch.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, this piece of Legislation is basically to replace an Ordinance. The Ordinance was promulgated by the Government because it felt that due to its poverty alleviation programme certain sections were able to generate a marketable surplus, and so they should be involved in the Market Committees. Therefore, for the first time under this piece of legislation a reservation has been made for the S.C., S.T. B.C. Women and for minorities. Out of these five sections any three must represent this Committee. Sir, then to make the Committees more viable now we have brought the number of members uniformly to 14, which was 15 to 18 before issue of Ordinance. Under the Ordinance a farmer can only become the Chairman of the Committee. For the first time we have made a reservation in favour of the small farmer. I hope the House will support those measures, Sir.

Sri Vanka Satyanarayana:- What about the amendments? I have moved amendments, which have not been circulated.

Sri P. Ashok Gajapathi Raju:- You have tabulated amendments. Let them raise whatever they want to raise..

Sri Gade Venkata Reddy:- Speaker Sir, I request you to adjourn the House for Lunch.

Sri P. Ashok Gajapathi Raju:- Let us finish this Bill Sir. It is a small Bill. I don't think any Memebr is against the principle of reservation.

Sri P. Janardhan Reddy:- We are opposing the bill.

Sri Gade Venkata Reddy:- Unscrupulously you have removed the earlier Committees.

Sri P. Ashok Gajapathi Raju:- Let us not project an image that the Members are not interested in completing the agenda. Let us do our Business. Let us not give an erraneous

impression outside that the Members are not interested in completing the agenda.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- భోజనం తరువాత చేద్దాము. గన్‌మెన్‌లు ఉన్నారు. డ్రయివర్స్ ఉన్నారు. రోజూ ఈ విధంగా అయితే కష్టమౌతుంది. లంచ్ తరువాత తీసుకుందాము. గంటో, అరగంటో బ్రేక్ వెయ్యండి.

శ్రీ పి. నాగేశ్వరరావు:- భోజనం తరువాత చేద్దాము. అడ్జర్న్ చేయండి.

Sri P. Ashok Gajapathi Raju:- Nobody is objecting to anybody eating. This Government is not against anybody having Lunch. That much we are very very clear. The question is that the Bill is a very small one. After it is passed the House can be adjourned for Lunch.

(Interruptions)

Mr. Deputy Speaker:- The House is adjourned for half an hour for Lunch-Break.

(The House was adjourned at 1.30 p.m. for Lunch-Break).

2.00 మ. (భోజన విరామం అనంతరం సభ తిరిగి గం.2.00లకు సమావేశమైనది)
(గౌరవ ఉపసభాపతి అధ్యక్ష స్థానంలో వున్నారు).

**ప్రభుత్వ బిల్లు**

**ఆంధ్రప్రదేశ్ (వ్యవసాయోత్పత్తి మరియు జీవధన) మార్కెట్ల (సవరణ) బిల్లు.**

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- గాదె వెంకటరెడ్డిగారు మొదలుపెట్టండి.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- అధ్యక్షా, ఈ అమెండ్‌మెంట్ బిల్లు ఎందుకు తీసుకు వస్తున్నారు అనేది ఆబ్జెక్ట్స్‌లోనే ఉన్నది. మెయిన్ రీజన్స్ – It was told that "It has been decided to dispense with the existing committees and to appoint person or persons incharge to manage the affairs of the Committees till such time the New Market Committees are constituted as per the amended provisions of the Act."
ఈ అవసరం ఎందుకు వచ్చిందనేది ప్రధానమైన ప్రశ్న.

Sri P. Ashok Gajapathi Raju:- Due to change of Government.

Sri Gade Venkata Reddy:- We are accepting that. But...

Sri P. Ashok Gajapathi Raju:- This has taken place due to change of Government and we are implementing our Telugu Desam Party Policies.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- ఇది మంచి సాంప్రదాయం కాదు. అసలు ఈ మార్కెట్ కమిటీకి సంబంధించినంతవరకు దీనికి ఒక చరిత్ర ఉన్నది. కాంగ్రెస్ గవర్నమెంట్‌లో మార్కెట్ కమిటీ ఉన్నది. తెలుగుదేశ ప్రభుత్వంలో కర్షక పరిషత్‌ను తీసుకువచ్చారు. ఇక్కడ పేర్లు మెన్షన్ చేయడం అనవసరం. ఈ కర్షక పరిషత్ గురించి ఆనాడు కోర్టులో లిటిగేషన్ వచ్చింది కోర్టు కూడా కర్షకపరిషత్‌కు సంబంధించినంతవరకు అప్పాయింట్‌మెంట్స్ విషయం కొట్టివేసిన సంగతి వారికి జ్ఞాపకం చేస్తున్నాను. కాబట్టి ఈ మార్కెట్ కమిటీ రైతులకు సంబంధించినది. చిన్నకారు, సన్నకారు రైతులు, లైవ్ స్టాక్‌కు సంబంధించిన వారు ఉన్నారు. రైతు సంక్షేమం కోసం పాటుపడే ప్రభుత్వం ఏ ప్రభుత్వం అయినా రాజకీయ దురుద్దేశ్యంతోటి ఇలాంటి సవరణ బిల్లును తీసుకురావడం సమంజసంగా లేదు. కర్షక పరిషత్ అయిన తరువాత ఈనాడు క్రొత్తగా ఎన్నికలు పెట్టి ప్రొడ్యూసర్స్‌ను మెంబర్‌షిప్ చేయించి, లైవ్‌స్టాక్ మెంబర్స్ స్మాల్ ఫార్మర్స్, మార్జినల్ ఫార్మర్స్, హరిజనులు, గిరిజనులు అందులో ఉన్నారు. వారికి ప్రొవైడ్ చేయాలనే అభిప్రాయంతోటి ఎలక్షన్ రూపంగా తెచ్చారు. మా ప్రభుత్వం తీసుకువచ్చింది కూడా అప్పాయింట్‌మెంట్స్ నామినేషనే. వారు కూడా ఇప్పుడు అప్పాయింట్‌మెంట్స్ నామినేషన్ అని చెబుతూ క్రొత్తగా ప్రజాస్వామ్య పద్ధతిలో ఈ కమిటీలను రీ కానిస్టిట్యూట్ చేస్తున్నాము. ఈ చట్టానికి అమెండ్‌మెంట్ తీసుకువస్తున్నాము అంటే అర్థం వున్నది కానీ పోయిన ప్రభుత్వం కమిటీలు వేసింది కాబట్టి దానిని ఏదో విధంగా తొలగించాలనే దురుద్దేశ్యంతో తీసుకువచ్చిన బిల్లు అని మనవిచేస్తున్నాను. తెలుగుదేశం ప్రభుత్వం టైమ్‌లో ఈ మార్కెట్ కమిటీ సెస్సు రు.150 కోట్లు వసూలు అయింది. కాంగ్రెస్ ప్రభుత్వకాలంలో సెస్సు క్రింద వసూలు అయిన డబ్బును లింక్ రోడ్లకు ఉపయోగించాలని, మార్కెట్ కమిటీ అభివృద్ధి చేయాలని, పల్లె ప్రాంతాలకు అన్నిటికి రోడ్లు వుండాలని, రైతులు ప్రొక్యూర్ చేసిన ధాన్యాన్ని మార్కెట్ కమిటీలలో అమ్ముకునే ఫెసిలిటీలను క్రియేట్ చేయాలనే ఉద్దేశ్యంతో ఆనాడు ఈ డబ్బును అంతా డైవర్ట్ చేయకుండా వాటికి ఉపయోగించాలనే నిర్ణయం ప్రభుత్వం చేసింది. కాని వారికి జ్ఞాపకం ఉందో, లేదో తెలియదు కానీ తెలుగుదేశ ప్రభుత్వంలో ఈ డబ్బు అంతా ట్రెజరీలలో ఉంటుంది. ఫైనాన్షియల్ క్రైసిస్ వచ్చినప్పుడు All these funds, including T.T.D. funds.. టి.టి.డి. దేవస్థానం డబ్బు కూడా వారు ప్రభుత్వ ఖజానాకు తీసుకువచ్చి వారి ఇష్టం వచ్చినట్లు ఉపయోగించుకున్న రోజులు వారు మరచి పోయినా మేము మరచిపోలేదనే విషయం జ్ఞాపకం చేస్తున్నాను. కాంగ్రెస్ ప్రభుత్వం లింక్ రోడ్స్ కావాలని, రైతులకు సౌకర్యం కలుగచేయాలని ప్రయత్నం చేసి రోడ్లు శాంక్షన్ చేసిన వాటిని ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత వెంటనే ఆపుచేయడం జరిగింది.

రు. 50 కోట్లు పెట్టి రోడ్లు వేస్తున్నారనే మాట ప్రస్తావించారు. కానీ ఇదివరలో ఉన్న రోడ్లను కమెన్స్ చేసి పంచాయత్‌రాజ్‌కు హ్యాండోవర్ చేశారు. డైరెక్ట్‌గా మార్కెట్ కమిటీలు వాళ్ల ఇంజనీరింగ్ స్టాఫ్‌ద్వారా రోడ్లు టేకప్ చేస్తున్నారు. ఏ, ఏ రోడ్లు శాంక్షన్ అయినవి, ఏవయితే ఎగ్జిక్యూషన్‌లో ఉన్నాయో, వాటికి పొలిటికల్ రేజన్స్ వేయడం మంచి సాంప్రదాయం కాదు. గవర్నమెంట్ అంటే కొన్నాళ్ళు అధికారంలో మేము ఉన్నాము. అప్పుడు అపోజిషన్‌లో వారు ఉన్నారు. ఇప్పుడు అధికారంలో వారు ఉన్నారు. అపోజిషన్‌లో మేము వున్నాము. రేపు పొద్దున 5 సంవత్సరాల తరువాతనో, లేక ముందరనో మేము అక్కడికి రావచ్చు. వారు అపోజిషన్‌లోకి రావచ్చు. అందువలన అభ్యుదయ కార్యక్రమాలు, ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చాలా ఉన్నాయి. ప్రజా స్వామ్యానికి పట్టుకొమ్మలుగా వున్న ఈ కమిటీలను అన్నిటినీ అప్రజాస్వామికంగా రద్దు చేయడం అనేది మంచి పద్ధతి కాదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రాజకీయంగా మేము కమిటీలను తీసుకున్నాం కానీ తెలుగుదేశ ప్రభుత్వం మాదిరి కాల పరిమితి ముగియక ముందే ఇంకో రూపంలో తీసుకువచ్చి దీనిని అబ్జెక్ట్స్ పేరుతో ఏమి అన్నది వారికి తెలుసా? దీనికి దానికి సంబంధం ఏమిటి? They told that the concept behind it is poverty alleviation. What is that, that they are going to do? ఈ మార్కెట్ కమిటీ సవరణ బిల్లు తీసుకువచ్చి ఏ ప్రోవర్టీ ఎలిగేషన్ ప్రోగ్రామ్స్ వారు అమలుపరుస్తున్నారనేది దీనిలో చెప్పకుండా కాన్స్టిట్యూషన్ ఆఫ్ ద కమిటీ అని 14 మంది మెంబర్స్‌ను వేస్తాము. స్మాల్ ఫార్మర్స్‌ను తీసుకువస్తాము అని చెప్పి Why should they approach like this? It is nothing but just misleading the House, misleading the public, misleading the ryots. That is what they mean by poverty alleviation. ఒకసారి చదవండి. హౌస్‌ను మిస్‌లీడ్ చేస్తున్నారు. స్మాల్ ఫార్మర్స్‌ను ఇతరులను తీసుకుంటామని
2.10 మ. చెప్పాను. It is just misleading the House. The facilities like roads and electronic weighing systems etc., were there. I don't think this is a Poverty Alleviation Programme. దాని పేరుపెట్టి, యీరోజు మీరు మార్కెట్ కమిటీలను రద్దుచేసి కొత్తగా మీకు యిష్టం వచ్చినట్లు తీసుకోవడం మంచిది కాదు. లాండు ఎస్సైన్‌మెంటు అన్నారు. What is the link with land assignment here? Land Assignment Committees were there. బంజరు భూములు ఉన్నాయి. సీలింగు పొలాలు ఉన్నాయి; వీటిని డిస్ట్రిబ్యూట్ చేయడానికి, డెవలప్‌మెంటు చేయడానికి కమిటీలు ఉన్నాయి. ఎస్.సి. కమిటీలు, కార్పొరేషన్స్ ఉన్నాయి.

Sri P. Ashok Gajapathi Raju:- Speaker Sir, I am sorry to interrupt. The Poverty Alleviation Programmes and Land Assignments etc., are made for small and marginal farmers. And certain other communities were being benefitted to generate

certain marketing surplus. This is not directly involved. This is indirectly involved. I am just bringing it for the information of the Member. You should read the objects and reasons and tell.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- పావర్టీ ఎలిగేషన్ అంటున్నారు. మా కమిటీలను రీకానిస్టిట్యూట్ చేస్తున్నారు. దానికి సంబంధించినంతవరకు నేను మనవిచేస్తున్నాను. మేము బ్యాక్‌వార్డు క్లాసెస్‌కు ఇచ్చాము. మైనారిటీస్‌కు, స్మాల్‌ఫార్మర్స్‌కు, హరిజనులకు అందరికీ యిచ్చాము. అన్ని కులాలవారికి యిచ్చాము. అటువంటి కమిటీలను ఎందుకు రద్దు చేస్తున్నారు? మీరు కమిటీలకు రాజకీయాలను చొప్పిస్తున్నారు. ఆర్డినెన్సు తీసుకు వస్తానంటే వి ఏక్సెప్టు దెమ్. పెద్ద పెద్ద మాటలు చెప్పి ప్రజలను మోసం చేయడం, శాసనసభను తప్పుదారి పట్టించడం మంచిది కాదు. Developmental programmes are there in the existing Act and you are going to introduce new programme for this. వీకర్ సెక్షన్స్ సొస్కైటీస్ గురించి కూడా అన్నారు. ఇందిరా గాంధీ నాయకత్వంలో కాంగ్రెసు పార్టీ ఎప్పుడు అయినా వీకర్ సెక్షన్స్ లాండు ఎస్సైన్‌మెంటుగాని, హౌసుసైట్స్ గాని, హౌసింగు ప్రోగ్రామ్ కాని, సమాజంలో వారి కాళ్ళమీద వారు నిలబడే విధంగా బ్యాంకులద్వారా రుణాలు యిప్పించి స్వశక్తిపై ఆధార పడే పద్ధతిలో యివన్నీ చేయడం జరిగింది. వీకర్ సెక్షన్స్ కొరకు మార్కెట్ కమిటీలకు చట్టాన్ని తీసుకువస్తున్నామని చెప్పడం ఎంతవరకు సబబో ఆలోచించాలి? మా కమిటీలను తీసి వేయడమే మీ ఉద్దేశ్యం. కాబట్టి, ఆర్డినెన్సును తీసుకువచ్చామని ఒక వర్డు చెప్పితే చాలా సంతోషించేవాళ్ళము. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు జరుపుతాం. నామినేటెడ్ మెంబర్సును కమిటీలో యిష్టం వచ్చినట్లు వేసుకున్నారు కాబట్టి రద్దు చేస్తున్నాము అంటే We would have gladly accepted, we would have gladly appreciated this. ఇంకొకటి దీంట్లో ఉన్నది. 14 మంది మెంబర్లు ఉంటున్నారు. ఇదివరకు కూడా వుండేవారు. వారు నామినేటెడ్ మెంబర్సు - అన్ని కులాలవారు, స్మాల్ ఫార్మర్స్, మార్జినల్ ఫార్మర్స్ వున్నారు. వ్యాపారస్థులు ఉండేవారు. ఇవన్నీ పాత ఏక్టులో వున్నాయి. కొత్తది కాదు. అయితే, దాన్ని క్వాశ్చన్ కూడా చేయడం జరిగింది. ఆర్డినెన్సును క్వాశ్చన్ చేసిన తరువాత that was struck down almost all by the Single Judge. Subsequently, about preferring appeal before the Divisional Bench, then they said status quo to be maintained. Then the other party, Marketing Committee Presidents' Association has gone to Delhi to file an appeal against the order before the Supreme Court. సుప్రీంకోర్టులో తేలేవరకూ బిల్లు రూపంలో తీసుకురాకుండా పాత కమిటీలు వుండవలసిన బాధ్యత వున్నది. అది మంచి పద్ధతి అనే మాటను సలహాగా

యిస్తున్నాను. మీ పార్టీవారిని వేసుకోవాలంటున్నారు – వేసుకోండి. It is in question in a Court of Law. Let it be decided by the Supreme Court whether this Ordinance is regular or illegal. Till the Supreme Court gives judgement, I request the Government not to proceed further with regard to appointment of Marketing Committees with your own men. పోనీ మావారు కమిటీలో వున్నవారు ఏద్మైనా తప్పు చేస్తే ధనార్జన అక్రమంగా చేస్తే తప్పుదారి పట్టించి, దుర్వినియోగం చేస్తే యు టేక్ ఏక్షన్ ఎగేనెస్ట్ దెం. ఇప్పుడు కూడా మనవిచేస్తున్నాను. మీ గవర్నమెంటు ఉన్నప్పటికీ కూడా మా వారు పూర్తిగా టరమ్ అయ్యేవరకు ఉంచాలి. తీసివేయకూడదు.

(ఇంటరప్షన్)

రూలింగు పార్టీ ఎవరు అయినాసరే వారికి సంబంధించిన వారిని వేసుకుంటారు. ఎన్నికలు జరిగాయి. సబ్సీక్వెంటుగా నామినేషన్ పద్ధతి వచ్చింది. కనీసం సుప్రీంకోర్టు జడ్జిమెంట్ వచ్చేవరకు అయినా యీ నామినేషన్ చేయకుండా పర్సన్ ఇన్‌ఛార్జిలను అట్లాగే ఉంచాలి. రెండవది – యీ డబ్బు ఏది అయితే ఉందో – ఇదివరకు మీరు చేశారు. ఇతర పనులకు, డెవలప్‌మెంటు పనులకు ఉపయోగించాలి. అభివృద్ధికి యీ ఫండ్సును ఉపయోగించాలి. దీనిని డైవర్టు చేసి ఖజానాలో వేసుకుంటారని అప్పుడే వినిపిస్తున్నది. పన్నులు వేస్తాము. ఆదాయం వస్తుంది అప్పుడు అడ్జస్టు చేస్తామని చెప్పి ఇంకో విధంగా డైవర్టు చేయడం, యూజ్ చేయడం మంచిది కాదు. రైతులను మోసం చేసిన వారవుతారు. రైతు సంక్షేమం కోసం మాటలు చెబుతున్నారు. కమిటీల డబ్బును డైవర్టు చేస్తున్నారని అప్పుడే టాకు వచ్చింది. పోయినసారి చేశారు యిప్పుడూ కూడా చేయబోతున్నారని, ఆర్డినెన్స్‌ద్వారా వున్న కమిటీలను తీసేసే ఆలోచన ఉందని ప్రజల్లో వచ్చింది. కాషియస్‌గా చెపుతున్నాను. మీ ఇష్టం వచ్చినట్లు చేసుకోండి. We are not coming in your way. కర్షకపరిషత్ పేరుతో మీపార్టీ కార్యకర్తలను చాలా మందిని ఎప్పాయింటు చేశారు. They did not apply the principles of natural justice. They did not even conduct the written test. పూర్ఫ్ పీపుల్ వారు, రెగ్యులరైజ్ చేయాలనే అభిప్రాయంతో మేము అధికారంలోకి వచ్చిన తరువాత రెగ్యులరైజ్ చేయడం జరిగింది. మా ప్రభుత్వం, మా పార్టీ విండిక్టివ్ చర్యలు తీసుకోలేదు. We will not play with the lives of the employees, we will not play with the lives of farmers and the poorer sections. We are strongly opposing this and we are also suggesting to wait so far as appointments are concerned, nominations are concerned, till the Supreme Court gives its judgement. Thank you for the opportunity you have given to me.

శ్రీ కె. ఎర్రన్నాయుడు:- అధ్యక్షా, మార్కెటింగు శాఖామాత్యులుగారు ప్రవేశ పెట్టిన బిల్లుపైన శ్రీ వెంకటరెడ్డిగారు మాట్లాడారు. వారు ఇంగ్లీషులో చదివి మాట్లాడారు. దీంట్లో పావర్టీ ఎలిగేషన్ ప్రోగ్రామ్ ఏమిటి? సర్‌ప్లస్ లాండు పంచడం ఏమిటి అన్నారు. అంటే, మీ సమాజంలో వున్నటువంటి ప్రస్తుత చట్టాల ప్రకారం చాలామంది పేదవారికి భూములు ఇస్తున్నాము. వారు కూడా మీ కమిటీల్లో వుండాలనేది ప్రభుత్వ ఉద్దేశ్యం. తెలుగులో చాలా స్పష్టంగా వున్నది. పావర్టీ ఎలిగేషన్ ప్రోగ్రామ్ గురించి లాండులెస్‌పూర్‌కు భూములు యిచ్చినప్పుడు వారు కూడా యిందులో భాగస్వాములు కావాలని దీని ఉద్దేశ్యం. మొన్న జరిగిన 10వ శాసనసభ ఎన్నికల్లో రాష్ట్రంలోని ప్రజలందరు కూడా అత్యధిక మెజారిటీతో తెలుగుదేశం పార్టీకి అధికారం యిచ్చారు. కాబట్టి, ప్రజలు ఆశయాలకు అనుగుణంగా ప్రజలు ఏమి కోరుకుంటున్నారో ఆ విధంగా చట్టాలు మార్పుచేయవలసిన అవసరం ఉన్నది. రాజ్యాంగ సవరణ చేశారు. 30 పర్సెంటు మహిళలకు రిజర్వేషన్ లోకల్ బాడీస్‌లో చేశారు. దాన్ని చట్టంలో పొందుపరచాలి. లోకల్ బాడీస్‌కు జరిగిన ఎన్నికల్లో 30 శాతం మహిళలు వచ్చారు. జనాభా ప్రాతిపదికగా, సమాజంలో ఉన్న అట్టడుగు వర్గాలు, స్మాల్ ఫార్మర్స్ అందరికీ కూడా యీ చట్టంలో ప్రాధాన్యత కల్పించవలసి ఉంది. లోకల్ బాడీస్‌లో పెట్టినప్పుడు మార్కెట్ కమిటీస్‌లో ఎందుకు ఉండకూడదు. అందుకు అనుగుణంగా ఎస్.సి., ఎస్.టి., మహిళలకు రిజర్వేషన్ తప్పకుండా ఉండాలి. యీ కొత్త చట్టంలో పొందుపరచుకోవడానికి అవకాశం కలిగింది. యిది చాలా మంచి ఉద్దేశ్యంతో కూడుకున్నది. కాబట్టి యీ బిల్లును నేను హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను.

2.20 మ. కమ్యూనిస్టు సభ్యులు వంకా సత్యనారాయణగారు ఎమెండ్‌మెంట్ ఇచ్చారు. లోకల్‌గా అనేక అభివృద్ధి కార్యక్రమాలను మనం చేసుకుంటూ వుంటాము. రోడ్స్, లింక్ రోడ్స్ మొదలైనవి వున్నప్పుడు, స్థానిక శాసనసభ్యులు ఎక్స్ అఫీషియో మెంబర్స్‌గా వుంటే బాగుంటుందని వారు ఎమెండ్‌మెంట్ యిచ్చారు. అది కూడా మంచి ఎమెండ్‌మెంట్‌గా నేను భావిస్తున్నాను. జిల్లా పరిషత్తులలో, మునిసిపాలిటీలలో, అన్ని ఆర్గనైజేషన్స్‌లో స్థానిక శాసనసభ్యులు రిప్రజెంట్ చేయడానికి అవకాశం వుంటుంది కాబట్టి వారిని అవకాశం ఉంటే ఎక్స్ అఫీషియో మెంబర్స్‌గా చేస్తూ, పొందుపరిస్తే, బాగుంటుందని నా ఉద్దేశ్యం. బలహీన వర్గాలకు, హరిజనులకు, గిరిజనులకు, మహిళలకు అన్ని వర్గాల వారికి ప్రాధాన్యం వుండే విధంగా ఈ బిల్లు తెచ్చినందుకు, సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమం కొరకు ఈ బిల్లు తెచ్చినందుకు, ఈ బిల్లును హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను.

శ్రీ వంకా సత్యనారాయణ:- అధ్యక్షా, స్టేట్‌మెంట్ ఆఫ్ ఆబ్జెక్ట్స్ అండ్ రీజన్స్ విషయంలో, ఆ ఫిలాసఫీ బాగానే ఉంది. మేము దీన్ని మా పార్టీపరంగా బలపరుస్తున్నాము. నేను కొన్ని ఎమెండ్‌మెంట్స్ యిచ్చాను. వాటన్నింటినీ వారు ఆమోదించినట్లయితే దీనికి మరింత పరిపుష్టి వస్తుందని మనవిచేస్తున్నాను. ముఖ్యంగా బలహీన వర్గాలవారికి, హరిజనులకు, గిరిజనులకు, మైనారిటీలకు, మహిళలకు, స్మాల్ ఫార్మర్స్‌కు, ఈ ఐదు

వర్గాలకు కలిపి 3 సీట్లు యిచ్చారు. ఇందులో స్మాల్ ఫార్మర్స్ కొరకు అదనంగా ఒకటి యివ్వవలసిందిగా కోరుతూ ఎమెండ్‌మెంట్ యిచ్చాము. ఫిలాసఫీకి అనుగుణంగా కేటాయింపు వుండాలే తప్ప యిస్తినమ్మ వాయినం, పుచ్చుకుంటినమ్మ వాయనం' అన్నట్లుగా వుండ కూడదు. ఎఫెక్టివ్‌గా యింప్లిమెంట్ కావాలనుకున్నప్పుడు ప్రాధాన్యం పెరగాలి అని మనవిచేస్తున్నాను. అన్ని సంస్థలలో స్త్రీలకు 30 శాతం యిస్తున్నాము. స్త్రీలకున్న ప్రాముఖ్యతనుబట్టి వారికి యిందులో యిన్‌వాల్వ్ చేయడం ద్వారా మనం ముందుకు పోతామనే ఫిలాసఫీ ప్రకారం వారికి రెండు యిచ్చాము. ఇందులో, నేను ఆ సంఖ్యను మూడు చేయవలసిందిగా ఎమెండ్‌మెంట్ యిచ్చాను. గౌరవసభ్యులు వెంకటరెడ్డిగారు మాట్లాడుతూ ప్రజాస్వామికం కాదని అన్నారు. ఓటింగ్‌ద్వారా మెంబర్‌షిప్ యిచ్చే విధానం వుంటే చాలా బాగుండేది. ఆ రకమైన మెంబర్‌షిప్ లేనందువల్ల కొంతలో కొంత ప్రజాస్వామికంగా వుండడంకోసం నేను ఒక ఎమెండ్‌మెంట్ యిచ్చాను. మీరు 14 మంది సభ్యులు అని అన్నారు. నేను 17 మంది సభ్యులు ఉండాలని ఎమెండ్‌మెంట్స్ యిచ్చాను. From among the Members of the Governing Body or Managing Body, the President and Vice President should be elected. అని చెప్పాను. ప్రజాస్వామికంగా కనీసం ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్‌లను ఎన్నుకున్నట్లు అవుతుంది. అల్టిమేట్‌గా నామినేట్ చేసినట్లు అవుతుంది. నేరందరూ కూర్చొని స్మాల్ ఫార్మర్స్‌ను, స్త్రీలను, లేదా వేరొకరిని ఎవరయితే ఎఫెక్టివ్‌గా పనిచేస్తారో, వారిని ఎన్నుకోవడానికి (ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్‌గా) అవకాశం వుండే విధంగా చేయాలని ఎమెండ్‌మెంట్ యిచ్చాను. వీటిని మీరు ఆమోదించవచ్చు. ఈ విధంగా చేయడంవల్ల ఆబ్జెక్ట్స్ అండ్ రీజన్స్ యింకా స్ట్రెంగ్తెన్ చేసినట్లుగా అవుతుంది. గ్రామాలలో లింక్ రోడ్స్ ప్రధానంగా ఏర్పాటుచేస్తూ ఉంటామని మన చీఫ్ విప్‌గారు చెప్పారు. రైతులకు దిగుమతులలో అన్యాయాలు, అక్రమాలు జరగకుండా చూడాలి. వారికి గోడౌన్స్ నిర్మాణం చేస్తూ ఉండాలి. దీని కొరకు సఫిషియంట్ డబ్బు కలెక్టు అయి వున్నది. సక్రమంగా, రైతాంగానికి ఉపయోగపడే విధంగా వుండాలంటే ఆ నియోజకవర్గం పరిధిలో ఎం.ఎల్.ఏ.లు ప్రధానంగా వుంటారు కాబట్టి ఇందులో ఎం.ఎల్.ఏ. పాత్ర కూడా వుంటేనే ఆ పనులు వక్రమార్గం పట్టకుండా సక్రమంగా జరగడానికి వీలుగా వుంటుంది. వారికి కూడా మెంబర్‌షిప్ వుంటే మంచిదే. అలా కానప్పుడు ఎక్స్ అఫీషియో మెంబర్‌గా వుంటే పనులు సక్రమ మార్గంలో నడిపించడానికి, ఏవైనా పొరబాట్లు జరిగినప్పుడు శాసనసభకు, సంబంధిత మంత్రులకు తెలియజేయడానికి వీలుగా ఉంటుంది. మేము ఎమెండ్‌మెంట్స్ పెట్టాము కాబట్టి ఆమోదించ కూడదు అనే భావంతో ప్రతిష్టకు పోకుండా ఈ ఎమెండ్‌మెంట్స్‌ను ఆమోదించవలసిందిగా కోరుతున్నాను. అందువల్ల ఈ బిల్లు యాక్టు అయినప్పుడు సక్రమంగా ఉంటుందని, ప్రజాస్వామికంగా వుంటుందని, బలహీనవర్గాలకు, మైనారిటీలకు, చిన్న రైతులకు, ప్రాతినిధ్యం చక్కగా ఉంటుందని మనవిచేస్తున్నాను. సంఖ్యను 14 నుండి 17 చేయడం ద్వారా యింకా స్ట్రెంగ్తెన్ చేసినట్లుగా అవుతుంది. మీరు 15 సంఖ్య చేయాలనుకున్నా ఎక్స్ అఫీషియో మెంబర్‌గా ఎం.ఎల్.ఏ.ను పెట్టడంలో నష్టం లేదు. లాభమే ఉంది.

ఈ బిల్లుకు అప్పుడే నిజమైన స్వరూపం వస్తుందని తెలియజేస్తూ, ఎమెండ్‌మెంట్‌ను ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– అధ్యక్షా, ఈ బిల్లును మా పార్టీ తరఫున వ్యతిరేకిస్తున్నాము. ఎందుకంటే యిందులో ప్రజాప్రాముఖ్యం ఏమీ లేదు. వెంకటరెడ్డిగారు చెప్పినట్లు ఆ పార్టీవారు పెట్టిన వారిని తీసివేసి తమ పార్టీవారిని నియమించుకోవడానికి పెట్టినట్లుగా ఉంది. మార్కెట్ యార్డులను బాగుచేయాలని గానీ, రైతాంగానికి న్యాయం చేయాలని గాని, వారికి సౌకర్యాలను కలుగజేయాలనే ఉద్దేశం ఈ బిల్లులో ఎక్కడా కనబడడం లేదు. ఒక సంవత్సరం టర్మ్ అయిపోయింది కాబట్టి వారిని తీసివేసి క్రొత్తవారిని నామినేట్ చేయాలనే ఉద్దేశం ఈ బిల్లులో కనబడుతోంది. ఛీఫ్‌విప్‌గారు మాట్లాడుతూ బలహీనవర్గాలవారిని, యస్.సి., యస్.టి., బి.సి. మైనారిటీల వారిని పెట్టామని, వీరు ఐదుగురికి కలిపి 3 సీట్లు యిచ్చామని చెప్పారు. అధ్యక్షా మేము అనేది ఒకటే. వారు నిజంగా మార్కెట్ కమిటీలు సక్రమమైన పద్ధతిలో నడవాలని అనుకుంటే ఈ రకంగా చేయరు. ఆ ప్రాంతంలో వున్న రైతులు ఆరుగురు ప్రతినిధులను ఎన్నుకోలేరా? స్మాల్ ఫార్మర్స్‌ను పెట్టండి. గతంలో కూడా కర్షక పరిషత్తుకు ఎన్నికలు జరిపిస్తామని అన్నారు. ఇప్పుడు నామినేషన్ మీద ఎందుకు మోజు వచ్చింది? మార్కెట్ ఏరియాలోనే రైతులు ఆరుగురు సభ్యులను ఎన్నుకోవాలి. అందులో ముగ్గురు స్మాల్ ఫార్మర్స్ వుండాలని చెబితే మాకు అభ్యంతరం లేదు. యస్.సి., యస్.టి., మైనారిటీస్, మహిళలు, వారికి సంబంధించి నలుగురు ప్రతినిధులను పెట్టండి. మాకు అభ్యంతరం లేదు. అయితే వారు కూడా ప్రజల నుండే ఎంపిక కావాలి. ఎవరయితే ఉత్పత్తులు చేస్తారో, వారియొక్క ప్రతినిధులు అయితే న్యాయం చేస్తారు తప్ప మనం నామినేట్ చేసిన వారు పూర్తి న్యాయం చేయలేరు. వారివల్ల ప్రభుత్వ కార్యక్రమాలకు పేరు వస్తుంది. నామినేటెడ్ సభ్యులు వీరిని (ప్రభుత్వాన్ని) యిన్‌ఫ్లుయెన్స్ చేయడం వల్ల వచ్చి వుంటారు. పొద్దున లేచిన దగ్గర నుండి ఎలా తిందామా అనే ఆలోచన తప్ప, సౌకర్యాలు కలిగించాలనే ఆలోచన వారికి ఉండనే ఉండదు. ఆ విషయం వెంకటరెడ్డిగారికి, ప్రభుత్వానికి గుర్తుకు రానందుకు నాకు బాధగా ఉంది. 15 మందో 20 మందో ట్రేడర్స్ ఉంటారు. వారు తమ నుంచి యిద్దరిని ఎన్నుకోలేరా? అందులో కూడా వెస్టెడ్ యింటరెస్ట్ రావాలనే కోరిక తప్ప వేరే ఆలోచన ప్రభుత్వానికి లేదు. సభ్యులు ఎన్నికల ద్వారా ప్రజాస్వామ్యయుతంగా ఎన్నుకోబడాలి. వారి భవిష్యత్తును వారే నిర్ణయించుకోనీయండి. ఇక్కడ కూడా పెత్తనం ఏమిటి? పన్ను రైతుల నుండి వసూలు అవుతోంది. నామినేటెడ్ మార్కెట్ కమిటీ ఎక్కడయినా న్యాయం చేస్తుందా? రైతులకు డబ్బు యిప్పించడంలో న్యాయం లేదు. నేను సైకిల్‌లో బజారులో పోతున్నాను.

2.30 మ. | రైతాంగం అక్కడ కందులు పోశారు. కొందరు అమ్ముతున్నారు. సూర్యాపేటలో రు.1280 ఉంది. రు. 1070 అయితేనే తీసుకుంటాము లేకపోతే లేదని ట్రేడర్లు గోల పెడుతున్నారు. రైతులు అంత తక్కువ ధరకు ఇవ్వమని గొడవ చేస్తున్నారు. నేను మాట్లాడదామంటే ఒక్క ఆఫీసర్ కూడా అక్కడ లేరు. ట్రేడర్సు, రైతులు ఉన్నారు.

ఇక రైతులు వచ్చి రోడ్డుమీద రాస్తారోకో చేస్తున్నారు. పోలీసులు వచ్చి వీపంతా పగల గొట్టి కేసులు పెట్టారు. ఇదీ జరుగుతున్న న్యాయం, రైతాంగానికి. ఇలాంటి ఉదాహరణలు ఎన్ని చెప్పమన్నా చెబుతాను. డబ్బులు ఇక్కడ సమస్య కాదు. ధర తక్కువే వస్తోంది. గోదాము కట్టాము. 75 పర్సంట్ డబ్బు ఇవ్వమన్నాము. డబ్బు నిల్వపెట్టి అది తీసుకు పోవచ్చు అని మీరు చెబుతారు. ఆ మాట చెప్పే ఆఫీసరు అక్కడ ఉంటేగదా? వాళ్ళమీద నమ్మకం కూడా రైతాంగానికి ఉండడం లేదు. అందుకని ఎన్నికలు పెడితే, రైతుల వద్దకు పోయి తప్పనిసరిగా కొన్ని వాగ్దానాలు చేసి ఎన్నిక కావలసి వస్తుంది. కనుక అటువంటి పరిస్థితిలో వారికి న్యాయం జరుగుతుందని మనవిచేస్తున్నాను. న్యాయం చేయండి అంటే మరొక సమస్య పెట్టారు.. లోకల్ సర్పంచ్ లేకపోతే మునిసిపల్ ఛైర్మన్, కార్పొరేషన్ అయితే నామినేట్ చేసిన మరొకరు, అయితే అంగీకరిస్తాను. పట్టణం వరకు మార్కెట్ ఉంది. పల్లెటూరు నుండి ప్రొడక్ట్సు వస్తాయి కనుక మండలాధ్యక్షుడిని ఎందుకు పెట్టకపోయారో చెప్పండి. జడ్.పి.టి.సి. మెంబర్లను ఎందుకు పెట్టకూడదు? మండలాధ్యక్షుడు, జడ్.పి.టి.సి. మెంబర్, లోకల్ ఎం.ఎల్.ఏ.లు మొదలయిన వాళ్ళు ఉన్నప్పుడే కొంతయినా న్యాయం జరగడానికి అవకాశం ఉంది. వీళ్ళు ఎలక్టెడ్ రిప్రజెంటేటివ్స్ కాబట్టి రైతాంగానికి ఎక్కువ ప్రయోజనకరంగా ఉంటుంది. దీని టెరం మూడు సంవత్సరాలు పెట్టండి. కాంగ్రెస్‌వారి మీద కోపంతో ఇది పెట్టారు. ఇందాక గాదె వెంకటరెడ్డిగారు మాట్లాడుతూ మేము చేసిన దానినే మీరు యాజ్ ఇటీజ్‌గా పెట్టారు అని అన్నారు. రోడ్లు వేయిద్దామని అనుకొన్నాము అన్నారు. మీరు ఈ కార్యక్రమాలు పెట్టి ఎన్నో కార్యక్రమాలు పెట్టాము అని సంతోషపడుతుంటారు. పైన ప్రకటించిన వాడికే మీ ప్రోగ్రాం కనిపిస్తుంది. దిగువన ఉన్నవాడికి కనిపించదు. వెతుకుతుంటాడు. మధ్య వున్నవాడు దానిని తినేస్తాడు. వాళ్ళవద్దకు పోదు. గవర్నమెంట్ ఇచ్చే ప్రతి సహాయం కూడా, చేరాల్సిన వాళ్ళకు పోవడం లేదు. మధ్యవాళ్ళు మాయం చేస్తున్నారు. వాళ్ళకు తిరుగుడు తప్ప ఏమీ కనిపించడం లేదనే విషయాన్ని మీకు తెలియజేస్తున్నాను. రోడ్లు కూడా ఒకసారి చూస్తే వాటి చక్కదనం అర్థం అవుతుంది. ఇది కేవలం రైతులకు న్యాయం చేసే బదులు అన్యాయం చేసే కమిటీగా తయారయింది. ఇంత ఎందుకు మన హైదరాబాద్ లోని పండ్ల మార్కెట్ తీసుకోండి. కావాలంటే మంత్రిగారు ఒకసారి వెళ్ళి చూస్తే తెలుస్తుంది .లారీ అని తెస్తే ఎంతసరకు దిగుతుంది? గ్రేడింగ్ చేసే పద్ధతి ఎట్లా ఉంది. అది ధాన్యం కానివ్వండి. పండ్లు కానివ్వండి. ఒకరి వద్ద ఒక రేటు ఇంకొకరి వద్ద మరొక రేటు తీసుకుంటరు. రైతులను నానా ఇబ్బంది పెడుతున్నారు. కాబట్టి మొత్తం ఎలక్టెడ్ బాడీ ఉండాలి. పూర్వం కర్షకపరిషత్ పెట్టారు. దానినిన అములుపరుస్తారు అను కొన్నాను. అదేవిధంగా చట్టం తెస్తారు అనుకున్నాము గానీ ఇదే మరొక రూపంలో మార్చి తెస్తారని అనుకోలేదు. దయచేసి ఈ చట్టం మార్చి డెమొక్రటిక్ పద్ధతిలో తయారు చేయమని కోరుతున్నాను. లేకపోతే మేము పెట్టిన ఎమెండ్‌మెంట్స్ ఆమోదిస్తే, ఇది ఆటోమ్యాటిక్‌గా డెమొక్రటిక్‌గా అర్థం అవుతుంది. ఆ విధంగా చేయాలని కోరుతున్నాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి.- అధ్యక్షా, ఈ మార్కెటింగ్‌లో ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరపడానికి ముందుకు రాకపోవడం జరుగుతున్నది. ఈ బిల్లులో కొన్ని మార్పులు తెస్తున్నారు. ఎన్నికలు వ్యతిరేకిస్తున్నారు కాబట్టి మేము దీనిని వ్యతిరేకిస్తున్నాము. గత ప్రభుత్వం కూడా నామినేషన్ పద్ధతే చేశారు. మీరు కూడా అట్లాగే రావాలని అనుకొంటున్నారు. నామినేషన్ చేసేదాంట్లో అన్ని వర్గాలకు అవకాశం కల్పించాలనే ఆలోచన రావడం చాలా అభినందించదగిన విషయం కానీ బిల్లును మాత్రం వ్యతిరేకిస్తున్నాము. ఎస్.సి., ఎస్.టి. బి.సి. మైనారిటీలకు కూడా అవకాశం కల్పిస్తామని అంటున్నారు. ఇది మాత్రమే కాకుండా సిపిఐ నాయకుడు సత్యనారాయణగారు చెప్పినట్లు స్థానిక, ఎం.ఎల్.ఏ.లను సభ్యులుగా తీసుకోడానికి గానీ, లేకపోతే ఎక్స్ అఫీషియో మెంబర్‌గా తీసుకోడానికి ముందుకు రావాలని మాపార్టీ తరఫున కూడా కోరుతున్నాను. మార్కెటింగ్ కమిటీ విషయానికి వస్తే, రైతులు పండించిన పంటవలన ప్రభుత్వానికి కోట్లాది రూపాయల ఆదాయం వస్తుంది. ఒక పైసా పెట్టుబడి లేకుండా రైతులనుండి వచ్చే ఈ కోట్లాది రూపాయలు మన ప్రభుత్వం సద్వినియోగపరచకపోవడం చాలా దురదృష్టకరం. ముఖ్యంగా రైతుకు కావలసిన సౌకర్యాలు కల్పించడంలో గత ప్రభుత్వం, ఈ ప్రభుత్వం కూడా విఫలం అయినాయి అనడానికి ఎన్నో కారణాలు వున్నాయి. ఎందుకంటే మార్కెటింగ్ వ్యవస్థలో రోజురోజుకీ దోపిడీతనం పెరిగిపోతోంది. సామాన్య రైతులకు మార్కెట్లలో తూకం సరిగా ఉండదు. ధరలు న్యాయంగా వుండవు. ఇంకా దొంగతనాలు గానీ అక్రమాలు గానీ ఎన్నో విధాలుగా వాళ్ళు దోపిడీకి గురవుతున్నారు. రైతులకు రక్షించే నాధుడు లేడు. మార్కెటింగ్ యార్డ్సులో గొడౌన్స్ ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ రోజు వచ్చిన రైతు మార్కెట్లో సరుకు అమ్మడు పోకపోతే, రోడ్డుమీద వుండాల్సిన పరిస్థితివస్తే రాత్రికి రాత్రి దొంగతనాలు జరిగే విషయం ఈ ప్రభుత్వం దృష్టికి రాలేదా అని అడుగుతున్నాను. కూరగాయలు గానీ, పండ్లుగానీ నిల్వ ఉండే విధంగా మార్కెట్లలో కోల్డ్‌స్టోరేజీలు కట్టాల్సిన అవసరం ఉంది. మార్కెట్ కమిటీల ద్వారా రైతులకు లాభం చేసేవిధంగా కాక, దానికి వ్యతిరేకంగా ఈ ప్రభుత్వం ప్రవర్తిస్తున్నది. ఎందుకంటే కోల్డు స్టోరేజీలు కట్టడం లేదు. ఇంకా ప్రైవేటు వారు ముందుకువస్తే ఇస్తామని అంటారు. మన మార్కెట్ యార్డులలో వాళ్ళకు స్థలం ఇవ్వాల్సిన అవసరం ఏమిటి? మనం స్వంతంగా కట్టించి రైతులకు అవకాశం కలిగిస్తే వారికి మేలు చేసినట్లు అవుతుంది. నా కానిస్టిట్యుయెన్సీలోని గుడి మల్కాపూర్‌లో వెజిటబుల్ మార్కెట్ ఉంది. సుమారు 15, 20 ఎకరాల భూమి ఎక్వయిర్ చేశారు. జామ్‌సింగ్ దేవాలయం వద్ద తీసుకున్న ఈ స్థలంలో 10 ఎకరాలు డెవలప్ చేశారు. ఇంకా 10 ఎకరాలు చేయలేదు. అక్కడ గొడౌన్స్ కట్టాలి. కోల్డ్ స్టోరేజ్ కట్టాలి. మిగిలిన సదుపాయాలు కల్పించాలి. గత 10 సంవత్సరాల నుండి కూడా గుడి మల్కాపూర్ వెజిటబుల్ మార్కెట్‌ను డెవలప్ చేయుమని కోరుతూనే ఉన్నాము. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో కోరారు. ఇప్పుడు కూడా కోరుతున్నాను. కాంగ్రెస్‌వారు ఎన్నో సంవత్సరాలు పాలించారు కాబట్టి మేము ఏదో కొత్తదనంతో రావాలనే ప్రక్రియలో దీనిని చేసినట్లు ఉంది. ఇంతకు పూర్వం కర్షకపరిషత్ తీసుకువచ్చి సంచలనం సృష్టించారు. రైతులకు ఏదో చేస్తామన్నారు. కానీ ఈ రోజు వరకూ పరిస్థితి అదేరకంగా ఉంది.

విత్తనాల విషయానికి వస్తే, నాణ్యతగల విత్తనాలు అమ్మకుండా నాసిరకంవి అమ్మి రైతులను మోసం చేస్తున్నారు. వడ్డీవ్యాపారస్థులు రైతులను పీడించుకొని తింటున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన హోల్‌సేల్ మార్కెట్ ఏజెంట్లు ప్రభుత్వం నిర్ణయించిన పర్సంటేజ్ కంటే ఎక్కువ వసూలుచేస్తున్నదానిని కూడా అరికట్టాల్సిన అవసరం ఉంది.

2.40 మ. రైతుకు డబ్బు అవసరానికి అందడం లేదు. మార్కెటింగ్ , వ్యవసాయ మార్కెటింగ్ డిపార్ట్‌మెంట్స్ క్రింద ఒక బ్యాంక్‌కి తీసుకురావడం అనేది చాలా మంచిదని తమద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. రైతులకు మార్కెటింగ్ సదుపాయాలు కల్పించే బ్యాంక్ స్వయం ప్రతిపత్తిగా పనిచేస్తుంది. రైతు వచ్చిన ఆదాయాన్ని అందులో జమచేయడం, అప్పు తీసుకున్నదానిని కట్టడం ఈ విధంగా బ్యాంక్ సిస్టం ద్వారా దోపిడీ విధానాన్ని అరికట్టవచ్చును. రైతులకు మార్కెటింగ్ విధానంలో బ్యాంకులు అవసరం. కోఆపరేటివ్ సొసైటీస్ క్రింద ఎన్నో బ్యాంకులు ఉన్నాయి. గ్రామీణ బ్యాంకులు ఉన్నాయి. నేషనలైజ్డ్ బ్యాంక్స్ ఉన్నాయి. మార్కెటింగ్ యార్డ్స్ నుండి వచ్చే డబ్బును ఈ బ్యాంకులలో పొందుపరిస్తే కోట్ల రూపాయలు ఉంటాయి. అవన్నీ సద్వినియోగపరచుకుందామని, ఈ బ్యాంకులను తీసుకురావడానికి ప్రయత్నాలు చేయాలని కోరుతున్నాను.

(అంతరాయం)

శ్రీ కె. ఎర్రన్నాయుడు:– బాల్‌రెడ్డిగారికి 304 అయినా, ఇంకా ఏదయినా అంతే టైమ్...

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– అధ్యక్షా, వీరినే పాస్ చేసుకోమనండి. సభ దృష్టికి ఎందుకు తెస్తున్నారు? ఈనాడు రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర దొరకడం లేదు ఈ సమాజంలో. దీనిని అరికట్టలేకపోతున్నారు. ఈ చిన్న బిల్లు మీద మాట్లాడ కూడదు అంటే ఎలా? మంచి సూచనలు చేస్తున్నాము. కాంగ్రెస్ పార్టీ చేసిన తప్పులు, వీరు చేసిన తప్పులు చెబుతున్నాము. సూచనలను గ్రహించకుంటే ఎలా? ఈనాడు మధ్యాహ్నం మరి ఎందుకు సభను నడుపుతున్నారు? అశోక గజపతిరాజుగారు శాసనసభ వ్యవహారాల శాఖామాత్యులుగా వారు సభ్యులకు క్రమశిక్షణతో అవకాశం కల్పిస్తాము. అన్నీ చర్చకు తీసుకువస్తాము. డిమాండ్స్ మీద బాగా చర్చించాలి. సూచనలు ఇవ్వాలి అని చెబుతూ ఉంటే, ఒకవైపు చీఫ్‌విప్‌గారు ఎందుకు మాట్లాడతారు అంటే ఏమి? సూచనలు ఇవ్వవద్దు అంటే ఇవ్వము.

శ్రీ పి. అశోకగజపతిరాజు:– విమర్శించడం కాదు. చీఫ్‌విప్‌గారు చెప్పినంతవరకూ నాకు అర్థమయ్యింది ఏమంటే, బిల్లులు క్లాజులు ఉన్నాయి. ఆబ్జెక్ట్స్ ఉన్నాయి. వీరు చెప్పినదంతా ఆనాడు డిమాండ్‌లో వచ్చింది. శ్రీహరిగారు వాటన్నింటికి సమాధానం చెప్పి ఇతర దేశాల ప్రయాణానికి వెళ్ళారు. వారు వీరి డౌట్స్ అన్నీ క్లియర్ చేయడం జరిగింది. ఇలా జరిగి కొన్ని రోజులు కూడా కాలేదు. మళ్ళీ ఇది రిపిటిషన్ అవుతుందనే బాధతో చెప్పారు. అంతేకాని అడ్డురావడం కాదని మనవిచేస్తున్నాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- మంత్రిగారు చెప్పారు. రెండు మూడు సార్లు నా నియోజక వర్గంలో గుడిమల్కాపూర్ మార్కెట్‌కి వచ్చినప్పుడు నాకు మాత్రం ఇన్‌ఫర్‌మేషన్ లేదు. నన్ను పిలవలేదు. శ్రీహరిగారు విదేశాలకు వెళ్ళారు. వారు నా నియోజకవర్గానికి వచ్చిన విషయం తెలియదు. ఇంక విదేశాలకు వెళితే అది భగవంతుడికే తెలియాలని చెబుతున్నాను. సబ్జీమండిలోని మార్కెట్‌ని గుడిమల్కాపూర్‌కి తరలిస్తున్నాము. అక్కడ సబ్జీమండిలో 200 సంవత్సరాల నుండి నడిచే మార్కెట్‌ని మిని మార్కెట్ చేస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆ విషయంలో మెగాసిటీ క్రింద వచ్చే రు.913 కోట్ల నుండి కార్పొరేషన్‌కు అయ్యే కోటి రూపాయల ఖర్చు భరిస్తామన్నారు. అక్కడ ఉన్న ల్యాండ్ అక్విజిషన్ చేయడానికి రు. 50 లక్షలు, కుతీకుతుబ్‌షా డెవలప్‌మెంట్ అథారిటీ, ఓల్డ్‌సిటీకి ఖర్చు పెడతామన్నారు. మార్కెట్ షిఫ్ట్ అయ్యేప్పుడు అక్కడున్న పేద ప్రజానీకానికి, కష్టజీవులకు మినీ మార్కెట్ విషయం త్వరగా చేపట్టాలని తమద్వారా కోరుతున్నాను. బడ్జెట్‌లో మెగాసిటీకి రు.1 కోటి ఓల్డ్ సిటీ డెవలప్‌మెంట్‌కి రు. 50,00,000/-లు వీరిచ్చేది ఏమీ లేకున్నా మినీ మార్కెట్‌కి కేటాయించాలని కోరుతూ తమద్వారా సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:- తమరు సమయమిస్తే సూచనలు ఇస్తాను. అగ్రికల్చర్ డిమాండ్ సందర్భంగా రైతులకు సంబంధించిన విషయంవస్తే ఈ మార్కెటింగ్ చట్టాన్ని సవరించే సందర్భంగా మంత్రిగారు ఈ బిల్లుకు పరిమితం కావాలంటున్నారు. ఈ బిల్లును ఏ ఉద్దేశ్యంతో ప్రారంభించారో ఏ వర్గంకొరకు, ఎవరి సంక్షేమం కొరకు ఉద్దేశించారో దాని గురించి చెప్పడం మా కర్తవ్యం తప్ప వీరు పెట్టిన ఒకటి రెండు క్లాజులవరకూ పరిమితం కావాలనేది ఏమీ లేదు. మార్కెటింగ్ వ్యవస్థలో, అందులో వ్యవసాయ మార్కెటింగ్‌లో వ్యవసాయదారుడుగా ఉన్న లక్షలాది రైతాంగం శతాబ్దాల నుండి దోపిడీకి గురయిన తరువాత వడ్డీ వ్యాపారస్థుల, మధ్య దళారులకు గురయిన తరువాత వారు పండించిన పంటకు గిట్టుబాటు ధర దేవుడెరుగు? అసలు మామూలు కనీస ధర కూడా దిక్కు లేకుండా పెట్టుబడిదారులుగా వడ్డీ వ్యాపారులుగా ఉన్నవారు, వారి ఇంటికి వెళ్ళి ధాన్యం అప్పగించి వారిచ్చినకాడికి పుచ్చుకునే రైతాంగాన్ని బయటకు తీసుకువచ్చి నాగరికతా ప్రపంచంలో వారికి గిట్టుబాటు ధర వచ్చేట్లు పాటలుపాడి వారికో 4 పైసలు వచ్చే ఉద్దేశ్యంతో ఈ మార్కెట్‌లు ప్రారంభించారు. ఇది దీని చరిత్ర. గ్రామంలో దీనిని రెగ్యులేట్ చేయడానికి మధ్యన కమీషన్ ఏజెంట్ వ్యవస్థను కూడా మన ప్రభుత్వం అంగీకరించింది. పెద్ద వ్యాపారస్థులు ఉంటారు. వారే రైతుల దగ్గర పెట్టుబడి పెట్టి దానిని తీసుకుంటారు. ఆ విధంగా డబ్బులు తక్కువ చెల్లిస్తారు. తూకంలో పొరపాటు చేస్తారు. సకాలంలో తూకం వేయరు. వారు రెండు, మూడు రోజులు మార్కెట్‌లో వచ్చి ఉండినాకాని వీరు జోకరు. దీనిని నివారించడానికి మనము కమీషన్ ఏజెంట్ వ్యవస్థను ఏర్పాటు చేశాము. రైతు రాగానే సరిగ్గా సరుకంతా మార్కెట్‌లో వేయించి పాటలు పాడించి ఎవరు పాట పాడినా ఆ ఆసామీ డబ్బు ఇవ్వకపోతే ఈ కమీషన్ ఏజెంట్ తాను స్వయంగా డబ్బులు చెల్లించి ఆ రాత్రివరకల్లా వారిని ఇంటికి పంపించాలి. అప్పుడు ఆ కమీషన్ ఏజెంట్ ధాన్యం కొనుగోలు చేసిన వ్యాపారస్థుల దగ్గర తన డబ్బు తీసుకొని తిరిగి రిప్రజెంట్ చేసుకుంటారు. ఈ

విధంగా, మర్చంట్, కమీషన్ ఏజెంట్, రైతు ఈ ముగ్గురిని రెగ్యులేట్ చేయడానికి రైతాంగానికి ఎక్కువ డబ్బు రావడానికి ఈ వ్యవస్థ ఏర్పాటు చేశాము. ఈనాడు ఈ వ్యవస్థను ప్రక్కదారి పట్టించి రావలసిన ప్రయోజనం రైతాంగానికి రాకుండా చేసి వ్యాపారస్థులు పై చేయి చేసుకునే ఆ ప్రాంతాల్లో కొంతమంది వ్యాపారస్థులు క్లిక్ అయ్యారు. అందరూ కలిసి కుమ్మక్కయి రైతులు రాగానే ఈ పాట నువ్వు తీసుకో, అది నువ్వు తీసుకో అని రైతులకు గత్యంతరం లేకుండా చేసి సరుకులు కొనేసి డబ్బులు కొరకు 15 రోజులు తిప్పిస్తాడు. మార్కెట్ కమిటీ సెక్రటరీగా ప్రభుత్వ అధికారి ఉంటారు. మార్కెట్ కమిటీలన్నీ దాదాపు ఉండీ లేనట్లుగా పనిచేశాయి. కాంగ్రెస్‌వారు పెట్టినవి కానీ అంతకుముందు పెట్టినవికాని అలాగే ఉన్నాయి. వ్యాపారస్థుడు మార్కెట్ కమిటీలో 100 క్వింటాల్స్ కొనాలని వస్తే 100 క్వింటాల్స్ సేల్స్ టాక్స్ కట్టాలని వస్తుంది. మార్కెట్ టాక్స్ కట్టవలసి వస్తుంది. రైతుకు చెబుతాడు. మార్కెట్ టాక్స్, సేల్స్ టాక్స్ తప్పించు కోవడానికి అదే మార్కెట్‌కి వెళతారు. అదే సరుకులు తీసుకుంటారు. ఇంటికి తీసుకు వెళతారు. మార్కెట్ సెక్రటరీ ప్రభుత్వ అధికారి మాత్రం జీరో మార్కెటింగ్ అని వ్రాస్తారు. మార్కెట్‌లో సరుకు రానట్లు వ్రాస్తారు. ఇది ఎంతో తీవ్రమయింది. ఈనాడు మార్కెట్‌కు వచ్చిన రైతాంగంయొక్క సరుకు మీద సేల్స్ టాక్స్ కానీ, మార్కెట్ టాక్స్ గాని 70 శాతం సరుకుల మీద టాక్స్ లేదు. ఈ వ్యాపారస్థులు సేల్స్‌టాక్స్, మార్కెట్ టాక్స్ ఎగ్గొడతారు. రైతులకు సరిగ్గా డబ్బు ఇవ్వడం లేదు. రైతులకు వేధిస్తున్నారు. వారం, పది రోజులు తిప్పుతూ ఉంటారు. కమీషన్ ఏజెంట్‌గా వస్తే ప్రభుత్వ అధికారులు లేకుండా చేశారు. దీనిమీద ఉన్న డైరెక్టరేట్ బాధ్యత వహించాలి. కమీషన్ ఏజెంట్ మధ్యదళారీగా ఉండి అక్కడ వారికి అన్యాయం చేస్తున్నారు. చివరకు వారు వ్యాపారస్థులుగా మారి సరుకులు కొంటున్నారు. అమ్ముతున్నారు. వారు బాధ్యత నిర్వహించడంలేదు. చక్కటి రైతాంగ సంక్షేమం కోసం ఈ మార్కెట్ వ్యవస్థ నిర్మాణం చేసామో దానిమీద ప్రభుత్వ అజమాయిషీ ఉండవలసిన అవసరం ఉంది. అజమాయిషీ పూర్తిగా లేదు. విరుద్ధంగా పెట్టుబడిదారులకు, వ్యాపారస్థులకు వంతపాట పాడుతూ రైతాంగానికి నష్టం జరుగుతూ ఉంటే చూస్తూ ఉంటారు అనే విషయాన్ని చెప్పకతప్పదు. ఇంత దుర్మార్గం జరుగుతూ ఉంటే ఈ మార్కెటింగ్ చట్టాలు ఎన్ని వచ్చినా లాభం లేదు. మార్కెటింగ్ కమిటీని కాంగ్రెస్‌వారు నామినేట్ చేశారు కాబట్టి మేము రిజర్వేషన్ పెట్టి నామినేట్ చేస్తాము అంటే మంచిదే. వారు నామినేషన్ పెట్టడం తప్పు. వీరు నామినేట్ చేసేప్పుడు రిజర్వేషన్ పెడితే మంచిదే. ఎలక్షన్ అవసరం. అన్నిటికన్నా మంచిది ఈ మార్కెటింగ్ చట్టాన్ని సంస్కరించినప్పుడు ఎవరెవరు ఈ చట్టాన్ని వ్యతిరేకించి మార్కెట్ లెక్కలు వ్రాయరో జీరో మార్కెటింగ్ చేస్తారో, టాక్స్ ఎగ్గొడతారో వారిమీద కఠినమయిన శిక్ష విధించే సవరణలు చేయవలసి ఉంది.

2.50 మ. | అవి చేయకుండా కేవలం నిర్మాణానికి సంబంధించి 4 సవరణలు చేసి ఒప్పుకోండి, లేకపోతే మేము మెజారిటీలో ఉన్నాము. మేము పాస్ చేస్తాము అంటున్నారు. అక్కడ కోర్టులో సవాలు చేయబడినాసరే, టెక్నికల్‌గా అయినా బాగుంటే మాకు పాస్ చేయడానికి అభ్యంతరం లేదు. మేము కాదు అనడంలేదు. అయినప్పటికీ మీరు దీనిని యింకా మౌలికంగా, సమగ్రంగా సవరణలు చేస్తే, దాని వెనుక ఉన్న దుర్మార్గాలను

అరికట్టే ప్రయత్నం చేస్తే బాగుంటుంది. ఈ విషయాలసలు మీ దృష్టికి వచ్చాయా? రాలేదా? రైతులను అడగండి మీకు తెలుస్తుంది. మార్కెటులో ఎంత న్యాయం జరుగుతోందో రైతులను అడగండి, తెలుస్తుంది. 75 శాతం దుర్మార్గం కాలికి గజ్జె కట్టుకుని నాట్యం చేస్తున్నది. దానిని మీరు అరికట్టండి. కనీసం రైతాంగాన్ని రక్షించే అంశాలు అయినా మీరు చేపట్టండి. ఆ విధమైన చర్యలు చేపడతారని ఈ ప్రభుత్వంపై రైతాంగం ఆశపెట్టు కుంటే, మీకు ఈ విషయాలే పట్టడం లేదు. చట్టంకావాలి, రిజర్వేషన్స్ కావాలి అంటూ ఏదో 4 సవరణలు చేశారు. మీరు చేసినది ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నుకొనే విధంగా పెట్టండి. అందులో శాసనసభ్యులను అక్కడ పెట్టండి. ఏది ఏమైనా ఏ గొడవలూ లేకుండా, రైతాంగం పట్ల దుర్మార్గం జరుగకుండా వారికి సేవనందించే విధంగా చేయండి, బాగుంటుంది. ఈ చట్టం రైతాంగం యొక్క మౌళిక హక్కులను రక్షించే విధంగా లేదనే, ఏమైనప్పటికీ, టెక్నికల్‌గా సవరణలు చేస్తే మాకు అభ్యంతరం లేదు. అయితే కర్షక పరిషత్ చట్టం చేశారు. అది ఏమైంది? దానిలో నేను చెప్పిన విషయాలన్నీ వున్నాయి. రైతాంగం సంక్షేమానికి అవసరమైన అన్ని అంశాలూ అందులో ఉన్నాయి. దానివలన మీకు యిబ్బందులు ఎదురౌతాయని సందేహిస్తున్నారా? అలాంటి సమగ్రమైన రైతాంగ పరిరక్షణ కొరకు మేము ఎప్పుడూ మీకు సహకరిస్తామని చెపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. రాములు (ఇబ్రహీంపట్నం):- మార్కెటింగు శాఖా మంత్రివర్యులు ఈ సభలో ప్రవేశపెట్టిన ఈ బిల్లును నేను పూర్తిగా సమర్ధిస్తున్నాను. రైతులు పండించిన పంటకు సరైన గిట్టుబాటు ధర రావాలన్న ఉద్దేశ్యంతో ఈ మార్కెట్ యార్డులను ఏర్పాటు చేయడం జరిగింది. మరి ఈనాటి ఈ సవరణ చట్టం మూలంగా రైతాంగంలోని వివిధ వర్గాలు, బలహీన, హరిజన, గిరిజన, స్త్రీలకు, అల్పసంఖ్యాక వర్గాల వారికి ప్రాతినిధ్యం కల్పించడానికి అవకాశం ఉంటుంది. మార్కెటు వ్యవస్థను పటిష్టం చేయాలంటే ప్రతి మండలంలోనూ ఈ మార్కెటు యార్డులను స్థాపించాలి. భూముల వివాదాలను పరిష్కరించి మార్కెట్‌యార్డుల త్వరితగతిని అభివృద్ధి చేయాలని మనవిచేస్తున్నాను. మార్కెట్ యార్డుల ద్వారా రైతులకు స్వల్పకాలిక రుణాలనిచ్చే ఏర్పాటును ప్రభుత్వం ప్రవేశపెట్టడం జరిగింది. నేనిచ్చే సూచనలను పరిగణనలోకి తీసుకుని, ఈనాడు రైతులకు రాయితీలను యివ్వడంలో నో లాస్, నో ప్రాఫిట్ విధానాన్ని అమలు చేస్తూ, ఎరువులు, క్రిమిసంహారక మందులను నేరుగా రైతులనుంచి ఇండెంటులను స్వీకరించడంద్వారా సరఫరాచేస్తే బాగుంటుంది. అప్పుడు రైతులకు సకాలంలో ఎరువులు, మందులు లభించి పంటలను సక్రమంగా పండించుకోగలుగుతారు.

(శ్రీమతి వై. సీతాదేవి అధ్యక్ష స్థానంలో ఉన్నారు).

కనుక తమరు ఈ చట్టం చేయడంలో తగు శ్రద్ధ వహించవలసిందిగా కోరుతున్నాను. ఏ విధంగా అయితే అన్ని వర్గాలవారికి ఈ మార్కెట్ యార్డులలో ప్రాతినిధ్యం కల్పిస్తున్నారో అలాగే ఇందులో స్థానిక శాసనసభ్యులకు కూడా ప్రాతినిధ్యం కల్పించవలసిందిగా కోరు తున్నాను. ఆ మార్కెట్ కమిటీలో అతనిని ఎక్స్-అఫీషియోగా నియమించండి. మీ బిల్లును నేను పూర్తిగా సమర్ధిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జక్కా వెంకయ్య:- అధ్యక్షా, తమద్వారా మార్కెటింగు కమిటీ గూర్చి దాని సవరణ చట్టం గూర్చి నేను చెప్పేది ఏమిటంటే మీరూ మీ ప్రభుత్వం కర్షకపరిషత్తులను కూడా ఒకప్పుడు పెట్టారు. రైతులు తమపట్ల మార్కెట్స్‌లో జరిగే దోపిడీ విధానాన్ని ఎదుర్కొనేందుకు, తమ పరిస్థితులను మెరుగుపరచుకునేందుకు ఆ విధానం బాగుండేది. మరి ఆ విధానాన్ని మీరు ఎందుకు వెనక్కు తీసుకుంటున్నారో మాకు అర్థం కావడం లేదు. దాని గూర్చి మీకు, రైతాంగానికి తెలియచేయవలసిన బాధ్యత మీకు ఉంది. రాజేశ్వర రావుగారు చెప్పినట్లు ఈ మార్కెటు కమిటీలు, యార్డుల విధానంవల్లరైతుల పట్ల దోపిడీ విధానం తగ్గవలసి వుంది. అయితే మీరు నియమించిన వార్తేనే అక్కడ తినే పందికొక్కులను ఎలుకలను పట్టుకుంటాయా? రైతులు ఎన్నుకున్న కమిటీలు పట్టుకోవా? ఏమిటి మీ అభిప్రాయం. రైతులు ఎన్నుకున్న కమిటీలు తమకు వచ్చే ఇబ్బందులను ఎదుర్కొనలేవా? వీటిని గూర్చి మీరు మాకు వివరించాల్సి ఉంది. ఆ బాధ్యత మీమీద ఉంది. గ్రాస్ రూట్స్‌ద్వారా ప్రజాస్వామ్యాన్ని విస్తరింప చేయవలసిన బాధ్యత మనందరిమీద ఉంది. కాంగ్రెసువారి మీద, టి.డి.పి. వారిమీద, ముఖ్యంగా వామపక్షమైన కమ్యూనిస్టు పార్టీమీద, మిత్ర పక్షాలమీద, అందరి మీద ఉంది. గ్రామాలలో ఈ రోజు ప్రజాస్వామ్యాన్ని విస్తరింప జేయాలంటే సన్నకారు, చిన్నకారు రైతులలో చైతన్యం కలుగజేయాలి. వారి ప్రాతినిధ్యం ఎక్కువ వుండేలా చేయాలి. పంట చేతికి వచ్చేనాటికి కళ్ళెం వద్దకు సన్నకారు, చిన్నకారు రైతులకు అప్పులు యిచ్చిన వారు, బ్యాంకు లోను యిచ్చినవారు, ఇతరులు అంతా వచ్చి కూర్చుంటారు. అలాంటప్పుడు అతను తన పంటను తెగనమ్మకోవలసిన పరిస్థితి ఏర్పడు తుంది. సన్నకారు, చిన్నకారు రైతు చేతి రూపాయి కరాళ రూపాయని మనం గుర్తించాలి. అలాంటి పద్ధతిని నివారించుకోవడానికే మార్కెటింగు కమిటీలు పెట్టవలసి వచ్చింది. మరి మీరు ఏ నిర్వచనం ప్రకారం 10 ఎకరాల మెట్ట, 5 ఎకరాలు మాగాణీ వున్నవారు సన్నకారు, చిన్నకారుగా గుర్తించదలచారు. దేనిని బట్టి అలా నిర్ణయించారు? ఆల్ ఇండియా సెంట్రల్ గవర్నమెంట్ యిచ్చిన నిర్ణయా? ఆల్ ఇండియా సన్నకారు, చిన్నకారు రైతులు అంటే ఒకటింబావు ఎకరం మాగాణి, రెండున్నర ఎకరాల మెట్ట వుండాలని నిర్ణయించడం జరిగింది. మరి మీరు 5 ఎకరాలు, 10 ఎకరలు అని ఎందుకు మార్చారు? ఏది ఏమైనా ఈ చట్టం తేవడంలో మీరు ప్రజాస్వామ్య విలువలను సవాలు చేస్తున్నారు. గ్రామ సీమలలో ప్రజాస్వామ్య పద్ధతులను పెంచే కృషిచేస్తూ, డెమొక్రసీని పెంచేందుకు తీసుకునే చర్యలను పూర్తిగా వ్యతిరేకించే విధానంగా ఉంది. మీరనుసరిస్తున్న విధానం. కనుక నేను ఈ బిల్లును వ్యతిరేకిస్తున్నాను. ఎన్నుకోబడిన కమిటీలు సాఫీగా పని చేయవనీ, మీరు పెట్టిన కమిటీలు మాత్రమే సక్రమంగా పని చేస్తాయనీ మీరు ఎలా అనుకుంటున్నారని నేను ప్రశ్నిస్తున్నాను. దీనికి మంత్రిగారు సమాధానం యివ్వాల్సి ఉంది. మీరు సన్నకారు, చిన్నకారు రైతులు, మహిళలపట్ల రిజర్వేషన్స్ యిస్తున్నాం అంటూ, వారికి కమిటీలలో అవకాశం కల్పి[illegible]ంటున్నారు. దానివల్ల ప్రజాస్వామ్యాన్ని విస్తరింపజేస్తున్నాం అంటున్నారు. రైతులలో అవకాశాలను కల్పించి వారి మార్కెటింగును అభివృద్ధి చేయడానికి కర్షక పరిషత్తులను ఏర్పాటు చేస్తున్నామని 1985-86లో ఎన్.టి. రామారావుగారు ప్రవేశపెట్టడం జరిగింది. మరి దీనిని ఎందుకు వెనక్కు నెడుతున్నారో

మాకు అర్థం కావడం లేదు. ఏవో సవరణలు చేయడం కాదు. ప్రజాస్వామిక విధానాన్ని అభివృద్ధి పంథాలో నడుపడానికిగాను కర్షకపరిషత్తులు తోడ్పడే మాట నిజమే. మరి తప్పని సరిగా మీరు ఆ విధమైన సవరణలు చేయవలసిందిగా తమద్వారా మంత్రిగారిని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

3.00 మ. శ్రీ పి. అశోకగజపతిరాజు:- మేడం స్పీకర్.....

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, తెలుగులో చెప్పమనండి.

శ్రీ పి. అశోకగజపతిరాజు:- అధ్యక్షా, ప్రయత్నిస్తాను. First of all conceptionally, we have not gone into extensive amendments of any kind. అంటే తెలుగులో ఎలా చెప్పాలో నాకు అర్థం కాలేదు. కర్షక పరిషత్తు గురించి కూడా గౌరవసభ్యులు అడగడం జరిగింది. Idea is to make these small and marginal farmers friendly. It is a limited purpose to give representation to hitherto neglected sections of society. దేశవ్యాప్తంగా చూస్తే ఈ సవరణ వల్ల వెనుకబడిన జాతులకు, స్త్రీలకు, మైనారిటీస్‌కు మొదటిసారిగా మార్కెటింగు కమిటీస్‌లో భాగస్వామ్యం చేసే అవకాశం కల్గుతుంది. అయితే ప్రజాస్వామ్యం గురించి పెద్దలు చాలా మంది అన్నారు. నిజమే ప్రజాస్వామ్య పద్ధతిలో కూడా చట్టం actually since its inception, it has been not in that direction. There was an attempt at the traders' level-partially some traders not elected but on the whole, this Act had never gone in that direction. In fact, some states have experimented with this also, with different types of electoral colleges and their experiences also are being gathered. If fact, we wanted, in past also, to go into these aspects of Karshak Parishad. Everybody knows about it but somehow it landed up in litigation, like lot of ideas of ours did not take off from the gound and it was subsequently shot down by the successive party in power. Karshak Parishad appeared to be one such experiment, but it did not take off the groud. Anyway, when the Minister for Agriculture and the Minister for Marketing, come back, we can put it to them and request them to apply their minds to it. Some Hon. Members are asking for the increase in the number of Members on these committees. Actually, there are some reports also. Some States have done. Whether they wanted the membership to be reduced? Prior to the Ordinance coming into force, it was between 15

and 18 members. We have reduced it to 14 members. This is what we have made. We have provided for the election of the Chaiman cnly from the farming community. రైతులకు తప్ప కమిటీ అధ్యక్ష స్థానంయొక్క బాధ్యతలను స్వీకరించడానికి ఇంక ఎవరికి ఆ అర్హత లేదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, కాంగ్రెస్‌వాళ్ళు కూడా రైతులనే పెట్టారు. కాకపోతే బ్రోకర్సు, బోకర్సును పెట్టారు. వాళ్ళను ఎన్నుకొంటే వాళ్ళ ప్రతినిధి వాళ్ళ, వాళ్ళను తెలుస్తుంది.

శ్రీ పి. అశోకగజపతిరాజు.- అధ్యక్షా, ఏ ప్రభుత్వమైనా తాను నమ్మిన సిద్ధాంతాన్ని అమలుచేయడానికి ప్రయత్నిస్తుంది. కాంగ్రెస్ వాళ్ళు వారు నమ్ముకొన్న సిద్ధాంతాన్ని అమలుచేశారు. ఆ రుచి మనం అనుభవించాము. మన తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలు మనము అమలుచేయడానికి ప్రయత్నం చేస్తున్న విషయం మీతోపాటు మేము కూడా అనుభవిస్తాం. దాంట్లో అనుమానం ఎవరికి లేదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, ఇప్పుడు మంత్రిగారు చెప్పారు. మనకు [illegible] అనుభవం ఉంది. వారిని నామినేట్ చేసిన తరువాత వారికి వచ్చే [illegible] వేరు. మాకు వచ్చే అనుభవం బాధలతో కూడిన అనుభవం.

Sri P. Ashok Gajapathi Raju:- The idea of democratising these institutions will be put before the Ministers for Agriculture and Marketing when they come. We will request them to work on it with open mind. This is not definitely an extensive amendment. One thing, we have to..

శ్రీ గాదె వెంకటరెడ్డి:- అధ్యక్షా, వారు చెప్పేది ఏమిటంటే మార్కెటింగు మంత్రిగారు, వ్యవసాయశాఖా మంత్రిగారు విదేశ యాత్రలకు వెళ్ళారని చెబుతున్నారు.

Sri P. Ashok Gajapathi Raju:- I am not turning down your suggestion. I could have shot it down. I am not shooting it down but keeping it alive.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- అధ్యక్షా, ఇద్దరూ వెళ్ళారు. you are also one of the Members of the Cabinet.

Sri P. Ashok Gajapathi Raju:- Yes Sir

Sri Gade Venkata Reddy:- As per the Constitution, the Minister is jointly and severally responsible.

Sri P. Ashok Gajapathi Raju:- Yes Sir.

Sri Gade Venkata Reddy:- Anyway you are giving reply on behalf of a particular Minister.

Sri P. Ashok Gajapathi Raju:- Yes, Sir.

Sri Gade Venkata Reddy:- You want to throw the blame..

Sri P. Ashok Gajapathi Raju:- I am not throwing the blame.

Sri Gade Venkata Reddy:- Other Ministers have gone on tour - that is not desirable. That is one thing. The second aspect is, I would like to suggest one thing. నెల రోజుల క్రితం మన ముఖ్యమంత్రిగారు ఈనాడు పేపరుకు ఇంటర్వ్యూ ఇచ్చినప్పుడు దాంట్లో క్లియర్‌గా మెన్షన్ చేశారు. కర్షక పరిషత్తు కూడా మేము ఆలోచిస్తాము. కర్షక పరిషత్తు తిరిగి పెట్టడానికి ప్రయత్నిస్తాము అనే మాట చెప్పినారు. అందువల్ల కర్షక పరిషత్తు పెట్టాలని పూర్వ నిర్ణయం ప్రకారం ఏకగ్రీవ అభిప్రాయానికి వచ్చినట్లయితే ఈ ఎమెండుమెంట్లు, ఈ బిల్లులు ఇవి అన్నీ అనవసరం అనే అభిప్రాయంతో సజెస్ట్ చేయాలని నా అభిప్రాయం.

I am fully aware. Allow me to complete and you could make your submission also. I have nothing against it.

శ్రీ జక్కా వెంకయ్య:- అధ్యక్షా, వ్యవసాయ శాఖామంత్రిగారు, మార్కెటింగు శాఖా మంత్రిగారు ఫారెన్ టూర్ వెళ్లారు. వారు వచ్చిన తరువాత వారికి నివేదిస్తామన్నారు. ఈ కన్సెప్షన్ వృథా అయినది అని ఒప్పుకొన్న తరువాత ఇప్పుడు ఈ బిల్లును ఉపసంహరించుకోవాలని సమగ్రంగానే బిల్లును పెట్టవచ్చు అని నేను సబ్‌మిట్ చేస్తున్నాను.

Sri P. Ashok Gajapathi Raju:- Please don't argue for your benefit.

Sri Ch. Rajeswara Rao:- It is for your benefit.

Sri P. Ashok Gajapathi Raju:- If it is for my benefit, thank you.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:- అధ్యక్షా, మార్కెటింగు శాఖ మంత్రిగారు, వ్యవసాయ శాఖా మంత్రిగారు లేరని మీరు ప్రారంభం చేసిన తరువాత చర్చల సందర్భములో మేము బిల్లులో ఉండవలసిన కొన్ని మౌళిక అంశాలను కూడా లేవనెత్తాము.

శ్రీ పి. అశోకగజపతిరాజు:- అధ్యక్షా, బిల్లులో లేని విషయాలు అంశాలు మీరు ఎమెండుమెంట్సు తీసుకురాలేని అంశాలు కూడా చెప్పాలి. తీసుకొచ్చినవి కొన్ని, తీసుకురానివి ఎక్కువ.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:- అధ్యక్షా, ప్రభుత్వం వారు ఎమెండుమెంటు తేసుకు రాకుండానే పాక్షికంగా బిల్లు పెట్టారు.

Sri P. Ashok Gajapathi Raju:- Limited purpose.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:- అధ్యక్షా, ఈ పర్పస్ చాలా లిమిటెడ్‌గా ఉంది. కమిటీ ఏర్పాటు చేసే పర్పస్ కూడా ఉంది. అర్థమైందా.

3.10 మ. నేను మనవిచేసేది - సమస్య చాలా బృహత్తరమైనది. మీరు తెచ్చే సవరణ చిన్న సందర్భముగా ఉంది. బృహత్తర సమస్యను పరిష్కరించాలనుకుంటే బాధ్యతను ఏ చట్టం ద్వారా నిర్వహించినా మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. దయచేసి సెలక్ట్ కమిటీ ఏర్పాటు చేసి ఆ కమిటీకి అప్పచెప్పండి. వచ్చే సెషన్ లోపల సమగ్రంగా చర్చించి ఒక చక్కని చట్టాన్ని తయారుచేసుకుందాము.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, we are definitely collectively responsible to this August House. There is no second opinion about it. We never claimed immunity from the Constitution. In fact, we are all small and under the Constitution we are collectively responsible. The Government has brought this Bill with a limited purpose, basically to bring those sections of the community which were hitherto deprived of an opportunity to serve on these Committees for various reasons, I don't say intentionally, and who have, over the years, not been able to benefit from out of the Government programmes and generate marketable surpluses. This is all that we have done and nothing more and nothing less.

Individually speaking, I am not against all these other suggestions. They can be examined separately, but the Government has already brought in a piece of legislation through an ordinance which is in force. We would like to see that it is implemeted. We would like to convert that Ordinance into an Act and this Bill attempts at that. This is what we have done.

So many other suggestions have also come in with regard to dishonesty, exploitation of the farmer community and how probably this institution can be made more farmer-friendly. Definitely, Government would like to make this institution more farmer-friendly. In fact, it was the TDP Government

which attempted at the Karshaka Parishad. We would like to make these institutions more farmer-friendly.

Some Hon. Members have suggested that ex-officio Members shold be from the Legislature. We have not thought about it. Probably, it would need a little more clarity. We will get tnat examined separately. Our limited purpose as of now is...

Sri Gade Venkata Reddy:- To dispense us from this.

Sri P. Ashok Gajapathi Raju:- If he is to be dispensed with, I don't have any difficulty, but I am not a Congress man to be a hypocrite.

More than that, I would like to welcome the positive side of it and it is giving these sections, viz., Scheduled Castes, Scheduled Tribes and Backward Classes, women and minorities, who were hitherto deprived, a role in these institi-titutions. We seek to choose three out of these five catego-ries. We are keeping this flexibility. We are not taking it rigidly. Minimum three out of these five a categories must be Members of this. Two small farmers must come on this Committee. Through this, we hope that this Committee will be of better use to the farming community, particularly small and marginal farmers.

Sri Vanka Satyanarayana:- We have suggested three.

Sri P. Ashok Gajapathi Raju:- You have suggested three and we have suggested two to begin with.

Sri Vanka Satyanarayana:- Will you please accept our suggestion?

Sri P. Ashok Gajapathi Raju:- We are experimenting this for the first time. We are going a little more cautiously. We have first to start. We can start with two and later on, we can make it three or four. Initially, we are starting with two and let's hope that it will go to its logical end.

Some other suggestions have also come and we will definitely look into them.

It has been stated that the definition of small farmer has been varying from one piece of legislation to the other. We have not introduced anything new. It is already there in the Act. It is going to continue as long as we think that it should continue until come across a better definition on a future date.

As of now, there is no democratisation in these instituions. We are not intending to immediately democratise and that is the reason why, we ourselves have not brought any amendment. Probably, at some future date, the Minister concerned could come up with something meaningful in this regard. It is for a limited purpose - to bring the people from these communities into this activity. I request this House to support this small brought forward for a limited purpose to enable the Government to implement its objective. Thank you.

శ్రీ వంకా సత్యనారాయణ:- మీరు మేము పెట్టిన అమెండ్‌మెంట్స్ అన్నీ కూడా ఇన్ ప్రిన్సిపల్ ఆమోదిస్తున్నారు. ఇన్ ప్రాక్టీస్ వాయిదా వేస్తున్నారు. ఇది ఏమయినా న్యాయమాండి?

శ్రీ పి. అశోక్‌గజపతిరాజు:- మీరు మా పోలసీని ఇన్ ప్రిన్సిపల్ ఒప్పుకున్నారు. ఇన్ ప్రాక్టీస్ వాయిదాలాగ నడుస్తోంది. మీరు చెప్పిన ప్రిమైజ్ ఇంతుమించుగా ఆ స్థాయిలో నడుస్తోంది.

Sri vanka Satyanarayana:- Almost all the amendments you have accepted in principle. There is not a single amendment which you have not accepted. At least you agree for the representation of MLAs as ex-officio Members.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, we would like to study that suggestion in greatr depth. ఇంతవరకు మీరు సజెస్ట్ చేసేదాకా నాకు ఇండివిడ్యుయల్‌గా ఐడియా తట్టలేదు. There can be more dimensions to it. We would like to study it in greater depth.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– మంత్రిగారు లిమిటెడ్ పర్పస్‌కొరకే ఇది పెట్టాము అన్నారు ఆ లిమిటెడ్ పర్పస్ ఏమిటి – సన్నకారు, హరిజన, గిరిజన, మహిళ, తదితర మైనారిటీ వర్గాలు, దానియొక్క పర్పస్ అని చెప్పారు. నేను అంగీకరిస్తున్నాను. వీరు ఎన్నికయితే తప్పు అవుతుందా? ట్రేడర్ చెప్పిన వాడిని పెడితే గొప్ప అవుతుందా? ఇప్పుడు దానిని అంగీకరించకుండా రేపు చివరకు దూరము అవుతుంది. చివరకు డెమొక్రటిక్‌గా వస్తుందని చెపుతున్నారు. వీరు పెట్టినప్పుడు అదే సన్నకారు రైతులను హరిజనులు, గిరిజనులు, మహిళలు వీరిని ఎన్నుకుంటే, ఆ రైతులు ఎన్నుకుంటే మీకు వచ్చిన నష్టం ఏమిటి? మేము అడిగింది అదే ప్రశ్న. ఇది పెద్ద భారముతో కూడుకున్నది కాదు. ఆ మార్కెట్ నుంచి లిస్టు తయారు చేయగలరు. ఎవడైతే ఉత్పత్తి అమ్ముకుంటాన్నాడో వాడికి నమ్మక మైన వాడిని పెట్టుకోవడం అవసరమా లేక ప్రభుత్వానికి నమ్మకమైనవారు – మీరు మార్కెటింగ్ డైరక్టర్‌తో మాట్లాడతాము అంటున్నారు. మార్కెటింగ్ డైరక్టర్‌కి ఆ ప్రాంతములో ఉన్న మనిషి తెలుసా? ఏనుగుకు పళ్ళు చూపెట్టడానికి వేరే ఉంటాయి, తినడానికి వేరే ఉంటాయి అన్నట్లుగా ఉంది. మార్కెటింగ్ డైరక్టర్ చెప్పేది ట్రేడర్స్ ఏజంట్స్. ఎందుకంటే వారు మిమ్మల్ని ఇన్‌ఫ్లూయన్స్ చేయగలరు, అందరిని ఇన్‌ఫ్లూయన్స్ చేయగలరు. అందులో ఏమీ అనుమానం అక్కరలేదు. మేము ప్రత్యక్షంగా చూస్తున్నాము. చిన్న సవరణ ఏమిటి అంటే మీరు ఒక మంచి భావములో ప్రారంభం చేయండి. ఆ మంచి ఏమిటి అంటే ఎవడయితే తన ఉత్పత్తిని అమ్మదలచుకొన్నాడో వాడికి నమ్మకమైనటువంటి వాడిద్వారా అమ్ముకోనివ్వండి. మీరు రెగ్యులేట్ చేయండి. మీరు చట్టాన్ని సక్రమంగా అమలుపరచడానికి పూనుకోండి. మీకు కావాలంటే మార్కెట్ల పేర్లు చెపుతాను. వెళ్లి దయ చేసి చూడండి. శారిగొరారం మార్కెట్ ఉంది. అందులో ఎప్పుడయినా ఏ వస్తువు అయినా అమ్మారేమో పోయి చూచి రండి.

3.20 మ. అట్లాగే చిట్యాల మార్కెట్ ఉంది. అక్కడ ఎప్పుడైనా సరకు అమ్మబడుతోందా? మామీద, మీమీద నమ్మకం లేక చివరకు ట్రేడర్స్ అంతా విధిలేక ఇళ్లల్లోకి పోయి సరకును చాటుగా ఇచ్చిరావలసి ఎస్తుంది. మీరు పన్ను కోల్పోతున్నారు. ఇది మీరు అర్థంచేసుకోవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. ఈ చిన్న సవరణను మీరు అంగీకరించకుండా సంబంధిత మంత్రిగారు లేరు, ఆయన వచ్చాక ఆలోచిస్తారంటే ఎట్లా? మంత్రివర్గం అన్నాక కలెక్టివ్ రెస్పాన్సిబిలిటీ ఉంటుంది. కేబినేట్ నిర్ణయించకుండానే ఏ ఒక్క మంత్రీ కొత్త విధానాన్ని ప్రవేశపెట్టలేరు. ఒక మంత్రి ఇక్కడ లేకపోవచ్చు. మంత్రి వర్గం అంతా ఇక్కడే ఉంది. అలాంటప్పుడు ఒక మంత్రి ఊరికి పోయారు కనక ఆయన పేరు చెప్పి దీనిని పాస్ చేయాలనడం బాగాలేదు. ఇది లిమిటెడ్ పర్పస్‌తో తెచ్చింది అన్నారు. అందువల్ల ఎన్నికలు పెడతాం అనే చిన్న మాటను చేర్చండి. నామినేషన్ అనే బదులు ఎలక్టెడ్ అంటే సరిపోతుంది.

శ్రీ పి. అశోక్‌గజపతిరాజు:– 'ఎలక్టెడ్' అనేది చిన్న మాటే అయినా దానికి చాలా ప్రొసీజర్ ఉంది...

ఒక గౌరవ సభ్యుడు:– ఎలక్షన్స్‌కు వ్యతిరేకమా మీరు?...

శ్రీ పి. అశోక్‌గజపతిరాజు:- మా ప్రభుత్వం ఎప్పుడూ ఎలక్షన్స్‌కు వ్యతిరేకం కాదు. లోకల్ బాడీస్ ఎలక్షన్స్ ఎవరైనా పెట్టారు అంటే అది మేమే అని మనవి చేస్తున్నాము. అది అట్లా ఉంచండి. That could be a diversion. When we talk about the elections, it necessarily requires an electoral college. Lot of thought has to be given in the constitution of the electoral college. It is true that we attempted at the creation of Karshaka Parishad in the past. It is not exactly that There are States which have conducted elections to market yeards keeping the panchas in the electoral college. I am sure that it not our intention. How to constitute an electoral college and how to make the activity more democratic requires a little bit of more thought that what it is happening today. This is not an extensive amendment. We are not, by bringing this Ordinance, going to change the nature of the agriculture market activity in the State. It is for a very, very limited purpose, i.e., to give representation to the sections which hitherto have been deprived in the post. That is all, what we have in this Bill. The ideas if not all at least some, on the fact of it, look simple but they have lot of repercussions. That is the only reason for my nt accepting them. I assure the Hon. Members that as the Telugu Desam is a democratically elected party working under the Constitution of India we will be no less democratic than any other political party in the country.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- అధ్యక్షా, అశోక్ గజపతిరాజుగారు ఇది సింపుల్ లెజిస్లేషన్ అన్నారు. సింపుల్ లెజిస్లేషనే. కానీ గత ప్రభుత్వం మార్కెట్ కమిటీలను వేసిన విషయం మీ దృష్టికి తెస్తున్నాను. Only to replace the existing committees, you have brought this amendment in the name of backward classes, weaker sections, SCs and STs. You have brought it with a political motive.

Sri P. Ashok Gajapathi Raju:- Are you against these weaker sections? Do you expect me to support the Congress?

Sri Gade Venkata Reddy:- Even without mentioning all these things. in the previous Committees we have appointed

backward classes, weaker sections and Harijans also as members of these Committees. You shold not forget about it. That shows our liking for these weaker sections. You cannot deny that. అందుకని నేను మనవిచేసేది ఈ టర్మ్ ఎక్స్‌పైర్ అయ్యేంతవరకు కొత్త కమిటీలను వేసుకొనేందుకు మీరు ఆర్డినెన్స్ తెచ్చినా తప్పులేదు. పొలిటికల్‌గా మీకు రైట్ ఉంది. అంతవరకూ ఆగి ఆ తరువాత ఆ పని చేయండి. ఇది కోర్టులో పెండింగులో ఉందని కూడా మనవిచేస్తున్నాను. 1987-88లో కర్షక పరిషత్‌ను వేసిన విషయం చంద్రబాబు నాయుడుగారికి బాగా తెలుసు. ఇప్పుడు మళ్ళీ ఆ ఆలోచనతో వున్నట్లు 15, 20 రోజుల క్రితం "ఈనాడు"కు స్పెషల్ ఇంటర్వ్యూ ఇచ్చినప్పుడు చెప్పారు. ఇంతకూ కర్షక పరిషత్ ఉందా లేదా? మీరేమంటున్నారంటే ప్రతిదానికీ ఎగ్రికల్చర్ మినిస్టరుగారు విదేశాలకు వెళ్ళారని చెప్ప ఎవేజివ్ ఆన్సర్స్ తప్ప వేరే ఏమీలేదు. There is ambiguity and the answers are evasive. You are shifting your burden to the Ministers who are enjoying abroad. That is what I would like to say.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, I would like to go on record to say that these Ministers have gone on a particular assignment. Ministers, from time to time, do travel and go to different States and abroad. I think it is uncharitable.

Sri Gade Venkata Reddy:- Is it an official trip or a non-official trip? Did they go after fulfilling the conditions laid down by the Reserve Bank of India? That is the reason why there is some doubt about the tour to foreign countries. It has also appeared in the press that they did not obtain permission, economic permission, from the Government of India.

Sri P. Ashok Gajapathi Raju:- If they have done anything unlawful, I request you to use your influence with the officers charged with enforcing law. As a citizen, nobody is above law, much less a Minister in the Government.

Keeping that aside, I want to say one thing. It is for a limited purpose, we have brought this Bill. It is not a comprehensive one. I am clear in my mind and I did not hide

anything from the Hon'Members. If the Hon.Member is against the inclusion of these sections, in the marketing activity, I would like to say that this Government is not for it. We are here to include them. We are clear on this. We will include them. If anybody is hurt in this process, we have nothing to say.

శ్రీ కె. సుబ్బరాజు:- అధ్యక్షా, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన గౌరవసభ్యులు అనేక సూచనలు చేశారు. ఎమెండ్‌మెంట్స్ కూడా ఇచ్చారు. కన్‌సర్న్ మినిస్టర్‌గారు లేరని మినిస్టరుగారు చెపుతున్నారు. దీనిపై ఏ నిర్ణయం తీసుకొనే పరిస్థితి కనిపించడం లేదు. కాబట్టి దీనిని సెలక్టు కమిటీకి పంపిస్తే మంచిదని నా సూచన. మళ్లీ మనం డిస్కస్‌చేస్తే బాగుంటుంది.

Sri P. Ashok Gajapathi Raju:- The purpose is very limited. Do you want these communities here or not? If you don't want, please say. We want them and we will have them.

Sri K. Bapi Raju:- I want to have a clarification from the Hon' Minister . మంత్రిగారు ఎంజాయ్ చేయడానికి విదేశాలకు వెళ్లారనడం అన్‌ఫారిటబుల్‌గా ఉందని, అట్లా అనడం ధర్మం కాదని మంత్రిగారు అన్నారు. అయితే గతంలో ఒక ఆఫీసరుగారు విదేశాలకు వెళ్లి ట్రయినింగ్ పొంది వచ్చిన తరువాత ఆయనను అంతకు ముందు ఉన్న పోస్టులో కాకుండా వేరే పోస్టులో నియమించడం జరిగింది. ఒక పోస్టులో ఉన్నప్పుడు ఆ పోస్టును బట్టి వారు విదేశాలకు ట్రయినింగ్‌కి పోతే తిరిగి వచ్చాక ఆ పోస్టులో నియమించకపోతే ఏం లాభం. అదేవిధంగా మంత్రిగారు తిరిగి వచ్చాక 5 సంవత్సరాలు ఆయనకు అదే పోర్టుఫోలియో ఉంచమని అడగం కాని కనీసం ఒక సంవత్సరం పాటైనా అదే పోర్ట్‌ఫోలియో ఉంచుతారా అని అడుగుతున్నాను. What is the advantage you are going to get from out of their visit? They should be able to tell us what they have achieved substantially.

శ్రీ పి. అశోక్ గజపతిరాజు:- అధ్యక్షా, మంత్రులు విదేశాలకు ట్రయినింగ్ కొరకు వెళ్లలేదని నేను గౌరవసభ్యులకు స్పష్టం చేస్తున్నాను.

3.30 మ. శ్రీ కె. బాపిరాజు:- 5 సంవత్సరాలు మీ గవర్నమెంట్ ఉంటుంది కదా, ఒక్క సంవత్సరం అన్నా ఉండనివ్వండి.

శ్రీ వంకా సత్యనారాయణ:- అధ్యక్షా, నా విజ్ఞప్తి ఏమంటే ఫార్మర్స్‌కి ఒకటి పెంచమన్నాము. వీకర్ సెక్షన్స్‌కి ఒకటి పెంచమన్నాము. ఎక్స్‌అఫీషియో మెంబర్స్‌గా

ఎం.ఎల్.ఎ.లను పెట్టమన్నాము. ఈ మూడు చెయ్యడానికి ఏమిటి అభ్యంతరం? ఏం కాంప్లికేషన్స్ ఉన్నాయి?

Sri P. Ashok Gajapathi Raju:- What I would like to explain is that election means an electoral college and the principle of which I have nothing against it. We are a democratic party. We are not against the principles. Then, he wanted to know on what work they have gone abroad. Our colleagues had gone abroad to attend Mango Export Promotion Programme of South India - Buyers and Sillers Meet organized by APFDC processed through Food Exports Development Authority, Govt. of India in European countries. This is the purpose for which they have gone abroad.

శ్రీ కె. బాపిరాజు:- ఆ ఇద్దరు మంత్రులు వెళ్ళకపోతే ఎక్స్‌పోర్ట్లు కావా?

శ్రీ పి. అశోక్ గజపతిరాజు:- మంత్రులు లేకపోయినా ఎవరు లేకపోయినా బ్రతుకుతాము. అనుమానం ఎవరికీ లేదు.

శ్రీ కె. ఎర్రన్నాయుడు:- సెంట్రల్ బ్యాంక్ ఛైర్మన్‌లను ఎందుకు విదేశాలకు పంపారు?

శ్రీ కె. బాపిరాజు:- వాళ్ళు వెళ్ళారు కనుకనే ఇది చెప్పేది.

శ్రీ పి. అశోక్‌గజపతిరాజు:- మీరు కూడా మీ ప్రభుత్వంలో పంపారు. మంత్రులు కూడా ఇతరదేశాలకు వెళ్ళారు. మీ సి.ఎం. వెళ్ళారు. అపోజిషన్ లీడర్స్ వెళ్ళారు. చాలాసార్లు చాలామంది ప్రజాప్రతినిధులు కానివారు కూడా ఎక్కువ మంది ఇతర దేశాలకు వెళ్ళారు. ఇది చెప్పడం అనవసరం కానీ మీరు అడుగుతున్నారు కనుక చెప్పాను.

Chair-Person:- The Question is:

"That the Andhra Pradesh (Agricultural Produce and Live-stock) Markets (Amendment) Bill, 1995 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

(ప్రతిపక్ష పార్టీలకు చెందిన గౌరవసభ్యులు లేచి నిలబడి అభ్యంతరం తెలుపసాగారు).

శ్రీ పి. నాగేశ్వరరావు:- మేము డివిజన్‌కు డిమాండ్ చేస్తున్నాము.

ఛైర్‌పర్సన్:- ఈ విషయంలో చాలా ఛాన్స్‌లు ఇచ్చాము. క్లారిఫికేషన్స్ అయినాయి. క్లాజెస్‌లో మాట్లాడండి. అప్పుడు ఎలవ్ చేస్తాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- మా పార్టీకి మా అభిప్రాయం చెప్పడానికి ఇవ్వరా?

ఛైర్‌పర్సన్:- చాలా టైం ఇచ్చాను. చెప్పారు. క్లాజెస్‌ను ఓటింగ్‌కు పెడతాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:- డివిజన్‌ను ప్రెస్ చేస్తున్నాము.

శ్రీ జక్కా వెంకయ్య:- క్లాజువారీ చర్చించాలి కదా?

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అవకాశం ఇవ్వండి.

(ఇంటరప్షన్స్)

మేము చెప్పింది శాసనసభ్యుడు, ఇద్దరు మండలాధ్యక్షులు, జడ్.పి.టి.సి. మెంబర్ అని 17 వెయ్యమన్నాము. ప్రభుత్వం 14 అంది. దీనికి ఎందుకు వ్యతిరేకించాలో అర్థం కావడం లేదు. వారు ఎలెక్టెడ్ మెంబర్స్, రీసెంట్‌గా వచ్చారు. ఆ ప్రాంత మార్కెట్‌లో ఎలక్టెడ్ మెంబర్స్‌ని వెయ్యమంటే దానికి కూడా అంగీకరించని స్థితిలో ప్రభుత్వం ఉంటే డెమొక్రసీ ఎట్లా ఉందో అర్థం అవుతోంది.

## CLAUSE - 2

Sri B. Venkateswara Rao:- Sir, I beg to move:

"That in Clause 2 (a) (1) for 'fourteen members' substitute 'seventeen members'."

Chair-Person:- Motion moved. Now, the question is:

"That in Clause 2 (a) (1) for 'fourteen members' substitute 'Seventeen Members'."

(At this juncture, Sri P. Nageswara Rao pressed for division and the House divided thus):

AYES ... 27
NOES .. 50
NEUTRALS..... Nil

The motion weas negatived and the amendment was lost.

(The counting was done based on raising of hands by the Hon'ble Members)

Sri P. Ashok Gajapathi Raju:- When are you going to try electronic voting, Madam?

Chair-Person:- We will try.

Sri B. Venkateswara Rao:- Sir, I beg to move:

"That in Clause 2 (a) (1) (i) for the word 'appointed' substitute the word 'elected' and delete the words 'by the Government in consultation with the Director of Marketing'."

Chair-Person:- Motion moved. Now, the question is:

"That in clause 2(a) (1) (i) for the word 'appointed' substitute the word 'elected' and delete the words 'by the Government in consultation with the Director of Marketing'."

(Pause)

The motion was negatived and the amendment was lost.

Sri Vanka Satyanarayana:- Sir, I beg to move:

"That add the following after Clause 2(a) (1) (i) (c): '(d) MLA who is representing that notified area must be an Ex-officio member'."

Chair-Person:- Motion moed. Now, the question is:

"That add the following after Clause 2(a) (1) (i) (c): 'MLA who is representing that notified area must be an Ex-officio member'."

(Pause)

The motion was negatived and the amendment was lost.

Sri Vanka Satyanarayana:- Sir, I beg to move:

"That substitute the second proviso to 2(a) (1) (i) with the following: 'privided further that there shall be at least three members representing the category of small farmers."

Chair-Person:- Motion moved. Now, the question is:

"That substitute the second proviso to 2(a) (1) (i) with the following: 'provided further that there shall be at least three members representing the category of small farmers'."

(Pause)

The motion was negatived and the amendment was lost.

Sri B. Venkateswara Rao:- Sir, I beg to move:

"That in Clause 2 (a) (1) (ii) for word 'appointed' substitute the word 'elected' and delete the words 'by the Government in consultation with the Director of Marketing'."

Chair-Person:- Motion moved. Now, the question is:

"That in Clause 2 (a) (1) (ii) for word 'appointed' substitute the word 'elected' and delete the words 'by the Government in consultation with the Director of Marketing'."

Chair Person:- Motion moved. Now, the question is:

"That in Clause 2 (a) (1) (iii) for the word 'appointed' substitute the word 'elected' and delete the words 'by the Government'."

(Pause)

The motion was negatived and the amendment was lost.

Sri B. Venkateswara Rao:- Sir, I beg to move:

"That in Clause 2 (a) (1) (iii) for the word 'appointed' substitute the word 'elected'and delete the words 'by the Government'."

(Pause)

The motion was negatived and the amendment was lost.

Sri B. Venkateswara Rao:- Sir, I beg to move:

"That in Clause 2 (a) (1) (vi) insert the words 'President of Mandal Parishad, Member of Z.P.T.c. and local M.L.A. between the words 'Gram Panchayat' and 'as the case may be'."

Chair-Person:- Motion moved. Now, the question is:

"That in Clause 2 (a) (1) (vi) insert the words 'President of Mandal Parishad, Member of Z.P.T.C. and local M.L.A' between the words 'Gram Panchayat' and 'as the case may be'."

(Pause)

The motion was negatived and the amendment was lost.

Sri Vanka Satyanarayana:- Sir, I beg to move:

"That for sub-clause (2) under Explanation II of Clause 2 substitute the following: '(2) every market committee shall have Chairman and the Vice-Chairman to be elected from among its members specified'.

Chair-Person:- Motion moved. Now, the question is:

"That for sub-clause (2) under Explanation II of Clause 2 substitute the following: '(2) every market committee shall have Chairman and the Vice-Chairman to be elected from among its memebrs specified'."

(Pause)

The motion weas negatived and the amendment was lost.

Chair-Person:- Now, the question is:

"That Clause 2 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 2 was added to the Bill.

## OTHER CLAUSES

Chair-Person:- There are no amendments to Clauses 3 and 4, Clause 1, Enacting Formula and Long Title. Now, the question is:

"That Clauses 3 and 4, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 3 and 4, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

3·40 మ·

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- మా ప్రొటెస్ట్ అన్నా చెప్పనివ్వండి·

ఛైర్‌పర్సన్:- మోషన్ మూవ్ చెయ్యనివ్వండి·

Sri P. Ashok Gajapathi Raju:- Madam, I beg to move:

"That the Andhra Pradesh (Agricultural Produce and Live-stock) Markets (Amendment) Bill, 1995 be passed."

శ్రీ పి. నాగేశ్వరరావు:- మేడమ్, మేము చాలా డెమక్రసీగా డిమాండ్స్ మీద సవరణలు పెట్టాము. సెలక్టు కమిటీ కూడా అడిగాము. అంగీకరించలేదు. ప్రభుత్వ వైఖరికి నిరసనగా మేము వాకవుట్ చేస్తున్నాము.

(సి.పి.ఐ. పార్టీ గౌరవసభ్యులు వాకవుట్ చేశారు).

Sri P. Ashok Gajapathi Raju:- Madam, this is for the first time that I am seeing a walk-out after getting defeated.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- డెమొక్రటిక్‌గా ఉండనే యాంగిల్‌లో పెట్టమన్నాము. అంగీకరించలేదు. స్థానిక శాసనసభ్యులు, ఎన్నికయిన మండలాధ్యక్షులు, జడ్.పి.పి. మెంబర్స్‌ని పెట్టాలనేదానికి నిరాకరించారు కనుక కాంగ్రెస్ తోవనే పోతున్నారు. కనుక ఇందుకు నిరసనగా మా పార్టీ వాకవుట్ చేస్తుంది.

(సి.పి.ఎం.పార్టీ గౌరవసభ్యులు వాకవుట్ చేశారు.)

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, ప్రజా ప్రతినిధులను కోఆప్షన్ మెంబర్స్‌గా తీసుకోవాలన్నాము. 218 మంది అధికార పక్ష సభ్యులున్నారు. నిరసన వెలిబుచ్చినా మార్చుకునే అవకాశం లేదు. క్లాజులవారీగా అమెండ్‌మెంట్స్‌కి అవకాశం ఇచ్చాము. నా ఒపీనియన్ చెబుతున్నాను. ఓటింగ్ తరువాత ప్రొటెస్టు చెయ్యడానికి, వాకవుట్‌కి ఎట్లా అవకాశం ఇస్తారు. ముందే చెప్పనివ్వాలి. ప్రజాస్వామ్య పద్ధతిలో విశ్వాసం ఉంటే ఎన్నికలు పెట్టాలి. ఎన్నికలు పెట్టనందుకు ప్రభుత్వ వైఖరికి నిరసనగా వాకవుట్ చేస్తున్నాము.

(బి.జె.పి.కి చెందిన గౌరవ సభ్యులు వాకవుట్ చేశారు.)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, రాజకీయ లబ్ధికోసం మార్కెట్ కమిటీ ఛైర్మన్లను పెట్టుకునేందుకున్న ఈ పద్ధతికి, వారి వ్యక్తులను అడ్జస్టు చేసుకోవాలనే ఉద్దేశంతో పోతున్నారు. నిరసనగా మేము వాకవుట్ చేస్తున్నాము.

(ఇంటరప్షన్స్)

(కాంగ్రెస్ పార్టీ గౌరవసభ్యులు వాకవుట్ చేశారు.)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, కాంగ్రెస్ పార్టీ వారు వాకవుట్ చేశారు. వారికి విజ్ఞప్తి చేసేదేమంటే ఎప్పుడయినా ఎన్నికలలో ఓడిపోతే ఆ పార్టీ నామినేటెడ్ పర్సన్స్ నైతిక బాధ్యత వహించి రాజీనామా చేసి ఉండవలసింది. 1989లో మా పార్టీ ఓడిపోతే మా నాయకుడు రామారావుగారు చెప్పారు. ఓడిపోయాం కనుక నైతిక బాధ్యత వహించి రాజీనామా చెయ్యాలంటే చేశాము. ఈ రోజు రాజకీయ లబ్ధికోసం అంటూ కాంగ్రెస్‌వారు మాట్లాడడం, వారు నైతిక విలువల గురించి మాట్లాడడం అంటే వారి దివాలాకోరుతనానికి నిదర్శనం అని చెబుతున్నాను.

Chair-Person:- Motion moved. Now, the question is:

"That the Andhra Pradesh (Agricultural Produce and Live-stock) Markets (Amendment) Bill, 1995 be passed."

(Pause)

The motion was adopted and the Bill was passed.

1995-96 సంవత్సరమునకు బడ్జెటు (ఆదాయ వ్యయ పట్టిక) గ్రాంట్లకొరకు అభ్యర్థన.

| | |
|---|---|
| అభ్యర్థన నెం. XXI | - పట్టణాభివృద్ధి. |
| అభ్యర్థన నెం. XLIX | - స్థానిక సంస్థలకు, పంచాయతీరాజ్య సంస్థలకు. నష్టపరిహారములు మరియు కేటాయింపులు. |
| అభ్యర్థన నెం. XXXVI | - గ్రామీణాభివృద్ధి. |

(చర్చ కొనసాగుతున్నది).

Chair-Person:- Now, discussion on the Demands. కోదండరెడ్డిగారు మాట్లాడుతారు.

శ్రీ పి. జనార్థన్‌రెడ్డి:- ఈ రోజు గం. 4.00 కి క్లోజ్ చేస్తామన్నారు.

ఛైర్‌పర్సన్:- ఒక గంట సేపు ఉందాము.

శ్రీ పి. నాగేశ్వరరావు:- చంద్రబాబునాయుడుగారు మమ్మల్ని శిక్షించాలనుకున్నట్లున్నారు. నాలుగు గంటలకు డిస్‌బర్స్ అవుదామన్నారు. ఇంక 15 నిమిషాలే ఉంది. అడ్జర్న్ చెయ్యండి రేపటికి.

Sri P. Ashok Gajapathi Raju:- Madam, we are already three days behind the schedule as far as the passing of the demands is concerned. Let us, at least, pass this group of demands i.e., Urban Development, Panchayathi Raj etc., today. Then, we will fall short of two groups.

శ్రీ కె. బాపిరాజు:- లంచ్ అవర్ అరగంటే ఇచ్చారు. మళ్ళీ ఇంతవరకూ పెట్టారు. గేమ్స్ ఉన్నాయి. ఆటలు ఆడుకోవాలి.

Sri P. Ashok Gajapathi Raju:- Madam, we are not against their eating, playing and sleeping. They are normal functions.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- బి.ఎ.సి.లో ఉదయం అన్నారు. నాలుగు గంటలకి అవుతుందని అన్నారు. రేపు తీసుకుంటే బాగుంటుంది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఉదయం బి.ఎ.సి. మీట్ అయినట్లు నా దృష్టిలో లేదు.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- ఇన్‌ఫార్మల్‌గా అనుకున్నారు. నాకు మాత్రం సమాచారం వచ్చింది.

ఛైర్‌పర్సన్:- మూవ్ చేశారు కనుక మొదటి స్పీకర్‌ని మాట్లాడనిస్తే బాగుంటుంది.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- అధ్యక్షా, మేము తయారుగానే ఉన్నాము. మీరే అన్నమాట మీద నిలబడలేదు. 1995-96 పట్టణాభివృద్ధి, నగరాభివృద్ధి, స్థానిక సంస్థలకు సంబంధించిన డిమాండ్ పెట్టారు. మంత్రిగారు రు. 2101కోట్ల 17 లక్షల 30 వేలు స్థానిక సంస్థలకు, పంచాయతీరాజ్ సంస్థలకు రు. 37కోట్ల 83 లక్షల 40 వేలు పద్దును ఆమోదించాలని సభ ముందు పెట్టడం జరిగింది.

3.50 మ. అధ్యక్షా, తెలుగుదేశం పార్టీ అధికారానికి రాకముందు, అధికారానికి వచ్చిన తరువాత కూడా, పట్టణాలు, నగరాలు, మునిసిపాలిటీల కనీస అవసరాలను పెంచడానికి, పెరుగుతున్న జనాభాకు సరిపోయే రీతిలో నీరు, వైద్యం, రోడ్లు, డ్రైనేజ్, ఈ యొక్క కనీసావసరాలను తీర్చడానికి చాలా వాగ్దానాలు చేశారు. ఈ పద్దులను చూసినట్లయితే వారు చేసిన వాగ్దానాలను, ఈ కేటాయింపులు ఏమాత్రం సరిపోవనేది నా భావన. అధ్యక్షా, మన రాష్ట్రంలో మొత్తం 19,540 గ్రామపంచాయతీలు వున్నాయి. 112 మునిసిపాలిటీలు, 11 నగర పంచాయతీలు, 8 సెలక్షన్‌గ్రేడ్ పంచాయతీలు, 15 ఫస్ట్‌గ్రేడ్ పంచాయతీలు, 35 సెకండ్ గ్రేడ్ మరియు థర్డ్ గ్రేడ్ పంచాయతీలు వున్నాయి. ఇవే కాకుండా హైదరాబాదు, విజయవాడ, విశాఖపట్టణం, తిరుపతి, గుంటూరు, రాజమండ్రి, వరంగల్, కర్నూల్, 8 కార్పొరేషన్స్ వున్నాయి. అధ్యక్షా, తమకు తెలియంది కాదు. గౌరవ మంత్రివర్యులు మోహనరెడ్డిగారు కూడా చాలా సందర్భాలలో చెప్పారు. ఈ ప్రభుత్వం. రాజధానితోబాటుగా అన్ని పట్టణాలకు, అన్ని నగరాలకు కనీస అవసరాలను తీర్చుతుందనీ, ముఖ్యంగా డ్రింకింగ్ వాటర్ సప్లయ్ చేయడానికి ఎంత మొత్తమైనా కేటాయించి నాలుగు సంవత్సరాలలో హైదరాబాదు సిటీతోబాటుగా విశాఖపట్టణం, విజయవాడ, తిరుపతి మొదలైన పట్టణాలకు కూడా త్రాగునీటి వసతిని సమకూర్చడం జరుగుతుందని చాలా సందర్భాలలో చెప్పడం జరిగింది. వారు చెప్పిన విధంగా వాటన్నింటిని సమకూర్చాలంటే వారు కేటాయించిన డబ్బు ఏమాత్రం సరిపోదనే విషయం స్పష్టంగా నేను మా పార్టీ తరఫున మనవిచేస్తున్నాను. మొన్నటివరకు కాంగ్రెస్ పార్టీ ఈ రాష్ట్రంలో అధికారంలో ఉన్నది. ముఖ్యంగా గత రెండు సంవత్సరాల కాలంలో, శ్రీ విజయ భాస్కర రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉండగా హైదరాబాదు, విజయవాడ, విశాఖపట్టణం వంటి పెద్ద పట్టణాలకు నిధులను ఎక్కువగా కేటాయించి, పెరుగుతున్న జనాభాను దృష్టిలో వుంచుకొని

కనీసావసరాలను తీర్చడంకోసం ఎన్నో పథకాలను అమలుచేశారు. ఈ మధ్య నగరపాలిక పంచాయతీరాజ్ బిల్లుద్వారా ఒక నూతన పద్ధతిలో ఒక వ్యవస్థను తీసుకువచ్చి, ఆ వ్యవస్థకు ప్రత్యేకంగా ఒక ఎలక్షన్ కమిషన్‌ను పెట్టడం జరిగింది. అదే విధంగా ప్రత్యేకంగా ఫైనాన్స్ కమీషన్‌ను పెట్టి పవర్ టు ది పీపుల్, పరిపాలనను ప్రజలకు అప్పచెప్పాలనే మంచి ఉద్దేశంతో, రాజ్యాంగపరంగా 73, 74 అధికరణాలకు సవరణ తీసుకురావడంద్వారా దీన్ని ప్రవేశపెట్టడం జరిగింది. మన రాష్ట్ర శాసనసభలో కూడా గత శాసనసభలో సమగ్రంగా చర్చించిన తరువాత ఆ బిల్లును పాస్ చేయడం జరిగింది. ఆనాడు ఉన్న రాజకీయ పార్టీలు అన్నీ, వామ పక్షాలు కూడా మాతోబాటుగా ఈ బిల్లును పాస్ చేయడం జరిగింది. అంతకంటే ముందు సెలెక్టు కమిటీ ద్వారా చాలా విషయాలను చర్చించి చివరకు బిల్లును పాస్ చేయడం జరిగింది. దీని పూర్వాపరాలు చెప్పాలంటే ఇది చాలా మంచి వ్యవస్థ అని అందరూ తమ అభిప్రాయాలను వెల్లడి చేయడం జరిగింది. కార్పొరేషన్లకు మినహా, హైదరాబాదు, విజయవాడ, విశాఖపట్టణం కార్పొరేషన్లకు మినహా మిగతా అంతా రాజకీయ పార్టీలకు అతీతంగా పార్టీపరంగా కాకుండా ఎన్నికలు జరపాలని ఆనాడు కాంగ్రెస్ పార్టీ అభిప్రాయపడింది. దానివల్ల నగరాలు కానివ్వండి, పట్టణాలు కానివ్వండి, మునిసిపాలిటీలు కానివ్వండి, చిన్న చిన్న పట్టణాలు కానివ్వండి రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చెందడానికి అవకాశం ఉంటుందని ఆనాడు వాదించి ఆ విధంగా నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఎన్నికలు వచ్చాయి. తెలుగుదేశం పార్టీ ఈ దేశంలో అధికారానికి వచ్చింది. ఆ తరువాత వారు ఒక నిర్ణయం తీసుకున్నారు. మండలాలు మొదలుకొని పార్టీపరంగా ఎన్నికలు జరపాలని నిర్ణయం తీసుకున్నారు. మాకు తక్కువ స్థానాలు వచ్చాయి కాబట్టి వారికి 219 స్థానాలు వచ్చాయి కాబట్టి వారి నిర్ణయమే చెల్లింది. స్థానిక సంస్థలకు, మండల ప్రజా పరిషత్తులకు, జిల్లా పరిషత్తులకు, మునిసిపాలిటీల నుండి కార్పొరేషన్లవరకు పార్టీపరంగా ఎన్నికలు జరిపారు. సంతోషమే. వారి మాటకు మేము కూడా ఒప్పుకున్నాము. తప్పలేదు. మేము అనుకున్నాము ఈ ఎన్నికలు చాలా సక్రమంగా జరుగుతాయని. ఒక పద్ధతి ప్రకారం ప్రజాస్వామ్య పద్ధతిలో జరుగుతాయని, తద్వారా ఎన్నికయిన ప్రజా ప్రతినిధులు గ్రామస్థాయి నుండి పట్టణ స్థాయి వరకు ప్రజావసరాలు తీర్చడానికి వస్తారని మేము అనుకున్నాము. కానీ అందుకు భిన్నంగా అన్ని రాజకీయ పార్టీలకు బాధ కలిగే విధంగా ఎన్నికలు జరిగాయి అధ్యక్షా. ఆ వివరాలు తరువాత చెబుతాను. చెప్పడానికి చాలా వున్నాయి. అధ్యక్షా నేను కొన్ని సూచనలు చేయ దలచుకున్నాను. నేను కొన్ని విషయాలను తమద్వారా గౌరవ మంత్రిగారి దృష్టికి తీసుకు వస్తున్నాను. అధ్యక్షా, హైదరాబాదుతోబాటు, విజయవాడ, విశాఖపట్టణం, కర్నూలు, తిరుపతి, వరంగల్ వంటి చిన్న నగరాల జనాభా కూడా పెరుగుతూ ఉంది. మరీ ముఖ్యంగా చుట్టుప్రక్కల వున్న గ్రామప్రాంతాల నుండి హైదరాబాదుకు పెద్ద ఎత్తున జనాభా తరలి వస్తోంది. ఆ అవసరాలకు అనుగుణంగా ఒక మాస్టర్ ప్లాన్ తయారు చేయాలని, అప్పటి ప్రభుత్వ కాలంలో 1994 జూలైలో హైదరాబాదు సిటీలో, హైదరాబాదు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ తరఫున ఒక సెమినారును నిర్వహించడం జరిగింది. దేశంలో ఉన్నటువంటి అనుభవజ్ఞులు, ఎక్స్‌పర్ట్సును పిలిపించడం జరిగింది. ప్లానింగ్ కమిషన్ నుండి, ఫైనాన్స్

కమిషన్ నుండి కూడా ఎక్స్‌పర్ట్సును పిలిపించడం జరిగింది. ప్లానింగ్ కమిషన్ నుండి, ఫైనాన్స్ కమిషన్ నుండి కూడా ఎక్స్‌పర్ట్స్ వచ్చారు. రెండు రోజులు జరిగిన ఆ సెమినార్‌లో అనేక విషయాలు చోటు చేసుకున్నాయి. హైదరాబాదు నగరంలో పెరుగుతున్న జనాభాకు దీటుగా కావలసిన అవసరాలు ఏమిటనేది. 2011 సంవత్సరం నాటికి హైదరాబాదు సిటీ ఎలా ఉండాలనేది, వీటిని ప్రధానంగా పరిగణనలోనికి తీసుకొని సెమినార్‌లో కొన్ని సూచనలు చేయడం జరిగింది. వివరాలు చెప్పాలంటే లిస్టు పెద్దగా ఉంది. చాలా పేజీలు ఉన్నాయి. నేను గౌరవ మంత్రిగారితో మనవిచేసేది ఏమంటే హైదరాబాదు విషయంలో మాత్రమే కాకుండా, విజయవాడ, విశాఖపట్టణం నగరాలకు సంబంధించి ఏ విధంగా మాస్టర్ ప్లాన్ తయారుచేయాలనే విషయం సెమినార్‌లో చర్చించాలనే ఆలోచన కూడా మాకు ఉంది. కానీ తక్కువ సమయం వుండడం వల్ల ఆ రెండు పట్టణాలను పరిగణనలోనికి తీసుకోలేదు. అధ్యక్షా, తమద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. హైదరాబాదు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ రెండు రోజుల సెమినార్‌లో చాలా సూచనలు చేసింది. అవి చాలా చక్కటి సూచనలు. హైదరాబాదు నగర కనీసావసరాలను తీర్చే విషయంలో, ఫ్లై ఓవర్స్ నుండి కాలుష్యందాకా, రోడ్లు వెడల్పు చేయడంకోసం వీటన్నింటి విషయంలో చాలా సూచనలు చేసింది. దయచేసి ఆనాటి రిజల్యూషన్ నిర్ణయాలను ఒకసారి తెప్పించుకొని వాటిని పరిగణనలోనికి తీసుకోవలసిందిగా తమద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ఈ మధ్య కార్పొరేషన్స్ ఎన్నికలు జరిగాయి. విజయవాడకు చెందిన సుబ్బరాజుగారు కూడా పక్కనే ఉన్నారు. దాని విషయంలో బహుశా చాలామంది వారి వారి అభిప్రాయాలు చెప్పవచ్చు. వారు అధికారంలోకి వచ్చి కొంతకాలమే అయింది.

4.00 సా. మీరు చేసిన వాగ్దానాలను నెరవేర్చడానికి ఏ విధంగా వనరులను సమకూర్చుకుంటారు? వనరులు అంటే మాకు అర్థం కావడం లేదు. నేను మనవిచేసేది ఏమిటంటే హైదరాబాదు సిటీలో నుంచి బయటకు పోవడానికి విజయవాడ, కర్నూలు, బొంబాయి పెద్ద పెద్ద నేషనల్ హైవేస్ ఉన్నాయి. వీటిపై వేగంగా సిటీ నుంచి వాహనాలు పెద్ద ఎత్తున పోవడానికి, లోపలికి రావడానికి ఏ ఇబ్బందిలేకుండా చాలా నిర్ణయాలు తీసుకున్నాము. కొన్ని అమలుకూడా చేయడం జరిగింది. ఎన్నో ఫ్లైఓవర్సును కొత్తగా నిర్మించుకోవాలిన నిర్ణయాలు తీసుకున్నది. అందులో కొన్ని ఫ్లైఓవర్స్ కట్టడం కూడా జరిగింది. హైదరాబాదు సిటీలో, ముఖ్యంగా హుస్సేన్‌సాగర్ ప్రాంతంలో నెక్లెస్‌రోడ్డు, ప్రతిపాదన పెట్టడం జరిగింది. హైదరాబాదునుంచి సికింద్రాబాదుకు, అక్కడ నుంచి బొంబాయి, నిజామాబాదు, మెదక్ ఆయా జిల్లాలకు పోవడానికి – యీజీగా పోవడానికి ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి నెక్లెస్‌రోడ్డు ప్రతిపాదన పెట్టి, దానికి ఉగాది రోజున ఫౌండేషన్ స్టోన్ వేసి రు.25 కోట్లు కేటాయించడం జరిగింది. దాని పని ముమ్మరంగా సాగుతున్నది. హైదరాబాదు సిటీలో గతం ఉన్నట్లు పెద్ద పెద్ద పార్కులు లేవు. పార్కులు తక్కువగా వున్నాయి. ఒకప్పుడు పబ్లిక్ గార్డెన్స్ తప్పితే పెద్ద గార్డెన్స్ లేవు. అప్పటి జనాభాకు సరి పోయింది. ఇటీవల జనాభా పెరిగింది. హైదరాబాదు సిటీలో అనుకూలమైన ఓపెన్ స్పేసెస్ లేవు. గార్డెన్స్ లేవు. కాబట్టి, మేము వున్న స్పేస్‌లోనే ఒక కోటి 80 లక్షలు ఖర్చు చేసి 'లుంబిని' పార్కును ఒక 5 మాసాలలో తయారుచేసి, అన్ని హంగులతో ప్రజలకు

అందించడం జరిగింది. ఇందులో కూడా ఖర్చు చేసింది. దాని డబ్బు తిరిగి రెండు రూపాయల టికెట్టుతో రావడం జరుగుతోంది. సుమారు దానివల్ల రోజుకు 20 వేల రూపాయలు వస్తున్నాయి. మీరు ఆలోచన చేయండి? హైదరాబాదు, విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి పట్టణాలలో పెద్దపెద్ద పార్కులను ఏర్పాటు చేయాలి. స్కైట్ అందుబాటులో లేకపోతే అందుబాటులో ఉన్న పార్కులను, పెద్ద పెద్ద స్థలాలను పార్కులుగా అభివృద్ధి చేయాలనే ఆలోచన మీకు లేదు. హైదరాబాదు చుట్టుపక్కలా 9 మునిసిపాలిటీస్ ఉన్నాయి. వాటికి స్థలాలు చాలా ఉన్నాయి. ఇట్లాంటి పార్కులను ఏర్పాటు చేయడానికి మీరు నిర్ణయం తీసుకుంటారా? అంతేకాదు, హైదరాబాదు సిటీ చుట్టు ప్రక్కల ఎక్కడా కూడా చెట్లు కనిపించడం లేదు. పొల్యూషన్ బాగా ఉన్నది. ఏర్ పొల్యూషన్ కాదు, డస్టు పొల్యూషన్ చాలా ఉన్నది. యీ డస్టు పొల్యూషన్ దేశంలో ఎక్కడా లేనంత పెద్దగా హైదరాబాదు సిటీలో ఉన్నది. వాహనాలు పోతుంటే, వెనుక నుండి పోయేవారికి యిబ్బందిగా ఉన్నది. వీటిని కంట్రోలు చేయడానికి మీరు ఎక్కువగా ప్రయత్నం చేయాలి. అందువల్ల గత ప్రభుత్వం ఇండో-డచ్ ప్రోగ్రామ్ కింద ఏడున్నర కోట్ల రూపాయలు యిస్తే రెండున్నర కోట్లు కాంగ్రెసు పార్టీ రెండున్నర కోట్ల రూపాయలు ఇచ్చి మొత్తం 10 కోట్ల రూపాయలతో 5 సంవత్సరాల ప్రణాళికను తయారు చేసి చెట్లు పెట్టే కార్యక్రమం పెట్టడం జరిగింది. ఆ కార్యక్రమం కొనసాగుతా ఉంది. దాన్ని సమర్థవంతంగా కొనసాగించాలని కోరుతున్నాం. ఎం.ఐ.ఎం. పార్టీ సభ్యులు ఎప్పుడు మాట్లాడినా పాత పట్టణం గురించి మాట్లాడతారు. చాలా సందర్భాలలో అవస్థపడుతుంటారు. కులీ కుతుబ్ అర్బన్ డెవలప్ మెంటు అథారిటీని ఏర్పాటు చేసి పాతపట్టణాన్ని అభివృద్ధి చేయడం జరుగుతున్నది. ఆనాడు కీ.శే. అంజయ్యగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు దీనిని ఏర్పాటుచేశారు. ప్రత్యేకంగా నిధులు కేటాయించారు. ఆ కార్యక్రమం యిప్పటికీ కూడా కొనసాగుతున్నది. కాని ఒక సంగతి గుర్తు చేస్తున్నాను. నేను విమర్శించడం లేదు. మీరు, 1983-89లో అధికారంలో ఉన్నారు. అప్పుడు చాలా విమర్శ వచ్చింది. పాత పట్టణాన్ని నెగ్లెక్టు చేస్తున్నారనే విమర్శ వచ్చింది. 1986లో కార్పొరేషన్‌కు ఎన్నికలు జరిగితే దేశంలో ఎప్పుడూ కూడా వినలేదు. హైదరాబాదు కార్పొరేషన్ మేయర్‌గారు చార్మినార్ దగ్గర ధర్నా చేశారు. ఆ పరిస్థితి తీసుకురావద్దని మనవచేస్తున్నాను. పాత పట్టణంలో అప్పుడప్పుడు మతకలహాలు జరుగుతుంటాయి. అది మంచి పద్ధతి కాదు. మేము ఆనాడు పాత పట్టణం అభివృద్ధి గురించి ఫండ్సు కేటాయించడం జరిగింది. అభివృద్ధి జరిగింది. రోడ్లు డెవలప్ చేయడం జరిగింది. ఎన్నో పార్కులు, ఆటస్థలాలు, స్టేడియంలు కట్టడం జరిగింది. ఇంకా పెద్ద ఎత్తున కొనసాగించాలని కోరుతున్నాను. సివిక్ ఎమెనిటీస్ గురించి చాలా యిబ్బంది పడు తున్నారు. జీరో అవర్‌లోగాని, క్వశ్చన్ అవర్‌లోగాని, డిమాండ్సు అప్పుడు గానీ, ఏ సందర్భం వచ్చినా కూడా మా దగ్గర నీరు లేదని, మా దగ్గర డ్రైనేజ్ చోకప్ అయిందని, వీధి దీపాలు లేవని కాలుష్యం వస్తుందని, మా దగ్గర గార్బేజ్ తీసివేయలేదని, ప్రస్తావించడం జరుగుతుంది. వీటన్నిటిని ఏర్పాటు చేయాలి. హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్‌కు, మునిసిపల్ డిపార్టుమెంటుకు, అన్ని డిపార్టుమెంట్ల సహకారం లేనట్లుగా

నేను భావిస్తున్నాను. మునిసిపల్ కార్పొరేషన్ అంటే, 'బల్దియా కాయా పియా చల్‌దియా' అనేవారు. ఆ అపవాదు రాకుండా మీరు ఏదైనా అభివృద్ధి కార్యక్రమాలు చేయాలి. మునిసిపల్ కార్పొరేషన్ మెట్రో వాటర్ వర్క్స్ అండ్ సీవరేజ్ బోర్డు, పోలీసు డిపార్టు మెంటు, ఇంకా సివిక్ ఎమెనిటీస్‌కు సంబంధించిన సంస్థలన్నింటినీ కూడా సమన్వయ పర్చకపోతే ఎవరు ఏమి చేస్తున్నారో అర్థము కాదు. అందువల్ల సమస్యలు బాగా పెరిగాయి. యీ డిఫికల్టీని ఇమ్మీడియెట్‌గా అర్థం చేసుకుని హైదరాబాదు అర్బన్ డెవలప్ మెంటు అధికారికి సంబందించి మొట్టమొదటిసారిగా ఉన్నతాధికారులతో బోర్డు ఆఫ్ డైరెక్టరును పెట్టాము. ఎవరు కూడా సరిగా బాధ్యత తీసుకోవడం లేదు. ఒక బజారులో స్ట్రీట్ లైటు పోతే ఒక శాసనసభ్యుడు 10 సార్లు లెటర్ వ్రాస్తేనే చేసేవారు. మంజూరు చేస్తే డబ్బు యివ్వరు.

4.10 సా. ఎలక్ట్రిసిటీ బోర్డువారు బల్బు పెట్టాలి. డబ్బు యివ్వవలసింది హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ వారు. సమన్వయం లేకపోవడంవల్ల ఒక్క బల్బు పెట్టించుకోవడానికి చాలా యాతన పడవలసి వస్తోంది. కాంగ్రెస్ అధికారంలో ఉండగా అప్పటి విద్యుచ్ఛక్తి శాఖామంత్రి శ్రీ రోశయ్యగారు ఎలక్ట్రిసిటీ బోర్డు ఛైర్మన్‌ను, శాసన సభ్యులను సమావేశపరచి, సమన్వయంతో పని చేయవలసిందిగా కోరడం జరిగింది. కానీ ఈనాటి వరకు ఎటువంటి సమన్వయం లేదు. ఎలక్ట్రిసిటీ బోర్డువారు ఎంసిహెచ్ నుండి రు.10 కోట్లు బకాయిలు వున్నాయని, బల్బులు ఎక్కడ నుంచి తెచ్చి వేయాలనే అంటారు. వీధిలైట్లు సరిగా వేయడంలేదు. సెక్రెటేరియట్‌లో కానివ్వండి, ఇతర ఆఫీసులలో కానివ్వండి స్త్రీలు పోవర్ ట్రైమ్ చేసి బస్‌స్టాఫ్‌లలో నిలబడితే మంగళసూత్రాలను దొంగిలించిన సంఘటనలను మనం పేపర్లలో చదువుతూనే ఉంటాము. హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ చిన్న బల్బును కూడా రీప్లేస్ చేసే పరిస్థితిలో లేదు. కనీస వసతులు లేక ప్రజలు యిబ్బందులు పడుతూ ఉంటారు. సివిక్ ఎమినిటీస్ కల్పించే విషయంలో సమన్వయం లేకుండా ఏ డిపార్ట్‌మెంట్‌కు ఆ డిపార్ట్‌మెండ్‌ను వదిలిపెడితే ఏరకమైన అభివృద్ధి జరగదనే విషయం తమద్వారా మంత్రిగారికి తెలియజేస్తున్నాను. అందువల్ల సమన్వయ పరచవలసిన అవసరం ఎంతయినా ఉందని మనవిచేస్తున్నాను. మంచినీటి సమస్య సిటీలో చాలా తీవ్రంగా ఉంది. మేము చెప్పేది వారికి యిబ్బందికరంగా ఉండవచ్చు. వారు చాలా చక్కగా చెప్పారు. నాలుగు సంవత్సరాలలో నీటి సమస్య తీర్చకపోతే నా చెవి పట్టుకోండి అని మంత్రిగారు చెప్పారు. పరిస్థితి చాలా గంభీరంగా ఉంది. త్రాగునీటి సమస్యను రాజకీయం చేయడం మంచిది కాదు. మేము రాజకీయం చేయడానికి ప్రయత్నం చేయలేదు. ఈనాడు హైదరాబాదులో 50 లక్షల జనాభా వున్నట్లుగా అంచనా వేయడం జరిగింది. అధ్యక్షా, 2000 సంవత్సరం నాటికి జనాబా కోటికి పైగా పెరిగే అవకాశాలు ఉన్నాయని లెక్కలు వేయడం కూడా జరిగింది. ఇప్పుడున్న ప్రజానీకానికి నీటిని అందించ డానికి ఏ రకమైన వసతులు లేవు. డాక్టర్ యం. చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉండగా ఒక సమస్య వచ్చింది. కృష్ణ నుండి నీరు తేవాలా లేక గోదావరి నుండి నీరు తేవాలా అనేది సమస్య. ఆనాడు డాక్టర్ చెన్నారెడ్డిగారు ఎక్స్‌పర్ట్సుతో మాట్లాడి, వారితో సంప్రదించి చివరకు కృష్ణ నీరే త్వరగా వస్తాయనీ, తక్కువ ఖర్చుతో వస్తాయనీ తెలిసి,

కృష్ణ నుండి నీరు తీసుకురావడానికి నిర్ణయం తీసుకున్నారు. తరువాత ఎన్. జనార్థన్ రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, విజయభాస్కరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కూడా బడ్జెటులో ఒకసారి రు. 10 కోట్లు, మరొకసారి రు. 10 కోట్లు, ఒకసారి రు. 20 కోట్లు ఒకసారి రు. 25 కోట్లు ఆ విధంగా మొత్తం రు. 55 కోట్లు కేటాయించడం జరిగింది. నేను మీతో మనవిచేస్తున్నాను. మనం ఏ పరిస్థితికి రాబోతున్నామో గుర్తుచేస్తున్నాను. వారు 4 సంవత్సరాలలో చేస్తామని చెబుతున్నారు. కానీ నాకు విశ్వాసం లేదు. నేను చాలా సందర్భాలలో, చాలామంది పెద్దలతో మాట్లాడి నప్పుడు ఇది చాలా జటిల సమస్య అని వారు చెప్పడం జరిగింది. అవసరమైతే మీరు ఈ ఆలోచన కూడా చేయండి. నాగార్జునసాగర్ దగ్గర మీరు ఈ శాసనసభను, సెక్రెటేరియట్‌ను, ముఖ్యమంత్రి మరియు మంత్రుల నివాసాలను ఏర్పాటుచేస్తే ఏమైనా నీటిఎద్దడి తగ్గ డానికి అవకాశం వుంటుందేమో ఆలోచన చేయవలసిందిగా కోరుతున్నాను. రాబోయే రోజుల్లో పట్టణాల జనాభా విపరీతంగా పెరిగే అవకాశం ఉంది. హైదరాబాదు విషయమే కాకుండా, విజయవాడ, విశాఖపట్టణం, తిరుపతి ఏ పట్టణ జనాభా తీసుకున్నా పరిస్థితి యిదే రకంగా ఉంది. నీరు ఎక్కడ ఉంటే అక్కడకు పట్టణాలు పోవలసిన పరిస్థితి వస్తే మనం ఆశ్చర్యపడవలసిన అవసరం లేదు. అవకాశం వుంటే ఈ ఆలోచన కూడా చేయ వలసిందిగా కోరుతున్నాను.

అధ్యక్షా, నేను ఒక సూచన మంత్రిగారికి చేస్తున్నాను. హైదరాబాదు సిటీలో ప్రతి సంవత్సరం తారు రోడ్లు వేస్తున్నారు. ఒక్కొక్క సంవత్సరం రెండు యించెస్ చొప్పున ఎత్తు పెరుగుతూ ఉంది. ఎప్పుడో కట్టిన యిళ్ళు క్రిందికి పోతున్నాయి. తారు రోడ్డు పైకి అవుతోంది. ట్యాంక్‌బండ్ పైన రోడ్డు హైట్ పెరగడం వల్ల బస్సు ప్రమాదానికి గురి అయి హుస్సేన్‌సాగర్‌లో పడిపోయింది. కార్పొరేషన్లకు డబ్బు తక్కువ ఖర్చుకావాలంటే, మన్నికగల రోడ్డు కావాలంటే సిమెంట్ రోడ్లు వేసే ప్రతిపాదన పెట్టండి. డాంబర్ రోడ్లను వేయడం వలన ప్రభుత్వ ఖజానాకు నష్టం కలగడమే తప్ప అందువల్ల లాభం ఏమాత్రం లేదు. ప్రతి సంవత్సరం రోడ్డు హైట్ పెరుగుతోంది. ఇళ్ళు క్రిందికి పోతున్నాయి. వర్షం పడితే డాంబర్ రోడ్డు, బీటిరోడ్డు వెంటనే చెడిపోతుంది. అధ్యక్షా, తమరు ఎక్స్‌పర్ట్సుతో మాట్లాడి చూడండి. బొంబాయి వంటి పెద్ద పెద్ద నగరాలలో కూడా సిమెంటు రోడ్లు వేస్తున్నారు. ఈనాడు సిమెంటు చాలా పుష్కలంగా దొరుకుతోంది. సిమెంట్ రోడ్డు ఒకసారి వేస్తే 30, 40 సంవత్సరాల దాకా రిపెయిర్ చేయవలసిన అవసరం ఉండదు. దాన్ని పరిశీలనలోనికి తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

పొల్యూషన్ విషయానికి వచ్చినప్పుడు ఎయిర్ పొల్యూషన్, డస్ట్ పొల్యూషన్ మొదలైన పొల్యూషన్స్ విషయంలో, దీన్ని అరికట్టడం కోసం అన్ని డిపార్ట్‌మెంట్స్‌ను సమన్వయపరచవలసిన అవసరం ఉంది. ఆ బాధ్యత ప్రభుత్వంపైన ఉంది. హైదరాబాదు, విజయవాడ, విశాఖపట్నం తిరుపతి మొదలగు పట్టణాలలో పొల్యూషన్‌ను కంట్రోల్ చేయ డానికి, కనీస అవసరాలను పెంచడానికి అన్ని డిపార్ట్‌మెంట్స్‌ను సమన్వయపరచవలసిన అవసరం ఉంది. అన్నిటికంటే ముఖ్యంగా మల్టీ స్టోరీడ్ బిల్డింగ్స్ విషయం ఇదే శాసన సభలో పలుమార్లు చర్చించాము. మల్టీ స్టోరీడ్ బిల్డింగ్స్, హోటల్స్ కట్టి, అనుమతి

లేకుండా, కనీస వసతులు లేకుండా, లిఫ్ట్ లేకుండా, ఏద్యైనా అగ్ని ప్రమాదం జరుగుతే ఆ కుటుంబాలను కాపాడలేని పరిస్థితిలో లేకుండా కనపడుతున్నారు. ఈ విషయంలో పరిశీలనకు ఒక హౌస్ కమిటీ కూడా వేశారు. ఆ హౌస్ కమిటీ వారు ఎంతో ఖర్చుతో దేశమంతటా తిరిగి ఒక రిపోర్టును యిచ్చారు. అధ్యక్షా, నేను అడుగుతున్నాను. ఇది బొంబాయి కాదు, మద్రాసు కాదు. మనకు చుట్టుప్రక్కల సముద్రి తీరం లేదు. చాలా స్థలం వున్నది. ఈ పట్టణం యింకా విశాలంగా పెరగడానికి వసతులు వున్నాయి. ఎందుకు హైదరాబాదు నగరంలో మల్టీ స్టోరీడ్ బిల్డింగ్స్ నిర్మాణాన్ని ఎంకరేజ్ చేస్తున్నారు? తమరు ఒకసారి అబిడ్స్ గాని బషీర్‌బాగ్ కాని వెళ్లి చూడండి. ఈనాడు మునిసిపాలిటీలలో కూడా మల్టీ స్టోరీడ్ బిల్డింగ్స్‌ను ఎంకరేజ్ చేస్తున్నారు. నీటి వసతి సరిగా లేక కలుషిత మైన నీరు త్రాగుతున్నారు. ఈ మల్టీ స్టోరీడ్ బిల్డింగ్స్‌లో డ్రైనేజ్ సిస్టం కూడా సరిగా వుండడం లేదు. వీరిలో నూటికి 90 మంది దొంగతనంగా వాటర్ కనెక్షన్స్, డ్రైనేజ్ కనెక్షన్స్ తెచ్చుకుంటున్నారు. ఒకసారి లెక్కలు తెప్పించినట్లయితే ఈ విషయం సులభంగా అర్థం అవుతుంది. హైదరాబాదు, విజయవాడ నగరాలలో మల్టీ స్టోరీడ్ బిల్డింగ్స్ నిర్మించే సిస్టం మంచిది కాదు. దీన్ని నిరోధిస్తూ వెంటనే చట్టం తీసుకురాకపోతే ప్రభుత్వానికి ఏరకంగాను మేలు జరగదు. భవన నిర్మాతలకు మాత్రమే మేలు జరుగుతోందని మనవిచేస్తున్నాను. వాళ్లు బిల్డింగ్స్ కట్టి అమ్ముకొని పోతున్నారు. తెల్లవారిన దగ్గర నుండి కార్పొరేటర్లపైన, శాసనసభ్యుల పైన భారం పడుతోంది. వారు తమకు నీటి వసతి, డ్రైనేజ్ వసతి సరిగా లేదని కంప్లయింట్ చేస్తున్నారు. వారికి ఎలక్ట్రిసిటీ కనెక్షన్ కూడా సరియగు పద్ధతిలో వుండడం లేదు. మల్టీ స్టోరీడ్ బిల్డింగ్స్ ఈ విధంగా నిర్మించే విధానం యిక ముందుకూడా హైదరాబాదు నగరంలో కొనసాగుతే నష్టం వస్తుందనే మాట మనవి చేస్తున్నాను. మేము కూడా అధికారంలో వున్నప్పుడు మంచి సజెషన్ చేశాము. హైదరాబాదు చాలా పెద్ద సిటీ అయిపోయింది. ఇక్కడ రోడ్లు చాలా చిన్నగా వున్నాయి. రోడ్లను వెడల్పు చేయాలంటే ఎవరూ ఒప్పుకోవడం లేదు. కోర్టులలో ఎన్నో కేసులు వున్నాయి. హైదరాబాదు సిటీలో వాహనాలు కూడా చాలా ఎక్కువగా ఉన్నాయి. ఎడ్లబండ్లు మొదలుకొని స్కైకిల్సుదాకా, టు వీలర్స్ నుండి, 3 వీలర్స్ నుండి ఫోర్ వీలర్స్ దాకా రకరకాల వాహనాలు వున్నాయి. ఏ వాహనాలు ఆపినా యిబ్బందికరమైన పరిస్థితులు వస్తాయి. అందువల్ల మేము ఆలోచన చేసి ఒక ప్రాంతానికి ఒక రోజు హాలీడే. మరొక ప్రాంతానికి మరొక రోజు హాలీడే యిచ్చినట్లయితే కొంత రద్దీ తగ్గుతుందని, పవర్ కన్‌జంప్షన్ డ్రింకింగ్ వాటర్ కన్‌జంప్షన్ తగ్గుతుందని, పలు రకాలుగా ప్రభుత్వానికి ప్రజలకు మేలు జరుగుతుందనే అభిప్రాయంతో హైదరాబాదులోని పాత పట్టణానికి ఒకరోజు, హైదరాబాదుకు ఒక రోజు సికిందరాబాదుకు మరొకరోజు, డిఫరెంట్ డేట్స్‌లో సెలవు యిస్తే ప్రజలకు యిబ్బందులు తక్కువగా వుంటాయనే ఉద్దేశంతో ఆ రకంగా సూచన చేయడం జరిగింది. ఎందువల్లనో ఈ సూచనను ఆ రకంగా తీసుకోవడానికి ప్రయత్నం చేయలేదు. వారయినా ఆ ప్రయత్నం చేయాలని మనవి చేస్తున్నాను.

4.20 సా. అధ్యక్షా, ఈ పట్టణాలలో విషయం మీకు తెలియంది కాదు. హైదరాబాద్ సిటీలో మొదటినుండి కూడా జోన్సు చాలా పకడ్‌బందీగా అమలుచేసే వాళ్ళు. రెసిడెన్షియల్ జోన్‌లో కమర్షియల్ ఉండేది కాదు. కమర్షియల్ జోన్‌లో ఇండస్ట్రీస్ వారికి దొరికేది కాదు. ఈ రోజు రెసిడెన్షియల్, కమర్షియల్, ఇండస్ట్రియల్ అని విడివిడిగా జోన్స్ లేవు. ఆనాడు చాలా దూరదృష్టితో ఇది ఈ ప్రాంతంలో ఉండాలని అనుకొన్నారు. అందువలన ఈ రకమయిన ఇల్లీగల్ యాక్టివిటీస్ రావడానికి అవకాశం ఉండేది కాదు. ఇప్పుడు ఎక్కడ చూసినా రెసిడెన్షియల్ ఏరియాలలో పెద్ద పెద్ద కర్మాగారాలు వస్తున్నాయి. హోటల్స్ వస్తున్నాయి. అందువలన జోనల్ సిస్టం పకడ్‌బందీగా హైదరాబాద్, విజయవాడ, తిరుపతి, విశాఖపట్నం వంటి నగరాలలో అమలుచేయాల్సిన అవసరం ఉంది. రెసిడెన్షియల్ ఏరియాలో ఇండస్ట్రీలు పెట్టుకొని కరంటు ఉపయోగించడం వలన అక్కడ ఉన్న ఇండ్లలోని ఫ్రిజ్‌లు గానీ, టి.వి.లు గానీ కాలిపోవడం, వారు చాలా నష్టపోవడం జరుగుతోంది. వాహనాల రద్దీ కూడా పెరిగిపోయింది. హైదరాబాద్‌లోని కొన్ని లేఅవుట్లలో చూస్తే, మనం కింగ్‌కోటీకి పోతే పోవడానికి, రావడానికి చాలా ఇబ్బందిగా ఉంటుంది. పాఠశాలలు ఎక్కడ బడితే అక్కడ వస్తున్నాయి. చిన్నపిల్లలు బడికిపోవాలంటే, సురక్షితంగా వాళ్ళు రావాలంటే రోడ్లు దాటాలంటే చాలా ఇబ్బందిగా ఉంది. కాబట్టి ఒక పద్ధతి ప్రకారం చిన్నపిల్లలు చదువుకొనే పాఠశాలల ప్రాంతాలలో వాహనాల రాకపోకల నిబంధనలను సక్రమంగా ఉంచాలి. ఇకముందు రాబోయే లేఅవుట్లలో, ప్రజల అవసరాలను గురించి, పార్కుల గురించి, వైద్యశాలల గురించి 30 శాతం ప్రత్యేకంగా ప్లేస్ ఇవ్వాల్సి ఉంటుంది. ఆ విధంగా కేటాయించాల్సిన అవసరం ఉంది. దీనిని ఖచ్చితంగా అమలుచేస్తే తప్ప పాఠశాలలకు గానీ, వైద్యశాలలకు గానీ ఇబ్బంది లేకుండా ఉంటుందనీ, దీనిని పరిశీలన చేయాలని కోరుతున్నాను.

అధ్యక్షా, మెగాసిటీ గురించి గౌరవ మంత్రిగారికి చెప్పక తప్పదు. మరి ఎందువలననో మా మాట వినడం లేదు. మీరు ఏ విధంగా అర్థం చేసుకున్నారో నేను చెప్పలేను గానీ, మేము దూరదృష్టితో అభిప్రాయం చెప్పడం జరిగింది. హైదరాబాదు సిటీకి కార్పొరేషన్ రాబడి బడ్జెట్‌లో రు. 40కోట్లు ఉండింది. రేచల్ ఛటర్జీగారు కమీషనర్‌గా ఉన్నప్పుడు దానిని 100 కోట్లకు పెంచడం జరిగింది. సైంటిఫిక్ పద్ధతిలో పన్నులు వేసి ఎవరిమీద భారంపడకుండా ఈ సిటీని బాగుచేయాలనే ఉద్దేశ్యంతో చేయడం జరిగింది. అది కూడా సరిపోదని శ్రీ కోట్ల విజయభాస్కరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రధాన మంత్రిగారితో మాట్లాడి, హైదరాబాద్ సిటీని మెగాసిటీగా గుర్తించండి, ప్లానింగ్ కమీషన్ నుండి డబ్బు ఇవ్వండి అంటే వెంటనే ఆమోదం తెలిపి, హైదరాబాద్‌తోపాటు బెంగుళూరును కూడా మెగాసిటీగా గుర్తించడం జరిగింది. తద్వారా డబ్బు వస్తోంది. దీనిని ఏ విధంగా ఉపయోగించుకోవాలని, దేనికి ప్రాధాన్యం ఇవ్వాలని మీరు అనుకొంటున్నారు? మెగాసిటీ అంటే ఏదో హైదరాబాద్ పరిధిని పెంచాలని కాదు. మెగాసిటీ అంటే గ్రేటర్ హైదరాబాద్ చేయాలనే ఉద్దేశ్యంతో వున్నారు. ఇది తప్పు మాట. మెగాసిటీకి మన దగ్గర వున్న వసతులు తక్కువ ఉన్నాయి కాబట్టి కేంద్రం డబ్బు ఇస్తుంది కాబట్టి హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌కు ఆ డబ్బు ఖర్చు పెట్టాలనే ఆలోచన మీద గానీ ఇది కేంద్రప్రభుత్వానిది

కాదు. హైదరాబాదు సిటీ అవసరం పెరిగింది. ఇంటర్నేషనల్‌గా బాగాప్రాముఖ్యం కలిగింది. అందువలన కేంద్రప్రభుత్వం ఆదుకుంది. మీరు 10 కోట్ల రూపాయలు ప్రక్కనే ఉన్న 9 మునిసిపాలిటీలకు ఖర్చుపెడితే ఢిల్లీ గానే, కేంద్రప్రభుత్వంగానే అడ్డపడదు. ఇది చుట్టు ప్రక్కల 9 మునిసిపాలిటీలకు వసతులు పెంచడానికి, అభివృద్ధి చేయడానికి గ్రేటర్ హైదరాబాద్ తలంపు వచ్చింది. ఇది తప్పుడు ఆలోచన. చాలా తీవ్రమయిన పరిస్థితి దీని వలన వస్తుంది. హైదరాబాద్ సిటీ గురించి మునిసిపల్ శాఖ మంత్రిగా మీకు తెలియంది కాదు. చెత్త, చెదారం ఎత్తడానికి వాహనాలు లేవు, సిబ్బంది లేరు. ఈ సిటీతోబాటు 9 మునిసిపాలిటీలను, రంగారెడ్డి జిల్లాతో సహా కలిపి మీరు ఏ విధంగా సివిక్ ఎమినిటీస్ ప్రొవైడ్ చేస్తారు? డబ్బు లేదు. వాహనాలు లేవు. సిబ్బంది లేరు.

ఒకప్పుడు ఆంధ్రలో తెలంగాణాలో రెండు ఉద్యమాలు వచ్చాయి. దాని పరిణామంగా సిక్స్‌పాయింట్స్ ఫార్ములాను తీసుకురావడం జరిగింది. ఈ ప్రాంతవాసులకు అన్యాయం జరగ వద్దని, ఇక్కడకు చుట్టుప్రక్కల నుండి ఉద్యోగార్థం, ప్రమోషన్‌పైన అభివృద్ధి రీత్యా వచ్చేవారివలన వీరికి అన్యాయం జరగవద్దనే ఉద్దేశ్యంతో ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా సిక్స్ పాయింట్స్ ఫార్ములా అమలుచేయమని చెబితే, ఆ నిర్ణయం కాలరాచి, ఎవరు చెప్పినా వినకుండా నిర్ణయం తీసుకోవడంవలన చాలా పెద్దప్రమాదం వస్తుంది. రాబోతుందని మనవిచేస్తున్నాను. మొన్న కూడా ముఖ్యమంత్రిగారికి కాంగ్రెస్‌పార్టీ పక్షాన, సి.ఎల్.పి. నాయకుడి పక్షాన మేము చెప్పడం జరిగింది. ఇందులో ప్రమాదం ఉంది. మీరు డెవలప్ మెంట్ చేస్తే మాకు అభ్యంతరం లేదు అని చెప్పాము.

రంగారెడ్డి జిల్లా ఒక ప్రత్యేకమయిన పరిస్థితులలో చేయబడింది. హైదరాబాద్ చుట్టుప్రక్కల బి.హెచ్.ఇ.ఎల్., ఎన్.ఎఫ్.సి., ఇ.సి.ఐ.ఎల్. వంటి చాలా పెద్ద పెద్ద ప్రాజెక్టులు వచ్చాయి. ఫ్యాక్టరీలు వచ్చాయి. ఆ ప్రాంతవాసులకు ఇందులో ఉద్యోగాలు దొరకాలన్నే, ఆ ప్రాంతంలో భూమి పోగొట్టుకున్న వాళ్ళకు ఉద్యోగాలు దొరకాలనే ఉద్దేశ్యంతో ప్రత్యేకమయిన ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ పెట్టి చేస్తే, రంగారెడ్డి జిల్లా నామరూపాయలు లేకుండా చేస్తున్నారు. ఇది మంచిది కాదు. ఇందువలన నేను మనవి చేస్తున్నాను. గ్రేటర్ హైదరాబాద్ అనేమాట ఏమాత్రం చేయడానికి లేదు. మీరు నోటిఫికేషన్ కూడా ఇచ్చారు. దీనికి మేము తీవ్రంగా మా పార్టీ పక్షాన నిరసన తెలిపాము. ఆ మాట విస్మరించమని నేను మీద్వారా మంత్రిగారికి మనవిచేస్తున్నాను.

మామూలుగా ఎక్కడయితే సివిక్ ఎమినిటీస్ ప్రొవైడ్ చేస్తారో అందులో అవినీతి ఎక్కువగా ఉంది. అవినీతి గురించి మాట్లాడాలి అంటే టౌన్‌ప్లానింగ్‌లో చాలా పెద్ద ఎత్తున అవినీతి జరుగుతోంది. టౌన్‌ప్లానింగ్ వాళ్ళుచేసే అవినీతి వలన పుష్కలంగా ఎక్కడ బడితే అక్కడ అనాథరైజ్డ్ కనస్ట్రక్షన్స్ రావడం అవి ఏదో పేపర్లలో రావడం, వచ్చినప్పుడు కూల గొట్టడం, వాళ్ళకు నష్టం రావడం జరుగుతోంది. పేదలకు కూడా చాలా నష్టం కలుగు తోంది. దీనిని ప్రక్షాళనం చేయాల్సిన అవసరం ఉంది. హెల్త్ డిపార్ట్‌మెంట్‌ను కూడా ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉంది. ఈ సిటీలో ఎక్కడయినా, ఎవరికయినా సర్టిఫికెట్

కావాలంటే, బర్త్ సర్టిఫికెట్ కావాలంటే కూడా తృణమో, ఫణమో ఇవ్వకపోతే సర్టిఫికెట్ దొరకదు. మొత్తానికి కొంత ప్రక్షాళన చేసి పేదప్రజలకు ఇబ్బందిలేకుండా చూడమని మంత్రిగారిని కోరుతున్నాను.

నేను గతంలో మనవిచేసినట్లు మన ముఖ్యమంత్రిగారు, అశోక్‌గజపతి రాజుగారు కూడా చాలా సందర్భాలలో అన్నారు. కాంగ్రెస్‌పార్టీ చేయనిపని మేము చేశాము. స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిపాము అని అన్నారు. నేను మొదటే చెప్పాను. స్థానిక సంస్థల ఎన్నికలు పార్టీపరంగా కాకుండా, రాజకీయాలకు అతీతంగా ఎన్నికలు జరిపితే మంచివాళ్ళు వస్తారు. అభివృద్ధి కూడా రాజకీయాలకు అతీతంగా జరుగుతుందని చెప్పడం జరిగింది. అయినా గూడా మీరు పార్టీ గుర్తులమీద, ఎన్నికల గుర్తుమీద ఎన్నికలు జరుపుతామనీ
4.30 సా. జరిపారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన రోజునుండి ఎన్నికల ఫలితాలు వచ్చిన తరువాత కూడా అఘాయిత్యాలు జరిగాయి. ఈ రాష్ట్రంలో పెద్దలు రాజేశ్వర రావుగారు చెప్పారు. రాజకీయంగా తల పండినవారు ఉన్నారు. స్థానిక సంస్థలు పటిష్టంగా కావాలని ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరగాలని కోరుకున్నాం కాని దానిని భిన్నంగా జరిగిన ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన మరుసటి రోజు నుండి రిజర్వేషన్ ఏర్పాటు చేసే విషయంలో వారు కోరుకున్న మనిషి వచ్చేవరకూ తెలుగుదేశం పార్టీకి కావలసిన అభ్యర్థి వచ్చేవరకు ఒక్కడికి 10 సార్లు లాటరీలు తీసి ఆ రకంగా ప్రజాస్వామ్యాన్ని కూనీచేశారు. దాని తరువాత ఎన్నికలు ఆపి తొలివిడత ఎన్నికలు శాసనసభలో 1994లో జరిగితే రాష్ట్రం మొత్తంమీద 294 స్థానాలకు ఎన్నికలు జరిగితే ఒక్క ఓటు కూడా ప్రాణ నష్టం, ఆస్థి నష్టం జరగలేదు. ఒక్క రక్తం చుక్కా చూడలేదు. మొట్టమొదటి రెండు విడతలుగా ఎన్నికలు జరిగాయి. తొలి విడతలో 10 మంది చనిపోయారు. అమాయకులు పోలీస్‌వారు చనిపోవడం జరిగింది. రెండవ ఘట్టానికి వస్తే 10 మంది చనిపోవడంకంటే అమాయకుల ప్రాణాలు పోవడమేకాకుండా కత్తిపోట్లు, పేలుళ్లు ఎన్నో రకాల హింసలు జరిగాయి. అంతేకాకుండా ప్రజాస్వామ్యంమీద నమ్మకం ఉన్నవారికి తలవంపు. 1989లో తమరూ పోటీ చేసి ఉంటారు. అప్పుడు ఏ విధంగా ఇబ్బందులు ఎదుర్కోవలసి వచ్చింది, ఎంత ఖర్చు అయ్యింది. ఇప్పుడు ఎన్నికల సంస్కరణలు శేషన్‌గారు చేయడంవల్ల ఇప్పటి ఎన్నికలలో ఎంత ఖర్చు అయ్యింది. వీరి ఎన్నికల సంస్కరణ తరువాత మొన్న ఎన్నికలలో ఈ రాష్ట్రంలో మద్యపాననిషేధం ఉన్నా కూడా ఒక మంత్రి తన సంబంధిత నియోజకవర్గంలో స్థానిక ఎన్నికలకు మద్యం తరలించడం జరిగింది. ముఖ్యంగా గౌరవనీయులైన మంత్రి అయ్యన్నపాత్రుడుగారు ఒక పోలింగ్ బూతులోకి వెళ్లి ఒక విలేజ్ ఆఫీసర్‌ని...

(అంతరాయం)

శ్రీ కె. ఎర్రన్నాయుడు:- నోటీస్ ఇచ్చి మాట్లాడమనండి.

(అంతరాయం)

శ్రీ ఎం. కోదండరెడ్డి:- నేను వాస్తవంగా ఉన్న ఫ్యాక్ట్స్ చెబుతున్నాను. నేను అనడం లేదు. ఎలక్షన్ కమీషనర్‌గారు నీ జవాబు ఏమిటని నోటీస్ ఇస్తే వారు ఇంతవరకూ

ప్రజాస్వామ్యంమీద నమ్మకం ఉన్న మంత్రి జవాబు ఇవ్వలేదు. అసలు పోలింగ్ బూత్‌కి పోవద్దు. కానీ అయ్యన్నపాత్రుడు అక్కడికి వెళ్ళి...

(అంతరాయం)

Sri P. Ashok Gajapathi Raju:- Madam Speaker, he is free to raise whatever he wants to raise. But there is some procedure to be adopted here. It does not matter whether the concerned Minister is int he house or the member is in the House. He is raising the matter which comes under Rule 281. It is imperative that it requires a Notice. The rest of it is unnecessary. If he has given a Notice, he is free to raise it. If he has not given Notice to you, he may kindly pass over it and come back to the subject in a Parliamentary fashion. We are not trying to hide anything. But the Rules require Notice and it should be done.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- నేను అలిగేషన్ చేయడం లేదు. వాస్తవం చెబుతున్నాను.

Sri P. Ashok Gajapathi Raju:- Madam Speaker, he is saying that he is not making an allegation. I request the Member to go through Rule No. 281.మిస్‌యూజ్ కాదు. రూల్స్‌ని చెబుతున్నాను. I am not objecting him for raising it, provided, he has given a Notice to you. రూల్స్ కాకుండా ఇష్టం వచ్చినట్లు వెళ్ళాలంటే It is a bad precedent. I do not expect it from my good friend Mr. Kodanda Reddy Garu.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- నేను ఆరోపణలు చేయడం లేదు. ఎలక్షన్ కమీషనర్ వారికి ఒక నోటీస్ ఇచ్చారు. ఆ ఫ్యాక్ట్స్‌ని సభముందు చెప్పడానికి ప్రయత్నం చేసాను. అంతేకాదు. అంతకన్నా ముందు లోకాయుక్త ఒకసారి ఇదే మంత్రిగారి గురించి చెప్పడం జరిగింది. వీరు కాస్త ఆవేశపరులు. వీరి ప్రవర్తన గురించి ఆనాడు లోకాయుక్త కూడా చెప్పింది. ఇలాంటివారు పదవులలో ఉండడంవల్ల ప్రజలకు ఇబ్బందులు కలుగుతాయి. దానిని రెఫర్ఇస్తూ చెబుతున్నాను. ఆయన మీద నేరారోపణ చేయడం నా ఉద్దేశ్యం కాదు.

శ్రీ పి. అశోక్ గజపతిరాజు:- ఆరోపణ చేయవచ్చు. ఏదయినా చేయవచ్చు. కాదని అనడం లేదు. కాని నోటీస్ ఇచ్చి చేయమనండి. It is necessary under every debate that if you want to raise a particular matter, you should give a Notice. This is followed in our Parliamentary

practices. When you were in power, infact, you went to the extent of expunging everything that he has said...

శ్రీ ఎం. కోదండరెడ్డి:- వాస్తవం మాట్లాడాను. నన్ను మీరు ఆపవచ్చు కానీ పత్రికలవారిని ఆపలేరు. ఎందుకంటే దీని గురించి మేము స్పీకర్‌గార్కి నోటీస్ ఇచ్చాము. ఎన్నికల సందర్భంగా చాలా అక్రమాలు జరిగాయి. ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారు. ఎంతో ఇబ్బంది జరిగింది అని 304 క్రింద నోటీస్ ఇచ్చాము. ఈ రోజు వరకూ రాలేదు. ఇది లోకల్ బాడీస్ డిమాండ్స్ మీద చెప్పేది ఇంకోటి కాదు. ఈ రకంగా అధికార దుర్వినియోగం చేస్తున్నారు. మంత్రులు విచ్చలవిడిగా వాహనాలు తీసుకొనిపోయి, అధికారులను తీసుకొనిపోయి వాగ్దానాలు చేస్తున్నారు. 219 సీట్లు వచ్చినా వీరికి అధికార దాహం తీరలేదు. ఇంకా అధికార దాహం పెరిగింది. ఇంకా మాకు రావాలి. రావాలి అని మార్కెటింగ్ బిల్లులో నామినేట్ చేసుకోడానికి అని తెచ్చుకున్నారు. అధికార దాహం ఎంత విపరీతంగా ఉందో చెప్పడానికి ఇదొక ఉదాహరణ. 219 సీట్లతో తృప్తి పడమనండి. అంతే కాకుండా ఏదయినా మంచి కార్యక్రమాలకు సపోర్ట్ చేయడానికి మిత్రపక్షాలు తయారుగా ఉన్నాయి. మేమూ తయారుగా ఉన్నాము. ఉన్నత పదవులన్నీ సర్పంచ్ దగ్గర నుండి పార్లమెంట్ సీట్‌వరకూ వారు అధికార దాహంతో ఉన్నారు. ఆ రకంగా కాకుండా ఉండాలనేది మా కోర్కె. అధికార దుర్వినియోగం వద్దు. వాహనాలు వాడవద్దు. అధికారులను వెంట తీసుకుపోవద్దు. ఇది మంచి పద్ధతి కాదు. ఎలక్షన్ కమీషనర్ చెప్పింది చెప్పాను. అంతేకాకుండా నేను ఫొటోస్ చూపుతాను.

(తమచేతిలోని పేపర్ కటింగ్స్ చూపించారు).

ముక్కుపచ్చలారని మైనర్ బాలురు. వీరంతా ఓట్లు వేశారు. ఇలాంటి అక్రమాలు జరిగాయి. అంతేకాకుండా ఎం.ఎల్.ఎ. సురేష్‌రెడ్డిగారి ఇంటిపైన దాడిచేశారు. సక్రమంగా ఎన్నికలు జరిగితే ఓడిపోతామనే భయంతో ఆనాడు వారి ఇంటిపైన తెలుగుదేశం పార్టీకి సంబంధించిన వారు 200 మంది దాడిచేసి వారి తల్లిని చంపడానికి ప్రయత్నం చేస్తే గ్రామంలో ఉన్నవారు వీరికి రక్షణగా ఉండి దీనిని ఆపుచేశారని పోలీస్ స్టేషన్‌మీద కూడా దాడిచేశారు.

4.40 సా. పోలీస్ స్టేషన్ మీద కూడా దాడిచేశారు. ఒక సి.ఐ. కాలరు పట్టుకున్నారు. ఈ రకంగా పోలీస్ స్టేషనుపై దాడిచేయడం, నాయకులపై దాడి చేయడం వంటి సంఘటనలు చూస్తే ప్రజాస్వామ్యం ఎంత దిగజారిపోయిందో మనకు అర్థం అవుతుంది. బ్యాలెట్ పేపర్సను ఎవరివి వారు ముద్రించుకోవలసిందిగా చెప్పారు. అయితే ఈ ముద్రణలో కూడా తక్కువ ఖర్చును చేయవలసిందిగా నిర్ణయించారు. ఆదేశాలు ఆ విధంగా చేశారు. కానీ దానికి భిన్నంగా మెదక్ జిల్లాలో మీరు ముద్రించడం జరిగింది. డబ్బు దుర్వినియోగం కాకూడదు అంటూ మీ ప్రభుత్వం మాత్రం తాను అక్రమాలకు ఈ ఎన్నికల సందర్భంలో పాల్పడిందనీ, యిలాంటివి చెపుతూ పోతే చాలా వున్నాయనీ తమకు తెలియ జేస్తున్నాను. మేము ఈ విషయాలను ఎలక్షను కమీషను దృష్టికి, ముఖ్యమంత్రిగారి

దృష్టికి తేవడం జరిగింది. అయితే వీటిపట్ల మీరు ఎటువంటి శ్రద్ధ వహించలేదు. చిత్తూరు జిల్లా నగరిలో దోపిడీ చేశారు. ఆ చేసిన వారు కాంగ్రెసు వారు కాదు. ఓట్లు వేయలేదన్న కోపంచేత ఇండ్లమీద దాడిచేసి కోట్ల రూపాయల ఆస్తులను నాశనం చేశారు. మా పార్టీ తరఫున జనార్ధన్‌రెడ్డిగారు ఆ ప్రాంతంలో పర్యటించి దాడి వివరాలను సేకరించి, ముఖ్య మంత్రిగారికి అందజేయడం జరిగింది. ఈనాటివరకూ కూడా దానిపైన ఎటువంటి చర్య తీసుకోలేదు. మబ్బుగాంలో జరిగిన ఫైరింగ్ విషయాన్ని గూర్చి చూస్తే ఫైరింగ్‌లో చంప బడ్డవారి గూర్చి మీ దృష్టికి తేవడం జరిగింది. మీరు ఆ విషయాన్ని గూర్చి పరిశీలించి నిందితులను శిక్షించడంగానీ, ట్రాన్స్‌ఫర్‌చేయడం గానీ ఏదీ చేయలేదు. ఇక స్థానిక సంస్థలకు ఎన్నికలు జరపడం గూర్చి మనం అనుకున్నదే. కానీ కేవలం అధికారంలోకి మన పార్టీవారిని మరింతగా తీసుకురావడానికి మాత్రమే ఈ ఎన్నికలు తోడ్పడ్డాయి. అంతే తప్ప ప్రజాస్వామ్య విధానాలను సవరించడం ద్వారానూ, ప్రజలకు అధిక సౌకర్యాలను కల్పించడంకోసం ఈ మండల వ్యవస్థలూ, ప్రజా పరిషత్తులూ పనిచేయాల్సి వుంది. అలాంటప్పుడు ప్రజలకు న్యాయం జరగడం కోసం కొన్ని సవరణలు చేయడంలో తప్పులేదు. త్రాగేనీరు లేక, ఉండేందుకు ఇళ్లు లేక, పట్టణంలో డ్రైనేజీ సౌకర్యం లేకపోతే ఎన్ని చట్టాలు చేసినా, ఎన్ని సవరణలు చేసినా లాభం ఏమిటి? ప్రజా ప్రతినిధులు ప్రజలకు న్యాయం చేయడానికి అవసరమైన చోట్ల కొన్ని మార్పులు తప్పనిసరిగా చేయాలి. ప్రజా స్వామ్యాన్ని బలపరచేందుకు మీరు నామినేషన్లు పెట్టుకోండి. నగర పాలిక బిల్లును మీరు చేయండి. అయితే వ్యవస్థలో మార్పులను చేయడం అన్నది వారి సమస్యలను పరిష్కరించడం కోసం చేయాలి. ప్రజాస్వామ్యాన్ని కాపాడటం కోసం అధికారంలో వుండాలి కానీ మరోవిధంగా చేయడానికి కాదు. ప్రజల ప్రధాన సమస్యలను తీర్చడానికోసం ఈ స్థానిక సంస్థలను ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ స్థానిక ఎన్నికలకోసం అవలంభించిన విధానంవల్ల కొన్నిచోట్ల అభాసుపాలు కావలసి వచ్చింది. ఎన్నికలు అయినా తరువాత అయినా కనీసం ఆయా ప్రాంతాల ప్రజల అవసరాలను తీర్చడానికి ఒక్కపైసా కూడా లేదంటు న్నారు. రోజ్‌గార్ యోజన పథకం క్రింద నిధులు కేంద్రప్రభుత్వం మంజూరు చేస్తుంది. మరి ఆ నిధులు ఎవరికీ అందకుండా ఏమైపోయాయి. ఈ విషయం గూర్చి మేము చీఫ్ సెక్రటరీగారికి కూడా తెలియజేయడం జరిగింది. అందుకోసం కేంద్రప్రభుత్వం 75 శాతం నిధులు విడుదల చేసింది. ఆ విషయం గూర్చి కలెక్టరుగారికి కూడా చెప్పాము. ఈ రోజ్‌గార్ యోజన పథకం పట్ల నిధుల వినియోగం గూర్చి చాలా ఫిర్యాదులు వున్నాయి. మనం అందరం కలిసి పనిచేద్దాము. అందరి అభిప్రాయం మేరకు ఈ రాష్ట్రంలో స్థానిక ఎన్నికలు జరిపారు. మునిసిపాలిటీలను కార్పొరేషన్స్‌గా అప్‌గ్రేడ్ చేసుకోవడం జరిగింది. ఆయా ప్రాంతాల పరిస్థితులను చూసి వారికి వీటిని యివ్వండి. మన వద్దకు లక్షలాది మంది వస్తూ పోతూ వుంటారు. మనం ఎన్ని వాగ్దానాలు చేసినా, ఏమి చేసినా కూడా వారికి సౌకర్యాలు కల్పించకపోతే ప్రజలు చాలా ఇబ్బందులు పడతారు. అలాకాకుండా చేయండి. మనం నగరపాలికలకు, పంచాయతీలకు ఎన్నికలు పెట్టుకున్నదీ మన సీట్లను పెంచుకోవడానికి కాదు. చిత్తశుద్ధితో ప్రజలకు మంచి చేయడానికి, వారికి సౌకర్యాలను కల్పించడానికి ప్రయత్నం చేయాలి. మనం రాజకీయాలకు అతీతంగా ప్రవర్తించవలసి ఉంది.

మనం ఈనాడు ప్రజల దగ్గరకు వెళితే వారు మనను స్వాగతించాలి. తిరస్కరించకూడదు. ప్రజల వద్దకు వాళ్ళ సమస్యల పరిష్కారం కోసం మనం తరచు వెళ్ళాలి. ప్రజలు ఏదో 5 సంవత్సరాలకొకసారి ఓట్లు అడగడానికి మాత్రమే మనం వారి వద్దకు వచ్చామనుకోకూడదు. ఆయా ప్రాంతాల ప్రజల సమస్యలు తీర్చి, తగు సౌకర్యాలను కల్పించినట్లయితే వారు మనని ఆదరిస్తారు.

4.50 సా. అధ్యక్షా, చంద్రశేఖరరెడ్డిగారు మొన్న కరువుమీద మాట్లాడుతూ ఒక మాట అన్నారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రిగారు కరువు గురించి పర్యటన జరిపి నప్పుడు హెలికాప్టర్లో వచ్చారు అని అన్నారు. ముఖ్యమంత్రిగారు హెలికాప్టర్‌లో తిరగ వచ్చు. ఓపిక ఉంటే మీరు స్కైకిల్‌పైన తిరగండి. చంద్రశేఖరరెడ్డిగారు బడ్జెటు సెషన్ అయిన తరువాత ప్రజా ప్రతినిధిగా మీ గ్రామానికి వెళితే అడిగే వారు ఉన్నారు. హెలికాప్టర్ మీద తిరిగి సర్వే చేసినాము లేకపోతే ఇంకా ఏ రకంగా సర్వేచేసినాము అనేది కాదు. శాసన సభ్యుల మనోగతాలను ప్రజా ప్రతినిధుల అభిప్రాయాలను లెక్కలోకి తెచ్చుకొని ఆ రకంగా అభివృద్ధి చేశాము. మీరు స్కైకిల్ మీద ప్రయాణం చేయండి. మీకు ఓపిక ఉంటే కాలినడకన తిరగండి. ఈ రోజు ప్రజలు కనీస అవసరాలు లేక చాలా ఇబ్బంది పడుతున్నారు. హైదరాబాదు సిటీ మీకు తెలియనిది కాదు. 1983 నుంచి 1989 వరకు మీరు అధికారంలో ఉన్నప్పుడు ఒక్క రోడ్డు కాదు సుమా హైదరాబాదు సిటీ పొలిమేరలు స్టార్ట్ అయితే అందరూ ఇబ్బంది పడేవారు. రోడ్ల గురించి పట్టించుకొనే వారే లేరని చెప్పుకొనేవారు. ఈ రోజు హైదరాబాదు సిటీలో మీరు ఏ రోడ్డు చూసినా ఫుట్‌పాత్ చూసినా, చెట్లు చూసినా కొన్ని వందల కోట్ల రూపాయలు ఖర్చుచేసి అభివృద్ధి చేశాము. మా దగ్గర రికార్డులు ఉన్నాయి. సమయం లేదు కాని చాలా రిపోర్టులు ఉన్నాయి. డబ్బు ఖర్చు చేశాము. మేము 1989లో అధికారంలోకి వస్తే 1994 వరకు విశాఖపట్టణంనలో 5 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి డ్రింకింగు వాటర్ ప్రాజెక్టు స్టార్టు చేసి నీరు ఇచ్చాము. విశాఖపట్టణంలో 56 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ఓడిఎస్ స్కీమ్ క్రింద స్లమ్స్ డెవలప్ చేసినాము. వాళ్ళకి రోడ్లు, నీరు, వీధి దీపాలు, కమ్యూనిటీ హాల్సు మొదలైన సౌకర్యాలు కలుగచేసినాము, అదే విధంగా హైదరాబాదు సిటీ, విజయవాడ, హైదరాబాదు సిటీ గురించి చెప్పాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చేసిన పనులు చేసిన అభివృద్ధి ఎంతో ఉంది. ఏదో ఆరోపణలు చేయడానికి మేము తయారుగా లేము. ముఖ్యంగా ఒకటే కోరుతున్నాము. మీరు ఒట్టిగా మాట్లాడకండి. మీరు ప్రజలకు నమ్మకం కల్గించే పని చేయమని చెప్పి నేను మీద్వారా మనవిచేస్తున్నాను. మేము అధికారంలో ఉన్న కాలంలో ఏషియన్ బ్యాంకు సహాయంతో విశాఖపట్టణం నుంచి అనకాపల్లి వరకు 4 మార్గాల రోడ్డు వేసినాము. ఆ పని దాదాపు కంప్లీటు కాబోతూ ఉంది. మోహన్‌రెడ్డిగారికి ధైర్యం ఉన్నది ఎందుకో ఆ ధైర్యం నాకు అర్థం కావడం లేదు. కాని చాలా ధైర్యంగా చెబుతున్నారు. నేను గడచిన 4 మాసాలలో మిమ్ములను నిందించడానికి కాని ఆరోపణలు చేయడానికి కాని తయారుగా లేము కాని తప్పకుండా మేము అడుగుతాము. మీరు అన్న ప్రకారంగా ముఖ్యంగా త్రాగే నీటి సమస్య, డ్రైనేజి వ్యవస్థ వీటిని త్వరత్వరగా హైదరాబాదు, విశాఖపట్టణం, తిరుపతి అలాంటి పట్టణాలలో మీరు ఏర్పాట్లు కనుక చేయకపోతే ఆ పట్టణాలలో స్లమ్సు ఏర్పడే

పరిస్థితి ఉంది. కాబట్టి మీరు ఏ విధంగా ధైర్యంగా ఉన్నారో, ఏ రకంగా ప్రయత్నం చేస్తారో అందుకు మా సహకారం మాత్రం పూర్తిగా ఉంటుంది. పట్టణాలలో అభివృద్ధి కార్యక్రమాలు ఏ. విధంగా జరపాలనేది మాకు అవగాహన ఉంది. 5 సంవత్సరాలు కష్టపడ్డాము, పనిచేశాము.ఆ విధంగా అభివృద్ధి చేశాము. నేను ఈ సభలోనే వింటాను. చంద్ర శేఖరరెడ్డిగారు ఈ ప్రభుత్వాన్నే విమర్శించక తప్పదు. ఆ మాట సభలోనే వింటాను. మీ కల్వకుర్తిలో 7 రోజుల పాటు ఒక కుర్రవాడు నీరు లేవని చెప్పి సత్యాగ్రహం చేస్తే కనీసం ఎవరు కూడా పోయి పలకరించిన సందర్భాలు లేవు.

(అంతరాయం)

అందువల్ల చంద్రశేఖరరెడ్డిగారిని రిక్వెస్టు చేస్తున్నాను. మీ జిల్లా కరువు జిల్లా, మీరు సత్వరం త్వరపడండి మీరు ప్రజలను వాగ్దానాలు చేసి వచ్చినారు. మొన్న అచ్చంపేట శాసన సభ్యుడు అన్నాడు "నేను 50 వేల ఓట్ల మెజారిటీతో వచ్చాను.ప్రజలు నన్ను అడుగుతున్నారు. ఏమిటి న్యాయం మీకు ఇంత మెజారిటీ తెచ్చాము. మాకు త్రాగడానికి నీరు లేవు" అని ఆయన సభలో ప్రజలు తమ గోడు వినిపించుకొన్నారు. మీరు చట్టాలు మార్చి అధికారం పంచుకోవడానికి గ్రామస్థాయి నుంచి ఏ విధంగా తాపత్రయ పడుతున్నారో ఆరాట పడు తున్నారో అంతకంటే ఎక్కువగా ఆరాటపడండి. ప్రజలకు కనీస అవసరాలు సమకూర్చడానికి ఆరాట పడమని చెప్పి మీతో మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

Mr. Speaker:- The House is adjourned to meet at 8.30 A.M. tomorrow.

(Then the House adjourned at 4.55 p.m. to meet again at 8.30 A.M. on 26th April, 1995,

పేజి నెం.

8. సభా కార్యక్రమము. .. 509

9. రూలు–304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకు రాబడిన విషయము: 511

ఏ.పి.ఎస్.ఇ.బి. విద్యుచ్ఛక్తి యూనిట్లలో పనిచేస్తున్న 7000 మంది కాంట్రాక్టు కార్మికుల సమ్మెను గూర్చి. ..

10. సభా సమక్షములో ఉంచిన పత్రములు. .. 536

11. ప్రకటన:

పబ్లిక్ అక్కౌంట్సు కమిటీ ఏర్పాటు గురించి. 536

12. ప్రభుత్వ బిల్లు:

1995, ఆంధ్రప్రదేశ్ (వ్యవసాయోత్పత్తి మరియు జీవధన) మార్కెట్ల (సవరణ) బిల్లు. .. 537

(ఆమోదించబడినది).

13. 1995–96 సంవత్సరమునకు బడ్జెటు (ఆదాయ వ్యయ పట్టిక) గ్రాంట్లకొరకు అభ్యర్థన. .. 570

అభ్యర్థన నెం. XXI – పట్టణాభివృద్ధి

అభ్యర్థన నెం. XLIX – స్థానిక సంస్థలకు, పంచాయతీరాజ్య సంస్థలకు నష్టపరిహారములు మరియు కేటాయింపులు.

అభ్యర్థన నెం. XXXVI – గ్రామీణాభివృద్ధి

(చర్చ కొనసాగుతున్నది).